
సోమవారం 29-1-2024

సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
పేజీలు: 16 వెల: ₹ 5.50
సంపుటి: 16
సంచిక: 308



'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్య్రానికి అర్థం లేదు'




విన్నర్ సినెర్...
ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ సింగిల్స్ టైటిల్ నెగ్గిన ఇటలీ ప్లేయర్ -14లో



ఇంట్లోనే తలవంచారు
ఇంగ్లండ్‌తో జరిగిన తొలి టెస్టులో 28 పరుగులతో ఓడిన భారత్ -14లో


SIMULTANEOUSLY PRINTED AT VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL



'సుప్రీం' ప్రమాణాలతో..
దేశ సర్వోన్నత న్యాయస్థానం తన సుదీర్ఘ ప్రస్థానంలో అత్యున్నత ప్రమాణాలను నెలకొల్పిందని ప్రధాని మోదీ కొనియాడారు.
వివరాలు 6లో ▸



పోరాటంలో ముందుండాలి
అన్యాయాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి బెంగాలీలు నాయకత్వం వహించాలని కాంగ్రెస్ నేత రాహుల్ పిలుపునిచ్చారు.
వివరాలు 6లో ▸



ప్రపంచ కుబేరుడిగా బెర్నార్డ్
ఎలాన్ మస్క్‌ను వెనక్కినెట్టి ఫ్రాన్స్‌కు చెందిన వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్ ప్రపంచ కుబేరుడిగా స్థానం సంపాదించారు.
వివరాలు 6లో ▸



పన్ను ఆదా.. చేద్దాం ఇలా
దీర్ఘకాలిక లక్ష్యాలు, రాబడి ఆకాంక్షలకు అనుగుణంగా పన్ను ఆదాకు ఆదాయపన్ను చట్టంలో ఉన్న మార్గాలపై కథనం.
వివరాలు 15లో ▸

పేదరికంపై గెలుపు

రాష్ట్రంలో మెరుగుపడ్డ ప్రజల జీవన ప్రమాణాలు

- పేదల ఆదాయాలు పెరగటంతో పాటు నాణ్యమైన విద్య, వైద్యం.. పౌష్టికాహారం, గృహ వసతి, తాగునీరు... అన్నింటా మెరుగుదల
- జీవన నాణ్యత పెరిగి పేదరికం తగ్గిందన్న నీతి ఆయోగ్
- 2019–21లో 6.06 శాతం... 2022–23 నాటికి 4.19 శాతానికి
- రాష్ట్రంలో నాలుగేళ్ల కాలంలో 1.87% తగ్గిన పేదరికం
- ఇదే కాలంలో దేశ సగటు 14.96 శాతం నుంచి 11.28 శాతానికి తగ్గుదల
- నవరత్నాలతో వేగంగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధన.. డీబీటీ, నాన్ డీబీటీతో ఇప్పటి వరకు రూ.4.21 లక్షల కోట్లు పేదలకు
- పేదరికంపై నీతి ఆయోగ్ నివేదికలో వెల్లడి

11లో



ఉండటానికి ఇల్లు.. తినటానికి తిండి.. కట్టుకోవటానికి బట్ట... ఈ మూడూ లేక ఇబ్బందులు పడేవారే పేదలన్నది ఒకప్పటి ప్రాతిపదిక. కానీ రోజులు మారాయి. ఈ మూడూ ఉండటమే కాదు... అవి నాణ్యంగా ఉండాలి. నిరంతరం కొనసాగాలి. అలా కొనసాగించటానికి అవసరమైన సదుపాయాలు వారికి అందుబాటులోకి రావాలి. అదిగో... అప్పుడే వారు పేదరికం నుంచి బయటపడినట్లు.

స్థూలంగా చెప్పాలంటే వీటన్నిటినీ సాధించ డానికి పేదల ఆదాయాలు పెరగాలి. అలా పెరగటంతో పాటు... భవిష్యత్తుపై భరోసా ఉండేలా వారికి నాణ్యమైన విద్య, వైద్యం అందాలి. గృహ వసతితో పాటు తాగునీరు, పౌష్టికాహారం అందటం.. మాతా శిశు మరణాలు తగ్గటం... ఇవన్నీ జరిగితేనే పేదరికం తగ్గినట్లని నీతి ఆయోగ్ స్పష్టంచేసింది. నాణ్యమైన విద్య, వైద్యం అందితే పేదల జీవితాల్లో గణనీయమైన మార్పులు వస్తాయని పేర్కొంది.

విశేషమేమిటంటే... నవరత్నాలతో పేదలకు అండగా నిలిచి, ప్రత్యక్షంగా, పరోక్షంగా ఈ నాలుగున్నరేళ్లలో ఏకంగా రూ.4.21 లక్షల కోట్లను పేదలకు అందజేసిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ విషయంలో గణనీయమైన పురోగతి సాధించింది. ఇక్కడ పేదలు గడిచిన నాలుగున్నరేళ్లలో ఏకంగా 1.87 శాతం తగ్గారు. పేదరికం ఇప్పుడు 4.19 శాతానికి మాత్రమే పరిమితమయింది. ఇదీ... కేంద్ర ప్రభుత్వ ఆధీనంలోని నీతి ఆయోగ్ నివేదికలో వెల్లడించిన వాస్తవం. ఇదీ... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తెచ్చిన మార్పు.

బిహార్ సీఎంగా నితీశ్ కుమార్‌తో ప్రమాణస్వీకారం చేయిస్తున్న గవర్నర్ రాజేంద్ర అర్లేకర్



నితీశ్ మళ్లీ జంప్

ఇండియా కూటమికి జేడీయూ గుడ్‌బై, బీజేపీతో దోస్తీ

బిహార్ సీఎంగా ఉదయం రాజీనామా... సాయంత్రం మళ్లీ ప్రమాణం

- బిహార్‌లో మహాఘట్‌బంధన్ సంకీర్ణం నుంచి నిష్క్రమణ
- ఎన్డీఏలో చేరిక.. బీజేపీతో కలసి మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు
- ముఖ్యమంత్రిగా రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి పగ్గాలు
- ఇద్దరు బీజేపీ నేతలకు డిప్యూటీ సీఎం పదవులు
- ఒక్కరోజులో వేగంగా మారిపోయిన పరిణామాలు
- నితీశ్ చర్యపై భగ్గుమన్న కాంగ్రెస్, ఆర్జేడీ, వామపక్షాలు
- ఆయన ఊసరవెల్లి నైజాన్ని చాటుకున్నారని ధ్వజం

అధికారమే పరమావధి | కూటమికి గట్టి దెబ్బ | ఇక ఎటూ వెళ్లను: నితీశ్

6లో

ఆయారాం, గయారాంల నిష్క్రమణతో మా కూటమికి నష్టం లేదు: ఖర్గే

ఎన్నికల్లో జేడీయూ మట్టి కరవడం ఖాయం: తేజస్వీ

ఫ్యాక్ట్‌చెక్

విశాఖపై రామోజీ 'శోకం'



- పరిపాలనా రాజధానిగా ప్రకటించిన నాటి నుంచి విశాఖ నగరంపై 'ఈనాడు' విషం
- అడ్డగోలు కథనాలతో మభ్యపెడుతున్న విష పత్రిక
- నాలుగేళ్లలో నగరాభివృద్ధికి రూ.2,556 కోట్లు
- వైఎస్సార్ తర్వాత ఐటీ అభివృద్ధికి బాటలు వేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్
- అదానీ డేటా సెంటర్, ఒబెరాయ్ హోటల్‌కు ఇప్పటికే భూమి పూజ
- ట్రాఫిక్ కష్టాలు తీర్చేలా చురుగ్గా ఎంఎల్‌సీపీ పనులు
- నగరంలో ఎటుచూసినా పలకరిస్తున్న అభివృద్ధి

12లో

పలువురు ఐఏఎస్‌ల బదిలీ

- శ్రీకాకుళం కలెక్టర్‌గా మనజీర్ జిలానీ సామూన్
- తిరుపతి కలెక్టర్‌గా లక్ష్మీశా నియామకం
- నంద్యాల జిల్లా కలెక్టర్‌గా శ్రీనివాసులు
- అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా ముట్టింబాకు అభిషిక్త్ కిషోర్

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో పలువురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి ఆదివారం ఉత్తర్వులిచ్చారు. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్‌గా ఉన్న ఎల్ఎస్ బాలాజీ రావును మునిసిపల్ శాఖ కమిషనర్ అండ్ డైరెక్టర్‌గా నియమించారు. నంద్యాల కలెక్టర్‌గా ఉన్న డాక్టర్ మనజీర్ జిలానీ సామూన్‌ను శ్రీకాకుళం కలెక్టర్‌గా బదిలీ చేశారు. తిరుపతి కలెక్టర్‌గా ఉన్న కె.వెంకటరమణా రెడ్డిని ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీగా నియమించింది. ప్రస్తుతం ఏపీ స్టేట్ హౌసింగ్ కార్పొరేషన్‌గా ఎండీగా ఉన్న డాక్టర్ జి.లక్ష్మీశాను తిరుపతి కలెక్టర్‌గా నియమించారు. ప్రకాశం జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఉన్న శ్రీనివాసులును నంద్యాల జిల్లా కలెక్టర్‌గా నియమించారు. రాష్ట్ర ఆర్థిక శాఖలో జాయింట్ సెక్రటరీగా ఉన్న

మిగతా 2వ పేజీలో ▶





నెల్లూరులో నిర్వహించిన సభలో చంద్రబాబు ప్రసంగిస్తున్న సమయంలోనే జనం లేక ఖాళీగా దర్శనమిస్తున్న కుర్చీలు

చంద్రబాబు ప్రసంగానికి ▸ కుర్చీలే అతిథులు!

నెల్లూరు, పత్తికొండలో 'రా.. కదలిరా' సభలు అట్టర్ ఫ్లాప్

- లక్ష మంది హాజరవుతారని టీడీపీ నాయకుల అంచనా
- నిండా ఏడెనిమిది వేల మంది కూడా హాజరు కాని పరిస్థితి
- చంద్రబాబు మాట్లాడుతుండగానే వెళ్లిపోయిన ప్రజలు
- జగన్‌ను ఓడించడానికి 5 కోట్ల మంది కలిసి రావాలని పిలుపు
- జన సమీకరణలో విఫలంపై స్థానిక నేతలకు బాబు చీవాట్లు

12లో

బాబు సభ వెలవెల



- గెలుపునకు కనీసం దరిదాపుల్లో కూడా చంద్రబాబు లేడు
- జిల్లాలో 2019 లాగా వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్ చేస్తుంది
- వ్యవసాయంపై ఎన్నిసార్లు సవాల్ చేసినా బాబు తోకముడుస్తున్నాడు
- మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

12లో



కిక్కిరిసిన 'కోట'

తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలోని కోటలో నిర్వహించిన సామాజిక సాధికార సభకు హాజరైన భారీ జనసందోహంలో ఓ భాగం

సామాజిక సాధికార నినాదంతో మార్మోగిన కోట పట్టణం

2లో

తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గంలోని కోట మండల కేంద్రంలో జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర జనంతో హోరెత్తింది. అశేషజనం తరలిరావడంతో పట్టణంలోని పుర వీధులు జనసంద్రంగా మారాయి. మహిళలు, యువత భారీ సంఖ్యలో పాల్గొని 'జై జగన్' నినాదాలు చేశారు. అనంతరం జరిగిన సభలో మంత్రులు, వైఎస్సార్‌సీపీ నేతలు మాట్లాడుతూ.. వైఎస్ జగన్ ప్రభుత్వం అమలు చేసిన పథకాలను.. వాటి ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు కలిగిన లబ్ధిని వివరించారు. చంద్రబాబు ఏనాడూ బీసీలను పట్టించుకోలేదని మండిపడ్డారు. కుటుంబాలను చీల్చడమే ఆ పార్టీల పని అని విమర్శించారు.



దేశంలో 'అమరావతి' అతిపెద్ద భూస్కామ్

చంద్రబాబు ఆరాటమంతా ఆ వర్గం కోసమే



ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి.విజయబాబు. చిత్రంలో మేధావులు, సామాజికవేత్తలు

- హైటెక్ సిటీ నిర్మాణంలోనూ ఇదే తరహా కుంభకోణం చేశారు
- మూడు రాజధానులకు ప్రధాన అడ్డంకి చంద్రబాబే
- ఆయన ఓడిపోయాక కక్షగట్టి రాష్ట్రాభివృద్ధికి కేసుల ద్వారా అడ్డుపడ్డారు
- రైతుల నుంచి తీసుకున్న భూములన్నింటినీ ప్రభుత్వపరం చేయాలి
- 'భ్రమరావతి కథలు' పుస్తకావిష్కరణ సభలో మేధావులు, సామాజికవేత్తలు

3లో

తీగ లాగితే.. టీడీపీ కదిలింది

- జీఎస్టీ ఎగవేతపై తనిఖీలు చేస్తే నల్ల డబ్బు కథ బహిర్గతం
- అక్రమాలకు కేరాఫ్ 'టీడీపీ' ఎమ్మెల్యే ఏలూరి కంపెనీ
- దర్యాప్తునకు సహకరించని నోవా అగ్రిటెక్.. డీఆర్ఐ సమన్లు
- ఛార్జ్‌షీట్ నమోదుకు కోర్టులో బాపట్ల పోలీసుల పిటిషన్ దాఖలు



సాక్షి, అమరావతి: నల్లధనం తీగ లాగితే టీడీపీ డొంక కదిలింది! పర్చూరు టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు చైర్మన్‌గా వ్యవహరిస్తున్న 'నోవా అగ్రిటెక్' జీఎస్టీ ఎగవేతపై తనిఖీలు నిర్వహిస్తే ఆ కంపెనీ కేంద్రంగా సాగిస్తున్న నల్లధనం బాగోతం బట్టబయలైంది. గుంటూరులోని నోవా అగ్రిటెక్ కంపెనీ భారీ ఆర్థిక అక్రమాలకు అడ్డాగా మారిందని రాష్ట్ర డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డీఆర్ఐ) తనిఖీల్లో వెల్లడైంది. వ్యాపార కార్యకలాపాల ముసుగులో షెల్ కంపెనీల ద్వారా నల్లధనాన్ని చలామణిలోకి తెచ్చి ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడినట్లు ఆధారాలతో నిగ్గు తేలింది. విచారణకు సహకరించకుండా మొండికేస్తున్న నోవా అగ్రిటెక్‌కు డీఆర్ఐ అధికారులు ఇప్పటికే నోటీసులు జారీ చేయగా

మిగతా 3వ పేజీలో ▶

నీటి వాటాలపైనా అడ్డం తిరిగిన తెలంగాణ

- కృష్ణా జలాల్లో వాటాలు పంచుతూ 2015 జూలైలో కేంద్రం తాత్కాలిక సర్దుబాటు
- 'బచావత్' అవార్డు ఆధారంగా ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయింపు
- ఆ ఒప్పందంపై సంతకాలు చేసిన ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు
- అదే ప్రాతిపదికన ఇప్పటివరకు నీటి పంపిణీ..
- బ్రిజేశ్ ట్రిబ్యునల్ అవార్డు వెలువడే వరకు పాత వాటాలే చెల్లుబాటు అవుతాయని కేంద్రం స్పష్టీకరణ
- ఈ తాత్కాలిక సర్దుబాటుకు తాజాగా తెలంగాణ 'నో'
- 'బ్రిజేశ్' అవార్డు వచ్చినా మార్పులకు ఆస్కారం లేదంటున్న నిపుణులు

2లో

ఇవిగో నవరత్నాల వెలుగులు

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నిర్విఘ్నంగా అమలు చేస్తున్న నవరత్న పథకాల ద్వారా కోట్లాది మంది జీవితాల్లో వెలుగు నిండింది. ఈ పథకాల వల్లే తాము ఆనందంగా జీవిస్తున్నామని ఊరూరా ప్రజలు సంతోషంగా చెబుతున్నారు. వారంతా ఏ విధంగా అభివృద్ధిపథం వైపు పయనిస్తున్నారో వారి మాటల్లోనే 'సాక్షి' మీ ముందుకు తెస్తోంది.

నా కాళ్లపై నిలబడ్డా



మాది మధ్య తరగతి కుటుంబం. తల్లిదండ్రులు లేకపోవడంతో అక్కే నాకు ప్రపంచం. అక్కకు పెళ్లై పిల్లలు కూడా ఉన్నారు. అక్కకు చేదోడు, వాదోడుగా ఉండాలనే ఉద్దేశంతో నేను పెళ్లి కూడా చేసుకోకుండా ఆమె వద్దే ఉంటున్నా. శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం మండలం బిర్లంగి గ్రామానికి చెందిన స్వయం శక్తి సంఘానికి అధ్యక్షురాలిగా ఉన్నాను. స్వయం శక్తి సంఘం బ్యాంకు లింకేజీ రుణం రూ.50 వేలు, స్త్రీనిధి ద్వారా లక్ష రూపాయలు రుణం తీసుకున్నా. ఈ సొమ్ముతో ఇంటి వద్దనే చిన్నపాటి పరిశ్రమ ఏర్పాటు చేసుకొని అక్క కుటుంబ సభ్యులతో కలసి అగరువత్తులు, ఫినాయిల్, కొవ్వొత్తులు తయారు చేస్తున్నాం. ఇంటి వద్దనే చిన్నపాటి స్టాల్‌ను ఏర్పాటు చేసి అమ్మకాలు చేస్తున్నాం. మా అక్క కొడుకులు ఒడిశాలోని బరంపురం, ఇచ్ఛాపురం ప్రాంతాలకు తీసుకువెళ్లి వాటిని అమ్ముకొస్తున్నారు. ప్రస్తుతం ఆదాయం బాగానే ఉంది. ఆసరా పథకం ద్వారా నాకు ఏటా రూ.18,750 చొప్పున వచ్చిన సొమ్ముతో మాకున్న ఎకరన్నర పంట పొలంలో ఆకు కూరలు, కూరగాయలు సాగు చేస్తున్నాం. మా ప్రాంతంలో వీటికి మంచి డిమాండ్ ఉండటంతో విక్రయాలు బాగానే జరుగుతున్నాయి. మా సంఘం ద్వారా మరో రూ.75 వేలు రుణం తీసుకుని కాయగూరల పెంపకాన్ని విస్తరించబోతున్నా. ఈ నెల నుంచే ఒంటరి మహిళకు ఇచ్చే పింఛన్ వస్తోంది. గత ప్రభుత్వ హయాంలో చాలా సార్లు పింఛన్ కోసం అధికారులు, ప్రజా ప్రతినిధుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోయింది. మా వలంటీర్ స్వయంగా వచ్చి దరఖాస్తు చేయించి, మంజూరు చేయించింది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మా కుటుంబం ఎప్పటికీ రుణపడి ఉంటుంది.

– దేవాకి భడిత్యా, బిర్లంగి
(మద్దిలి కేశవరావు, విలేకరి, ఇచ్ఛాపురం రూరల్)

కూలి పనులు మాని వ్యాపారం



మా ఆయన విజయనగరం జిల్లా రాజాం మండలం గడిముడిదాం గ్రామంలో కూలి పనులు చేసి కుటుంబాన్ని పోషించేవారు. వచ్చిన అరకొర ఆదాయంతో కుటుంబ పోషణ కష్టంగా ఉండేది. మాకు ఒక బాబు, ఒక పాప ఉన్నారు. వారిని చదివించాలంటే మాకు తలకు మించిన భారంగా మారింది. ఏదైనా వ్యాపారం చేద్దామంటే పెట్టుబడి ఇచ్చేందుకు ఎవరూ ముందుకు రాలేదు. ఈలోగా ఈ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో చాలా వరకు మా సమస్యలు పరిష్కారమయ్యాయి. మా పిల్లలను బడికి పంపించడం వల్ల అమ్మ ఒడి పథకం వర్తించింది. దాని ద్వారా ఏటా రూ.15 వేలు వంతున వస్తోంది. నాకు వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా ఏడాదికి రూ.8,200 చొప్పున వచ్చింది. ఆ మొత్తానికి స్త్రీ నిధి ద్వారా లక్ష రూపాయలు రుణం తీసుకుని సొంతంగా మా గ్రామంలో ఎరువుల వ్యాపారం ప్రారంభించాం. వైఎస్సార్ చేయూత పథకం ద్వారా ఏటా రూ.18,750 వచ్చింది. దానిని వ్యాపారానికి వినియోగించాను. ఇప్పుడు ప్రతి నెల రూ.6 వేలు వరకు ఆదాయం వస్తోంది. భార్యభర్తలిద్దరం కలిసి ఈ వ్యాపారాన్ని అభివృద్ధి చేస్తున్నాం. ఇప్పుడు మేము గౌరవంగా బతుకుతున్నామంటే దానికి కారణం జగనన్న ప్రభుత్వమే.

– ఏగిరెడ్డి లక్ష్మి, గడిముడిదాం
(వావిలపల్లి వెంకట దుర్గారావు, విలేకరి, రాజాం)

ప్రశాంతంగా జీవిస్తున్నాం



మా ఆయన అనకాపల్లి జిల్లా చోడవరం మండలం రాయపురాజుపేటలో ఎలక్ట్రికల్ పనులు చేస్తుంటారు. సంపాదన అంతంత మాత్రమే. మాకు ఒక బాబు, పాప ఉన్నారు. కుటుంబ పోషణే కష్టమవుతుండేది. ఇక పిల్లల చదువులు భారంగానే అనిపించేది. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత నా కుమార్తెకు 10వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అమ్మ ఒడి పథకం ద్వారా ఏడాదికి రూ.15 వేల వంతున మూడేళ్ల పాటు రావడం ఎంతగానో ఉపకరించింది. ఇప్పుడు ఆమె డిగ్రీలో జాయిన్ అయ్యింది. ఈ ఏడాది జగనన్న విద్యా దీవెన కింద డిగ్రీ ఫీజుతో పాటు, జగనన్న వసతి దీవెన పథకం ద్వారా ఒక విడత రూ.10 వేలు వచ్చింది. మా కుమారుడు మహేష్ పాలిటెక్నిక్ చదివిన సమయంలో విద్యా దీవెన వచ్చింది. ప్రస్తుతం ఇంజనీరింగ్ మూడో సంవత్సరం చదువుతున్నాడు. రెండో సంవత్సరానికి రూ.40 వేలు ఫీజు, వసతి దీవెన పథకం సొమ్ము రూ.10 వేల వంతున రెండేళ్లుగా అందింది. నేను డ్వాక్రా గ్రూపులో సభ్యురాలిగా ఉన్నాను. ఆసరా పథకం సొమ్ము మా అకౌంట్‌లో పడింది. చేయూత పథకం ద్వారా ఏటా రూ. 18,750 వంతున వస్తోంది. మాకు కొంత భూమి ఉంది. రైతు భరోసా మొత్తం ఏటా రూ.13,500 పడింది. ఈ విధంగా జగనన్న ప్రభుత్వం మా కుటుంబాన్ని ఎంతగానో ఆర్థికంగా ఆదుకుంది. దీంతో మా ఇద్దరు పిల్లల్ని ఉన్నత చదువులు చదివించుకోవడం మాకు కష్టం అనిపించలేదు.

– కోరిబిల్లి వెంకటి, రాయపురాజుపేట
(వేగి మహాలక్ష్మినాయుడు, విలేకరి, చోడవరం రూరల్)

కిక్కిరిసిన 'కోట'

సామాజిక సాధికార నినాదంతో మార్మోగిన పట్టణం



సభలో ఐక్యత చాటుతున్న వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నేతలు

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు అండగా సీఎం జగన్ : డిప్యూటీ సీఎం నారాయణస్వామి
- కుటుంబాలను చీల్చడమే ఆ పార్టీల పని: అనిల్‌కుమార్ యాదవ్
- చంద్రబాబు ఏనాడూ బీసీలను పట్టించుకోలేదు: బీద మస్తాన్‌రావు



తిరుపతి జిల్లా కోటలో జరిగిన సామాజిక సాధికార యాత్ర సభకు హాజరైన జనసందోహంలో ఓ భాగం

చిల్లకూరు: తిరుపతి జిల్లా గూడూరు నియోజకవర్గం కోట మండల కేంద్రంలో జరిగిన సామాజిక సాధికారత బస్సు యాత్ర జనంతో హోరెత్తింది. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో చేకూరిన సామాజిక సాధికారతను వివరించే క్రమంలో ఆదివారం నిర్వహించిన ఈ యాత్రకు అశేషజనం తరలిరావడంతో పట్టణంలోని పురవీధులు జనసంద్రంగా మారాయి. వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ ఎంపీ విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో గూడూరు వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేరిగ మురళీధర్‌తో పాటు ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పట్టణంలోని గోపాల్‌రెడ్డి విగ్రహం నుంచి సభాస్థలి వరకు ఆదివారం బస్సు యాత్ర సాగింది. 500 మీటర్ల ఈ యాత్ర చేయడానికి గంటకు పైగా సమయం పట్టింది. సభా వేదికపై ముందుగా డాక్టర్ బీఆర్ అంబేడ్కర్, జ్యోతిరావ్ పూలే, అల్లూరి సీతారామరాజు, వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి సభను ఆరంభించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి కళత్తూరు నారాయణస్వామి మాట్లాడుతూ.. సోనియా, చంద్రబాబులు అన్యాయంగా జగన్‌ను జైలుకు పంపారన్నారు. అయితే, ప్రజల ఆశీస్సులతో జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఐదేళ్లపాటు అట్టడుగున ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలను గుర్తించి వారికి అండగా నిలిచారన్నారు. పేద ప్రజల గుండెల్లో సీఎం జగన్ కొలువుదీరారన్నారు. గతంలో కోవర్టులుగా పనిచేసిన వారు మోసంచేసి పార్టీలు మారారని మండిపడ్డారు.

బాబుకు మళ్లీ ప్రతిపక్షమే..

అనంతరం, మాజీమంత్రి అనిల్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. దివంగత నేత వైఎస్సార్ పేరును చార్జిషీట్‌లో పెట్టిన పార్టీలు వస్తున్నాయని, వీరు కుటుంబాలను చీల్చడమే పనిగా పెట్టుకున్నారన్నారు. ఎంతమంది దత్తపుత్రులతో కలిసి వచ్చినా చంద్రబాబుకు మళ్లీ ప్రతిపక్షమే మిగులుతుందని ఎద్దేవా చేశారు. రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు మాట్లాడుతూ.. 30 ఏళ్లపాటు టీడీపీకి ఊడిగం చేసినా ఏనాడూ బీసీలకు చంద్రబాబు ప్రాముఖ్యత ఇవ్వలేదన్నారు. కనీసం రాజ్యసభకు బీసీలను పంపిన దాఖలాలూ లేవన్నారు. 56 నెలల సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ఐదుగురు బీసీలను రాజ్యసభకు పంపిన ఘనత వైఎస్సార్‌సీపీదేనన్నారు. ఇక ఆరువందల బూటకపు వాగ్దానాలను ఇస్తే ప్రజలు నమ్మి గెలిపించారని, వాటిలో పది కూడా అమలుచేయలేని దౌర్భాగ్య స్థితిలో చంద్రబాబు నిలిచిపోయారని పార్టీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఖాదర్‌బాషా విమర్శించారు. ఆ తర్వాత.. నెల్లూరు మేయర్ పొట్లూరి స్రవంతి మాట్లాడుతూ.. గిరిజన మహిళనైన తనను సీఎం జగనన్న ఉన్నత స్థానంలో కూర్చోబెట్టారని, ఇంతకన్నా సామాజిక సాధికారత ఎక్కడ ఉందన్నారు.

సీఎం నమ్మకాన్ని వమ్ము చేయను: మేరిగ

గూడూరు నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ మాట్లాడుతూ.. పార్టీ ఆవిర్భావం నుంచి సీఎం వైఎస్ జగన్ తనపై నమ్మకం ఉంచి పార్టీ, నామినేటెడ్ పదవులతో పాటు ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్‌గా అవకాశాలు కల్పించారని, తనపై ఉన్న నమ్మకాన్ని ఏనాడూ వమ్ముచేయనని అన్నారు. గతంలో గూడూరు ఎమ్మెల్యేగా నమ్మకంతో ఒకరిని ఎంపిక చేస్తే పార్టీలో గెలిచి రొమ్ముగుద్ది చంద్రబాబు పంచన చేరారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షులు నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కల్యాణచక్రవర్తి, ఎమ్మెల్యేలు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి, కిలివేటి సంజీవయ్య పాల్గొన్నారు.

ఆరోగ్యానికి రక్ష.. జగనన్న సురక్ష

- విజయవంతంగా కొనసాగుతున్న రెండో దశ జగనన్న ఆరోగ్య సురక్ష
- 10 లక్షల మందికి వైద్య సేవల చేరువలో సురక్ష–2
- గ్రామాలు, వార్డు స్థాయిల్లోనే ప్రజలకు స్పెషలిస్ట్ వైద్య సేవలు



సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టి.. ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి సత్వర చికిత్సలు చేయించే లక్ష్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'జగనన్న ఆరోగ్య సురక్ష' (జేఏఎస్) కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ నెల 2వ తేదీన రాష్ట్ర వ్యాప్తంగా రెండో దశ జేఏఎస్ కార్యక్రమాన్ని వైద్య శాఖ ప్రారంభించి.. 10 లక్షల మందికి వైద్య సేవల మైలు రాయికి చేరువైంది. నిర్దేశించిన షెడ్యూల్ మేరకు గ్రామాలు, పట్టణాల్లోని వార్డుల్లో సురక్ష శిబిరాలను నిర్వహిస్తూ.. స్పెషలిస్ట్ వైద్యుల ద్వారా చికిత్సలు అందిస్తున్నారు. శిబిరం వద్దే కంటి వైద్య పరీక్షలతోపాటు, ఈసీజీ, డెంగీ, మలేరియా వంటి ఇతర పరీక్షలను నిర్వహిస్తున్నారు.

9.48 లక్షల మందికి వైద్యం

ప్రతి జిల్లాలో మండలాలను విభజించి సగం మండలాల్లో మంగళవారం, మిగిలిన సగం మండలాల్లో శుక్రవారం శిబిరాలు నిర్వహిస్తున్నారు. పట్టణాలు, నగరాల్లో బుధవారం శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. 6 నెలల్లో రాష్ట్రమంతటా 13,954 శిబిరాలను నిర్వహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ నెలలో 3,583 శిబిరాలు నిర్వహించాల్సి ఉండగా.. ఇప్పటికే 2,838 నిర్వహించారు. శిబిరాల ద్వారా గ్రామాల్లో 6,94,596, పట్టణాల్లో 2,53,668 చొప్పున మొత్తంగా 9,48,264 మందికి ఉచిత వైద్య సేవలు అందించారు. ఒక్కో శిబిరంలో సగటున 334 మంది వైద్య సేవలు అందుకున్నారు. అత్యధికంగా అనంతపురం జిల్లాలో 58,474 మంది ఉచిత చికిత్సలు పొందారు. నంద్యాల జిల్లాలో 57,894, వైఎస్సార్ జిల్లాలో 51,735 మంది స్పెషలిస్ట్ వైద్య సేవలు అందుకున్నారు. శిబిరాల వద్దే లక్షకు పైగా స్పాట్ టెస్ట్‌లు నిర్వహించారు. వైద్య పరీక్షల నిర్వహణకు 7 రకాల కిట్లను, ఈసీజీ, ఇతర పరికరాలను శిబిరాల్లో అందుబాటులో ఉంచారు.

తొలి దశలో 60.27 లక్షలు

తొలి దశ జేఏఎస్ కార్యక్రమంలో 12,423 శిబిరాలను నిర్వహించిన ప్రభుత్వం 60,27,843 మందికి ఉచిత వైద్యసేవలు అందించింది. వైద్య సిబ్బంది 1.45 కోట్ల గృహాలను సందర్శించి ప్రజలను స్క్రీనింగ్ చేశారు. 6.45 కోట్ల వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరాల్లో పరిశీలించిన అనంతరం వైద్యులు 1,64,982 మందిని తదుపరి వైద్యం కోసం ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆస్పత్రులకు రెఫర్ చేశారు. వీరు ఆస్పత్రులకు వెళ్లి వైద్య సేవలు పొందేలా ప్రయాణ ఖర్చుల కింద రూ.500 చొప్పున ప్రభుత్వం సాయం చేసింది. రిఫరల్ కేసుల్లో బాధితులందరికీ ప్రభుత్వమే ఉచితంగా చికిత్సలు చేయించడంతో పాటు, చికిత్స తరువాతా అండగా నిలుస్తోంది.

యూరినరీ సమస్యకు పరిష్కారం



కొన్ని నెలలుగా యూరినరీ సమస్యతో బాధపడుతున్నాను. మా ఊళ్లో ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు చేసినప్పుడు స్పెషలిస్ట్ వైద్యులు వచ్చారు. శిబిరానికి వెళ్లి నా సమస్యను వైద్యులకు వివరించాను. విజయవాడ ఆస్పత్రికి రిఫర్ చేశారు. అక్కడ ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా వైద్యం చేస్తారని చెప్పారు. పీహెచ్‌సీ వైద్యులు, ఏఎన్‌ఎంల చొరవతో విజయవాడలోని ఆస్పత్రికి వెళితే అక్కడ ఉచితంగా సర్జరీ చేశారు.

– ఖాసీంవలి, దబ్బాకులపల్లి, ఎన్టీఆర్ జిల్లా

నిరంతరం ఫాలోఅప్



సురక్ష శిబిరాల్లో వైద్య సేవలు అందించి, అనంతరం కూడా బాధితుల ఆరోగ్యంపై నిరంతరం ఫాలోఅప్ ఉంచుతున్నాం.రిఫరల్ వైద్యం అవసరం గల వారిని స్థానిక ఫ్యామిలీ డాక్టర్, వైద్య సిబ్బందికి అనుసంధానం చేస్తున్నాం. సంబంధిత రోగి ఆస్పత్రికి వెళ్లి సేవలు పొందేలా సమన్వయం చేస్తున్నారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు కాలానుగుణంగా మందులు అందించడం, ఆరోగ్యం గురించి వాకబు చేస్తున్నాం. గుండె, కిడ్నీ, కాలేయం, క్యాన్సర్ సంబంధిత జబ్బుల బాధితులకు ఇళ్ల వద్దకే మందులను డెలివరీ చేస్తున్నాం.

– జె.నివాస్, కమిషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ

'కృష్ణపట్నం' కంటైనర్ టెర్మినల్ తరలిపోదు

పోర్ట్ సీఈవో జీజే రావు స్పష్టీకరణ



ముత్తుకూరు: శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా ముత్తుకూరు మండలంలోని అదానీ కృష్ణపట్నం పోర్ట్‌లో కంటైనర్ టెర్మినల్ తరలిపోయే ప్రసక్తే లేదని పోర్ట్ సీఈవో జీజే రావు స్పష్టం చేశారు. కృష్ణపట్నం పోర్ట్‌లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పోర్ట్ మూతపడుతుందని, కంటైనర్ టెర్మినల్ తరలిపోతుందని జరుగుతోన్న ప్రచారంలో వాస్తవం లేదని చెప్పారు. దేశంలో అదానీ గ్రూపునకు 14 పోర్ట్‌లు ఉన్నాయని, వీటిలో కొన్ని పోర్ట్‌ల్లో కార్గో తక్కువ ఉంటుందని, కొన్నిట్లో కార్గో ఎక్కువ ఉంటుందని, కార్గో తగ్గిన పోర్ట్‌లను మూసివేయడమనేది జరగదన్నారు. ప్రస్తుతం పోర్ట్‌లో 14 బెర్తులు ఉన్నాయని, కార్గో పెరిగే కొద్దీ బెర్తుల సంఖ్య కూడా పెంచుతామని తెలిపారు. పోర్ట్‌ను అభివృద్ధి చేయాలన్నదే 100 శాతం లక్ష్యమన్నారు. రాబోయే 4 ఏళ్లలో 100 మిలియన్ టన్నులు హ్యాండిల్ చేస్తామన్నారు. అందుకు తగ్గ కార్గో ఉందని తెలిపారు. ఈ దశలో కార్మికులను తగ్గించడం, తొలగించడం జరగదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన పరిశ్రమలు ఏర్పాటు చేస్తోందని, ఇండస్ట్రియల్ కారిడార్లు ఏర్పడుతున్నాయని తెలిపారు. ఈ దశలో కార్గో కూడా పెరుగుతుందన్నారు.

ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ ట్రయల్ రన్ విజయవంతం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో 30 లక్షల మందికిపైగా పేదలకు ఇచ్చిన ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్‌కోసం నిర్వహించిన ట్రయల్ రన్ విజయవంతమైంది. జగన్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించ తలపెట్టిన ఈ కార్యక్రమం ఒకటి, రెండు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ప్రారంభం కానుంది. సోమవారం నుంచే మొదలుకావాల్సి ఉన్నా, లక్షల సంఖ్యలో ఒకేసారి రిజిస్ట్రేషన్లు చేయాల్సి ఉండడంతో సాంకేతిక సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. అందుకే రెండు రోజుల నుంచి ట్రయల్ రన్ నిర్వహించి పలు రిజిస్ట్రేషన్లు డమ్మీగా చేశారు. ఎన్టీఆర్ జిల్లా, నున్న గ్రామ సచివాలయంలో అదనపు భూపరిపాలన ప్రధాన కమిషనర్ ఇంతియాజ్ ట్రయల్ రన్‌ను స్వయంగా పర్యవేక్షించారు. అన్ని జిల్లాల్లోనూ ట్రయల్స్ నిర్వహిస్తున్నారు. సోమవారం పైలట్‌గా కొన్ని చోట్ల రిజిస్ట్రేషన్లు చేయనున్నారు. ఆ తర్వాత నుంచి పూర్తిస్థాయిలో ఒకేసారి రిజిస్ట్రేషన్లు చేసేందుకు సిద్ధమవుతున్నారు.

పలువురు ఐఏఎస్‌ల బదిలీ

▶ మొదటి పేజీ తరువాయి

ముట్టుంబాక అభిషిక్త్ కిషోర్‌ను అన్నమయ్య జిల్లా కలెక్టర్‌గా నియమించారు. ఇతర ఐఏఎస్ అధికారులు బదిలీలు ఈ విధంగా ఉన్నాయి. త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఎన్నికల నిర్వహణతో సంబంధం ఉండి ఒక చోట మూడేళ్లుగా పనిచేస్తోన్న అధికారులను బదిలీలు చేయాల్సిందిగా కేంద్ర ఎన్నికల సంఘం(సీఈసీ) ఆదేశాల మేరకు ఈ బదిలీలను రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.

పేరు	ప్రస్తుత స్థానం	బదిలీ స్థానం
థామీమ్ అన్సారియా	వెయిటింగ్	కమిషనర్, శ్రీకాకుళం మున్సిపల్ కార్పొరేషన్
జీఆర్ అంబేద్కర్	డైరెక్టర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్	జేసీ, పార్వతీపురం మన్యం జిల్లా
రోణంకి కూర్మనాథ్	జేసీ, ఎస్‌పీఎస్ నెల్లూరు	డైరెక్టర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్
కేఎస్ విశ్వనాథ్	జేసీ, విశాఖ జిల్లా	అడిషనల్ కమిషనర్, గ్రేటర్ విశాఖ
కె.మయూర్ అశోక్	జేసీ, విజయనగరం జిల్లా	అడిషనల్ కమిషనర్, గ్రేటర్ విశాఖ
గోపాల కృష్ణ రోణంకి	అడిషనల్ డైరెక్టర్, ఎస్ఎస్ అండ్ ఎల్ఆర్	జేసీ, ప్రకాశం జిల్లా
ప్రవీణ్ ఆదిత్య	ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్, పోలవరం ప్రాజెక్ట్	జేసీ, కాకినాడ జిల్లా
ఇలాకియా	జేసీ, కాకినాడ జిల్లా	ప్రాజెక్ట్ అడ్మినిస్ట్రేటర్, పోలవరం ప్రాజెక్ట్
ఎస్ఆర్ గోవిందరావు	జేసీ, పార్వతీపురం మన్యం.	అడిషనల్ డైరెక్టర్, సర్వే ల్యాండ్ సెటిల్‌మెంట్స్
కె.కార్తీక్	జేసీ, అల్లూరి సీతారామరాజు జిల్లా	జేసీ, విజయనగరం జిల్లా
భావన	అడిషనల్ డైరెక్టర్, గ్రామవార్డు సచివాలయం	జేసీ, అల్లూరి సీతారామరాజు జిల్లా
డి.హరిత	కమిషనర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్	ఎండీ, ఏపీయూఎఫ్ఐడీసీ
ఆదర్శ్ రాజేంద్రన్	సబ్‌కలెక్టర్, నూజివీడు	జేసీ, ఎస్‌పీఎస్ నెల్లూరు
అదితి సింగ్	సబ్ కలెక్టర్, విజయవాడ	కమిషనర్, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్
జి.రేఖారాణి	వెయిటింగ్	కార్యదర్శి, పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ డిపార్ట్‌మెంట్

నీటి వాటాలపైనా అడ్డం తిరిగిన తెలంగాణ

- కృష్ణా జలాల్లో వాటాలు పంచుతూ 2015 జూలైలో కేంద్రం తాత్కాలిక సర్దుబాటు
- ట్రిబ్యునల్ అవార్డు ఆధారంగా ఏపీకి 512, తెలంగాణకు 299 టీఎంసీలు కేటాయింపు
- ఆ ఒప్పందంపై సంతకాలు చేసిన ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు
- అదే ప్రాతిపదికన ఇప్పటివరకు నీటి పంపిణీ..
- ట్రిబ్యునల్ అవార్డు వెలువడే వరకు పాత వాటాలే చెల్లుబాటవుతాయన్న కేంద్రం
- తాజాగా ఈ తాత్కాలిక సర్దుబాటును అంగీకరించబోమంటున్న తెలంగాణ

సాక్షి, అమరావతి: ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జునసాగర్‌లను కృష్ణా బోర్డుకు అప్పగించేందుకు కేంద్ర జల్ శక్తి శాఖ ఈనెల 17న నిర్వహించిన సమావేశంలో అంగీకరించి ఆ తర్వాత అడ్డం తిరిగిన తరహాలోనే.. కృష్ణా జలాల వాటాపైనా తెలంగాణ తొండాటకు దిగింది. బచావత్ ట్రిబ్యునల్ అవార్డు ప్రాజెక్టుల వారీగా చేసిన కేటాయింపుల ఆధారంగా.. ఆంధ్రప్రదేశ్‌కు 512.04, తెలంగాణకు 298.96 టీఎంసీల చొప్పున పంపిణీ చేస్తూ 2015 జూలై 18–19న కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక సర్దుబాటు చేసింది. దీనిని అంగీకరిస్తూ ఏపీ, తెలంగాణ జలవనరుల శాఖల ఉన్నతాధికారులు సంతకాలు చేశారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు ప్రతి ఏటా కేంద్రం ఏర్పాటు చేసిన తాత్కాలిక సర్దుబాటుపై కృష్ణా బోర్డులో చర్చించి.. దాని ప్రకారమే రెండు రాష్ట్రాలు నీటిని వినియోగించుకుంటున్నాయి. మరోవైపు కృష్ణా జలాల్లో సగం వాటా కావాలని గతంలో తెలంగాణ సర్కార్ డిమాండ్ చేసినా.. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ అవార్డు వెలువడే వరకూ పాత వాటాలే చెల్లుబాటు అవుతాయని కేంద్రం స్పష్టం చేసింది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా ఈ నీటి వాటాలపైనా అడ్డం తిరిగింది. కేంద్రం చేసిన తాత్కాలిక సర్దుబాటును అంగీకరించబోమని పేర్కొంది. ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేయాలని డిమాండ్ చేసింది. కానీ.. 1976 మే 31న బచావత్ ట్రిబ్యునల్ జారీ చేసిన అవార్డులో ప్రాజెక్టుల వారీగా నీటి కేటాయింపులు చేసింది. ఉమ్మడి రాష్ట్రానికి కేటాయించిన 811 టీఎంసీల్లో.. 1976కు ముందే పూర్తయిన ప్రాజెక్టులకు 749.16, ప్రతిపాదన దశలో ఉన్న జూరాలకు 17.84, శ్రీశైలం ఆవిరి నష్టాలకు 33 టీఎంసీల వాటా ఇచ్చింది. పునరుత్పత్తి కింద 11 టీఎంసీలు కేటాయించింది. వాటి ఆధారంగానే రెండు రాష్ట్రాలకు నీటిని పంపిణీ చేస్తూ 2015లో కేంద్రం తాత్కాలిక సర్దుబాటు చేసింది. అంతరాష్ట్ర నదీ జల వివాదాల చట్టం–1956లోని సెక్షన్–6(2) ప్రకారం.. కేడబ్ల్యూడీటీ–1 అవార్డు సుప్రీంకోర్టు డిక్రీతో సమానం. దాన్ని పునఃసమీక్షించడం చట్టవిరుద్ధం. అందుకే కేడబ్ల్యూడీటీ–2 వాటి జోలికి వెళ్లలేదు. 65 శాతం లభ్యత కింద ఉన్న మిగులు జలాలు 194 టీఎంసీలను ఉమ్మడి రాష్ట్రానికి కేడబ్ల్యూడీటీ–2 అదనంగా కేటాయించింది. వీటిని పరిశీలిస్తే.. బ్రిజేశ్‌కుమార్ ట్రిబ్యునల్ అవార్డు అమల్లోకి వచ్చినా.. బచావత్ ట్రిబ్యునల్ చేసిన కేటాయింపులు మారబోవని జలవనరుల నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

పాడేరు మెడికల్ కాలేజీ.. సిద్ధం

- ఓవైపు పనులు..మరోవైపు సేవలు
- శరవేగంగా పాడేరు వైద్యకళాశాల అభివృద్ధి పనులు

గిరిజనుల జీవన ప్రమాణాలు పూర్తిస్థాయిలో పరిపుష్టం చేసేందుకు ప్రభుత్వం శరవేగంగా చర్యలు తీసుకుంటోంది. పాడేరులో నిర్మిస్తున్న వైద్య కళాశాల పనులు ఓ వైపు వేగంగా పూర్తి చేస్తుండడంతో పాటు, ఆ స్థాయి వైద్య సేవలను ముందుగానే అందుబాటులోకి తెస్తోంది.



సాక్షి,పాడేరు:గిరిజనులకు ఉన్నత వైద్యసేవలు కల్పించడం లక్ష్యంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టింది. ప్రతిపక్ష నేత హోదాలో ఆయన పాడేరులో మెడికల్ కళాశాలను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే రూ.500కోట్లతో పాడేరులో మెడికల్ కళాశాల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు.ప్రస్తుతం 35ఎకరాల విస్తీర్ణంలో తలారిసింగి పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణంలో మెడికల్ కళాశాల,సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి,నర్సింగ్ కళాశాల భవన నిర్మాణాలు పూర్తి కావచ్చాయి. ఈఏడాదిలో మొత్తం అన్ని భవనాలను పూర్తి చేసే లక్ష్యంతో ఎన్‌సీసీ నిర్మాణ సంస్థ చురుగ్గా పనులు నిర్వహిస్తోంది.

జిల్లా జనరల్ ఆస్పత్రిగా పేరుమార్పు

వైద్య విధాన పరిషత్‌లో ఇంతవరకు పనిచేసిన పాడేరు జిల్లా ఆస్పత్రిని ప్రభుత్వం డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్‌లో ఇటీవల విలీనం చేసి జిల్లా జనరల్ ఆస్పత్రిగా పేరు మార్చారు. మెడికల్ కళాశాల నిర్మాణ పనులు పూర్తయ్యేందుకు ఇంకా గడువు ఉండడంతో ముందస్తుగానే పాడేరు జిల్లా జనరల్ ఆస్పత్రిలో 420 బెడ్‌లలో రోగులకు 24గంటల పాటు ఉన్నత వైద్యసేవలకు చర్యలు చేపట్టింది. పాడేరు జిల్లా ఆస్పత్రిలో అదనపు అంతస్తును యుద్ధ ప్రాతిపదికన ఇటీవల పూర్తి చేసి, అన్ని సదుపాయాలతో పడకలను అందుబాటులోకి తెచ్చింది. వీటిలో 50 ప్రత్యేకంగా గర్భిణులకు, మరో 50 మాతా శిశువుల ఆరోగ్యసేవలకు, 50 పడకలు రక్తహీనత సమస్య ఉన్న మహిళా రోగులకు కేటాయించనున్నారు.

జాతీయ వైద్యమండలి పరిశీలనకు ఏర్పాట్లు

జిల్లా జనరల్ ఆస్పత్రిలో అందుబాటులోకి తెచ్చిన 420 బెడ్‌లు,ఇతర సౌకర్యాలు,వైద్య నిపుణులు,అందించే సేవలను సమగ్రంగా పరిశీలించేందుకు జాతీయ వైద్య మండలి పర్యటించనుంది. ఈ మండలి పరిశీలన తరువాత మెడికల్ కళాశాలకు అనుబంధంగా జిల్లా జనరల్ ఆస్పత్రి సేవలు పూర్తిస్థాయిలో ప్రారంభం కానున్నాయి.

256 పోస్టుల భర్తీకి చర్యలు

మెడికల్ కళాశాల,అనుబంధ జిల్లా జనరల్ ఆస్పత్రులకు సంబంధించి వివిధ విభాగాల్లో 706 పోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ముందుగా 256 పోస్టుల భర్తీని కలెక్టర్ అధ్యక్షతన కమిటీ వేగవంతం చేసింది. మిగిలిన వైద్యులు,నర్సింగ్,ఇతర విభాగాల పోస్టులకు వైద్య ఆరోగ్యశాఖ త్వరలో నోటిఫికేషన్ జారీ చేయనుంది.

రోగులకు ఉన్నత వైద్యసేవలు

రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాల,అనుబంధ జిల్లా జనరల్ ఆస్పత్రి ద్వారా ఉన్నత వైద్యసేవలు అందించే లక్ష్యంతో చర్యలు తీసుకుంటోంది. భవనాల నిర్మాణాలతో సంబంధం లేకుండా 420 పడకలతో జిల్లా జనరల్ ఆస్పత్రిలో అన్ని వైద్యసేవలను అందుబాటులోకి తెచ్చాం. అన్ని విభాగాల వైద్యపోస్టుల భర్తీకి ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

– డాక్టర్ డి.హేమలతాదేవి, ప్రిన్సిపాల్,పాడేరు మెడికల్ కళాశాల

విధుల్లో వైద్య నిపుణులు

పాడేరు మెడికల్ కళాశాల,అనుబంధ జిల్లా జనరల్ ఆస్పత్రి ద్వారా జిల్లా ప్రజలకు నిరంతర ఉన్నత వైద్యసేవలు అందించే లక్ష్యంతో ముందస్తుగానే ప్రభుత్వం వైద్యులను నియమించింది. పాడేరు మెడికల్ కళాశాలలో ప్రిన్సిపాల్‌తో పాటు నలుగురు అసోసియేట్ ప్రొఫెసర్లు, ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు, 17మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లు ఉన్నారు.

‘అమరావతి’ దేశంలో అతిపెద్ద భూస్కామ్

చంద్రబాబు ఆరాటమంతా ఆ వర్గం కోసమే

రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత బాబుదే

‘భ్రమరావతి కథలు’ పుస్తకావిష్కరణ సభలో మేధావులు, సామాజికవేత్తలు

సాక్షి, అమరావతి : తన ఒక్కడి స్వప్రయోజనం కోసం టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అటు 29 గ్రామాల ప్రజలను ఇటు రాష్ట్రాభివృద్ధిని పణంగా పెట్టారని పలువురు మేధావులు, సామాజికవేత్తలు విమర్శించారు. అమరావతి దేశంలోనే అతిపెద్ద భూ కుంభకోణమని, ఇందులో రూ.లక్షల కోట్ల అవినీతి జరిగిందన్నారు. సమాజ నిర్మాణానికి మూల స్తంభంగా ఉండాల్సిన మీడియాలోని ఓ వర్గం కూడా ఆయనకు జత కలవడంతో రాష్ట్రానికి ముప్పు ఏర్పడుతోందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు బహిరంగ దోపిడీలకు తెగబడిన చంద్రబాబు అధికారం కోల్పోయాక రాష్ట్రాభివృద్ధికి అడుగడుగునా అటంకాలు కల్పిస్తున్నారని వారు ఆందోళన వ్యక్తంచేశారు. సీనియర్ జర్నలిస్ట్ అనిల్ గోపరాజు రచించిన ‘‘భ్రమరావతి కథలు’’ పుస్తకావిష్కరణ, ‘‘అమరావతి–మూడు రాజధానులు’’ అంశంపై విజయవాడలో ఆదివారం ప్రత్యేక సదస్సు జరిగింది. ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సదస్సులో పలువురు వక్తలు మాట్లాడారు. అధికారం కోల్పోయిన చంద్రబాబు కక్ష కట్టినట్లుగా వ్యవహరించి అడుగడుగునా రాష్ట్రాభివృద్ధికి అడ్డుపడ్డారని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వంపైనా వేయనన్ని కోర్టు కేసులు వేయించారని వారు గుర్తుచేశారు. ‘చంద్రబాబు ఓ మాయను సృష్టిస్తారు.. దాన్ని ఎల్లో మీడియా అది నిజమని ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తుంది. అందుకోసం రాష్ట్ర ప్రయోజనాలను సైతం నాశనం చేశారు’.. అని ఆరోపించారు. ‘అమరావతి’ పేరుతో చంద్రబాబు చేసిన మోసాలన్నీ సమగ్రంగా అనిల్ గోపరాజు చక్కగా వివరించారన్నారు. ఈ భూ కుంభకోణంలో చంద్రబాబుతో పాటు నారా లోకేశ్‌కు కూడా భాగం ఉందని.. గతంలో నారా బ్రాహ్మణి ఇన్వెస్ట్‌మెంట్ అసోసియేట్‌గా పనిచేసిన సింగపూర్ కంపెనీకే చంద్రబాబు అమరావతి మాస్టర్ ప్లాన్ ప్రాజెక్టును కట్టబెట్టారన్నారు. టీడీపీ తప్పుడు ప్రచారంతో ప్రజలు ముఖ్యంగా యువత అప్రమత్తంగా ఉండాలని సామాజిక కార్యకర్త రజనీ చౌదరి సూచించారు. సదస్సులో రాజకీయ విశ్లేషకుడు చింతా రాజశేఖర్, విద్యావేత్త డాక్టర్ జయప్రకాష్, ఆంధ్రా అడ్వకేట్స్ ఫోరం కన్వీనర్ బి. అశోక్‌కుమార్, నాయీ బ్రాహ్మణ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి తుళ్లూరు సూరిబాబు, అఖిల భారత బ్రాహ్మణ మహాసభ జోనల్ కార్యదర్శి కృత్తివెంటి చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాల విద్యార్థులకు ‘రాష్ట్రాభివృద్ధి–సంక్షేమం’పై పోటీలు నిర్వహించి నగదు బహుమతులు అందజేశారు. ఇక సదస్సులో వక్తలు ఏమన్నారంటే..



‘భ్రమరావతి కథలు’ పుస్తకాన్ని అవిష్కరిస్తున్న విజయ్‌బాబు, గౌతంరెడ్డి, అనిత్, కృష్ణంరాజు తదితరులు

బూర్జువా వ్యవస్థ ఏర్పాటుకు యత్నం

రాజకీయాల్లో అధికారాన్ని అడ్డుపెట్టి డబ్బు ఎలా సంపాదించాలో చంద్రబాబుకు బాగా తెలుసు. హైటెక్ సిటీ నిర్మాణంలోనూ మోసం చేశారు. ఇలా మోసాలు మొదలుపెట్టి, అమరావతి భూకుంభకోణంతో 100 తరాలకు సరిపడా ధనం పోగేసుకున్నారాయన. అంతేకాక.. ఈ ప్రాంతంలో మరో వర్గం ఉండకూడదని ఆరాటపడి చట్టాలు చేశారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టులాంటి బూర్జువా, జమీందారీ వ్యవస్థలను ప్రోత్సహించే ప్రయత్నం చేశారు. కానీ, సీఎం జగన్ దాన్ని భగ్నం చేశారు. బాబు అమరావతి ప్రాంత రైతులను సైతం నిలువునా ముంచారు. ఈ ప్రాంత రైతులకు, సీఆర్డీఏల మధ్య జరిగింది వ్యాపార ఒప్పందం మాత్రమే. అమరావతి రాజధానిగా గెజిట్ నోటిఫికేషన్ లేదు. అక్కడ భూ సమీకరణ ప్రక్రియ ఇంకా పూర్తికానందువల్ల రాజధానిగా గుర్తింపు ఉండదు.

– పి. విజయబాబు,
అధికార భాషా సంఘం అధ్యక్షుడు

ఈశ్వరన్, బాబు తోడు దొంగలు

చంద్రబాబు స్వార్థం లేకుండా ఏ పనీ చేయరు. అమరావతి కూడా అలాంటిదే. ఈయనలాంటి వ్యక్తే సింగపూర్‌కు చెందిన మంత్రి ఈశ్వరన్ కూడా. ఈ తోడుదొంగలకు ఎల్లో మీడియా జతకలిసి రాష్ట్ర ప్రజలను మోసంచేశాయి. దాంతో అక్కడ ఈశ్వరన్, ఇక్కడ బాబు ఇద్దరూ జైలుకెళ్లారు. రాష్ట్రాభివృద్ధిపై టీడీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారు. నిజానికి.. సర్వతోముఖాభివృద్ధితో ఆంధ్రప్రదేశ్ దేశానికే దిక్సూచిగా మారింది. వలంటీర్ వ్యవస్థ, సచివాలయాల ద్వారా పరిపాలనను, ప్రభుత్వ సేవలను మారుమూల గ్రామాల్లో ప్రజల ముంగిటకే సీఎం జగన్ తీసుకెళ్లారు.

– పి.గౌతంరెడ్డి, ఏపీ ఫైబర్‌నెట్ చైర్మన్

రాజధాని లేకపోవడం బాబు పుణ్యమే

రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన ఘనత చంద్రబాబుదే. ఇక్కడ 29 గ్రామాల మధ్య సన్నిహితులతో ఆయన ముందే భూములు కొనిపించారు. అక్కడ రాజధాని ఏర్పాటు చేయాలని నాటి కేంద్రంలోని కీలక వ్యక్తి సలహా ఇచ్చారు. దానికి అమరావతిగా ఓ పత్రికాధిపతి నామకరణం చేశారు. చంద్రబాబు మొత్తం పథకాన్ని అమలుచేశారు. వీరంతా ఒకే సామాజిక వర్గానికి చెందిన వారు. ప్రస్తుతం సింగపూర్‌లో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎస్.ఈశ్వరన్‌తో కలిసి చంద్రబాబు 1,691 ఎకరాల భూమిని ఆ దేశ కంపెనీలకు కట్టబెట్టే ప్రయత్నం చేశారు.

– వీవీఆర్ కృష్ణంరాజు,
ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు

రాజధాని ఎక్కడైనా ఉండొచ్చు

పరిపాలన కోసం రాజధాని అవసరం. అది రాష్ట్రం మధ్యలోనే కాకుండా ఎక్కడైనా ఉండొచ్చు. అక్కడ ప్రైవేటు వ్యక్తులు, నివాసాలు ఎక్కడా ఉండవు. అమెరికా రాజధాని వాషింగ్టన్ డీసీలో కేవలం అధ్యక్ష భవనం, పార్లమెంట్, వివిధ శాఖల కార్యాలయాలు మాత్రమే ఉంటాయి. న్యూఢిల్లీలో సైతం అలాగే ఉంటాయి. కానీ, అందుకు భిన్నంగా చంద్రబాబు కొత్త రాజధాని నగరం అమరావతి నిర్మిస్తామంటూ ప్రజలను మోసం చేశారు.

– కోడూరు కృష్ణారెడ్డి, నార్త్ అమెరికన్ తెలుగు అసోసియేషన్(నాటా) కో–కన్వీనర్

ఆ భూములు ప్రభుత్వపరం చేయాలి

ఎక్కడైనా రాజధానిని ప్రభుత్వ భూములు, అవి లేని పక్షంలో పంటకు పనికిరాని భూముల్లో ఏర్పాటు చేయాలి. అక్కడ ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులు, సిబ్బంది నివాసాలు మాత్రమే ఉండాలి. ప్రైవేటు వ్యక్తులకు స్థానం ఉండదు. రాజధాని ప్రాంతాలైన న్యూఢిల్లీ, చండీగఢ్‌లో కూడా భూములు ప్రభుత్వ ఆధీనంలోనే ఉన్నాయి. అమరావతి పేరుతో సమీకరించిన మొత్తం భూములను ప్రభుత్వపరం చేయాలి. యాజమాన్య హక్కులు ప్రభుత్వానికి మాత్రమే ఉండాలి. చంద్రబాబు ఒకే ఇంట్లో తగవులు పెట్టగల ఘనుడు. మోసం చేయడంలో దిట్ట. ముందే భూములు కొనిపించి రైతుల సంపదను బాబు కొల్లగొట్టారు.

– డీఎస్ఎన్‌వీ ప్రసాదబాబు,
జనవాహిని సామాజిక సంస్థ అధ్యక్షుడు

తీగ లాగితే.. టీడీపీ కదిలింది

▶ మొదటి పేజీ తరువాయి

కంపెనీ యాజమాన్యం, ప్రతినిధులపై ఎఫ్ఐఆర్ నమోదుకు బాపట్ల పోలీసులు సిద్ధమయ్యారు.

లెక్కా పత్రాలు లేవు

జీఎస్టీ ఎగవేస్తున్న కంపెనీల జాబితాను సేకరించిన కేంద్రం రాష్ట్రాలకు పంపింది. ప్రభుత్వ ఖజానాకు గండికొడుతున్న ఆ కంపెనీల్లో తనిఖీలు చేయాలని ఆదేశించింది. ఆ జాబితాలో ఉన్న నోవా అగ్రిటెక్ కంపెనీ కార్యాలయంలో సోదాలు నిర్వహించిన డీఆర్ఐ అధికారులు విస్తుపోయారు. జీఎస్టీ చెల్లింపులకు సంబంధించి నోవా కార్యాలయంలో ఒక్క రికార్డు కూడా లేదు. వ్యాపార కార్యకలాపాలకు సంబంధించిన రశీదులు, ఇన్వాయిస్‌లు, బ్యాంకు లావాదేవీలు వంటి వివరాలేవీ లేవు. రికార్డుల్లో మాత్రం చాలా మంది పేర్లు ఉండగా వారిలో సగం మంది ఉద్యోగులు కూడా కార్యాలయంలో లేకపోవడం గమనార్హం. జీఎస్టీకి సంబంధించిన పత్రాలేవీ రికార్డుల్లో లభించ లేదు. దీంతో నోవా అగ్రిటెక్ కంపెనీకి నోటీసులు జారీ చేసి బాధ్యులు వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని పేర్కొంటూ డీఆర్ఐ అధికారులు నోటీసులు జారీ చేశారు.

నల్లధనం కేరాఫ్ ‘నోవా’

నోవా అగ్రిటెక్ కార్యాలయంలో తనిఖీల సందర్భంగా లభ్యమైన ఓ డైరీ ఎన్నికల్లో టీడీపీ నేతల నల్లధనం పంపిణీ గుట్టును రట్టు చేసింది. 2019 ఎన్నికల్లో పర్చూరు నియోజకవర్గంలో ఎలా అక్రమాలకు పాల్పడ్డారో అందులో సవివరంగా ఉంది. నల్లధనం వెదజల్లి ఇతర ప్రాంతాల నుంచి దొంగ ఓటర్లను రప్పించడం, డబ్బు పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభపెట్టడం లాంటి వివరాలన్నీ అందులో ఉన్నాయి. వ్యవసాయ అనుబంధ కార్యకలాపాల కోసం నోవా కంపెనీని నెలకొల్పినట్లు టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు బుకాయించారు. కంపెనీ పేరిట భారీగా నల్లధనాన్ని చలామణిలోకి తెచ్చారు. ఆ కార్యాలయం నుంచి వ్యాపార కార్యకలాపాలు కాకుండా నల్లధనం చలామణి సాగిస్తున్నట్లు డైరీతో పాటు అక్కడ లభ్యమైన మరికొన్ని కీలక ఆధారాలు వెల్లడించాయి. అందుకోసమే కంపెనీ బ్యాంకు ఖాతాలను వినియోగిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. నోవాకు నగదు ఏ ఖాతాల నుంచి వస్తోంది? ఆదాయ వనరులు ఏమిటి? అనే వివరాలపై కంపెనీ ఉద్యోగులు మౌనం పాటిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై సమగ్రంగా విచారించాలని కోరుతూ కేంద్ర ఆదాయపన్ను శాఖ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, స్టాక్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా(సెబీ)లకు డీఆర్ఐ అధికారులు నివేదించారు. నోవా యాజమాన్యం, ప్రతినిధులపై ఎఫ్ఐఆర్ నమోదుకు అనుమతి కోరుతూ పోలీసుశాఖ బాపట్ల న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సోమవారం నిర్ణయాన్ని వెలువరించే అవకాశాలున్నాయని భావిస్తున్నారు. అనంతరం ఈ కేసులో విచారణను పోలీసులు వేగవంతం చేయనున్నారు. టీడీపీ ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, ఇతరులకు నోటీసులు జారీ చేసి విచారణకు హాజరు కావాలని ఆదేశించనున్నారు.



ముగ్గురు విద్యార్థుల దుర్మరణం

తాడేపల్లి రూరల్: కృష్ణా నదిలో ఈతకొట్టడానికి వెళ్లి ముగ్గురు విద్యార్థులు దుర్మరణం పాలైన ఘటన గుంటూరు జిల్లా తాడేపల్లి పరిధిలోని ప్రాతూరు దిగువ కృష్ణా నదిలో ఆదివారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. విజయవాడ పటమట పంటకాలువ రోడ్డులో నివాసముంటున్న భారతి, రాము దంపతుల కుమారుడు గగన్ సాయికృష్ణారెడ్డి (17) ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు. అదే ప్రాంతంలో నివాసముంటున్న సతీష్, వసుంధర దంపతుల కుమారుడు నాగసాయి కార్తీక్ (13), విజయవాడకు చెందిన ప్రశాంత్ (13), వారి స్నేహితుడు షాకు 8వ తరగతి చదువుతున్నారు. ఆదివారం సెలవు కావడంతో నలుగురు పటమట కరకట్ట నుంచి కృష్ణా నది ఇసుక తిన్నెల్లో నడుచుకుంటూ వెళ్లి నదిలో ఈతకు దిగారు. ఈత కొడుతున్న సమయంలో నాగసాయి కార్తీక్, ప్రశాంత్ గల్లంతయ్యారు. వారిని కాపాడేందుకు గగన్ సాయికృష్ణారెడ్డి లోపలకు వెళ్లి మునిగిపోయాడు. ఒడ్డున ఉన్న షాకు గమనించి పెద్దగా కేకలు వేయడంతో సమీపంలోని మత్స్యకారులు, పశువుల కాపరులు వచ్చి నదిలోకి దిగి ముగ్గురిని బయటకు తీసుకువచ్చారు. అప్పటికే వారు మృతి చెందారు. తాడేపల్లి సీఐ మధు ఘటనా స్థలానికి వెళ్లి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

సైన్స్ ఫెయిర్ ప్రారంభం

సాక్షి, అమరావతి: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థుల్లో శాస్త్రీయ జిజ్ఞాస పెంపొందించాలని, అప్పుడే విజ్ఞానవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఎస్.సురేశ్ కుమార్ అన్నారు. దక్షిణ భారత సైన్స్ ఫెయిర్ ఆదివారం విజయవాడలో ప్రారంభమైంది. ఏపీ, కర్ణాటక, తమిళనాడు, పాండిచ్చేరి, కేరళ, తెలంగాణ రాష్ట్రాల్లోని పాఠశాల విద్యార్థులు రూపొందించి, రాష్ట్రస్థాయిలో ఉత్తమంగా నిలిచిన 210 ప్రాజెక్టులను ప్రదర్శనకు ఉంచారు. ఈ ప్రదర్శనలో సురేశ్ కుమార్ మాట్లాడుతూ.. పాఠ్యాంశాలతో పాటు సైన్స్ క్లబ్‌ల నిర్వహణ, విజ్ఞాన యాత్రలు వంటి కార్యక్రమాలను ఉపాధ్యాయులు బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. సమగ్ర శిక్ష రాష్ట్ర ఎస్పీడీ బి.శ్రీనివాసరావు మాట్లాడుతూ.. పాఠాలతో పాటు ప్రయోగాలు, ప్రాజెక్టుల నిర్వహణను విధిగా నిర్వహిస్తే పిల్లల్లో శాస్త్రీయతను పెంపొందించ వచ్చునన్నారు. విశ్వేశ్వరయ్య ఇండస్ట్రియల్ టెక్నాలజీ మ్యూజియం డైరెక్టర్ కె.సాజు భాస్కరన్, ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ డాక్టర్ బి.ప్రతాప్‌రెడ్డి, కృష్ణాజిల్లా డీఈఓ తాహెరా సుల్తానా, సైన్స్ ఫెయిర్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.ఆర్. భాగ్యశ్రీ పాల్గొన్నారు.

టూరిజంలో ఏపీకి తృతీయ స్థానం

పర్యాటక శాఖ మంత్రి ఆర్‌కే రోజా

తడ: పర్యాటక రంగంలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ తృతీయ స్థానంలో ఉందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి ఆర్‌కే రోజా అన్నారు. బీములవారిపాళెం గ్రామంలో పులికాట్ సరస్సు ఒడ్డున ఏపీ టూరిజంశాఖ ఆధ్వర్యంలో ప్రైవేటు భాగస్వామ్యంలో నిర్మించిన పులికాట్ లేక్‌వ్యూ రిసార్టును మంత్రి ఆదివారం ప్రారంభించారు. తొలుత జ్యోతిని వెలిగించిన అనంతరం రిమోట్ ద్వారా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో ఇప్పటికే 40 టూరిజం యూనిట్లు నెలకొల్పామని తెలిపారు. హోటల్ రంగంలో దిగ్గజాలైన ఒబెరాయ్, నోవాటెల్ వంటి సంస్థల సహకారంతో రాష్ట్రంలో హోటల్ రంగాన్ని అభివృద్ధి చేస్తున్నట్టు వెల్లడించారు. కడప, పులివెందుల వంటి ప్రాంతాల్లో కూడా స్టార్ హోటళ్లు నెలకొల్పుతున్నామని తెలిపారు.

దత్త పుత్రిక పుట్టుకొచ్చింది

ఇప్పటి వరకు కాలం చెల్లిన తాత, పుత్రుడు, దత్త పుత్రుడు మాత్రమే ఉంటే ఇప్పుడు మరో దత్త పుత్రిక పుట్టుకొచ్చిందని మంత్రి రోజా విమర్శించారు. వీరంతా తెలంగాణలో ఇల్లు, ఓటు హక్కు పెట్టుకుని ఆంధ్రాలో రాజకీయం చెయ్యడం విడ్డూరంగా ఉందన్నారు. వీరంతా ఆంధ్రా ప్రజల మీద ప్రేమతో రాలేదని, ప్రజలకు మేలు చేసే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై విషం చిమ్మేందుకు కంకణం కట్టుకున్నారని మండిపడ్డారు. ఎన్నికల్లో సీట్ల మార్పులు, చేర్పులు సహజమని, టికెట్లు ఇస్తే దేవుడు, ఇవ్వకుంటే రాక్షసుడు అనడం సరికాదన్నారు. గతంలో ఎవరో ఒకర్ని పక్కన పెడితేనే కదా మనకు అవకాశం లభించిందనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని చెప్పారు. జనమంతా ‘ట్వంటీ ట్వంటీ ఫోర్ (2024)–జగనన్న వన్స్ మోర్’ అంటున్నారని తెలిపారు.



జ్యోతి వెలిగించి రిసార్టును ప్రారంభిస్తున్న మంత్రి రోజా

ఆక్వా రైతులకు బాబు చేసిందేమీలేదు

అప్సడా వైస్ చైర్మన్ వడ్డి రఘురాం

సాక్షి, అమరావతి: ఆక్వా రైతుల కోసం మాట్లాడే అర్హత చంద్రబాబుకు లేదని ఏపీ స్టేట్ ఆక్వాకల్చర్ అథారిటీ (అప్సడా) వైస్ చైర్మన్ వడ్డి రఘురాం అన్నారు. నెల్లూరులో నిర్వహించిన సభలో ఆక్వా రంగానికి తానేదో చేసినట్టు చంద్రబాబు చెప్పుకోవడంపై రఘురాం ఘాటుగా స్పందించారు. ఈ మేరకు విజయవాడలో ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. చంద్రబాబు హయాంలో ఆక్వా రంగం అన్నివిధాలా కుదేలైందని, ధరలు పతనమైనప్పుడు ఒక్క రైతును కూడా ఆదుకున్న దాఖలాలు లేవన్నారు. ఆక్వా రైతులకు యూనిట్ రూ.1.50కే విద్యుత్ సరఫరా చేసే ఆలోచన కూడా చంద్రబాబుకు రాలేదన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆక్వా రైతుల సంక్షేమమే లక్ష్యంగా అప్సడాతోపాటు ఏపీ సీడ్, ఫీడ్ యాక్ట్‌లను కూడా తీసుకొచ్చారన్నారు. ఆక్వా రంగం కోసం ప్రత్యేకంగా యూనివర్సిటీ ఏర్పాటు చేసిన ఘనత సీఎం జగన్‌కు దక్కుతుందన్నారు. ఎన్నికల్లో సీఎం జగన్ ఇచ్చిన హామీ మేరకు యూనిట్ రూ.1.50కే విద్యుత్ సరఫరా చేశారన్నారు. చంద్రబాబు ఎగ్గొట్టిన రూ.340 కోట్ల విద్యుత్ బకాయిలను చెల్లించడమే కాకుండా ఈ నాలుగున్నరేళ్లలో రూ.3,496 కోట్ల విద్యుత్ సబ్సిడీ భారాన్ని ప్రభుత్వం భరించి ఆక్వా రైతులకు అండగా నిలిచిందని గుర్తుచేశారు. ఆక్వా జోన్ విధానాన్ని తీసుకొచ్చి అమలు చేయడంలో చంద్రబాబు పూర్తిగా విఫలమయ్యారన్నారు. చంద్రబాబు హయాంలో అస్తవ్యస్తంగా మార్చిన ఆక్వా జోన్ విధానాన్ని సీఎం జగన్ సరిచేసి జోన్ పరిధిలో పదెకరాల లోపు రైతులకు విద్యుత్ సబ్సిడీ ఇస్తున్నారన్నారు.



నేటి నుంచి ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ

- విద్యుత్ సంస్థల ప్రతిపాదనలపై విశాఖలో ఈ నెల 31 వరకు బహిరంగ విచారణ
- నేరుగా హాజరు కాలేని వారి కోసం ‘వెబ్ లింక్’

సాక్షి, అమరావతి: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్సీ) ఆధ్వర్యంలో 2024–25వ ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ సంస్థలు ప్రతిపాదించిన వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరల నివేదికలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం సోమవారం నుంచి నాలుగు రోజుల పాటు విశాఖలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయం వేదికగా జరగనుంది. వర్చువల్ విధానంలో ఏపీఈఆర్సీ నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను ఏపీఈపీడీసీఎల్ ఇప్పటికే పూర్తి చేసింది. ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనేందుకు ఏపీఈఆర్సీతో పాటు ఇంధన శాఖ, ఏపీ ట్రాన్స్‌కో, ఏపీజెన్‌కో, సీపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు ఆదివారం విశాఖకు చేరుకున్నారు. ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జునరెడ్డి, సభ్యులు ఠాకూర్ రామ్ సింగ్, పీవీఆర్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ సంస్థల ప్రతిపాదనలకు సంబంధించిన సూచనలు, అభ్యంతరాలను వర్చువల్ విధానంలో స్వీకరిస్తారు. విద్యుత్ పంపిణీ సంస్థల చార్జీల ప్రతిపాదనలపై 63 మంది, ఏపీ జెన్‌కో ప్రతిపాదనలపై 8 మంది తమ అభిప్రాయాలను తెలియచేసేందుకు దరఖాస్తు చేసుకున్నారు. సోమవారం 17 మంది, మంగళవారం 23 మంది, బుధవారం 23 మంది, గురువారం 8 మంది తమ అభిప్రాయాలు తెలియజేస్తారు. ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనాలనుకునే వారు తమ సమీప విద్యుత్ ఎస్ఈ, ఈఈ కార్యాలయాలను సంప్రదించి ఏపీఈఆర్సీ అనుమతితో హాజరయ్యే అవకాశం కల్పించారు. రోజూ ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4.30 వరకు జరగనున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు https://www.apeasternpower.com/ apercpublic-hearing వెబ్‌లింక్ ద్వారా ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించవచ్చు.





మనిషనేవాడు కేవలం దేవుడి తప్పా?
లేక దేవుడే మనిషి చేసిన తప్పా?
– ఫ్రెడరిక్ నీషే

సాక్షి
సోమవారం, 29 జనవరి 2024

ఏది సత్యం? ఏదసత్యం?

'ఏకం సత్ విప్రాః బహుధా వదంతి' అనేది ఉపనిషత్ వాక్యం. ఉన్నది ఒకటే సత్యం. దానినే పండితులు అనేక రకాలుగా చెబుతారని దీని అర్థం. వెలుతురు ఉన్న లోకంలో చీకటి ఉన్నట్లే, వసంతం ఉన్న ప్రకృతిలో శిశిరం ఉన్నట్లే సత్యం ఉన్న ప్రపంచంలో అసత్యం కూడా ఉనికిలో ఉంటుంది. అది సహజం. 'సత్యమేవ జయతే'– ఇది కూడా ఉపనిషత్ వాక్యమే! మన దేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిన రోజున ఈ వాక్యాన్ని జాతీయ ఆదర్శంగా స్వీకరించాం. 'సత్యం బ్రూయాత్ ప్రియం బ్రూయాత్/ న బ్రూయాత్ సత్యమప్రియం/ ప్రియంచ నానృతం బ్రూయాత్/ ఏష ధర్మ స్సనాతనః'– ఇది సుభాషిత శ్లోకం. ఎప్పుడూ సత్యాన్నే పలకాలి. సత్యాన్ని ప్రియంగా పలకాలి. సత్యమే అయినప్పటికీ అప్రియంగా పలుకరాదు. ప్రియమైనదే అయినంత మాత్రాన అసత్యాన్ని పలుకరాదు. ఇదే సనాతన ధర్మం అని ఈ శ్లోకానికి అర్థం. అనాదిగా ప్రచారంలో ఉన్న ఉపనిషత్ వాక్యాలను, సుభాషిత శ్లోకాలను గమనిస్తే, అవన్నీ సత్యం పట్ల నిబద్ధతకు అద్దం పడతాయి. సత్యం కోసం సర్వస్వాన్నీ వదులుకున్న సత్యహరిశ్చంద్రుడి కథ మన జాతిపిత మహాత్మా గాంధీ సహా ఎందరికో ఆదర్శప్రాయం.

మరి సత్యసంధతపై ఇంత కట్టుదిట్టమైన పునాదులు ఉన్న మన దేశం నలుచెరగులా నిరంతరం సత్య వాక్కులే వినిపిస్తూ ఉండాలి కదా! సత్యమే వర్ధిల్లుతూ ఉండాలి కదా! అలా అనుకుంటే అది అమాయకత్వమే! దీపం కింద నీడలా సత్యాన్ని అంటిపెట్టుకుని అసత్యమూ ఉంటుంది. సత్యానిదే అంతిమ విజయం కావచ్చు గాక, కాని అప్పుడప్పుడు అసత్యం బలం పుంజుకుని లోకంలో అనర్థాలకు కారణమవుతుంది.

అసత్యం తెచ్చిపెట్టే అనర్థాలకు ఉదాహరణలు మన రామాయణ, మహాభారతాల్లో దొరుకుతాయి. రామబాణం తాకినప్పుడు మాయలేడి రూపంలోని మారీచుడు 'హా సీతా! హా లక్ష్మణా!' అంటూ రాముడి గొంతుతో ఆర్తనాదాలు చేసి, సీతాపహరణానికి కారకుడయ్యాడు. కురుక్షేత్ర సంగ్రామంలో ధర్మరాజు 'అశ్వత్థామ హతః' అని బిగ్గరగా పలికి, భేరీనాదాలు మోగే సమయంలో 'కుంజరః' అని గొణిగి ద్రోణాచార్యుడి మరణానికి కారకుడయ్యాడు. అబద్ధం చేసే అలజడి మార్మోగే సమయంలో మనకు మెదడు పనిచేయదు. వెనువెంటనే నిజాన్ని తెలుసుకోగల వ్యవధి ఉండదు. నిజాన్ని తెలుసుకునే వ్యవధిలోగానే అబద్ధం నానా అనర్థాలను కలిగిస్తుంది.

అసత్య ప్రచారం అట్టహాసంగా సాగుతున్నప్పుడు సత్యమేదో, అసత్యమేదో తేల్చుకోవడం దుస్సాధ్యంగా మారుతుంది. పత్రికలు మొదలయ్యాక ఆధునిక ప్రపంచంలో అసత్య ప్రచారం బలం పుంజుకోవడం మొదలైంది. అబద్ధాలకు పత్రికలు ఊతమివ్వగల అవకాశాలను తొలి తరాల్లోనే కొందరు రాజకీయవేత్తలు గుర్తించారు. పత్రికల ద్వారా అబద్ధాలను ప్రచారం చేయడాన్ని హిట్లర్ అనుయాయి గోబెల్స్ ఒక కళలా సాధన చేశాడు. 'ప్రజాభిప్రాయాన్ని మలచే కార్యక్రమాన్ని పర్యవేక్షించే పూర్తి అధికారం రాజ్యానికి ఉంది' అనేది గోబెల్స్ జ్ఞానగుళిక. రెండో ప్రపంచ యుద్ధకాలంలో నాజీ నిరంకుశ రాజ్యానికి గొంతునిచ్చిన గోబెల్స్‌ను ఆరాధించేవారు ప్రపంచంలో నేటికీ ఉన్నారు. నిజానికి ఇప్పుడు గోబెల్స్‌కు బాబుల్లాంటి వాళ్లు పుట్టుకొచ్చారు. ఇలాంటి పరిస్థితులను చూడటం వల్లనే కాబోలు 'ఏది పుణ్యం, ఏది పాపం/ ఏది సత్యం, ఏదసత్యం? / ఏది నరకం, ఏది నాకం?/ ఓ మహాత్మా, ఓ మహర్షీ!' అని వాపోయాడు మహాకవి.

ఇది హైటెక్కు టమారాల యుగం. ఇది సమాచార విప్లవశకం. స్మార్ట్‌ఫోన్ల ఆవిష్కరణతో ప్రపంచం పిడికిట్లో ఇమిడిపోయిన కాలం. క్షీరనీర న్యాయంగా అబద్ధాల నుంచి నిజాలను వేరు చేయగల హంసలు బొత్తిగా కరవైపోతున్న రోజులివి. నిజం వేషాన్ని ధరించిన అబద్ధాన్ని గుర్తించడం అగ్నిపరీక్షగా మారిన రోజులివి. సమాచార ప్రచారానికి ఒకప్పుడు వార్తాపత్రికలు, రేడియో మాత్రమే ఆధారంగా ఉండేవి. ఇప్పుడు ఇరవై నాలుగు గంటలూ ప్రసారాలతో ఊదరగొడుతున్న టీవీ చానళ్లు, నిరంతర కథనాలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వార్తా వెబ్‌సైట్లు, వీటికి తోడుగా సామాజిక మాధ్యమ సాధనాలు అనుక్షణం జనాల మీదకు పుంఖాను పుంఖాలుగా సమాచారాన్ని వదిలిపెడుతున్నాయి. వరద ఉద్ధృతి ఉప్పొంగినప్పుడు జలప్రవాహంతో పాటు చెత్తా చెదారం కొట్టుకొస్తుంటాయి. నిర్విరామంగా సాగే నిరంతర సమాచార ప్రవాహంలో సత్యంతో పాటు అర్ధసత్యాలు, అసత్యాలు కూడా అలాగే కొట్టుకొస్తుంటాయి. గుట్టలు గుట్టలుగా పోగుపడుతున్న అసత్యాలు, అర్ధసత్యాల అడుగున సత్యం కనుమరుగుగా ఉంటుంది.

సత్యాన్ని మరుగుపరచేలా సాగుతున్న అసత్యాల, అర్ధసత్యాల సమాచార ప్రవాహం సమాచార కాలుష్యాన్ని పెంచుతోంది. సమాచార కాలుష్యం ప్రపంచానికే పెనుముప్పుగా పరిణమిస్తోంది. అబద్ధాల రణగొణల మధ్య నిజాల గొంతు వినిపించకుండా పోతున్న పరిస్థితి ఏర్పడుతోంది. తప్పుడు సమాచారం ప్రపంచ దేశాలకు ప్రమాదకరంగా మారుతోందని ఇటీవల ప్రపంచ ఆర్థిక వేదిక తన 'గ్లోబల్ రిస్క్ రిపోర్ట్–2024'లో వెల్లడించింది. అసత్యాలు, అర్ధసత్యాలతో హోరెత్తిస్తున్న తప్పుడు సమాచారం ప్రపంచ దేశాల్లో ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించడమే కాకుండా, రాజకీయ అస్థిరతకు, అశాంతికి, హింసకు, ఉగ్రవాదానికి దారితీస్తుందని ప్రపంచ ఆర్థిక వేదిక సమర్పించిన ఈ నివేదిక హెచ్చరించింది. 'సత్యమేవ జయతే' అని జాతీయ ఆదర్శంగా చెప్పుకుంటున్న మన భారతదేశమే తప్పుడు సమాచారం వ్యాప్తిలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలవడం వర్తమాన విషాదం.

తప్పుడు ప్రచారాలపై పాత్రికేయ అస్త్రం

కామెంట్



కరణ్ థాపర్

ఉద్దేశపూర్వకమైన తప్పుడు ఆరోపణల వెనుక ఉన్న వాస్తవాలు ఇవీ అని వెల్లడించడం ఉత్తమమైన పాత్రికేయ విలువలకు ప్రామాణికం అవుతుంది. అటువంటి ఒక ప్రామాణిక గ్రంథమే సీనియర్ జర్నలిస్టులు రాసిన 'లవ్ జిహాద్ అండ్ అదర్ ఫిక్షన్స్: సింపుల్ ఫ్యాక్ట్స్ టు కౌంటర్ వైరల్ ఫాల్స్‌హుడ్స్'! పుస్తకం పేరులో కనిపిస్తున్న 'అదర్ ఫిక్షన్స్' ఏమిటంటే... పాపులేషన్ జిహాద్, బలవంతపు మతమార్పిళ్లు, ముస్లింలను బుజ్జగించడం లాంటి అసత్య ప్రచారాలు. వాస్తవాల నిర్ధారణకు క్షేత్రస్థాయిలో నుండి, మీడియా వార్తల తవ్వకాల నుండి సంగ్రహించిన కచ్చితమైన పరిశోధనాంశాలతో హాస్యాస్పదమైన అభియోగాలను రచయితలు బట్టబయలు చేశారు. 2014 తర్వాత 'గో–సంబంధ దాడులు' ఎంత పెరిగాయో కూడా ఈ పుస్తకం చూపిస్తుంది.

ఒకవేళ మీకు కూడా నాలాగే భారతీయ పాత్రికేయ వృత్తి వైఖరులపై నిరాశ మొదలై ఉంటే, కనుచూపు మేరలో భూమ్యాకాశాలు కలిచేచోట ఒక శుభవార్త ఉందని తెలుసుకుని మీరెంతగానో సంతోషిస్తారు. అది టీవీ న్యూస్ ఛానెల్ కోసమో లేదా వార్తాపత్రిక కోసమో జరిగిన పనైతే కాదు. నిజానికి అదొక పుస్తకం. ఆ పుస్తకం అత్యున్నత పాత్రికేయ ప్రమాణాలను కలిగివుండి, ఖ్యాతిని కోల్పోతున్న వృత్తిపై విశ్వాసాన్ని పాదుగొల్పే ఒక గణనీయ పునరుద్ధరణ. ఈ రోజు నేను ఆ పుస్తకం వైపు మీ దృష్టిని మరల్చాలని అనుకుంటున్నాను.

'లవ్ జిహాద్ అండ్ అదర్ ఫిక్షన్స్: సింపుల్ ఫ్యాక్ట్స్ టు కౌంటర్ వైరల్ ఫాల్స్‌హుడ్స్' అనే ఆ పుస్తకాన్ని ఇద్దరు మాజీ ఎన్డీ టీవీ జర్నలిస్టులు శ్రీనివాసన్ జైన్, మరియమ్ అలావీ; 'స్క్రోల్' ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ సుప్రియా శర్మ కలిసి రాశారు. పుస్తకం పేరులో కనిపిస్తున్న 'అదర్ ఫిక్షన్స్' ఏమిటంటే... పాపులేషన్ జిహాద్, బలవంతపు మతమార్పిళ్లు, ముస్లింలను బుజ్జగించడం, ఇంకా సోకాల్డ్... 'పింక్ రివల్యూషన్'.


ప్రతి కేసులోనూ మొదట ఈ పుస్తక రచయితలు ఉద్దేశపూర్వకమైన తప్పుడు ఆరోపణల వెనుక ఉన్న వాస్తవాలు ఇవీ అని వెల్లడిస్తారు. ఆ తర్వాత వాస్తవాల నిర్ధారణకు క్షేత్రస్థాయిలో నుండి, మీడియా వార్తల తవ్వకాల నుండి సంగ్రహించిన కచ్చితమైన పరిశోధనాంశాలతో హాస్యాస్పదమైన ఆ అభియోగాలను బట్టబయలు చేస్తారు. లేదా ఆ ఆరోపణల్లోని అవాస్తవాలను ధ్వంసం చేస్తారు.

పుస్తకం గురించి నేను చెప్పవలసి ఉన్నదానిలో ఇంతకుమించి ఒక్కమాటైనా చెప్పకుండా నేను జాగ్రత్త పడాలనుకుంటున్నాను. మీకై మీరు చదవవలసిన అవసరం ఉన్న పుస్తకం ఇది. తనని చదివించుకునేలా చేస్తుంది. మిమ్మల్ని ఒప్పించేలా చదివిస్తుంది. అయినా గానీ, మీ ఆకలిని నన్ను కాస్త రెచ్చగొట్టనివ్వండి.

లవ్ జిహాద్‌పై ఈ పుస్తక రచయితలు విశ్వ హిందూ పరిషత్ అంతర్గత పత్రిక ప్రత్యేక సంచిక ప్రచురించిన జాబితాలోని కేసులను విశ్లేషించారు. ''లవ్ జిహాద్‌పై అందుబాటులో ఉన్న ఏకైక సమగ్ర సాక్ష్యాధార సమాచారం అదొక్కటే''. అయితే నిజానికది, ''147 వార్తా కథనాల క్రమానుగత కూర్పు మాత్రమే''. ఆ కూర్పులో మొదటి కేసు 2011 నవంబరు నాటిది, చివరి కేసు 2020 సెప్టెంబర్ లోనిది.

వాటిల్లో డెబ్బై మూడు, అంటే సగానికి సగం కేసులు 'వాస్తవాలకు నిలబడనివి'. ''అవన్నీ లింకులు తెగినవి, చెప్పిందే చెప్పినవి, భారతదేశానికి సంబంధం లేనివి''. తక్కిన డెబ్బై నాలుగు... ''మోసం, అపహరణ, విడిచిపెట్టటం, అత్యాచారం, హత్య మొదలైన వాటితో సహా లింగ సంబంధ నేరాల విస్తృత సమాచారం. ''అన్నిటిలోనూ ఉమ్మడిగా ఉన్నది ఒకటే. నిందితుడు ముస్లిం, బాధితురాలు హిందువు'' అని రచయితలు పేర్కొన్నారు. లవ్ జిహాద్ లక్ష్యం హిందూ మహిళల్ని మాయచేసి, మభ్యపెట్టి మతం మార్చడమే అయితే ఈ ఉదాహరణలు కేసును బలహీన పరుస్తాయి.





2014 తర్వాత ''గో–సంబంధ దాడులు'' ఎంతలా విపరీతంగా పెరిగాయో కూడా ఈ పుస్తకం చూపిస్తుంది. ''ఇంటర్నెట్‌లోని మీడియా ఆర్కైవ్స్‌ను ఉపయోగించి మేము రెండు కాలాల వ్యవధిలో... 2009 నుండి 2014 వరకు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ హయాంలో, 2014లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రమాణ స్వీకారం చేసిన నాటి నుంచి 2023 మే వరకు... జరిగిన గో–సంబంధ దాడుల సంఖ్యను లెక్కించాం'' అని పుస్తక రచయితలు వెల్లడించారు.

నిజం ఏమిటో తెలిసిన కొద్దిమందికి ఆ లెక్కలు ఆశ్చర్యం కలిగించవు. తెలియని ఎక్కువమంది మాత్రం నమ్మలేనట్లు చూస్తారు. ''2009–2014 మధ్య ఒకే ఒక గో–సంబంధ హింసాత్మక సంఘటనను మేము కనుగొన్నాము.'' ఆ కేసులో కూడా, ''దాడి వీహెచ్‌పీ నేతృత్వంలో జరిగింది''. అందుకు భిన్నంగా, ''2014 నుంచి 2023 మే వరకు అలాంటి గో–సంబంధ దాడులు 136 వరకు జరిగినట్లు మా లెక్కల్లో తేలింది. ఆ దాడుల్లో 66 మంది మరణించారు. 284 మంది గాయపడ్డారు. హతులైన వాళ్లలో కనీసం 70 శాతం మంది ముస్లింలే'' అని వారు వివరాలు పొందుపరిచారు.

ద్వేషపూరిత ప్రసంగాల విస్తృతిపై ఈ రచయితలు బహిర్గతపరచిన వివరాలను కూడా మీకు చెబుతాను. ''2009–2014 మధ్య కాంగ్రెస్ హయాంలో దాదాపుగా 25 వరకు అలాంటి ద్వేష ప్రసంగాలు మా లెక్కకు అందాయి. ఆ సంఖ్య బీజేపీ హయాంలో ప్రముఖ వ్యక్తులు చేసిన విద్వేష ప్రసంగాలతో కలిపి 460కి చేరుకుంది''. అంటే తొమ్మిది రెట్ల దూకుడు!

మీలో చాలామంది లవ్ జిహాద్, పాపులేషన్ జిహాద్, బలవంతపు మతమార్పిళ్ల వంటి అపోహల్ని నమ్మకపోవచ్చు. ముస్లింల బుజ్జగింపు జరుగుతోందంటే మాత్రం బహుశా మీలో ఎక్కువమంది నమ్మే అవకాశమైతే ఉంది. అప్పుడైతే మీరు ఆ అంశానికి సంబంధించిన అధ్యాయాన్ని ఈ పుస్తకంలో తప్పనిసరిగా చదవాలి. అందులో రచయితలు ఈ బుజ్జగింపు అభియోగాన్ని అక్షరాలా తుడిచిపెట్టేశారు. ఎంత ప్రభావవంతంగా వారు ఆ పని చేశారన్నది కనిపెట్టే విషయాన్ని మీకే వదిలేస్తాను. కానీ వారిచ్చిన ముగింపులలో ఒకదాని గురించి చిన్న ముక్క చెబుతాను. ''హిందూ రైట్‌వింగ్ పారబడింది. ముస్లింలు కాంగ్రెస్ బుజ్జగింపులకు దూరంగా ఎక్కడో అట్టడుగున ఉండిపోయారు. కాంగ్రెస్ దేనికైనా దోషిగా నిలబడిందీ అంటే... ఆ దోషం... అంత సుదీర్ఘంగా అధికారంలో ఉండి కూడా ముస్లింలను పైకి తేవటంలో విఫలం అవటమే'' అని రచయితలు వ్యాఖ్యానించారు.

చిన్నపాటి ధార్మిక ఉపన్యాసంతో నేనిది ముగిస్తాను. సత్యాన్ని చూడకూడదని అనుకునేవారు, అంధులుగానే ఉండిపోయేందుకు ప్రాధాన్యం ఇచ్చేవారు ఈ పుస్తకం చదవకండి. ఎందుకంటే అది వారి నిరాధారమైన భ్రమల్ని పటాపంచలు చేస్తుంది. కానీ నిజం ఏమిటో తెలుసుకోగోరే యథార్థవాదులకు ఇది చదవవలసిన పుస్తకం. వాస్తవాలను సరళంగా, పూత పూయని పదాలతో తేలిగ్గా జీర్ణమయ్యేలా మీకు ఈ పుస్తకం చెబుతుంది. అంతే తేలిగ్గా మీరు పుస్తకం లోపలి విషయాలను అంగీకరించ గలుగుతారని నేను ఆశిస్తున్నాను.

వ్యాసకర్త సీనియర్ జర్నలిస్ట్

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

మనుషులు కాదా?



మొత్తం అఫ్గానిస్తాన్ కంటే ఒక్క పాకిస్తానీయుడి ప్రాణాలు విలువైనవి అని (పాకిస్తాన్) జనరల్ అసీమ్ మునీర్ అన్నారు. ఇలా అనడం ద్వారా, గత ఏడు దశాబ్దాలలో ఇంకెవరూ పాక్–అఫ్గాన్ సంబంధాలను చెడగొట్టలేనంతగా చెడగొట్టారు. ఇది మునీర్ సిద్ధాంతమా?

– తిలక్ దేవేశర్, రచయిత

ఇంత అవమానమా?



'భారతదేశానికి 1947 నుంచీ దేహం ఉంది. 2024లో ఆత్మను పొందింది' అని చెప్పే తీర్మానాన్ని కేంద్ర క్యాబినెట్ ఆమోదించింది. అంటే, 75 ఏళ్లుగా మనం ఆత్మలేని దేహాలం, కేవలం రాజకీయ మాంసాన్ని ఈడ్చుకుంటూ వస్తున్నామా? నా ప్రియమైన దేశం గురించి ఎవరూ ఇంత అవమానకరంగా, అప్రతిష్ఠపాలు చేసేలా మాట్లాడటం ఎప్పుడూ వినలేదు. విషాదం!

– సందీప్ మనుధానె, విద్యావేత్త

అంటగడుతున్నారా?



ప్రధానిగా మోదీ హయాంలో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఏడు సార్లు ఇండియాకు వచ్చారు. ఈ ఏడుసార్లూ ఫ్రెంచ్ మిలిటరీ ఉత్పత్తులు, ముఖ్యంగా రఫేల్‌కు సంబంధించిన భారీ కొనుగోళ్లను ఇండియా జరిపింది. ఎందుకు? రఫేల్‌ను ఇంకే దేశమూ కొనడం లేదు. ఇండియా మాత్రం ఎందుకు తప్పకుండా కొనాలి?

– సుబ్రమణియన్ స్వామి, కేంద్ర మాజీ మంత్రి

ఆగాల్సిన హననం



గాజాలో ఇజ్రాయెల్ నరమేధ నేరాలకు పాల్పడుతోందని అంతర్జాతీయ న్యాయస్థానం మంచి తీర్పు వెలువరించింది. ఇది వెంటనే ఆగిపోవాలి. ఆ తీర్పును ఇప్పుడు ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి ఆచరణలోకి తేవాలి. దీన్ని యూఎస్ వీటో చేయదని ఆశ. లేదంటే నరమేధంలో అది స్పష్టమైన భాగస్వామి అవుతుంది.

– ప్రశాంత్ భూషణ్, యాక్టివిస్ట్

కొత్త మార్పు



ఇజ్రాయెల్ మీద హమాస్ జరిపిన దాడులను సంకేతిస్తూ, జోర్డాన్‌లో ఒకతను '7 అక్టోబర్' పేరుతో దుకాణం తెరిచాడు. దుకాణానికి వ్యతిరేకంగా జరిగిన నిరసనల తర్వాత ఆ పేరును తొలగించాడు. ఇది మధ్య ప్రాచ్యంలో వస్తున్న మార్పునూ, హమాస్ తీవ్రవాద సానుభూతిపరుల మీద వ్యతిరేకతనూ సూచిస్తోంది.

– అమ్జద్ తాహా, వ్యాఖ్యాత

ఇన్ బాక్స్

దక్షిణాది ప్రథమ ప్రజా ఉద్యమకారుడు

దక్షిణ భారతదేశ చరిత్రలో 19వ శతాబ్దం పూర్వార్ధంలోనే మద్రాస్ పట్టణం కేంద్రంగా సమకాలీన సాంఘిక, రాజకీయ, సాంస్కృతిక పునరుజ్జీవన యుగనిర్మాతల్లో ఒకడిగా పేరు మోసిన కర్మవీరుడు గాజుల లక్ష్మీనరసు చెట్టి (1806–68). చెన్నపట్టణంలో కోట్లకు పడగలెత్తిన వాణిజ్య ప్రముఖుడు గాజుల సిద్దులు చెట్టి తనయుడిగా తండ్రిని మించిపోయి సామాజిక, రాజకీయ, సాంస్కృతిక క్షేత్రాల్లో ఎనలేని సేవచేసి, చరిత్ర కెక్కిన శలాక పురుషుడు ఈయన.



మద్రాస్ ప్రెసిడెన్సీలో పేదరికం, అజ్ఞానం, అవిద్యల వల్ల మూగ జీవాల్లా బతుకుబండి ఈడుస్తున్న లక్షలాది మందిలో చైతన్యం కలిగించి, ఈస్ట్ ఇండియా అధికారుల్ని నిలదీసే ధైర్యసాహసాలు వాళ్లలో రగిల్చిన ప్రశాంత రణధీరుడు.

ఆయన సునిశిత దృష్టి సమకాలీన సాంఘిక జీవితంలోని లోటుపాట్లను, అసమానత్వాన్ని, మూఢ విశ్వాసాల్ని లోతుగా పరిశీలించి, నిరసించింది. లక్ష్మీనరసు బతుకు బడిలో చదువు సాములు నేర్చి, ప్రజల కష్టాల్ని, కడగండ్లను గమనించి వాటి నివారణకై కంకణ బద్ధులయ్యారు. జనహిత నాయకుల సహవాసం, దేశ విదేశీ మేధావుల సాంగత్యం ఆయన్ను సమాజ హితైషిగా, సంఘ సంస్కర్తగా రూపొందించాయి. ఆయన వికసిత వ్యక్తిత్వం వల్ల దక్షిణ భారతదేశ చరిత్రలో యుగ ప్రవర్తకుడు కాగలిగారు.

లక్ష్మీనరసు చెట్టి సగటు ప్రజల విద్య, ఉద్యోగం, వ్యవసాయం, వ్యాపారం వంటివాటికి సంబంధించిన సమస్యల్ని మహజర్ల ద్వారా ఈస్టు ఇండియా కంపెనీ ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. 'క్రిసెంట్' అనే ఇంగ్లీషు పక్ష పత్రిక (1844)ను స్థాపించి వలస ప్రభుత్వ విధానాల్ని తీవ్రంగా ప్రతిఘటించారు. ప్రభుత్వ నిర్ణయాలు, లొసుగుల్ని పరిశోధక పాత్రికేయుల ద్వారా బట్టబయలు చేయించి అధికార వర్గానికి సింహస్వప్న మయ్యారు. మిషనరీల మతాంతీకరణకు విరుద్ధంగా పోరాడి, దాన్ని అరికట్టడంలో కొంతవరకు విజయం సాధించారు. ఆయన స్థాపించిన 'ది మద్రాస్ నేటివ్ అసోసియేషన్' (1852) ద్వారా కూడా ప్రజల సమస్యలు కొన్ని తీర్చారు. ఆయన వెనుక లక్షలాది ప్రజలున్నారన్న సత్యాన్ని వలస ప్రభుత్వం గ్రహించి, ఆయనకు 'కంపానియన్‌షిప్ ఆఫ్ ది స్టార్ ఆఫ్ ఇండియా' అన్న బిరుదునిచ్చింది. 1863లో మద్రాస్ ప్రభుత్వ శాసన మండలి సభ్యునిగా గవర్నరు ద్వారా నియమింపబడ్డారు. ఈ రాజనీతి కోవిదుడు తంజావూరు, మైసూరు, నిజామ్ రాజ కుటుంబాల సమస్యల్ని ఎంతో విజ్ఞతతో వలస ప్రభుత్వాధికారులతో మంతనాలు జరిపి పరిష్కరించారు. ఆయన గొప్పదనాన్ని వివరిస్తూ 'ఆయన దేశభక్తి నిష్కళంకమైనది. త్యాగనిరతి అసమానమైనది. అరుదైన ఆయన వ్యక్తిత్వం భారతదేశ చరిత్రలో శాశ్వతమైనది' అన్నారు చరిత్రకారుడు జి. పరమేశ్వరన్ పిళ్ళై. అటువంటి మహనీయుడు మద్రాసులో 1868లో మృతి చెందారు. ఆయన ప్రజోద్యమాల చరిత్రను 'దక్షిణ భారతదేశంలో ప్రథమ ప్రజా ఉద్యమకారుడు – గాజుల లక్ష్మీనరసు చెట్టి (1806–1868)' అనే పేరుతో ఓ గ్రంథాన్ని ప్రతిభావంతంగా రాశారు వకుళాభరణం రామకృష్ణ, కొంపల్లి సుందర్‌లు. లోతుగా అధ్యయనం చేసి నిష్పాక్షికంగా, స్పష్టంగా రాసినందుకు వారు అభినందనీయులు.

– ఘట్టమరాజు । 99640 82076

తెలుగు భాషా ఉద్దండుడు

సందర్భం



పున్నా కృష్ణమూర్తి

పల్నాడు జిల్లాలో చారిత్రక పట్టణం మాచర్ల. విద్యార్థి దశలో 1960ల్లో లక్ష్మీదేవి మిద్దెల పక్కన లైబ్రరీ నుంచి గడియారం స్తంభం పక్కన కాశీపతి గారి ఇంటికి వెళ్ళేవాడిని. వారి కుమారుడు నా క్లాస్‌మేట్ చంద్రమౌళిని కలుపుకొని బడికి వెళదామని! కాశీపతి స్వర్ణ కంకణం, గండపెండేరం ధరించి తన సహజమైన ఆహార్యంతో వరండాలో కుర్చీపై కూర్చుని ఉండేవారు. ఆయన తెలుగు భాషకు వెన్నెముక అని తెలియదు. ఒకరోజు లక్ష్మీదేవి చెరువు దగ్గర ఒక కారు, ఒక జీపు ఆగి ఉన్నవని, జీపు నుంచి పల్లకీ తీసి బోయీలు మోసుకుంటూ, మేళతాళాలు ముందు రాగా ఊర్లోకి వస్తున్నారని ఉప్పందింది. ఆ పల్లకీ పోకూరి వారి ఇంటి ముందు ఆగింది. కాశీపతి గారికి సంప్రదాయ మర్యాదలు చేసిన పెద్దలు వారిని పల్లకీ ఎక్కించారు. ఊరి బయటకు వెళ్ళాక పల్లకి నుంచి సగౌరవంగా కారులో కూర్చో పెట్టారు. ఆ కారు గద్వాల సంస్థానం నుంచి వచ్చిందని విన్నాము.

నందన నామ వత్సరం (1892–93) మాఘ మాసం తొలి దశమి సూర్యోదయ వేళ మాచర్ల మండలం వెల్దుర్తి సమీపంలో బోడిలివీడు గ్రామంలో జన్మించానని పోకూరి కాశీపతి చెప్పుకున్నారు. రెంటచింతల ఫాదరీ బడిలో ఫస్ట్ ఫారం ఇంగ్లీష్ చదివాననీ, సిరిగిరి పాడులో పెద తండ్రి రంగోజు కోటయ్య ఆశుకవితా మెలకువలు తెలిపారనీ తన విశిష్ట రచన 'కాశీపతి చమత్కృతి'లో తెలిపారు.

'చిత్ర కవి' బిరుదాంకితుడైన కాశీపతి సంప్రదాయ తెలుగు కవిత్వంలో అనితరమైన ప్రక్రియలలో సాహిత్యాన్ని సృజించారు. ఒక వస్తువు చూసే కోణాన్ని బట్టి పరిపరివిధాలుగా కన్పిస్తుంది. అలాగే ఒక కావ్యం అర్థం చేసుకునే రీతిని బట్టి అనేక కావ్యాలుగా కన్పిస్తుంది. అష్ట దిగ్గజాలలో ఒకరైన పింగళి సూరన రామాయణ– మహాభారతంలోని కొన్ని ఘట్టాలను 'రాఘవ పాండవీయం' అనే ద్వ్యర్థి కావ్యం రాశారు. పోకూరి ద్వ్యర్థి –త్ర్యర్థి కావ్యాలు రాశారు. వారి రచన 'సారంగధరీయం'లో పార్వతీ పరమేశ్వరుల కల్యాణం– సారంగధర–తారాశశాంకం ఇతివృత్తాలు మూడు కావ్యాలు మూడు పాయల జడ వలె ఆహ్లాద పరుస్తాయి. ఒక పద్యానికి 30 అర్థాలు వచ్చే 'త్రిమ్శదర్థ' రత్నావళి రచించారు. గంటకు వందలాది పద్యాలు ఆశువుగా చెప్పగలరని పేరొందిన పల్నాటి సోదరకవులకు ఆశుకవితలో కొనసాగింపు పోకూరి కాశీపతి. కొల్లాపూర్‌లో జరిగిన ఒక కవిత్వ సభలో గంటకు రెండు వందల పద్యాలు ఆశువుగా చెప్పారనీ, ఒక యతి తప్పిందని ఒక పండితుడు అధిక్షేపించిన నేపథ్యంలో 'కవి సింహ' బిరుదాంకితుడు సింహమువలె ప్రత్యుత్తర ఆశుకవితలతో జయజయ ధ్వానాలు అందుకున్నారనీ ప్రత్యక్ష సాక్షి శ్రీ రంగాపురం పోతేదార్ కేశవాచార్యులు పేర్కొన్నారు.



పోకూరి కాశీపతి (1893–1974)

ప – ఫ – బ– భ వంటి అక్షరాలు లేకుండా పెదవులు కలవని అక్షరాలతో అచ్చ తెలుగు పదాలతో 'నిర్వచన నిరోష్ఠ్య శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానం' రచించి, గద్వాల సంస్థానాధిపతి రామభూపాలునికి 1921లో పోకూరి అంకితమిచ్చారు. గద్వాల సంస్థానం ఆస్థాన కవిగా నియమితులైనారు. తెలంగాణ–రాయలసీమ–ఆంధ్ర ప్రాంతాలలోనే కాకుండా కాశీ తదితర సంస్కృత పీఠాలలో సంస్కృత భాషలో తన ప్రతిభను ప్రదర్శించారు. ఎన్నో గజారోహణలు చేశారు. ఎన్నెన్నో గండపెండేరాలు తొడిగించుకున్నారు. గద్వాల సంస్థానం రద్దు అయిన తర్వాత (1948) ఏటా నామమాత్రపు పిలుపులు ఉండేవి. కాశీపతి ఆర్థిక పరిస్థితి తెలుసుకుని అప్పటి రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ ఢిల్లీకి పిలిపించుకుని గౌరవించి, గౌరవ భృతిని ఏర్పాటు చేశారు. పోకూరి అభిమానుల్లో ప్రముఖ కవులు జాషువా, తుమ్మల సీతారామమూర్తి, కరుణశ్రీ, ప్రసాదరాయ కులపతి, సి. నారాయణరెడ్డి తదితర సమకాలీనులెందరో ఉన్నారు.

చెన్నైలో 1920 ప్రాంతంలో కాశీపతి అష్టావధానం చేశారు. ఆ అవధానంలో ఒక పృచ్ఛకులు తాపీ ధర్మారావు. వారు ఆశువుగా కాఫీపై ఒక దండకం చెప్పవలసిందిగా పోకూరి వారిని కోరారు. 'శ్రీమన్మహాదేవీ ... అంబ కాఫీ జగన్మోహినీ...' అంటూ వారు చెప్పిన దండకం మద్రాస్ కాఫీ ప్రియులకు కొత్త రుచులను ఇచ్చింది. ఇటీవలి కాలంలో ఒక ప్రముఖ కవి తానే కాఫీ దండకాన్ని తొలిసారిగా రాశాను అన్నారు. బహుశా పోకూరి కాశీపతి ఆశువుగా చెప్పడం వారి దృష్టికి వచ్చి ఉండదు.

పోకూరి కాశీపతి ప్రయోగాలు ఆకాశంలో నక్షత్రాలైతే అందులో ఒక ఉదాహరణ. (నిర్వచన నిరోష్ఠ్య శుద్ధాంధ్ర హరిశ్చంద్రోపాఖ్యానం అశ్వా: 2, పద్యం 76) ఒకే అక్షరంతో రాసిన కందపద్యం.

నే నిన్నె నను నీన/న్నానా నే నాన
నూననా నాన్ననణౌ / నా నిన్ను నెన్న నన్నా / నా
నేనున్నాన నానినా నన్నన్నా

ఈ తెలుగు ఉద్దండ పడితుని 131 జయంతిని ఇటీవలే సాహితీ లోకం జరుపుకొన్నది.

వ్యాసకర్త ఇండిపెండెంట్ జర్నలిస్టు
మొబైల్: 76809 50863

క్రమశిక్షణతోనే ఫలితం

అనగనగా ఓ ముని. ఓ చెట్టు కింద కూర్చుని తన పంచెకు ఉన్న చిరుగును కుట్టుకుంటున్నాడు. ఆయన గొప్ప శివ భక్తుడు. అప్పుడు శివపార్వతులు ఆకాశమార్గంలో పోతున్నారు. 'నాథా! చూశారా మీ భక్తుడు చేస్తున్న పని' అని అడిగింది పార్వతి. 'చూశాను' అన్నాడు పరమేశ్వరుడు. 'ఇప్పటికిప్పుడు వెళ్ళి ఏదన్నా వరాన్ని ప్రసాదించి వద్దాం' అన్నది పార్వతి. అయితే పరమేశ్వరుడు 'ఆయన వరాలు పొందే స్థితిని దాటేశాడు. ఇప్పుడు మనం ఆయన వద్దకు వెళ్ళడం అనవసరం. మనం మన దారిన పోదాం' అన్నాడు.

జ్యోతిర్మయం

కానీ పార్వతి తన నాథుడిని ఒప్పించింది. మరుక్షణం శివపార్వతులు ముని ఎదుట ప్రత్యక్షమయ్యారు. ముని వారికి కొంతసేపు సపర్యలు చేశాడు. అనంతరం ఆయన యథాప్రకారం చిరిగిన పంచె కుట్టుకోసాగాడు. కొంతసేపు అక్కడ మౌనం రాజ్యమేలింది. ఆది దంపతులు కాసేపు తర్వాత మౌనాన్ని వీడి 'మేము వెళ్ళొస్తాం' అన్నారు. 'అలాగే. నా ఆతిథ్యం స్వీకరించినందుకు మీకు ధన్యవాదాలు' అన్నాడు ముని.

అంతట శివుడు 'ఎవరికైనా మేము దర్శనమిస్తే వారికి ఏదో ఒక వరాన్ని ఇచ్చి గానీ వెళ్ళము. కనుక ఏదన్నా వరం అడుగు' అన్నాడు శివుడు. అందుకు 'వరమా? మీ దర్శనమే నాకు చాలు. నాకు ఏ వరమూ అక్కర్లేదు' అన్నాడు ముని. కానీ శివపార్వతులు బలవంతం చేయడంతో మరో దారి లేక ఒక వరం అడిగాడు. 'నేను కుట్టేటప్పుడు ఈ సూదికి వెనకాతలే దారం పోవాలి, అది చాలు' అన్నాడు. ఆయన మాటలకు శివపార్వతులు విస్తుపోయారు. 'ఇదేం వరం? మరొకటి అడుగు' అంది జగన్మాత పార్వతి. అంతట మునివర్యుడు 'నేను క్రమశిక్షణ తప్పకుండా ప్రవర్తిస్తే రావలసిన ఫలితం తానుగా వెనకతాలే వస్తుంది కదా. అటువంటప్పుడు మీరు నాకెందుకు వరమివ్వాలి' అన్నాడు.

ముని మాటలు విన్న శివపార్వతులు నవ్వుకున్నారు. ఆనందంతో అక్కడి నుంచి వెళ్ళిపోయారు. స్వచ్ఛమైన దైవ భక్తి, నమ్మకం ఉన్న వారికి తాము సరిగ్గా నడుచుకుంటే తమకు రావలసిన ఫలితం వస్తుందన్న ఎరుకే మునిపుంగవుని ఏ వరమూ అడగకుండా చేసింది.

– యామిజాల జగదీశ్

గ్రహం అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు, పుష్య మాసం, **తిథి:** బ.చవితి తె.6.18 వరకు (తెల్లవారితే మంగళవారం), తదుపరి పంచమి, **నక్షత్రం:** పుబ్బ సా.5.11 వరకు తదుపరి ఉత్తర, **వర్జ్యం:** రా.1.11 నుండి 2.55 వరకు, **దుర్ముహూర్తం:** ప.12.36 నుండి 1.24 వరకు, తదుపరి ప.2.53 నుండి 3.41 వరకు, **అమృతఘడియలు:** ఉ.10.04 నుండి 11.53 వరకు; **రాహుకాలం:** ఉ.7.30 నుండి 9.00 వరకు, **యమగండం:** ఉ.10.30 నుండి 12.00 వరకు, **సూర్యోదయం:** 6.38, **సూర్యాస్తమయం:** 5.49.

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్న యెడల టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ. 7.00 గం.ల నుండి రా. 8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
టోల్ ఫ్రీ నం: 1800 425 9899

క్లుప్తంగా...

ప్రతిపక్షాలన్నీ ఏకమైనా ప్రజలు సీఎం జగన్‌తోనే..

మంత్రి కారుమూరి నాగేశ్వరరావు



తణుకు టౌన్: రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్షాలన్నీ ఏకమైనా ప్రజలంతా సీఎం జగన్ పక్షానే ఉంటారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. ఎన్నికల్లో సీఎం జగన్‌ను గెలిపించేందుకు, ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. ఆదివారం ఆయన పశ్చిమగోదావరి జిల్లా వేల్పూరులో విలేకరులతో మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ పార్టీ నేతలు, కార్యకర్తలను ఎన్నికల కోసం సిద్ధం చేసేందుకు, దిశానిర్దేశం కోసం భీమిలిలో ఎన్నికల శంఖారావం పూరించారని, ఈ స్ఫూర్తితో రాష్ట్రంలో ప్రతి గ్రామంలో నేతలు, కార్యకర్తలు పార్టీ విజయానికి కృషి చేసే దిశగా ఉత్సాహాన్ని నింపారన్నారు.

వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను

ఎంపీ గల్లా జయదేవ్



పాత గుంటూరు: వ్యాపార రంగంలో ఉండటం వల్ల రాష్ట్ర సమస్యలపై పార్లమెంట్‌లో అధికార పార్టీలను ప్రశ్నించలేకపోతున్నానని గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ ఆవేదన వ్యక్తం చేశారు. తాను మరోసారి ఎంపీగా ఎన్నికైనా ప్రతిపక్షంలో ఉండి పార్లమెంట్‌లో మౌనంగా కూర్చోలేనన్నారు. ఆదివారం జిల్లా టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. రూ.వేల కోట్ల టర్నోవర్ చేసే వ్యాపారంలో ఉన్నానని, ప్రజాసేవకు సమయం కేటాయించలేకపోతున్నానని అన్నారు. కుటుంబసభ్యులు, శ్రేయోభిలాషుల సూచన మేరకు రాజకీయాలకు దూరంగా ఉంటానని.. వచ్చే ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేయనని తేల్చి చెప్పారు. కానీ.. టీడీపీలో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలిపారు. చాలామంది వివిధ రంగాల్లో ఉంటూ రాజకీయాల్లో కొనసాగుతున్నారని, తాను వ్యాపారంతోపాటు రాజకీయాలు చేయలేకపోతున్నానని అన్నారు. ప్రతిపక్షంలో ఉంటే పరిస్థితులు వ్యాపారానికి అడ్డంకిగా మారుతాయని, వ్యాపారంపై రాజకీయాలు ప్రభావం చూపుతున్నాయని అన్నారు. తన వ్యాపారాలన్నీ నిఘా పరిధిలో ఉన్నాయని పేర్కొన్నారు. సీబీఐ, ఈడీ తన ఫోన్లను ట్యాప్ చేస్తున్నాయని వెల్లడించారు. కొంతకాలం తర్వాత పూర్తిస్థాయిలో రాజకీయాలు చేయడానికి మళ్లీ వస్తానని చెప్పారు.

'శ్రీవాణి ట్రస్ట్'పై ఆరోపణలు అవాస్తవం

- సక్రమ పద్ధతిలోనే నిధుల వినియోగం
- నిజ నిర్ధారణ కమిటీ వెల్లడి

తిరుపతి కల్చరల్: తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవమని, నిరాధారమైనవని మీడియా నిజనిర్ధారణ కమిటీ సభ్యులు వెల్లడించారు. ఆదివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మీడియా నిజ నిర్ధారణ కమిటీ సభ్యులు భాస్కర్‌రెడ్డి, శ్రీధర్, ఆదిమూలం శేఖర్, మూర్తి హాజరై శ్రీవాణి ట్రస్ట్‌పై తలెత్తిన ఆరోపణలను క్షుణ్ణంగా, సమగ్ర పరిశీలించి రూపొందించిన నివేదికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ట్రస్ట్‌లోని రికార్డులు, టికెట్ల జారీ విధానాన్ని, క్షేత్రస్థాయిలో ఖర్చు పెడుతున్న తీరును మీడియా నిజ నిర్ధారణ కమిటీ క్షుణ్ణంగా పరిశీలించారని తెలిపారు. ఈ పరిశీలనలో ఎక్కడ ఎలాంటి అవినీతి, అక్రమాలు జరిగిన దాఖలాలు లేవన్నారు. ఇటీవల పదే పదే శ్రీవాణి ట్రస్ట్ వ్యవహారాల్లో పారదర్శకత లేదంటూ ఆరోపణలు వచ్చాయని, భక్తులు చెల్లించే విరాళాలు మొత్తం పక్కదారి పడుతున్నట్లు విపక్షాలు ఆరోపణలు చేశాయన్నారు. దీనిపై టీటీడీ ఈవో ఏవీ ధర్మారెడ్డి వివరణ, శ్వేత పత్రం విడుదల చేసిన తరువాత కూడా ట్రస్ట్‌పై విమర్శలు రావడం బాధాకరమన్నారు. శ్రీవాణి ట్రస్ట్ ద్వారా వచ్చే నిధులు పారదర్శకంగానే సద్వినియోగమవుతున్నాయని వారు స్పష్టం చేశారు. 200 మంది భక్తులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలు సేకరించామని, వారు సానకూలంగా సమాధానం ఇచ్చారని వివరించారు. టీటీడీ నిర్వహిస్తున్న శ్రీవాణి ట్రస్ట్‌ను రాజకీయ ప్రయోజనాలకు వాడుకుంటూ కోట్లమంది భక్తుల మనోభావాలు దెబ్బ తీయడం సరికాదని కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

మద్య నిషేధం హామీ ఏమైంది?

ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల



తిరుపతి సిటీ (తిరుపతి జిల్లా) : వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ప్రారంభమైన ప్రాజెక్టులను పూర్తిచేయలేని వారు వైఎస్సార్ వారసులెలా అవుతారని.. పైగా ఒక్క ఎకరాకు కూడా నీళ్లివ్వలేదని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు షర్మిల మండిపడ్డారు. తిరుపతిలో ఆదివారం నిర్వహించిన చిత్తూరు, తిరుపతి జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ఆమె కార్యకర్తలనుద్దేశించి ప్రసంగించారు. వైఎస్సార్ పాలనకు జగనన్న పాలనకు నక్కకూ నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. మేనిఫెస్టో అంటే బైబిల్, ఖురాన్, భగవద్గీత లాంటిది అన్న జగనన్న సంపూర్ణ మద్యపాన నిషేధం హామీ ఏమైందని ఆమె ప్రశ్నించారు. ఒకప్పుడు వైఎస్సార్‌సీపీ జెండాను భుజాన వేసుకుని 3,200 కి.మీ పాదయాత్ర చేసి అధికారంలోకి తెచ్చానని, ఆ కృతజ్ఞత లేకుండా తనపైన, తన వ్యక్తిగత జీవితంపైన అసహ్యంగా నోటికొచ్చినట్లు దుర్భాషలాడుతున్నారన్నారు.

వసూళ్లు 'కాలువై' పారాయి

అనంతపురం జిల్లాలో టీడీపీ కీలక నేత అరాచకం

- శింగనమలలో ఓ మహిళా నేత నుంచి రూ. కోటి దండుకున్న వైనం
- తిరిగి డబ్బు అడిగినందుకు టూ మెన్ కమిటీ ఏర్పాటు
- జిల్లాలో పలువురు అభ్యర్థుల నుంచి వసూళ్లు చేసినట్టు ఆరోపణలు
- ఎన్నికల వేళ చర్చనీయాంశంగా మారిన వ్యవహారం
- తమకు టికెట్ ఇవ్వకుంటే బండారం బయటపెడతామని హెచ్చరికలు



సాక్షి ప్రతినిధి, అనంతపురం: తెలుగుదేశం పార్టీకి తీరని శాపంలా పరిణమించిన అంతర్గత విభేదాలు ఒక వైపు..కీలక నేత వసూళ్ల పర్వం మరోవైపు పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. తెలుగుదేశం పార్టీలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న ఓ నేత..జిల్లాలో పలు నియోజకవర్గాల నాయకుల నుంచి చేపడుతున్న వసూళ్లు అగ్నికి ఆజ్యం పోస్తున్నాయి. 'మీకు టికెట్ ఇప్పిస్తాను, ముందు కొంత సొమ్ము తీసుకురండి' అంటూ చెప్పిన మాటలు నమ్మి రూ.50 లక్షల నుంచి కోటి రూపాయల వరకూ ఇచ్చిన వారు కొందరు, మరి కొంత మంది దగ్గర 'కోటి రూపాయలుంటే ఇవ్వు తర్వాత చూద్దాం' అంటూ చేబదుళ్ల రూపంలో ఇచ్చిన వాళ్లు కొందరు..ఇలా పలువురు డబ్బులిచ్చి ఇప్పుడు టికెట్ వచ్చే అవకాశమూ లేక, డబ్బులూ వెనక్కు రాక ఆందోళనలో ఉండిపోయారు.

డబ్బు అడిగితే.. టూమెన్ కమిటీ

శింగనమలకు చెందిన ఓ మహిళా నేత ముఖ్యనేతకు అప్పు అనుకుని కోటి రూపాయలు ఇచ్చారు. కొద్దిరోజులకు తిరిగి డబ్బు అడగ్గానే సదరు నేత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. ఈ నియోజకవర్గంలో ద్విసభ్య కమిటీని వేశారు. దీంతో ఆ మహిళా నేత తన వర్గం నాయకుల దగ్గర తీవ్ర ఆవేదన వ్యక్తం చేసినట్టు తెలిసింది. తాను అప్పుగా ఇచ్చానని, తిరిగి డబ్బు అడిగినందుకు తనను నియోజకవర్గంలో టికెట్‌కు దూరం చేశారని చెబుతున్నారు. టూమెన్ కమిటీ ఎవర్ని ఎంపిక చేస్తే వారినుంచి తిరిగి డబ్బు తీసుకునేందుకు రెడీ అవుతున్నారని శింగనమల టీడీపీ నాయకులు చెబుతున్నారు. టూమెన్ కమిటీలో ఉన్న ఒకరు రియల్ ఎస్టేట్‌లో చాలామందికి డబ్బు ఎగ్గొట్టినట్టు మహిళా నేత వర్గానికి సంబంధించిన ద్వితీయ శ్రేణి నాయకులు చెబుతున్నారు.

పలు నియోజకవర్గాల్లో భారీగా దందా..

ఒక్క శింగనమల నియోజకవర్గమే కాదు..పార్టీ పదవిని అడ్డం పెట్టుకుని పలు నియోజకవర్గాల్లో వసూళ్లు చేసినట్టు తెలుగుదేశం నాయకులే వాపోతున్నారు. గుంతకల్లు, కళ్యాణదుర్గం, అనంతపురం వంటి నియోజకవర్గాల్లో కొంతమంది నుంచి రూ.30 లక్షల నుంచి రెండు కోట్ల రూపాయల వరకూ వసూళ్లు చేసినట్టు తెలిసింది. దీంతో పాటు పలువురికి ఎంపీ టికెట్లు ఇస్తామని హామీ ఇచ్చి వసూళ్లు చేసినట్టు కూడా చర్చ జరుగుతోంది. అధిష్టానాన్ని ఒప్పించి మీకు ఎలాగైనా ఎంపీ టికెట్ ఇప్పిస్తానని సుమారు ఏడెనిమిది మందికి హామీ ఇచ్చారన్న చర్చ ఇప్పుడు టీడీపీ వర్గాల్లో ఊపందుకుంది. మాకు టికెట్ ఇప్పించకపోతే అసలు విషయం బయటకు చెబుతామని కొంతమంది తెలుగుదేశం పార్టీ నేతలు బాహాటంగానే చెబుతున్నారు. ఇప్పటికే పార్టీలో వర్గ రాజకీయాలు ప్రోత్సహిస్తూ భారీ నష్టం చేకూరుస్తున్న నేతకు చాలామంది వ్యతిరేక వర్గం తయారైంది. టికెట్లు ప్రకటించే సమయంలో పార్టీ పరిస్థితి ఎలా ఉంటుందో ఏమోనంటూ కేడర్ ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

దమ్ముంటే నాపై పోటీ చెయ్

- చంద్రబాబుకు విజయవాడ ఎంపీ కేశినేని నాని సవాల్
- తెలుగుదేశం పార్టీకి ఇవే చివరి ఎన్నికలు
- లోకేశ్‌ను ముఖ్యమంత్రిని చేయడమే బాబు అజెండా



తోటమూలలో మాట్లాడుతున్న కేశినేని నాని

గంపలగూడెం(తిరువూరు): చంద్రబాబునాయుడికి దమ్ము, ధైర్యం ఉంటే విజయవాడ ఎంపీ స్థానం నుంచి తనపై నిలబడి గెలవాలని వైఎస్సార్ సీపీ విజయవాడ పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి కేశినేని నాని సవాల్ విసిరారు. చంద్రబాబు కుప్పంలో కూడా ఓడిపోవడం ఖాయమన్నారు. ఎన్టీఆర్ జిల్లా గంపలగూడెం మండలం తోటమూల మ్యాంగో మార్కెట్‌లో ఆదివారం నిర్వహించిన వైఎస్సార్ సీపీ మండల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలు తెలుగుదేశం పార్టీకి చివరివని జోస్యం చెప్పారు. పేదల కోసం పనిచేసే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితే, పేదలకు వ్యతిరేకంగా పాలన చేసిన ఘనుడు నారా చంద్రబాబునాయుడని అన్నారు. తన పుత్రరత్నం లోకేశ్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్న ఏకైక అజెండాతో చంద్రబాబు ముందుకు పోతున్నారని విమర్శించారు. సుదీర్ఘ రాజకీయం ఉన్న వ్యక్తినని చెప్పుకొనే చంద్రబాబుకు ఆంధ్రప్రదేశ్‌లో కనీసం ఇల్లు కూడా లేదని ఎద్దేవా చేశారు. అమరావతి పేరిట ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాలకు నష్టం తెచ్చారన్నారు. రూ.2.60 లక్షల కోట్ల మేర సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేసిన ఘనత దేశంలో ఒక్క జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే ఉందని పేర్కొన్నారు. అభ్యర్థుల డబ్బు చూసి చంద్రబాబు టికెట్లు కేటాయిస్తున్నారని విమర్శించారు. మండలంలో ప్రధాన సమస్య అయిన కట్టిలేరు వంతెన నిర్మాణానికి వచ్చే నెల 3వ తేదీన శంకుస్థాపన చేస్తామని ప్రకటించారు. తిరువూరు నియోజకవర్గంలో 10వేల మెజారిటీతో పార్టీ అభ్యర్థులను గెలిపించాల్సిన బాధ్యత కార్యకర్తలు తీసుకోవాలన్నారు.

ఓటు అడిగేహక్కు వైఎస్సార్ సీపీకి మాత్రమే ఉంది

రాష్ట్ర ప్రజలకు 57 నెలలుగా మెరుగైన పాలన అందించిన వైఎస్సార్ సీపీకి మాత్రమే రోబోయే సాధారణ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు ఉందని రాజ్యసభ సభ్యుడు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి అన్నారు. పార్టీ మేనిఫెస్టోను 99 శాతం అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందని పేర్కొన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేసిన మంచిని గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని కార్యకర్తలు, నాయకులకు పిలుపునిచ్చారు.

తిరువూరు అభ్యర్థి ఎంపిక కోసం తలపట్టుకొంటున్నారు

తనను వైఎస్సార్ సీపీ తిరువూరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నియమించిన తర్వాత తెలుగుదేశంపార్టీ అభ్యర్థి కోసం వెతుకులాట ప్రారంభించిందని స్వామిదాసు అన్నారు. తనపై జగనన్న ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకొని పనిచేస్తానని చెప్పారు. ముందుగా అయోధ్యరామిరెడ్డి, కేశినేని నాని, స్వామిదాసు తోటమూలలో అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్, వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. వినగడప పేరంటాళ్ళ గుట్ట వద్ద అచ్చం పేరంటాళ్ళకు పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఎన్.సుధారాణి, ఎంపీపీ జి.శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు కోట శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ ప్రకటనపై భగ్గుమన్న టీడీపీ

- రాజోలు నుంచి జనసేన అభ్యర్థి పోటీ చేస్తారన్న ప్రకటనపై ఆగ్రహం
- వైఎస్సార్‌సీపీలో చేరాలని మాజీ మంత్రి గొల్లపల్లికి సూచన
- ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలన్న మరికొందరు



సభలో మాట్లాడుతున్న మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు

మలికిపురం: అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో జనసేన అభ్యర్థి పోటీకి దిగుతారని ఆ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ చేసిన ప్రకటనపై టీడీపీ శ్రేణులు భగ్గుమన్నాయి. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు అధ్యక్షతన మలికిపురంలో ఆదివారం జరిగిన సమావేశంలో రాజోలు ఎంపీపీ కేతా శ్రీను మాట్లాడుతూ.. రాజోలు టికెట్ జనసేనకు ఇస్తే ఎంపీపీ పదవికి, పార్టీకి రాజీనామా చేసి గొల్లపల్లి వెంటే వెళ్తానని ప్రకటించారు. పార్టీ నియోజకవర్గ బీసీ విభాగం అధ్యక్షులు కాండ్రేగుల లావణ్య భవాని మాట్లాడుతూ.. తాను కూడా తన పదవికి, పార్టీకి రాజీనామా చేస్తానని ప్రకటించారు. గొల్లపల్లి సూర్యారావు వైఎస్సార్‌సీపీ నుంచి లేదా ఇండిపెండెంట్‌గా పోటీ చేయాలని డిమాండ్ చేశారు. టీడీపీ నేత కుసుకుర్తి త్రినాథ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పరిస్థితిపై మాట్లాడటానికి అచ్చెన్నాయుడు, పవన్ కళ్యాణ్ ఎవరని ప్రశ్నించారు. చివరగా గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కార్యకర్తల మనోభావాలను మరోసారి అధిష్టానానికి చెబుదామని, తరువాతే నిర్ణయం తీసుకుందామని అన్నారు. నియోజకవర్గంలో రూ.1,400 కోట్ల అభివృద్ధి చేశామని, భువనేశ్వరిని అసెంబ్లీలో అవమానిస్తే ఇంటింటికీ తిరిగి ఖండించానని, అటువంటి తనపట్ల పార్టీ ఏ నిర్ణయం తీసుకుంటుందో చూద్దామని అన్నారు. కాగా, జనసేనతో కలసి ఇప్పటివరకూ ఉమ్మడి కార్యక్రమాలు నిర్వహించిన టీడీపీ.. ఈ సమావేశంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో పవన్ ఫొటో కానీ, నియోజకవర్గ సమన్వయకర్త గుండుబోగుల పెద్దకాపు ఫొటో కానీ వేయకపోవడం గమనార్హం.

కులవాదుల వికృత చర్యలు కనిపించవా?

షర్మిలపై బహుజన పరిరక్షణ సమితి నేతల మండిపాటు



తాడికొండ: రాష్ట్రంలోని పేదలకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన హక్కులను అడ్డుకుంటున్న కులవాదుల వికృత చర్యలు ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిలకు కనిపించకపోవడం విడ్డూరమని బహుజన పరిరక్షణ సమితి మండిపడింది. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెం సీడ్ యాక్సిస్ రోడ్డు జంక్షన్‌లో 3 రాజధానులకు మద్దతుగా సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు ఆదివారం నాటికి 1,218వ రోజుకు చేరాయి. దీక్షా శిబిరంలో పలువురు మాట్లాడుతూ..అంతా తమ కనుసన్నల్లోనే నడవాలనే దుర్మార్గపు ఆలోచనతో బాబు అండ్ కో అడ్డగోలుగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. 3 రాజధానులపై పదే పదే వ్యాఖ్యానాలు చేస్తోన్న షర్మిల..పేదల ఇబ్బందులు, సుదీర్ఘకాలంగా చేస్తోన్న తమ ఉద్యమ ప్రస్థానం గురించి కూడా ఆలోచించాలని సూచించారు. పేదలకు ఇంగ్లిష్ మీడియం వద్దని కేసు వేయించి కార్పొరేట్ విద్యా వ్యవస్థకు వత్తాసు పలికిన కులవాదులకు షర్మిల వత్తాసు పలకడం బాధాకరమన్నారు. సమితి నేతలు పులి దాసు, ఈపూరి ఆదాం, నూతక్కి జోషి పలువురు దళిత నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

ANDHRA PRADESH DAIRY DEVELOPMENT COOP. FEDERATION LTD
APIIC TOWERS, IT PARK, MANGALAGIRI, GUNTUR. Email:mdap-ddcf@ap.gov.in
TENDER NOTICE ON e-PROCUREMENT PLATFORM
Tender No: 2/Mkt/Tetra/2024Dt. 27-01-2024
The Andhra Pradesh Dairy Development Co-op Federation Ltd., Mangalagiri. Invites tenders for Processing, Packing and Marketing of UHT Milk and Ghee on Vijaya brand in Andhra Pradesh market. Interested parties may submit their bids on Konugolu platform @ https://konugolu.ap.gov.in on or before 05.00 PM on 07-02-2024. The site will remain accessible to download the tender document w.e.f. 29-01-2024 @ 10:00 A.M onwards. For further details the interested parties may contact during Office hours to Phone No: 0863-2381084 or e-mail: mdap-ddcf@ap.gov.in
Sd/- MANAGING DIRECTOR

ANDHRA PRADESH DAIRY DEVELOPMENT COOP. FEDERATION LTD
APIIC TOWERS, IT PARK, MANGALAGIRI, GUNTUR. Email:mdap-ddcf@ap.gov.in
TENDER NOTICE ON e-PROCUREMENT PLATFORM
Tender No: 1/Mkt/AP/2024, Dt.27-01-2024
The Andhra Pradesh Dairy Development Co-op Federation Ltd., Mangalagiri. Invites tenders for Manufacturing, Packing and Marketing of Dairy Products (Except UHT Milk and Ghee), milk based sweets, bakery items and snacks on Vijaya brand in Andhra Pradesh market. Interested parties may submit their bids on Konugolu platform @ https://konugolu.ap.gov.in on or before 05.00 PM on 07-02-2024. The site will remain accessible to download the tender document w.e.f., 29-01-2024 @ 10:00 A.M onwards. For further details the interested parties may contact during Office hours to Phone No: 0863-2381084 or e-mail:mdap-ddcf@ap.gov.in
Sd/- MANAGING DIRECTOR

చెప్పింది చేయకపోవడం బాబు నైజం

- రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్
- నంద్యాల జిల్లా డోన్‌లో రూ.102 కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



డోన్: ఇచ్చిన మాట తూ.చ తప్పకుండా పాటించడం సీఎం జగన్ నైజమైతే, చెప్పిందేదీ చేయకపోవడమే చంద్రబాబు నైజమని ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ అన్నారు. నంద్యాల జిల్లా డోన్ పట్టణంలో ఆదివారం సుమారు రూ. 102 కోట్లతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను జెడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి, రాష్ట్ర మీట్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీరాములుతో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన ప్రభుత్వాసుపత్రి ఆవరణలో జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ.. 40 ఏళ్ల రాజకీయ అనుభవమని చెప్పుకునే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు పెద్ద అబద్ధాల పుట్ట అని విమర్శించారు. సంపద సృష్టించడమంటే తాత్కాలిక, గ్రాఫిక్స్ కట్టడాలు కాదని, ఉన్నచోటనే పారిశ్రామిక, వ్యవసాయ, ఉపాధి రంగాలలో అభివృద్ధి సాధించడమని మంత్రి పేర్కొన్నారు. పేదరిక నిర్మూలనకు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన నవరత్నాల పథకాలు దేశంలోనే అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థ ద్వారా జాతిపిత మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం జగన్ సాకారం చేశారన్నారు. ఉద్యోగులు, వయోవృద్ధులు, దివ్యాంగులు, ఫ్రీడం ఫైటర్లు, జర్నలిస్టులకు ఆర్టీసీ చార్జీలో రాయితీలు ఇవ్వడం ద్వారా సంస్థ నష్టాల్లో కూరుకుపోయిందని నాడు మనసులో మాట అనే పుస్తకంలో రాసిన చంద్రబాబు.. నేడు సూపర్ సిక్స్ పథకాలంటూ ప్రజల్ని మభ్యపెడుతున్నారన్నారు. డ్వాక్రా, రైతు రుణమాఫీలంటూ చేతులెత్తేసిన మాయగాడు, నేడు అదే రైతులకు రెట్టింపు మొత్తం ఇస్తాననడం విడ్డూరంగా ఉందన్నారు. బాబు మాయమాటలకు ప్రజలు మోసపోరని, వచ్చే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతారని మంత్రి స్పష్టంచేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడుతూ.. కర్నూలు జిల్లాను న్యాయ రాజధాని చేయడం, లా యూనివర్సిటీ ఏర్పాటు చేయడం వంటి కీలక నిర్ణయాల్లో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సీఎంకు చేదోడుగా ఉన్నారన్నారు. సభలో మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపీపీ రేగటి రాజశేఖర్‌రెడ్డి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ చిన్నకేశవయ్యగౌడ్ తదితరులు ప్రసంగించారు.

మోసాల చంద్రబాబుకు రాళ్ల దెబ్బలు తప్పవు

- మరో పదేళ్లు ప్రజల్ని మోసగించేందుకు బాబు ఎత్తుగడ
- మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి



పుంగనూరు: పద్నాలుగేళ్లపాటు ఏ పనీ చేయని చంద్రబాబు మరో పదేళ్లపాటు మోసగించేందుకు కొత్త ఎత్తుగడలతో ఓట్ల కోసం వస్తున్నారని.. ఆయనకు ప్రజల చేతిలో రాళ్ల దెబ్బలు తప్పవని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి హెచ్చరించారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో ఆదివారం ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమం సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి పెద్దిరెడ్డి మాట్లాడారు. మోసాల చంద్రబాబు మరోసారి వంచించేందుకు చేస్తున్న కుట్రలను ప్రజలు గమనించాలని కోరారు. 'చంద్రబాబు మాదిరిగా మామకు, రాష్ట్ర ప్రజలకు, చిత్తూరు జిల్లాకు వెన్నుపోటు పొడవలేదు. నాపై నోటికొచ్చినట్టు విమర్శలు చేస్తున్న చంద్రబాబుకు అసలు సిగ్గు ఎగ్గు లేవు. 14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా రాష్ట్రానికి ఏం చేశావో చెప్పు. కుప్పంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు. ఐదేళ్ల కాలంలో హంద్రీనీవా నీటిని కుప్పానికి తరలించి అన్నివిధాల అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదే. అధికారంలోకి వచ్చిన వెంటనే మేనిఫెస్టోను అమలు చేసిన ఘనత సీఎం జగన్‌దే' అని మంత్రి పెద్దిరెడ్డి స్పష్టం చేశారు. 2014లో ఇచ్చిన హామీలు చంద్రబాబు నెరవేర్చలేదని, బాబు వస్తే జాబు అనే నినాదంతో అధికారంలోకి రాగానే రెండు లక్షల మంది పేద కాంట్రాక్ట్ ఉద్యోగులను తీసేశారని గుర్తు చేశారు. తాను ఎలాంటి వాడినో ఈ ప్రాంత ప్రజలకు, జిల్లా ప్రజలకు తెలుసన్నారు.

**GOVERNMENT OF INDIA
DEPARTMENT OF SPACE
CMG, SDSC - SHAR SRIHARIKOTA - 524124**
Brief E-TENDER NOTICE : CORRIGENDUM-A
No:SHAR:CMG:CIVIL:MAINT:E-PT-23(A)/23-24 Dt:25.01.2024
Kindly refer to E-Public Tender-23/23-24 dt 29.12.23 **"Toilet Renovation works in CISF Barracks at SMP & ETF"** (T/C-23-093, Est. cost ₹ 11.84 Lakhs). **Sale period extended up to 05.02.2024.** Interested tenderers may visit www.isro.gov.in or www.tenderwizard.com/ISRO for details.
Sd/- GROUP HEAD, CMG/SDSC SHAR

MUNICIPAL CORPORATION :: RAJAMAHENDRAVARAM
Request for Proposal :: Corrigendum Notice
Ref. No. 424 /RFP/ MCR 2022-23 Dated: 27-01-2024.
Requested for proposal is invited for Investigation, Design, Engineering, Procurement & Supply, Construction & Erection, Testing & Commissioning and Comprehensive Operation & Maintenance for 02 Years and 5 years warranty of 1 MWp Ground Mounted Solar Power Plant on Turnkey Basis along with grid connecting equipment including Open Access related works and associated Electrical & Civil Works on Turnkey basis at vacant land of Rajamahendravaram Municipal Corporation. (2 ndCall)
1.RFP can be down loaded from e-procurement web site www.apeprocurement.gov.in in Service Sector from 11-01-2024 at 2.00 P.M on wards and tender extended up to 03-02-2024,time 2.30 PM.
Sd/- **K. DINESH KUMAR,** IAS,
Commissioner,
Municipal Corporation, Rajamahendravaram.

న్యాయవాదులను ఆదుకున్నది సీఎం జగన్ ఒక్కరే

- సమగ్ర భూ సర్వే పూర్తయిన తర్వాతే ల్యాండ్ టైటిల్ చట్టం అమలు
- రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలో ప్రజలకు వివరించాల్సిన బాధ్యత ఉంది
- వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ జిల్లా ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి

చిలకలపూడి(మచిలీపట్నం): న్యాయవాదులను ఆదుకున్నది ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని, ఇంత వరకు ఏ ప్రభుత్వం న్యాయవాదులను పట్టించుకోలేదని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర లీగల్‌సెల్ అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి అన్నారు. వైఎస్సార్ సీపీ లీగల్‌సెల్ కృష్ణాజిల్లా ఆత్మీయ సమ్మేళనం మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్‌హాలులో ఆదివారం జరిగింది. తొలుత వైఎస్సార్ విగ్రహానికి లీగల్ సెల్ చైర్మన్ మనోహర్‌రెడ్డి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, మాజీ మంత్రి, మచిలీపట్నం ఎమ్మెల్యే పేర్ని నాని పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి న అనంతరం ప్రజల కోసం ఏ సంక్షేమ పథకం ప్రవేశపెట్టినా ప్రతిపక్ష నాయకులు కోర్టుల్లో స్టేలు తీసుకొచ్చి ఇబ్బందులు పెట్టారన్నారు. అలా ప్రతిపక్ష నాయకులు 233 పిటిషన్లు వేశారని గుర్తుచేశారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ ఎన్నో సంవత్సరాల క్రితం కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని, ఈ చట్టాన్ని అమలు చేస్తే సివిల్ తగాదాలు తగ్గుతాయనే ఉద్దేశంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారని మనోహర్‌రెడ్డి పేర్కొన్నారు. సమగ్ర భూసర్వే పూర్తయిన తర్వాతే ఈ చట్టం అమల్లోకి తీసుకువస్తామని చెప్పినప్పటికీ రాజకీయ పార్టీల ప్రోద్బలంతో కొంత మంది న్యాయవాదులు నిరసనలు తెలపటం బాధాకరమన్నారు. సీఎం జగన్ న్యాయవాదులకు కరోనా సమయంలో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి ఆదుకున్నారని గుర్తుచేశారు. విప్లవాత్మక మార్పులు తీసుకువస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం మరలా అధికారం చేపట్టేందుకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక, ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని) మాట్లాడుతూ..జూనియర్ న్యాయవాదులు వృత్తిలో నిలదొక్కుకునేందుకు 'వైఎస్సార్ లా నేస్తం' పేరుతో నెలకు రూ.5 వేల చొప్పున ఇస్తున్నారన్నారు. రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలో ప్రజలకు వివరించాలన్నారు. వైఎస్సార్‌సీపీ మచిలీపట్నం ఇన్‌చార్జ్ పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) పాల్గొన్నారు.

**भारत सरकार GOVERNMENT OF INDIA
भारी पानी संयंत्र (मणुगूरू) HEAVY WATER PLANT (MANUGURU)
ई-टेंडर आमंत्रित करते नोटिस NOTICE INVITING e-TENDERS**

भारत के राष्टपति के लिए और की ओर से महाप्रबंधक, HWP(M), गौतमीनगर, अश्वपुरम (PO), भद्राद्री-कोत्तगुडेम जिला। (टीएस) - 507116, निम्नलिखित कार्य के लिए ऑनलाइन आइटम दर बोलियों को आमंत्रित करता है:

The General Manager, HWP(M), Gauthaminagar, Aswapuram (PO), Bhadradri-Kothagudem Dist. (TS), 507116, for and on behalf of President of India, invites online item rate bids, for following work(s) :

एनआईटी नंबर Tender Notice No.	कार्य का नाम Name of the Work	अनुबंध की अवधि Contract Period	अनुमानित लागत Estimated Cost (Rs.)	बयाना जमा राशि E.M.D. (Rs.)
DPS/HWP/M/70001/CAMC/2023-24, Dtd 12/01/2024	(Comprehensive Annual Maintenance Contract for Maintenance and arranging the periodical Calibration and stamping by the District Inspector, Legal Metrology. Department of Weights & Measurements, Govt. of Telangana, for the Electronic Weighing Equipments, Weighing Stones and Measuring Can for a Period of 24 Months.	24 महीने Two Years (24 Months)	8,57,000.00	17,140.00

निविदा दस्तावेजों की उपलब्धता की तिथि Date of availability of Tender Documents	बोली - पूर्व स्पष्टीकरण की तिथि Date of Pre-Bid Clarification	बोली जमा करने की अंतिम तिथि और समय Last date for submission of Bid	निविदा खोलने की तिथि एवं समय Date and time of Tender opening
From 29.01.2024 to 13.02.2024	30.01.2024 from 10:00 Hrs. to 12.02.2024 13:00 Hrs.	13.02.2024, 14:30 Hrs.	14.02.2024, 15:00 Hrs.

बोली फॉर्म और अन्य विवरण वेबसाइट https://eprocure.gov.in/app से प्राप्त किए जा सकते हैं। नोटिस www.hwb.gov.in पर भी उपलब्ध है
The bid form and other details can be obtained from the website https://eprocure.gov.in/app. The notice is also available on www.hwb.gov.in

Sd/-
Signature of Tender inviting authority
निविदा आमंत्रित करने वाले प्रधिकारी का हस्ताक्षर

No. HWPM/Admn(G)/NIT/19/2024/68 Dt. 24.01.2024.

సుప్రీం ప్రమాణాలతో సుదృఢ ప్రస్థానం

సుప్రీంకోర్టు వజ్రోత్సవాల్లో ప్రధాని మోదీ ● సమస్యలపై చర్చ జరగాల్సిందే: సీజేఐ ● ఉత్సవాల్లో పాల్గొన్న పలు దేశాల సీజేఐలు



ప్రధాని మోదీకి జ్ఞాపిక అందజేస్తున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్

సాక్షి, న్యూఢిల్లీ: అత్యున్నత న్యాయస్థానం తన సుదీర్ఘ ప్రస్థానంలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పిందంటూ ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. తద్వారా దేశ ప్రజాస్వామ్య యాత్రను మరింతగా బలోపేతం చేసిందన్నారు. సుప్రీంకోర్టులో తొలి విచారణ జరిగి ఆదివారంతో 75 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా జరిగిన వజ్రోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్‌తో పాటు బంగ్లాదేశ్, శ్రీలంక, భూటాన్, నేపాల్, మారిషస్ దేశాల ప్రధాన న్యాయమూర్తులు, సుప్రీంకోర్టు న్యాయమూర్తులు, కేంద్ర న్యాయ శాఖ మంత్రి అర్జున్ రాం మేఘ్వాల్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతలు కలలుగన్న స్వేచ్ఛ, సమానత్వం, న్యాయసూత్రాల పరిరక్షణకు నిరంతరం పాటుపడుతోందని కితాబిచ్చారు. వ్యక్తిగత హక్కులు, భావ ప్రకటన స్వేచ్ఛ వంటి కీలకాంశాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన చరిత్రాత్మక తీర్పులు ఇతర దేశాలకు కూడా కరదీపికలని అభిప్రాయపడ్డారు. దేశ సామాజిక, రాజకీయ ప్రస్థానాన్ని అవి మేలిమలుపు తిప్పాయన్నారు. వికసిత భారత్ లక్ష్య సాధనకు సాధికార న్యాయవ్యవస్థ అత్యంత కీలకమని ప్రధాని అభిప్రాయపడ్డారు. ''శరవేగంగా మారుతున్న అవసరాలకు అనుగుణంగా చట్టాలను కూడా హయాం ప్రభుత్వం ఆధునీకరిస్తోంది. ఈ నూతన చట్టాలు భవిష్యత్ భారతాన్ని మరింతగా బలోపేతం చేస్తాయి. సులభ, సత్వర న్యాయం దేశ పౌరులందరి హక్కు. అందుకే ఈ-కోర్టు మిషన్ ప్రాజెక్టు-3కి నిధులు పెంచాం. కోర్టుల్లో మౌలిక సదుపాయాల పెంపుకు నిబద్ధతతో పని చేస్తున్నాం'' అని చెప్పారు. న్యాయవ్యవస్థ విశ్వసనీయతను ఇతోధికంగా పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. ఈ లక్ష్యంతోనే తాజాగా జన్ విశ్వాస్ బిల్లును తీసుకొచ్చినట్టు చెప్పారు. ముమ్ముందు న్యాయవ్యవస్థపై అనవసర భారాన్ని అది తగ్గిస్తుందని వివరించారు. అలాగే వివాదాలకు ప్రత్యామ్నాయ పరిష్కారాలు చూపేందుకు ఉద్దేశించిన మధ్యవర్తిత్వ చట్టం కూడా కోర్టు పని భారాన్ని బాగా తగ్గించగలదని ఆశాభావం వెలిబుచ్చారు.

ప్రజల కోర్టు: సీజేఐ

సుప్రీంకోర్టు వజ్రోత్సవాల సందర్భంగా ఆదివారం లాంఛనంగా ఏర్పాటైన ధర్మాసనానికి సీజేఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్ సారథ్యం వహించారు. 75 ఏళ్ల క్రితం 1950 జనవరి 28న భారత సుప్రీంకోర్టు తొలి విచారణ జరిగిన తీరు, అప్పుడు పాటించిన స్వతంత్ర విలువలు నేటికీ అనుసరణీయమేనన్నారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. న్యాయమూర్తులకు విధి నిర్వహణలో పూర్తి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు న్యాయవ్యవస్థ స్వతంత్ర ప్రతిపత్తికి గీటురాళ్లని అభిప్రాయపడ్డారు. వారు సామాజిక, రాజకీయ ఒత్తిళ్లకు మానవ సహజమైన మొగ్గుదలలకు అతీతంగా తీర్పులు వెలువరించాలని పేర్కొన్నారు. ఈ దిశగా జడ్జిల సామర్థ్యాలను మరింతగా పెంచే ప్రయత్నాలు ఇప్పటికే జరుగుతున్నాయని గుర్తు చేశారు. ''సుప్రీంకోర్టు తొలి విచారణ పార్లమెంటులోని ప్రిన్సెస్ చాంబర్లో సాదాసీదాగా జరిగింది. నాటినుంచి సుదీర్ఘ ప్రస్థానంలో కోర్టు పనితీరు నానాటికీ మెరుగవుతూనే వస్తోంది. ప్రజల కోర్టుగా రూపుదిద్దుకుంటోంది. ప్రజల నుంచి ఏటా ఏకంగా లక్షకు పైగా అందుతున్న లెటర్ పిటిషన్లు అత్యున్నత న్యాయస్థానంపై వారి విశ్వాసానికి అద్దం పడుతున్నాయి'' అన్నారు.

వాయిదా సంస్కృతికి తెర పడాలి: సీజేఐ

కోర్టుల్లో పేరుకుపోతున్న కేసులు, కాలం చెల్లిన విధానాలు, కేసుల వాయిదా సంస్కృతి వంటి సమస్యలు న్యాయ వ్యవస్థను బాగా ప్రభావితం చేస్తున్నాయని సీజేఐ జస్టిస్ చంద్రచూడ్ ఆవేదన వెలిబుచ్చారు. వీటిని నిర్మాణాత్మక రీతిలో పరిష్కరించడం తక్షణావసరమని అభిప్రాయపడ్డారు. అందుకే వీటిపై అర్థవంతమైన చర్చ జరగాల్సి ఉందన్నారు. సమర్థంగా సకాలం న్యాయం అందించాలంటే కోర్టుల్లో వాయిదా సంస్కృతి నుంచి వృత్తిపరమైన సంస్కృతికి మారాలని ఉద్బోధించారు. కేసుల పరిష్కారంలో అంతులేని జాప్యానికి కారణమవుతున్న సుదీర్ఘ వాదనలకు చెక్ పెట్టాల్సి ఉందన్నారు. ''న్యాయ వృత్తి ఒకప్పుడు ఉన్నత వర్గాల పురుషులకే పరిమితమైందిగా ఉండేది. కానీ పరిస్థితులు మారుతున్నాయి. జిల్లా స్థాయి న్యాయ వ్యవస్థలో మహిళల ప్రాతినిధ్యం 36 శాతానికి పెరగడం స్వాగతించదగ్గ పరిణామం. అలాగే తాజాగా ఆంధ్రప్రదేశ్‌తో పాటు పలు రాష్ట్రాల్లో జూనియర్ సివిల్ జడ్జి పరీక్షల్లో ఎంపికైన వారిలో 50 శాతానికి పైగా మహిళలే కావడం హర్షణీయం. న్యాయ వృత్తిలోకి కొత్తవారిని ప్రోత్సహించడంలో లింగ భేదం, నేపథ్యాలతో నిమిత్తం లేకుండా సమానావకాశాలు కల్పించాలి. అలాగే జడ్జిల్లోనూ, లాయర్లలోనూ ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గ ప్రాతినిధ్యం ఎంతగానో పెరగాల్సి ఉంది'' అన్నారు. ''కోర్టులకు సుదీర్ఘ సెలవులపైనా చర్చ జరగాల్సి ఉంది. ఇందుకోసం న్యాయవాదులు, న్యాయమూర్తులకు 'ఫ్లెక్సీ టైం' వంటి ప్రత్యామ్నాయాల సాధ్యాసాధ్యాలనూ ఆలోచించాలి. కోర్టుల లోపల, వెలుపల రాజ్యాంగ నిర్దేశిత నిబద్ధతతో నడుచుకుంటున్నామా, లేదా అని అందరూ ఆత్మ పరిశీలన చేసుకోవాలి. సర్వోన్నత న్యాయస్థాన వజ్రోత్సవ వేడుకలు ఇందుకు సరైన సందర్భం'' అని సీజేఐ పిలుపునిచ్చారు. ఈ-కోర్టుల పురోగతిని వివరించారు. దేశ న్యాయ వ్యవస్థను సమర్థంగా, పర్యావరణహితంగా సాంకేతికతతో కూడిందిగా మార్చడానికి కృషి చేస్తున్నట్టు వివరించారు.

అభ్యర్థులు దొరక్కుంటే అన్ రిజర్వుడే

యూజీసీ ప్రతిపాదన ..తిరస్కరించిన కేంద్రం

న్యూఢిల్లీ: ఉన్నత విద్యా సంస్థల్లో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులకు రిజర్వు చేసిన పోస్టుల్లో సంబంధిత కేటగిరీల అభ్యర్థులు దొరకని సందర్భాల్లో ఆయా పోస్టులను అన్ రిజర్వుడుగా ప్రకటించాలంటూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) తాజా ప్రతిపాదిత మార్గదర్శకాలల్లో పేర్కొంది. ఈ మేరకు రూపొందించిన మార్గదర్శకాలను అభిప్రాయ సేకరణ కోసం ఆన్‌లైన్‌లో ఉంచింది. అయితే, యూజీసీ ప్రతిపాదించిన మేరకు ఉన్నత విద్యాసంస్థల్లోని రిజర్వుడు పోస్టులు వేటినీ కూడా డీ రిజర్వుడుగా మార్చడం లేదని కేంద్ర విద్యాశాఖ స్పష్టం చేసింది. యూజీసీ చైర్మన్ జగదీశ్ కుమార్ స్పందిస్తూ 'ఉన్నత విద్యా సంస్థల్లోని రిజర్వుడు పోస్టులను అన్ రిజర్వుడుగా ప్రకటించడమనే విధానం గతంలో లేదు, ఇకపై అమలు కాబోదు. రిజర్వుడు కేటగిరీలోని అన్ని బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ అయ్యేలా చూసుకోవాల్సిన బాధ్యత ఉన్నత విద్యాసంస్థలదే'అని స్పష్టం చేశారు.

హరియాణా అసెంబ్లీకి ఒంటరిగానే ఆప్

చండీగఢ్: హరియాణలోని మొత్తం 90 అసెంబ్లీ స్థానాల్లో ఆప్ ఒంటరిగానే బరిలోకి దిగుతుందని ఆ పార్టీ జాతీయ కన్వీనర్, ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ప్రకటించారు. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం ఇండియా కూటమిలో భాగస్వామిగానే ఉంటామని చెప్పారు. లోక్‌సభ ఎన్నికలు ఏప్రిల్-మేలో, హరియాణా అసెంబ్లీ ఎన్నికలు అక్టోబర్‌లో జరిగే అవకాశాలున్నాయి. హరియాణాలోని జింద్‌లో ఆదివారం జరిగిన పార్టీ సమావేశంలో కేజ్రీవాల్ పై నిర్ణయం ప్రకటించారు. 'హరియాణ ప్రజలిప్పుడు ఆమ్ ఆద్మీ పార్టీని మాత్రమే నమ్ముతున్నారు. పంజాబ్, ఢిల్లీల్లో ఆప్ ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో అక్కడి ప్రజలు సంతోషంగా ఉన్నారు. అందుకే, ఈ రాష్ట్ర ప్రజలు కూడా మార్పును కోరుతున్నారు. ఆప్‌కే అధికారమివ్వాలని భావిస్తున్నారు'అని కేజ్రీవాల్ చెప్పారు. రాష్ట్రాన్ని పాలించిన పార్టీల పాలనతో ప్రజలు విసుగెత్తిపోయారన్నారు. ఆయా పార్టీల నేతలు తమ జేబులనే నింపుకున్నారని ఆరోపించారు.

మూడు ఉపగ్రహాలను ప్రయోగించిన ఇరాన్

జెరూసలేం: గాజాలో హమాస్, ఇజ్రాయెల్ ఆర్మీకి మధ్య కొనసాగుతున్న భీకరపోరు కారణంగా మధ్యప్రాచ్యంలో తీవ్ర ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ మూడు ఉపగ్రహాలను విజయవంతంగా అంతరిక్షంలోకి పంపినట్లు ఇరాన్ ప్రకటించింది. సిమోర్ఘ్ రాకెట్‌తో వాటిని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టినట్లు తెలిపింది. సెమ్నాన్ ప్రావిన్స్‌లోని ఇమామ్ ఖొమైనీ అంతరిక్ష కేంద్రంలో రాత్రివేళ ఈ ప్రయోగం జరిగినట్లు తెలుస్తోంది. ఇందులో మహ్దా అనేది పరిశోధక ఉపగ్రహం కాగా, కేహాన్-2, హతెఫ్-1 అనేవి జీపీఎస్, కమ్యూనికేషన్‌కు సంబంధించిన నానో శాటిలైట్లని ప్రభుత్వ టీవీ తెలిపింది. గాజాపై యుద్ధంలో సైనికపరంగా జోక్యం చేసుకోనప్పటికీ, ఇటీవల జరిగిన ఇస్లామిక్ స్టేట్ భారీ ఆత్మాహుతి దాడి, ఇరాన్ అండదండలున్న హౌతీ తిరుగుబాటుదారులు విదేశీ నౌకలపై దాడులు చేయడం వంటివి ఇరాన్ మతపెద్దలపై ఒత్తిడి పెంచింది. ఈ నేపథ్యంలోనే ఉపగ్రహ ప్రయోగాలు చేపట్టినట్లుగా భావిస్తున్నారు.

ఫిరాయింపుల చట్టంపై సమీక్ష కమిటీ: ఓం బిర్లా

ముంబై: ఫిరాయింపుల నిరోధక చట్టంపై సమీక్షకు కమిటీ వేసినట్లు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తెలిపారు. దీనికి మహారాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రాహుల్ నార్వేకర్ సారథ్యం వహిస్తారని ఆదివారం 84వ ఆలిండియా ప్రిసైడింగ్ అధికారుల సదస్సు ముగింపు సందర్భంగా ఆయన ప్రకటించారు. ఎమ్మెల్యేలు తరచూ పార్టీలు మారడాన్ని అరికట్టేందుకు ఉద్దేశించిన ఫిరాయింపుల నిరోధక చట్టం రాజ్యాంగం పదో షెడ్యూల్‌లో ఉంది. దీని ప్రకారం ఎమ్మెల్యేలు పార్టీ మారినా, పార్టీ నిర్ణయానికి వ్యతిరేకంగా ఓటేసినా అనర్హత వేటు వేయవచ్చు.

మళ్లీ కూటమి మారిన నితీశ్

ఇండియా కూటమికి గుడ్‌బై, ఎన్డీఏలో చేరిక

- మహాఘట్‌బంధన్ సంకీర్ణం నుంచీ నిష్క్రమణ
- సీఎంగా రాజీనామా, సాయంత్రానికి ప్రమాణం
- బీజేపీ మద్దతుతో మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు
- బిహార్లో రాజకీయ రగడకు ఎట్టకేలకు తెర



ఆదివారం ప్రమాణ స్వీకారం అనంతరం గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌తో సీఎం నితీశ్ కుమార్, డిప్యూటీ సీఎంలు సమ్రాట్ చౌదరి, వీకే సిన్హా

పట్నా: బిహార్ రాజకీయ రగడకు ఊహించిన విధంగానే తెర పడింది. గోడదూకుళ్లకు పెట్టింది పేరైన జేడీ(యూ) అధినేత, బిహార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ మళ్లీ కూటమి మారారు. ఆదివారం ఇండియా కూటమికి గుడ్‌బై చెప్పి మరోసారి బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ గూటికి చేరారు. ఉదయం సీఎం పదవికి రాజీనామా చేసి జేడీ(యూ), ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలతో కూడిన మహాఘట్‌బంధన్ సర్కారుకు చరమగీతం పాడారు. సాయంత్రానికల్లా బీజేపీ మద్దతుతో మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేశారు. తద్వారా 72 ఏళ్ల నితీశ్ బిహార్ ముఖ్యమంత్రిగా రికార్డు స్థాయిలో తొమ్మిదోసారి పగ్గాలు చేపట్టారు. బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా తదితరుల సమక్షంలో రాజ్‌భవన్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ రాజేంద్ర అర్లేకర్ ఆయనతో ప్రమాణస్వీకారం చేయించారు. బిహార్ బీజేపీ చీఫ్ సమ్రాట్ చౌధరి, పార్టీ నేత విజయ్‌కుమార్ సిన్హాలకు డిప్యూటీ సీఎం పదవులు దక్కాయి. నితీశ్ చర్యపై కాంగ్రెస్‌తో పాటు విపక్ష ఇండియా కూటమిలోని ఆర్జేడీ, డీఎంకే, జేఎంఎం, ఆప్ తదితర పార్టీలు మండిపడ్డాయి. బిహార్ ప్రజలే ఆయనకు బుద్ధి చెబుతారన్నాయి. భాగస్వాములను మోసగించడంలో సిద్ధహస్తుడైన ఆయన మరోసారి ఊసరవెల్లి నైజాన్ని చాటుకున్నారంటూ కాంగ్రెస్ దుయ్యబట్టింది. నితీశ్ వంటి ఆయారాం, గయారాంల నిష్క్రమణతో ఇండియా కూటమికి నష్టమేమీ లేదని పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అన్నారు. ''ఆయన ఇలా చేస్తారని నాకు ముందే తెలుసు. ఎన్డీఏలోకి వెళ్లడం ఖాయమని ఆర్జేడీ చీఫ్ లాలు, ఆయన కుమారుడు తేజస్వి కూడా నాకు చెప్పారు. కానీ ఇండియా కూటమి చెదిరిపోకుండా ఉండాలని నేను బయటికి చెప్పలేదు'' అన్నారు. ఆట ఇప్పుడే ఆరంభమైందని తేజస్వి అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో జేడీ(యూ) మట్టికరవడం ఖాయమంటూ శాపనార్థాలు పెట్టారు. నితీశ్‌ది ద్రోహమంటూ సీపీఐ (ఎంఎల్) దుయ్యబట్టింది. గోడ దూకుడుకు పర్యాయపదంగా ఆయన చరిత్రలో నిలిచిపోతారంటూ ఎన్సీపీ (శరద్ పవార్) ఎద్దేవా చేసింది. ''స్నోలీగోస్టర్ (విలువల్లేని వ్యక్తి) పదం నితీశ్‌కు బాగా సరిపోతుంది. ఇదే వర్డ్ ఆఫ్ ద డే'' అంటూ కాంగ్రెస్ నేత శశిథరూర్ చమత్కరించారు. పదేపదే కూటములు మార్చడం నితీశ్‌కు పరిపాటేనని తృణమూల్ కాంగ్రెస్ పేర్కొంది. జేడీ(యూ) మాత్రం కాంగ్రెస్ స్వార్థపూరిత వైఖరి వల్లే నితీశ్ ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని చెప్పుకొచ్చింది. కొత్త సర్కారుకు ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. బిహారీల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పాటుపడుతుందంటూ ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఇండియా కూటమికి చావుదెబ్బ!

తృణమూల్ కాంగ్రెస్, ఆప్ ఇచ్చిన ఇటీవలి షాక్‌లకు ఇప్పటికే మూలుగుతున్న కాంగ్రెస్ సారథ్యంలోని ఎన్డీఏ కూటమికి నితీశ్ తాజా నిష్క్రమణతో కోలుకోలేని దెబ్బ తగిలింది. ఇప్పటికే దూకుడు మీదున్న బీజేపీ సారథ్యంలోని ఎన్డీఏ కూటమిని ఈ పరిణామం మరింత బలోపేతం చేసింది. లోక్‌సభ ఎన్నికల్లో పశ్చిమబెంగాల్లో అన్ని స్థానాల్లోనూ తృణమూల్ ఒంటరిగానే పోటీ చేస్తుందని పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ ప్రకటించడం తెలిసిందే. పంజాబ్‌లోనూ ఆప్‌ది ఒంటరిపోరేనని రాష్ట్ర సీఎం భగవంత్ మాన్ కూడా అదే రోజు స్పష్టం చేశారు.



నితీశ్‌కుమార్‌తో జేపీ నడ్డా ముచ్చట్లు

అధికారమే పరమావధి

2020లో ఏర్పాటైన ప్రస్తుత బిహార్ అసెంబ్లీ పదవీకాలంలో నితీశ్ సారథ్యంలో ఇది ఏకంగా మూడో ప్రభుత్వం కావడం విశేషం! అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం బీజేపీ మద్దతుతో నితీశ్ సీఎం అయ్యారు. జేడీ(యూ)లో చీలికకు బీజేపీ కుట్ర చేస్తోందంటూ 2022లో ఆ ప్రభుత్వాన్ని కుప్పకూల్చి ఆర్జేడీ, కాంగ్రెస్, వామపక్షాలతో కలిసి మహాఘట్‌బంధన్ సర్కారును ఏర్పాటు చేశారు. 18 నెలలకే దాన్నీ పడదోసి తాజాగా మరోసారి ఎన్డీఏతో జట్టు కట్టి మళ్లీ సీఎంగా పీఠమెక్కారు. మొత్తమ్మీద కూటములు మారడం నితీశ్‌కు ఇది ఐదోసారి. ఆయన తొలిసారిగా 2000లో బిహార్ సీఎం పదవి చేపట్టారు. 2013లో ఎన్డీఏతో 17 ఏళ్ల బంధాన్ని తెంచుకుని కాంగ్రెస్, సీపీఐ మద్దతుతో ప్రభుత్వాన్ని నిలబెట్టుకున్నారు. 2014 లోక్‌సభ ఎన్నికల్లో జేడీ(యూ) ఘోర ఓటమికి బాధ్యత వహిస్తూ సీఎం పదవి నుంచి నితీశ్ కుమార్ తప్పుకున్నారు. కానీ 2015లో ఆర్జేడీ, కాంగ్రెస్‌తోకలిసి పోటీ చేసి మళ్లీ ముఖ్యమంత్రి అయ్యారు. 2017లో తిరిగి ఎన్డీఏ గూటికి చేరి 2022 దాకా అందులో కొనసాగారు.

ఇక ఎటూ వెళ్లను: నితీశ్

అంతకుముందు ఆదివారం రోజంతా పట్నాలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతూ వచ్చాయి. ఉదయమే జేడీ(యూ) శాసనసభా పక్షం నితీశ్ నివాసంలో భేటీ అయింది. ఏ నిర్ణయమైనా తీసుకునే హక్కును ఆయనకు కట్టబెడుతూ తీర్మానించింది. వెంటనే నితీశ్ రాజ్‌భవన్‌కు వెళ్లి సీఎం పదవికి రాజీనామా సమర్పించారు. తర్వాత మీడియాతో మాట్లాడారు. మహాఘట్‌బంధన్‌లో పరిస్థితులు సజావుగా లేకపోవడం వల్లే ప్రభుత్వాన్ని రద్దు చేస్తున్నట్టు చెప్పారు. మరోవైపు ప్రభుత్వ ఏర్పాటుకు నితీశ్‌కు మద్దతిస్తూ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు తీర్మానించారు. ఆ వెంటనే తమను ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాల్సిందిగా గవర్నర్‌ను నితీశ్ కోరడం, సీఎంగా ప్రమాణం చేయడం చకచకా జరిగిపోయాయి. తర్వాత నితీశ్ మరోసారి మీడియాతో మాట్లాడారు. ఎన్డీఏను వీడి ఇకపై ఎటూ వెళ్లేది లేదని చెప్పుకొచ్చారు. ఆయన తమ సహజ భాగస్వామి అని బీజేపీ చీఫ్ నడ్డా అన్నారు. జేడీ(యూ)తో కలిసి లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లో మొత్తం 40 సీట్లనూ స్వీప్ చేస్తామని అన్నారు

రాజ్యాంగ నిర్మాతలకు శ్రీరాముడే స్ఫూర్తి

'మన్‌కీ బాత్'లో ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: అయోధ్య రామాలయంలో ప్రాణప్రతిష్ఠ కార్యక్రమం కోట్లాది మంది ప్రజలను ఏకం చేసిందని, ఆ మహత్తర సందర్భం దేశ సమష్టి బలాన్ని చాటిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. ఈ ఏడాదిలో మొదటిసారిగా ఆదివారం ప్రసారమైన మన్‌కీ బాత్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాతలకు ఆ శ్రీరాముడే ప్రేరణగా నిలిచారని పేర్కొన్నారు. అందుకే జనవరి 22వ తేదీన అయోధ్యలో జరిగిన ఉత్సవాన్ని 'దేవుడు దేశానికి, రాముడు రాజ్యానికి'వచ్చిన సందర్భంగా పేర్కొంటున్నట్లు చెప్పారు. ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమం గురించి కోట్లాది మంది ప్రజలు కూడా ఇదేవిధంగా భావించారన్నారు. 'ప్రతి ఒక్కరూ ఆ రోజు రామ భజన గీతాలు ఆలపించి ఆ రామునికే అంకితమిచ్చారు. రామ జ్యోతిని వెలిగించి దీపావళిని జరుపుకున్నారు. ప్రతి ఒక్కరి మాటల్లోనూ, ప్రతి ఒక్కరి గుండెల్లోనూ రాముడే నిండిపోయాడు'అని ప్రధాని అన్నారు.

నూతన కుబేరుడు బెర్నార్డ్ ఆర్నాల్ట్

పారిస్: ఫ్రాన్సుకు చెందిన ప్రముఖ లగ్జరీ వస్తువుల కంపెనీ ఎల్వీఎంహెచ్ సీఈవో బెర్నార్డ్ ఆర్నాల్ట్(74) అత్యంత సంపన్నుడిగా స్థానం సంపాదించారు. ఎలాన్ మస్క్ స్థానంలో ఆర్నాల్ట్‌ను చేరుస్తూ తాజాగా ఫోర్బ్స్ కంపెనీ రియల్ టైం బిలియనీర్ల జాబితాను ప్రకటించింది. ప్రపంచ కుబేరుడి స్థానంలో ఎలాన్ మస్క్ ఆస్తుల విలువ శుక్రవారం 204.5 బిలియన్ డాలర్లకు తగ్గిపోగా, బెర్నార్డ్ ఆర్నాల్ట్ ఆస్తుల విలువ ఏకంగా 23.6 బిలియన్ డాలర్లు పెరిగి 207.8 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు ఫోర్బ్స్ వివరించింది. ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా కంపెనీ షేర్ల విలువ గురువారం ఒక్కసారిగా 13 శాతం తగ్గడంతో ఆ మేరకు మస్క్ ఆస్తిలో 18 మిలియన్ డాలర్ల మేర కోతపడింది. అదే సమయంలో, ఎల్వీఎంహెచ్ షేర్ల విలువ శుక్రవారం 13 శాతం పెరుగుదల నమోదు చేసుకోగా ఆ కంపెనీ మార్కెట్ విలువ 388.8 మిలియన్ డాలర్లకు ఎగబాకిందని ఫోర్బ్స్ తెలిపింది. బెర్నార్డ్‌కు ఎల్వీఎంహెచ్‌తోపాటు లూయిస్ విట్టన్, ట్యాగ్ హ్యూయెర్, డామ్ ప్రిగ్నోన్, టిఫనీ అండ్ కో వంటి ప్రముఖ బ్రాండ్లు కూడా ఉన్నాయి. 500 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువ కలిగిన ఏకైక యూరప్ కంపెనీగా గత ఏడాది ఏప్రిల్‌లో ఎల్వీఎంహెచ్ గుర్తింపు పొందింది.

గాజాకు సాయం పునరుద్ధరించండి

ఐరాస సెక్రటరీ జనరల్ గుటెరస్ పిలుపు

రఫా: గాజా స్ట్రిప్‌లోని పాలస్తీనియన్లకు అందించే మానవతా సాయాన్ని యథా ప్రకారం కొనసాగించాలని ఐరాస సెక్రటరీ జనరల్ ఆంటోనీ గుటెరస్ సంబంధిత దేశాలను కోరారు. లేని పక్షంలో 20 లక్షల మందికి పైగా శరణార్థులకు అందాల్సిన సాయం, పునరావాస కార్యక్రమాల్లో భారీగా కోత పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆ ప్రాంతంలో ఇప్పటికే తీవ్ర మానవీయ సంక్షోభం నెలకొందని అన్నారు. గత ఏడాది అక్టోబర్‌లో ఇజ్రాయెల్‌పై హమాస్ మిలిటెంట్లు మెరుపుదాడికి దిగిన విషయం తెలిసిందే. పాలస్తీనా శరణార్థులకు సాయం, పునరావాసం కోసం పనిచేస్తున్న ఐరాస సిబ్బందిలో డజను మంది ఆ దాడిలో పాల్గొన్నట్లు ఆరోపణలు రావడంతో అమెరికా, బ్రిటన్, జర్మనీ, ఇటలీ తదితర 8 దేశాలు సాయం నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. పాలస్తీనా శరణార్థులకు అందుతున్న సాయంలో ఈ దేశాల వాటా దాదాపు 60 శాతం వరకు ఉంటుంది. సాయం ఆగిపోతే పాలస్తీనా శరణార్థులకు అవసరమైన కనీస ఆహార నిల్వలు సైతం మరికొద్ది రోజుల్లోనే అడుగంటే ప్రమాదముందని భావిస్తున్నారు. హమాస్‌కు తోడ్పాటు అందించినట్లుగా భావిస్తున్న 12 మంది ఉద్యోగుల్లో ఇప్పటి వరకు 9 మందిని బాధ్యతల నుంచి తొలగించారు. ఒకరు చనిపోగా మరో ఇద్దరిని గుర్తించే పనిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు.



మ్యూజియంలోని పెయింటింగ్‌పైకి సూప్ విసురుతున్న ఉద్యమకారిణులు

మోనాలిసా పెయింటింగ్‌పైకి సూప్ స్ప్రే

పారిస్: ప్రపంచ ప్రఖ్యాత మోనాలిసా పెయింటింగ్‌పైకి పర్యావరణ ఉద్యమకారులు సూప్‌ను స్ప్రే చేశారు. అయితే, పెయింటింగ్‌కు గ్లాస్ రక్షణ ఉండటంతో ఎటువంటి నష్ట వాటిల్లలేదు. 16వ శతాబ్దంలో ప్రఖ్యాత చిత్రకారుడు లియోనార్డో డా విన్సీ చేతుల్లో రూపుదిద్దుకున్న మోనాలిసా చిత్రం ప్రస్తుతం సెంట్రల్ పారిస్‌లోని లౌవ్రె ప్రదర్శనశాలలో ఉంది. శుక్రవారం ఉదయం 'రిపోస్టె అలిమెంటయిర్'అనే గ్రూపునకు చెందిన ఇద్దరు మహిళా ఉద్యమకారులు గుమ్మడి సూప్‌ను మోనాలిసా పెయింటింగ్‌పైకి స్ప్రే చేశారు. అనంతరం వారు 'కళ, ఆరోగ్యకరమైన సుస్థిరమైన ఆహార హక్కుల్లో ఏది ముఖ్యమైంది? వ్యవసాయరంగం సమస్యల్లో ఉంది. రైతులు చనిపోతున్నారు. ప్రభుత్వం స్పందించాలి'అని డిమాండ్ చేశారు. మ్యూజియం సిబ్బంది వెంటనే వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించారు. పెయింటింగ్‌ను తొలగించి, శుభ్రం చేశాక గంట తర్వాత తిరిగి ప్రదర్శనకు ఉంచారు. మన వారసత్వం మాదిరిగానే ఈ పెయింటింగ్ భవిష్యత్ తరాలకు చెందాల్సిందని ప్రభుత్వం పేర్కొంది. ఉద్యమకారుల వాదనలో అర్థం లేదని కొట్టిపారేసింది. ఇంధన ధరలు పెరిగాయని, నియంత్రణలు ఎక్కువయ్యాయంటూ శుక్రవారం రైతులు పారిస్‌ను దిగ్బంధించారు.

గతంలోనూ దెబ్బతింది

ప్రదర్శనకు ఉంచిన మోనాలిసా చిత్రంపై 1950లో ఓ సందర్శకుడు యాసిడ్ పోశాడు. దీంతో, పెయింటింగ్ దెబ్బతింది. అప్పటి నుంచి పెయింటింగ్‌కు రక్షణగా గ్లాస్‌ను ఏర్పాటు చేశారు. 2019లో పారదర్శకమైన బుల్లెట్‌ప్రూఫ్ అద్దాన్ని రక్షణగా బిగించారు. 2022లో ఓ ఉద్యమకారుడు భూ గ్రహాన్ని కాపాడాలని కోరుతూ పెయింటింగ్‌పైకి కేక్‌ను విసిరేశాడు.

అన్యాయాలపై పోరులో ముందుండాలి

- బెంగాలీలకు కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పిలుపు
- నేడు బిహార్‌లో ప్రవేశించనున్న భారత్ జోడో న్యాయ్ యాత్ర



సిలిగురిలో భారత్ జోడో న్యాయ్ యాత్రలో ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న రాహుల్

సిలిగురి: దేశంలో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటానికి పశ్చిమబెంగాల్, బెంగాలీలు నాయకత్వం వహించాలని కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. భారత్ జోడో న్యాయ్ యాత్రలో భాగంగా ఆదివారం సిలిగురిలో ప్రజలనుద్దేశించి ఆయన మాట్లాడారు. యాత్రకు లభిస్తున్న ఆదరణకు ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. 'స్వాతంత్ర్య పోరాట సమయంలో సైద్ధాంతిక పోరాటానికి నాయకత్వం వహించిన బెంగాల్‌కు ప్రత్యేక స్థానం ఉంది. అన్యాయాన్ని ఎదుర్కోవడం, ఐక్యతను పెంపొందించడం, విద్వేష వ్యాప్తిని అరికట్టడం బెంగాల్, బెంగాలీల కర్తవ్యం. 'మీరు సందర్భానికి తగినట్లుగా స్పందించకుంటే ప్రజలు మిమ్మల్ని ఎప్పటికీ క్షమించరు, ఇది ఏ ఒక్క వ్యక్తికో సంబంధించింది కాదు. బెంగాల్ ఈ పోరాటానికి నాయకత్వం వహించాలి'అని రాహుల్ ఉద్ఘాటించారు. 'కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విద్వేషాలను, హింసను పెంచుతోంది. నిరుపేదలు, యువతకు బదులుగా కొందరు కార్పొరేట్ల ప్రయోజనాల కోసం మాత్రమే పనిచేస్తోంది'అని మండిపడ్డారు. ప్రతిపక్ష ఇండియా కూటమికి చెందిన టీఎంసీ లోక్‌సభ ఎన్నికల్లో బెంగాల్‌లో ఒంటరిగా పోటీ చేస్తామని ప్రకటించడం, ఆ పార్టీ చీఫ్, సీఎం మమతా బెనర్జీని సముదాయించేందుకు కాంగ్రెస్ అగ్రనాయకత్వం ప్రయత్నాలు జరుగుతున్న వేళ రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. దీనిపై టీఎంసీ స్పందించింది. నిజమే, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ముందుండి పోరాడిన చరిత్ర బెంగాలీలకు ఉంది. సీఎం మమతా బెనర్జీ సైతం ప్రతిపక్ష కూటమి ఏర్పాటులో కీలకపాత్ర పోషించారు. కాంగ్రెస్ నాయకత్వం మాత్రం రాష్ట్రంలో కాషాయదళంతో అంటకాగుతోంది'అని టీఎంసీ నేత శంతను సేన్ ఆరోపించారు. న్యాయ్ యాత్ర సోమవారం ఉత్తర్ దినాజ్‌పూర్ జిల్లా నుంచి బిహార్‌లోకి ప్రవేశించనుంది.


సాక్షి విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా

సోమవారం : 29 : జనవరి : 2024



కొండలమ్మ సన్నిధిలో డీఆర్వో

గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని కృష్ణా జిల్లా రెవెన్యూ అధికారి పి.రోజా ఆదివారం దర్శించుకున్నారు. ఆమెకు ఆలయ అధికారులు స్వాగతం పలికారు.



సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జునసాగర్ జలాశయ నీటిమట్టం ఆదివారం 520.20 అడుగుల వద్ద ఉంది. ఎస్ఎల్‌బీసీకి 1,350 క్యూసెక్కులు విడుదలవుతోంది.

నేడు స్పందన



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ఉదయం 10 గంటలకు 'స్పందన' ప్రారంభమవుతుందని కలెక్టర్ ఢిల్లీరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అధికారులు ఉదయం 9.45 గంటలకు రావాలని పేర్కొన్నారు.

న్యూస్‌రీల్

భక్తజన సందోహం



పెనుగంచిప్రోలు: శ్రీ తిరుపతమ్మ ఆలయం ఆదివారం భక్తజన సందోహంగా మారింది. సెలవు దినం కావడం, పలు శుభకార్యాలు ఉండటంతో అమ్మవారి దర్శనానికి వివిధ జిల్లాల నుంచి భక్తులు తరలి వచ్చారు. దీంతో ఆలయ క్యూలైన్లు, పరిసరాలు కిక్కిరిసి కనిపించాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు పాలు, పొంగళ్లతో అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

దుర్గమ్మకు బంగారు కాసుల పేరు



ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గగుడిపై కనకదుర్గమ్మకు రాజమండ్రికి చెందిన భక్తులు ఆదివారం బంగారు కాసుల పేరును కానుకగా సమర్పించారు. రాజమండ్రికి చెందిన హైమావతి, జేవీకేటీ ప్రభాకరరావు కుటుంబ సభ్యులు ఇంద్రకీలాద్రికి విచ్చేశారు. ఆలయ అధికారులను కలిసి రూ. 1.70 లక్షల విలువైన 23.5 గ్రాముల బంగారంతో అమ్మవారికి బంగారు కాసుల పేరును కానుకగా సమర్పించారు. అనంతరం దాతలకు ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించగా, వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ ఏఈవో ఎన్.రమేష్‌బాబు దాతలకు అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలు, శేషవస్త్రాలను అందజేశారు.

బాడీ బిల్డింగ్ పోటీలకు మంత్రికి ఆహ్వానం



పెనమలూరు: ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీ బిల్డింగ్ పోటీల ప్రారంభోత్సవానికి మంత్రి జోగి రమేష్‌ను బాడీ బిల్డింగ్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం ఆహ్వానించారు. సంఘ జిల్లా కార్యదర్శి తాళ్లూరి అశోక్ వివరాలు తెలుపుతూ ఉమ్మడి కృష్ణా జిల్లా బాడీబిల్డింగ్ పోటీలు ఫిబ్రవరి 11న కానూరు అశోక్ జిమ్ సహకారంతో గ్లోబల్ కిడ్స్ పాఠశాల ఆవరణలో నిర్వహించనున్నామన్నారు. పోటీల ప్రారంభోత్సవానికి మంత్రి జోగి రమేష్‌ను ఆదివారం కలిసి ఆహ్వానించామని తెలిపారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బి.మనోహర్, సభ్యులు ఎండీ సాజిత్, రాజు, దుపాటి అనూప్ పాల్గొన్నారు.

నేడు దుర్గగుడి పాలకమండలి సమావేశం



ఇంద్రకీలాద్రి(విజయవాడ పశ్చిమ): శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థాన పాలక మండలి సమావేశం సోమవారం నిర్వహించనున్నారు. బ్రాహ్మణ వీధిలో దేవస్థానానికి చెందిన జమ్మిదొడ్డి ఆవరణలోని బోర్డు మీటింగ్ హాల్లో ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం కానుంది. దుర్గగుడి మాస్టర్ ప్లాన్‌లో భాగంగా చేపట్టిన పలు అభివృద్ధి పనుల పురోగతి, మల్లేశ్వరస్వామివారి ఆలయం ప్రారంభం, స్వామివారి దర్శనంపై పాలకమండలి సమావేశంలో చర్చించనున్నారు. చైర్మన్ రాంబాబు అధ్యక్షతను జరిగే సమావేశంలో ఈఓ కేఎస్ రామారావు, ఇతర అధికారులు హాజరుకానున్నారు.

3, 4 తేదీల్లో క్యారమ్స్ జిల్లా జట్ల ఎంపిక

విజయవాడస్పోర్ట్స్: క్యారమ్స్ సీనియర్ స్త్రీ, పురుషుల ఎన్టీఆర్ జిల్లా జట్లను విజయవాడ ఇందిరాగాంధీ మునిసిపల్ కార్పొరేషన్ స్టేడియంలో ఫిబ్రవరి మూడు, నాలుగు తేదీల్లో ఎంపిక చేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా క్యారమ్స్ సంఘం కార్యదర్శి జె.మురళీకృష్ణ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు రెండో తేదీ లోపు 94915 75055, 94911 22634 నంబర్లలో సంప్రదించి పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన క్రీడాకారులు గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ప్రాతినిధ్యం వహిస్తారని పేర్కొన్నారు.

ఆహ్లాదానికి నెలవుగా..

నగరవాసులకు ఆహ్లాదం పంచేలా విజయవాడలో కృష్ణా నది చెంతనే రక్షణ గోడ వెంట పార్కును తీర్చిదిద్దుతున్నారు. సకల హంగులను నగరపాలక సంస్థ అధికారులు ఇక్కడ అమరుస్తున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులు చకచకా చేస్తుండటంతో ఇవి తుది దశకు చేరాయి. త్వరలో పార్కును అందుబాటులోకి తెస్తామని ఆహ్లాదానికి నెలవుగా మారుస్తామని నగరపాలక సంస్థ అధికారులు చెబుతున్నారు.

కృష్ణా నది చెంతనే పార్కు

- రిటైనింగ్ వాల్ వెంట 1.25 కి.మీ. మేర ఏర్పాటు
- రూ. 12.3 కోట్లతో పనులు
- 15 రోజుల్లో పూర్తి



కృష్ణా నది వద్ద రిటైనింగ్ వాల్ వెంట నిర్మిస్తున్న పార్కు నమూనా చిత్రం

సాక్షి ప్రతినిధి, విజయవాడ: కృష్ణా నది వద్ద రక్షణ గోడ వెంట నగరపాలక సంస్థ ఉద్యానవనాన్ని తీర్చిదిద్దుతోంది. విజయవాడలో కనకదుర్గ వారధి నుంచి రామలింగేశ్వరనగర్ డీపీ స్టేషన్ వరకు 1.25 కి.మీ పొడవున పార్కును ఏర్పాటు చేస్తున్నారు. రూ.12.3 కోట్లతో దీన్ని రూపొందిస్తున్నారు. ఇందులో రూ.7.8 కోట్లు నగరపాలక సంస్థ, రూ.4.5 కోట్లు అర్బన్ గ్రీనరీ నిధులను వినియోగిస్తున్నారు. రిటైనింగ్‌వాల్ వద్ద పార్కును ప్రజలకు త్వరలో అందుబాటులోకి తేవడానికి పనులు త్వరితగతిన సాగుతున్నాయి. ప్రత్యేక ఆకర్షణగా నిలిచే ట్రీ కెనాఫీ, వాకింగ్ , సైక్లింగ్ ట్రాక్, రోడ్లు, బెస్మెంట్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.

ఇది కదా.. అభివృద్ధి

ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి

నగరవాసులకు అభివృద్ధితోపాటు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు వీఎంసీ ప్రణాళికబద్ధంగా పార్కులను అభివృద్ధి చేస్తోంది. నదీ తీరంలో సాయంత్ర వేళ కుటుంబ సభ్యులతో గడపడానికి బ్యూటిఫికేషన్ పార్కు నిర్మిస్తున్నారు.

వాకింగ్ ట్రాక్ నిర్మాణం

వారధి నుంచి రామలింగేశ్వనగర్ వరకు నది వెంట రిటైనింగ్ వాల్‌కు ఆనుకుని నిర్మిస్తున్న ఈ పార్కులో ఒకేసారి 250-500 మంది వరకు వాకింగ్ చేయడానికి వీలుగా వాకింగ్ ట్రాక్ నిర్మిస్తున్నారు. ఇంకా ఆహ్లాదాన్ని కలిగించడానికి వివిధ రకాల మొక్కలతో గ్రీనరీని అభివద్ధి చేస్తున్నారు. స్వాగత ద్వారం, సైకిల్, వాకింగ్ ట్రాక్‌లు, వాటర్ ఫాల్స్, రక్షణగోడకు రెయిలింగ్, లైటింగ్, సిటింగ్ ఏరియా, ఓపెన్ జిమ్, ప్లే ఏరియాతో పాటు అధునాత సౌకర్యాలతో అందంగా తీర్చిదిద్దడానికి కార్పొరేషన్ రూ.7.8 కోట్లను ఖర్చు చేస్తోంది. ఇప్పటికే రిటైనింగ్ వాల్ వెంట ఫిల్లింగ్ చేశారు. రక్షణ గోడ వెంట 21 మీటర్ల వెడల్పుతో, ఆ ప్రాంతంలో ఫిల్లింగ్ చేసి, 19 మీటర్ల మేర బండ్ ఉండేలా తీర్చిదిద్దుతున్నారు. నగరవాసులకు కృష్ణమ్మ చెంత ఆహ్లాదకర వాతావరణంలో సేద తీరే అవకాశం కలగనుంది. నది వెంట గ్రీనరితో కృష్ణమ్మ అందాలు విజయవాడ వాసులకు కనువిందు చేయనున్నాయి.

అదనపు హంగులు

నాలుగు మీటర్ల వెడల్పులో సైక్లింగ్ ట్రాక్, దానికి ఆనుకుని 10 మీటర్ల వెడల్పులో ఆహ్లాదకరంగా ఉండేలా పార్కు నిర్మిస్తున్నారు. పార్కులో ఓపెన్ జిమ్, గ్రూప్ సిట్టింగ్ ప్లేస్, షేడెడ్ సీటింగ్ ప్లేస్ నిర్మాణాలు జరుగుతున్నాయి. వాహనాల పార్కింగ్‌కు అనువుగా స్థలాన్ని కేటాయించారు. రాత్రివేళ్లలో కళ్లు మిరిమిట్లు గొలిపేలా ఆర్చికి, వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లకు లైటింగ్ ఏర్పాటు చేస్తున్నారు.



పార్కులో ఏర్పాటు చేస్తున్న విద్యుత్ వెలుగులు

త్వరలో రివర్ ఫ్రంట్ పార్క్ పూర్తి



కృష్ణా నది ఒడ్డున ఆహ్లాదకరంగా, సుందరంగా పార్కును తీర్చి దిద్దుతున్నాం. రివర్ ఫ్రంట్ పార్కును 15 రోజుల్లోపు పూర్తి చేస్తాం. పార్కులో వాకింగ్ ట్రాక్, సైక్లింగ్, పార్కుల్లో ఓపెన్ జిమ్, రాత్రి వేళల్లో మిరుమిట్లు గొలిపేలా లైటింగ్ ఏర్పాటు చేస్తున్నాం. త్వరలో ప్రజలకు అందుబాటులోకి తెస్తాం.

–స్వప్నిల్ దినకర్ పుండ్కర్, కమిషనర్,

విజయవాడ సబ్‌కలెక్టర్ అదితిసింగ్ బదిలీ



గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ సబ్‌కలెక్టర్ అదితిసింగ్ బదిలీ అయ్యారు. ఆమె 10 అక్టోబర్ 2022న విజయవాడ సబ్ కలెక్టర్‌గా నియమితులయ్యారు. పదిహేను నెలలు సబ్ కలెక్టర్‌గా సమర్థంగా సేవలందించారు. ఆమెను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్ రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. అదితి సింగ్‌కు తిరుపతి మున్సిపల్ కమిషనర్‌గా పోస్టింగ్ ఇచ్చారు.

రోయింగ్ రాష్ట్ర జట్టు ఎంపిక

విజయవాడస్పోర్ట్స్: రోయింగ్ 41 జాతీయ సీనియర్ మిక్స్‌డ్ పోటీలకు ప్రాతినిధ్యం వహించే రాష్ట్ర జట్టును ఎంపిక చేసినట్లు ఏపీ స్కల్లింగ్, రోయింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు తరుణ్ కాకాని తెలిపారు. విజయవాడ బబ్బూరి మైదానం సమీపంలోని కృష్ణానదిలో ఎంపిక పోటీలను అమరావతి బోటింగ్ క్లబ్ ఆధ్వర్యాన నిర్వహించినట్లు పేర్కొన్నారు. మిక్స్‌డ్ డబుల్స్ 500 మీటర్ల విభాగంలో కోచ్ కృష్ణమూర్తి పర్యవేక్షణలో నిర్వహించిన పోటీల్లో రాణి సహస్ర, సాయిహేమంత్ అత్యంత క్రీడా నైపుణ్యం ప్రదర్శించి రాష్ట్ర జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. ఈ నెల 29 నుంచి ఫిబ్రవరి మూడో తేదీ వరకు పుణేలో జరిగే పోటీల్లో ఈ జట్టు పాల్గొంటుందన్నారు. ఎంపికై న క్రీడాకారులను ఇన్‌చార్జ్ సెక్రటరీ పవిత్ర, ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) వీసీ, ఎండీ ధ్యాన్‌చంద్, పరిపాలన అధికారి రామకృష్ణ అభినందించారు.



రోయింగ్ రాష్ట్ర జట్టుకు ఎంపికైన రాణి సహస్ర, సాయిహేమంత్

డ్రైవర్లకు శారీరక, మానసిక ఆరోగ్యం ఉండాలి

లబ్బీపేట(విజయవాడతూర్పు): భారీ వాహనాలు నడిపేవారు శారీరక ఆరోగ్యంతోపాటు, మానసిక ఆరోగ్యం కూడా కలిగి ఉండాలని ఎన్టీఆర్ జిల్లా ప్రాంతీయ రవాణా అధికారి వై.ఐశ్వర్యరెడ్డి అన్నారు. ది కృష్ణా జిల్లా లారీ ఓనర్స్ అసోసియేషన్ మోడల్ డ్రైవింగ్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ అండ్ రీసెర్చ్ సెంటర్‌లో హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసిన 1067వ బ్యాచ్ ట్రైనీలకు ఆదివారం సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఐశ్వర్యారెడ్డి మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. సంఘ అధ్యక్షుడు నాగమోతు రాజా మాట్లాడుతూ లారీ యజమానుల సంక్షేమానికి 70 ఏళ్ల క్రితం ఏర్పాటైన అసోసియేషన్ సామాజిక సేవలో భాగంగానే ఫౌండేషన్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు, వృద్ధులకు, రోగులకు ఏటా ఆర్థిక సాయం అందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా నామమాత్రపు ఫీజుతో 32 రోజుల పాటు హెవీ వెహికల్ డ్రైవింగ్ శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ ఈశ్వరరావు, కోనేరు వెంకట రమేష్ తదితరులు పాల్గొన్నారు.



హెవీ డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లు ఇస్తున్న ఆర్టీవో ఐశ్వర్యరెడ్డి

ఆశలన్నీ నీటమునిగి..

- కృష్ణానదిలో ఈతకు వెళ్లి ముగ్గురు చిన్నారులు మృతి
- మృతులు విజయవాడ పటమట వాసులు

పటమట(విజయవాడతూర్పు): ఆ చిన్నారులపై తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలన్నీ నీటమునిగాయి. స్కూల్లో ఏర్పడిన స్నేహం వారిని మృత్యువు వరకు తీసుకెళ్లింది. సరదాగా ఈతకు వెళ్లిన నలుగురు చిన్నారుల్లో ముగ్గురు నదిలో మునిగి ప్రాణాలు కోల్పోయారు. వారంతా విజయవాడవాసులు. సామాన్య కుటుంబాల వారే. విజయవాడ పటమటకు చెందిన నాగసాయి కార్తీక్, ప్రశాంత్, యనమలకుదురుకు చెందిన గగన్, కానూరు సనత్‌నగర్‌కు చెందిన షారూఖ్ స్కూల్లో స్నేహితులు. నాగసాయి కార్తీక్, ప్రశాంత్, షారూఖ్ ఎనిమిదో తరగతి, గగన్ ఇంటర్మీడియెట్ చదువుతున్నారు. వారంతా ఆదివారం సెలవురోజు కావడంతో సరదాగా ఈత కొట్టడానికి కృష్ణానదికి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఇంటర్నెట్ సెంటర్‌కని, స్నేహితులను కలిసొస్తామని ఇంట్లో చెప్పి పటమట నుంచి యనమలకుదురు చేరుకున్నారు. అక్కడి నుంచి కృష్ణా పాయలో నడిచి గుంటూరు జిల్లా, తాడేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని చిర్రావూరు గ్రామ పరిధిలోని శివలింగాల రేవు వద్దకు మధ్యాహ్నానికి చేరుకున్నారు. నదిలో దిగిన కార్తీక్, ప్రశాంత్, గగన్ నీటమునగడాన్ని గుర్తించిన షారూఖ్ కేకలు వేయడంతో సమీపంలోని మత్స్యకారులు, పశువుల కాపరులు వచ్చి వారిని రక్షించేందుకు ప్రయత్నించారు. అయితే నది లోపలకు వెళ్లిన విద్యార్థులు ముగ్గురూ మృత్యువాతపడ్డారు. మధ్యాహ్నం ఇంటి నుంచి వెళ్లిన తమ పిల్లలు సాయంత్రానికి విగతజీవులుగా మారారని తెలుసుకుని వారి తల్లిదండ్రులు, బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. పటమట పంటకాల్వ రోడ్డులో ఉండే సతీష్, వసుంధరకు ఇద్దరు సంతానం కాగా కార్తీక్(13) మొదటివాడు. ఇతను చదువులో చురుగ్గా ఉండేవాడు. అతను కృష్ణా నదిలో మునిగి చనిపోయాడని సమాచారం తెలియడంతో వసుంధర అక్కడికక్కడే కుప్పకూలింది. అనంతరం ఘటనా స్థలానికి చేరుకుని కుమారుడి మృతదేహాన్ని చూసి ఆమె విలపించింది. నెల్లూరు జిల్లా వెంకటగిరిలో ఏపీఎస్‌పీ క్యాంప్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా చేస్తున్న కత్తి శేఖర్, విజయ దంపతులకు ఒకపాప, ప్రశాంత్(13) సంతానం. కుమారుడి మరణంతో కుటుంబ సభ్యులు విలపించారు. యనమలకుదరు శివాలయం వద్ద ఉండే భారతి, రాము దంపతుల కుమారుడు గగన్ సాయికృష్ణారెడ్డి (17). రాము హైదరాబాదులో ప్రైవేటు ఉద్యోగి. అతనికి ఇద్దరు సంతానం. రెండో కుమారుడు గగన్ స్నేహితులను కలిసి వస్తానని ఇంటి నుంచి వెళ్లి నీటమునిగి మృతిచెందాడు.



కార్తీక్ మృతదేహం వద్ద రోదిస్తున్న తల్లి వసుంధర



మృతుడు గగన్



మృతుడు ప్రశాంత్

చాలా ప్రయత్నం చేశాం

మేమంతా కలిసే వెళ్లాం. వారంతా నీటిలో ఆడుతుండగా ఒక్కసారిగా మునిగిపోయారు. వెంటనే నేను, స్థానికంగా ఉన్నవారంతా కలిసి వారిని ఒడ్డుకు చేర్చాం. అప్పటికే వారంతా నీటిని మింగేశారు. చాలా ప్రయత్నం చేశాం. అయినా నా స్నేహితులు ప్రాణాలతో లేకపోవడం చాలా బాధగా ఉంది. అసలు ఇటు వైపు రాకుండా ఉండాల్సింది. -షేక్ షారూఖ్

'ఖేలో ఇండియా'లో సత్తా చాటిన తీర్థాసామ్‌దేవ్

విజయవాడస్పోర్ట్స్: చెన్నైలో జరుగుతున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ స్విమ్మింగ్ పోటీల్లో విజయవాడ క్రీడాకారుడు తీర్థాసామ్‌దేవ్ సత్తా చాటాడు. ఆదివారం జరిగిన 1500 మీటర్ల ఫ్రీ స్టైల్ విభాగంలో గోల్డ్, 400 మీటర్ల మెడ్లీ విభాగంలో రజత పతకం కై వసం చేసుకున్నాడు. ప్రతిష్ఠాత్మకమైన పోటీల్లో అత్యంత క్రీడా నైపుణ్యం సాధించి రెండు పతకాలను సాధించిన క్రీడాకారుడు తీర్థాసామ్‌దేవ్‌ను ఏపీ అక్వాటిక్ అసోసియేషన్ కార్యదర్శి మోహన్‌వెంకటరామ్, ఎన్టీఆర్ జిల్లా అక్వాటిక్ అసోసియేషన్ కార్యదర్శి ఐ.రమేష్ తదితరులు అభినందించారు.



స్విమ్మర్ తీర్థాసామ్‌దేవ్‌ను అభినందిస్తున్న మోహన్‌వెంకటరామ్

పేదలకు పూర్తి హక్కులు



ఈ చిత్రంలో కనిపిస్తున్న దాసరి దేవమణి బంటుమిల్లి మండలం ములపర్రు గ్రామంలో నివసిస్తున్నారు. సొంత స్థలం లేదు. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరిగి స్థలం కోసం అర్జీలు ఇచ్చారు. ఐదేళ్లు పూర్తయినా స్థలం మాత్రం ఇవ్వలేదు. కానీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తెచ్చిన నవరత్నాలు–అందరికీ ఇళ్లు పథకంలో బంటుమిల్లి జగనన్న కాలనీలో స్థలం (పట్టా నంబర్: 460) మంజూరైంది. ఈ స్థలం ఆమె పేరుతో రిజిస్ట్రేషన్ చేయడానికి చర్యలు చేపట్టడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నాడు.. గత ప్రభుత్వాలు ఇళ్ల లబ్ధిదారులకు డి-పట్టాలు ఇచ్చేవి. గృహ నిర్మాణ రుణం కోసం పట్టాలను హౌసింగ్ కార్పొరేషన్ తనఖా పెట్టుకోవడంతో లబ్ధిదారులకు హక్కు ఉండేది కాదు.

నేడు.. ఇంటిపై సర్వహక్కులు ఉండేలా లబ్ధిదారుల పేరిట స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి కన్వెయన్స్ డీడ్‌ను అందజేయనున్నారు. పదేళ్ల తర్వాత ఇవి సేల్‌డీడ్‌గా మారతాయి.



మచిలీపట్నం మండలం మేకవానిపాలెం వద్ద వైఎస్సార్ జగనన్న కాలనీ

ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం

- జగనన్న కాలనీల్లో పేదల స్థలాల రిజిస్ట్రేషన్
- నేటి నుంచి ప్రక్రియ ప్రారంభం
- జిల్లాలో 97,824 మందికి లబ్ధి
- సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లకు ఏర్పాట్లు పూర్తి

సాక్షి, మచిలీపట్నం: రాష్ట్రంలో పేదల సొంతింటి కల నెరవేర్చడానికి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నవరత్నాలు అందరికీ ఇళ్లు పథకాన్ని అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగా రూరల్ ప్రాంతంలో లబ్ధిదారులకు స్థలం ఇవ్వడమేకాకుండా ఇళ్ల నిర్మాణానికి ప్రోత్సహిస్తున్నారు. జగనన్న కాలనీలుగా ఏకంగా ఊర్లను నిర్మిస్తున్న ప్రభుత్వం వాటిలో అన్ని వసతులూ అమరుస్తోంది. అంతటితో ఆగకుండా ఆ స్థలాలపై పేదలకు పూర్తి హక్కులు ఇస్తోంది. జగనన్న కాలనీల్లోని ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి, లబ్ధిదారులకు పత్రాలను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం జగన్ ఆదేశాలతో సోమవారం నుంచి సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించనున్నారు. దీనికి కావాల్సిన ఏర్పాట్లను అధికారులు పూర్తి చేశారు. ప్రభుత్వం నిర్ణయంతో జిల్లాలో ఇంటి స్థలం వచ్చిన పేదలకు మేలు జరగనుంది.

ఇది కదా.. అభివృద్ధి

జిల్లాలో 97,824 మందికి స్థలాలు

అందరికీ ఇళ్లు పథకంలో ప్రభుత్వం కృష్ణా జిల్లాలో 97,824 మందికి స్థలాలు మంజూరు చేసింది. వీటి కోసం రూ.1,760.83కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. వాటిలో ఇళ్లు కట్టుకోవడానికి ప్రభుత్వం రూ.1.80 లక్షల చొప్పున సాయం అందించింది. డ్వాక్రా మహిళలకు మరో రూ.35 వేల రుణం మంజూరు చేసింది. రాయితీపై సిమెంట్, ఐరన్ పాటు ఇసుక ఉచితంగా అందిస్తోంది. జగనన్న కాలనీల్లో కోట్లాది రూపాయలు ఖర్చు చేసి తాగు నీరు, రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ ఇతర వసతులు కల్పిస్తోంది. అన్ని కాలనీల్లో నిర్మించిన ఇంటి విలువ రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షల వరకు ఉంటుందని అంచనా.

ఏర్పాట్లు పూర్తి

జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను సోమవారం ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 9లోపు పూర్తి చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై ఇప్పటికే వీఆర్వోలు, కార్యదర్శులకు శిక్షణ ఇచ్చారు. జిల్లాలోని 508 గ్రామ, వార్డు సచివాలయాల్లో రిజిస్ట్రేషన్ల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు చేశారు. ప్రభుత్వం తరఫున వీఆర్వో లబ్ధిదారుల పేరిట రిజిస్ట్రేషన్ చేయనుండగా, కార్యదర్శులు జాయింట్ సబ్ రిజిస్ట్రార్‌గా వ్యవహరించనున్నారు. ఈ మేరకు గ్రామ, వార్డు సచివాలయాలను సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలుగా గుర్తిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కన్వేయన్స్ డీడ్‌లో తప్పులు రాకుండా చూడడంతో పాటు నిర్ణీత గడువు నాటికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేసేలా లబ్ధిదారుని ప్లాటు నంబర్, సరిహద్దుల వివరాలను రెవెన్యూ అధికారులు సిద్ధం చేశారు.

నాడు తనఖా..

గతంలో ప్రభుత్వాలు ఇళ్ల లబ్ధిదారులకు డి-పట్టాలు మాత్రమే ఇచ్చేవి. గృహ నిర్మాణ రుణం కోసం ఆ పట్టాలను హౌసింగ్ కార్పొరేషన్ తనఖా పెట్టుకునేది. లబ్ధిదారులకు ఎలాంటి హక్కులూ ఉండేవి కావు. అప్పులు పుట్టక ఇబ్బందికర పరిస్థితులు ఉండేవి.

సర్వ హక్కులు కల్పిస్తున్న జగనన్న

పేదల ఇళ్లపై సీఎం జగన్ సర్వహక్కులు కల్పిస్తున్నారు. పదేళ్ల తర్వాత ఇంటిపై అన్ని హక్కులు ఉండేలా లబ్ధిదారుల పేరిట స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి, కన్వేయన్స్ డీడ్‌ను అందజేస్తున్నారు. దీని కోసం అసైన్డ్ భూముల చట్టాన్ని ప్రభుత్వం సవరించింది. పదేళ్ల తర్వాత ఇవి సేల్ డీడ్లుగా మారతాయి. తద్వారా లబ్ధిదారులకు ఆ ఇంటిపై సర్వహక్కులు సంక్రమిస్తాయి. అలాగే నివసిస్తున్న ఇంటి సమీపంలోని సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ చేస్తారని అధికారులు తెలిపారు. వలంటీర్లు లబ్ధిదారులకు సమాచారం ఇస్తారన్నారు.

ప్రయోజనాలెన్నో..

- స్థలం రిజిస్ట్రేషన్ ద్వారా ఇంటిపై లబ్ధిదారులకు హక్కులు సంక్రమిస్తాయి.
- ఇంటిని బ్యాంకులో తనఖా పెట్టి రుణ సాయం పొందవచ్చు.
- ఇంటి విలువ పెరిగి కొనుగోలుకు డిమాండ్ ఏర్పడుతుంది.
- అత్యవసర సమయాల్లో ఇంటిని అమ్ముకునే వీలుంటుంది.
- వారసులకు గిఫ్ట్ డీడ్ కింద ఇంటిని బదలాయించవచ్చు.

పేదలకు మేలు



జగనన్న కాలనీల్లో ఇళ్ల స్థలాలను ప్రభుత్వ ఆదేశాల మేరకు రిజిస్ట్రేషన్ చేయడానికి ఏర్పాట్లు చేశాం. ఇప్పటికే 70,145 ఇళ్ల బౌండరీలు పూర్తి చేశాం. ఈ ప్రక్రియలో ఇబ్బందులు లేకుండా చూస్తున్నాం. స్థలం రిజిస్ట్రేషన్‌తో ఇళ్లపై లబ్ధిదారుడికి పూర్తి హక్కులు సంక్రమించడంతో పాటు ఎంతో మేలు జరుగుతుంది.

– పి. రాజాబాబు, కలెక్టర్, కృష్ణా జిల్లా

వ్యవసాయశాఖాధికారుల డైరీ ఆవిష్కరణ


వ్యవసాయశాఖ అధికారుల డైరీని ఆవిష్కరించిన మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి

విజయవాడరూరల్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయాధికారుల వెల్ఫేర్ అసోసియేషన్ 2024వ సంవత్సరం డైరీని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాని గోవర్ధన్‌రెడ్డి ఆదివారం నెల్లూరులో ఆవిష్కరించినట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు బి.రంగనాథ్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధానకార్యదర్శి బి.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులు కె.శివప్రసాద్, కోశాధికారి బి.సాయిశ్రీ, గౌరవాధ్యక్షులు పాపయ్యానాయుడు, బి.శేషారెడ్డి, పలువురు అధికారులు పాల్గొన్నారు.

పుణ్యక్షేత్రాల దర్శనానికి ఏపీటీడీసీ ఏర్పాట్లు

భవానీపురం(విజయవాడపశ్చిమ): ప్రజల్లో ఆధ్యాత్మిక చింతన పెంపొందించేందుకు ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ (ఏపీటీడీసీ) పలు పుణ్యక్షేత్రాల దర్శనానికి విస్తృత ఏర్పాట్లు చేసింది. ఇందుకు ప్రత్యేక ప్యాకేజీలు ప్రకటించింది. ఎన్టీఆర్ జిల్లా విజయవాడ భవానీపురంలోని హరిత బరంపార్క్ నుంచి ఏర్పాటు చేసిన బస్సుల్లో తీసుకువెళ్లి దర్శనం చేయించి తిరిగి తీసుకొచ్చే ఏర్పాటు చేశారు. విజయవాడ నుంచి బయలుదేరే బస్సు పరిసరాల్లోని ఆలయాలను దర్శింపచేసి ఒక్క రోజులోనే ముగుస్తుంది. విజయవాడ నుంచి బయలుదేరి శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళ్లి దర్శనం చేసుకునేందుకు రెండు రోజుల ప్యాకేజీని రూపొందించారు. ఆయా ప్యాకేజీల్లో భాగంగానే ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేశారు. శ్రీశైలం పుణ్యక్షేత్రానికి మాత్రం దర్శనంతోపాటు వసతి సౌకర్యం కల్పించేలా ప్రణాళిక రూపొందించారు. భవానీపురంలోని పున్నమి హోటల్ నుంచి ఉదయం ఎనిమిది గంటలకు అల్పాహారం చేసిన తరువాత బయలుదేరే ఏపీటీడీసీ బస్సు ద్వారా అమరావతిలోని శ్రీఅమరేశ్వర స్వామి ఆలయం, మంగళగిరిలోని పానకాల స్వామి గుడి, బాపట్ల సూర్యలంకలోని బీచ్ చూపించిన అనంతరం అక్కడే మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తున్నారు. తిరుగు ప్రయాణంలో బాపట్లలోని భావనారాయణ స్వామి ఆలయం, పొన్నూరులోని శ్రీవీరాంజనేయ స్వామి ఆలయం సందర్శన చేయించి రాత్రి 8 గంటలకు తీసుకొస్తారు. ఇందుకుగాను పెద్దలకు రూ.1020, పిల్లలకు రూ.979 గా నిర్ణయించారు.

విజయవాడ నుంచి శ్రీశైలం

విజయవాడ నుంచి (భవానీపురంలోని పున్నమి హోటల్) శ్రీశైలం పుణ్యక్షేత్రానికి ఉదయం ఎనిమిది గంటలకు అల్పాహారం తీసుకున్న తరువాత బస్సు బయలుదేరి తొలుత శ్రీత్రికోటేశ్వర స్వామి (కోటప్పకొండ), అక్కడ స్వామివారి దర్శనానంతరం త్రిపురాంతకంలోని బాలా త్రిపురసుందరి దేవి గుడికి తీసుకువెళతారు. ఆ రోజు రాత్రి అక్కడే ఏర్పాటు చేసిన వసతి గృహంలో విశ్రాంతి తీసుకుని మరునాడు ఉదయం బయలుదేరి శ్రీశైలానికి చేరుకుని శ్రీభ్రమరాంభ మల్లికార్జున స్వామి దర్శనం చేసుకున్న తరువాత పాతాళ గంగ, సాక్షి గణపతి, పాలదార..పంచదార ప్రదేశాలను చూపిస్తారు. తిరిగి విజయవాడకు చేరుకుంటారు. ఇందుకుగాను పెద్దలకు రూ.3245, పిల్లలకు రూ. 2610 చార్జిగా నిర్ణయించారు. బస్ టికెట్లను 'డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూడాట్ బుక్‌మైదర్శన్‌డాట్‌ఇన్' వెబ్‌సైట్‌లో బుక్ చేసుకోవచ్చు. పూర్తి వివరాలకు 9550342200, 040–49575757, 9848007025 నంబర్లలో సంప్రదించవచ్చు.

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ షార్టు టెండర్ ప్రకటన NIT NO.27/ENG/2023-24

శ్రీ అమ్మవారి దేవస్థానము తరపున ... టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తికలవారు https://tender.apeprocurement.gov.in లో Endowments Department మార్కెటింగు నందు దర్శించవచ్చును. టెండరు డౌను లోడు ది.29-01-2024 ఉదయం గం.11.00 ల నుండి ది.01-02-2024 ఉదయం గం.11.00 ల వరకు. టెండరు దాఖలు చేయు చివరి తేది.01-02-2024 మధ్యాహ్నం గం.12.00 ల వరకు. పూర్తి వివరములకు కార్యాలయము పనిచేయు వేళలలో లేదా ఫోన్ నెం.0866-2423800 ద్వారా సంప్రదించగలరు.

ఆర్జిత సేవ, పరోక్ష సేవా మరియు విరాళముల కొరకు https:// kanakadurgamma.org నందు చూడగలరు.

కర్నాటి రాంబాబు, ఛైర్మన్, ధర్మకర్తల మండలి | సం/- కే.ఎస్. రామరావు, ...

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1
ఆర్.సి. నెం. ఏ4/238/2024, తేది. 26.01.2024

[illegible]

ఆర్జిత సేవ, పరోక్ష సేవా మరియు విరాళముల కొరకు https:// kanakadurgamma.org నందు చూడగలరు.

శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల దేవస్థానం
శ్రీశైలం-518101, నంద్యాల జిల్లా.

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.ఇ1/18/2024 తేది: 24.01.2024

ఒక సంవత్సర కాలపరిమితితో అనగా తేది: 12.02.2024 నుండి 11.02.2025 వరకు దేవస్థానం అవసరాల మేరకు ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ చేయుటకుగాను కనీసం అయిదు (5) సంవత్సరముల అనుభవం గల ఫోటోగ్రఫీ మరియు వీడియోగ్రఫీ సంస్థల నుండి ఇ-టెండర్లు కోరబడుతున్నవి. తేది: 30.01.2024 నుండి టెండరు షెడ్యూళ్ళను డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండర్లను సమర్పించుటకు చివరి తేది: 07.02.2024. ఇతర వివరములకు www.e-procurement.gov.in ను సందర్శించగలరు.

శ్రీ స్వామి అమ్మవార్ల సేవలో.. సం/- డి.పెద్దిరాజు, డిప్యూటీ కలెక్టర్ మరియు కార్యనిర్వహణాధికారి

జిల్లా అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తాం

ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)


ఫెసిలిటేషన్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న ఎంపీ కేశినేని నాని

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): ఎన్టీఆర్ జిల్లా అభివృద్ధికి అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తామని ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) అన్నారు. జిల్లా కలెక్టరేట్‌లో ఎంపీ ల్యాడ్స్ నిధులు రూ. 5 లక్షలతో ఆధునికీకరించిన జిల్లా అర్థ గణాంకాధికారి కార్యాలయం (సీపీఓ)ను రాజ్యసభ సభ్యుడు కనకమేడల రవీంద్రకుమార్, రూ. 8 లక్షలతో ఏర్పాటుచేసిన ఎంపీ ల్యాడ్స్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఎంపీ కేశినేని శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని జిల్లాను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని చెప్పారు. క్షేత్రస్థాయిలో సమస్యలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని వాటి పరిష్కారానికి తమదైన శైలిలో కృషిచేస్తున్నారని తెలిపారు. తాగునీటి సమస్య ఉన్న ప్రాంతాల్లో దాదాపు 275 గ్రామాలకు మంచినీటి ట్యాంకుల ఏర్పాటుకు కలెక్టర్ చొరవే కారణమన్నారు. అందరికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే ఉద్దేశంతో కలెక్టర్ చేసిన విజ్ఞప్తి మేరకు మంచి నీటి ట్యాంకులకు ఎంపీ ల్యాడ్స్ మంజూరు చేశామని పేర్కొన్నారు. పార్టీలు, కులాలు, మతాలతో సంబంధం లేకుండా గ్రామాల నుంచి తీర్మానాలు తీసుకొని ట్యాంకులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు సీఎస్ఆర్, ఎంపీ ల్యాడ్స్ తదితర నిధులతో జిల్లా అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కలెక్టరేట్‌లో ఆధునికీకరించిన సీపీఓ కార్యాలయం, ఎంపీల్యాడ్స్ ఫెసిలిటేషన్ సెంటర్‌లను ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఎంపీ రవీంద్రకుమార్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించి పంపాలని సూచించారు. కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు మాట్లాడుతూ ఎంపీ కేశినేని శ్రీనివాస్ సానుకూలంగా స్పందిస్తూ అడిగిన వెంటనే నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ఆయన కృషి ఫలితంగా ఎ.కొండూరు తదితర ప్రాంతాల ప్రజలకు మంచి నీటి ట్యాంకులను అందుబాటులోకి తీసుకొచ్చామని వెల్లడించారు. రెండు అంబులెన్సుల కోసం రూ. 28 లక్షలు మంజూరు చేశారన్నారు. అదే విధంగా రూ. 24 కోట్లతో కట్టలేరు బ్రిడ్జ్ నిర్మాణ పనులకు పరిపాలనా అనుమతులు తెచ్చారని పేర్కొన్నారు. త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో అర్థ గణాంక శాఖ సంచాలకులు బి.గోపాల్, సీపీవో వై.శ్రీలత, పంచాయతీ రాజ్ ఎస్ఈ ఎ.వెంకటేశ్వరరావు, కలెక్టరేట్ ఏవో ఇంతియాజ్ పాషా, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ సీహెచ్ దుర్గాప్రసాద్, స్టాటిస్టికల్ ఆఫీసర్ డీవీఆర్ ప్రసాద్, డిప్యూటీ స్టాటిస్టికల్ ఆఫీసర్ సీహెచ్ సత్యనారాయణ, ఏడీ ఎం.లలితా దేవి, సీపీవో కార్యాలయ సిబ్బంది కె.సాంబశివరావు, ఎం.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయానికి రూ.లక్ష విరాళం



పెనుగంచిప్రోలు: గ్రామంలో వేంచేసి ఉన్న తిరుపతమ్మవారి ఆలయానికి ఆదివారం హైదరాబాద్ యూసఫ్‌గూడ ప్రాంతానికి చెందిన సజ్జ రజనీకుమార్ జ్ఞాపకార్థం వారి పిల్లలు సునీత, సుధీర్ రూ.లక్ష విరాళాన్ని ఆలయ చైర్మన్ జంగాల శ్రీనివాసరావు చేతుల మీదుగా అందజేశారు. ఈ విరాళంలో రూ.50 వేలు ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి, మరో రూ.50 వేలు గోశాలలో గోవుల సంరక్షణకు వినియోగించాలని కోరారు. అలాగే పల్నాడు జిల్లా కారంపూడి గ్రామానికి చెందిన హరిదాసు సాంబశివరావు నిత్యాన్నదాన పథకానికి రూ.10,116, గుంటూరు జిల్లా వెనిగండ్ల గ్రామానికి చెందిన జి.శివదాసు కృష్ణ అంకమ్మవారి ఉపాలయం గోపురం వెండి తాపడం తయారీకి రూ.10 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు దాతలను అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలతో సత్కరించారు. ఆలయ పాలకవర్గ సభ్యులు బెజవాడ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పెంపుడు కుక్కకు పెదకర్మ

చల్లపల్లి(అవనిగడ్డ): 14 ఏళ్ల పాటు గారాబంగా పెంచుకున్న పెంపుడు కుక్క చనిపోవటంతో దానికి పెదకర్మ చేశారు. చల్లపల్లి మండలం లక్ష్మీపురం శివారు రామానగరంలో నివసిస్తున్న మామిడిపల్లి శరత్‌బాబు గోల్డ్ అప్రైజర్‌గా పని చేస్తున్నాడు. శరత్‌బాబు కుటుంబం తమ ఇంట్లో టోనీ అనే కుక్క పిల్లను పెంచుకున్నారు. ఈ నెల 14వ తేదీ ఇంటి ముందు జరిగిన రోడ్డు ప్రమాదంలో టోనీ మృతి చెందింది. దాని అంత్యక్రియలు నిర్వహించి ఆదివారం పెదకర్మ చేశారు. వంద మందికి భోజనాలు పెట్టారు.

సామాజిక న్యాయశిల్పం అద్భుత కళాఖండం

రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం.విక్టర్ ప్రసాద్


అంబేడ్కర్ స్మృతి వనంలో ప్రబుద్ధ భారత్ నిర్మాణం క్యాలెండర్లు ఆవిష్కరించిన ఎస్సీ కమిషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విజయవాడ నడిబొడ్డులో నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ సామాజిక న్యాయ మహా శిల్పం అద్భుత కళాఖండమని రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ ఎం. విక్టర్ ప్రసాద్ అన్నారు. ఆదివానం విక్టర్ ప్రసాద్.. డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ సామాజిక న్యాయ మహా శిల్పాన్ని, స్మృతి వనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయ మహా శిల్పం ఆవిష్కరించిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ మహాశిల్పాన్ని నిత్యం వేలాదిమంది వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చి సందర్శిస్తున్నారన్నారు. తాము పుట్టిన ప్రదేశంలో ఇలాంటి మహోన్నత కళాఖండం ఏర్పాటు కావడం గర్వించదగ్గ విషయమని విక్టర్ ప్రసాద్ పేర్కొన్నారు. కులం, మత రహితంగా మనిషిని మనిషిగా చూసే సమాజ నిర్మాణం అవసరమని పేర్కొన్నారు. బౌద్ధ సన్యాసులతో కలిసి ప్రబుద్ధ భారత్ నిర్మాణం క్యాలెండర్లను, పోస్టర్లను ఆవిష్కరించారు. గ్రూప్–2 పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు ఉపయోగపడే పుస్తకాలను అందించారు.

హరినామ సంకీర్తనకు 60మంది తెనాలి మహిళలు

తెనాలిటౌన్: తిరుమలలో హరినామ సంకీర్తనను ఆలపించేందుకు తెనాలి నుంచి 60మంది మహిళలు వెళ్తున్నట్లు శ్రీ వెంకటేశ్వర అన్నామాచార్య బృందం కన్వీనర్ కొండపి శ్రీనివాసరావు తెలిపారు. తిరుమలకు వెళ్లే మహిళలతో బోసురోడ్డులోని వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ఆదివారం సమావేశం ఏర్పాటు చేశారు. తిరుమలలో మహిళలు ఆలపించాల్సిన ప్రదేశాలు, నిర్వహించాల్సిన పద్ధతులు, యూనీఫాం గురించి తెలియజేశారు. కార్యక్రమంలో భజన మండలి టీమ్ లీడర్స్ కొండపి వసుంధర, వి.లక్ష్మీసునీత, కారంపూడి రమాదేవి, వెంకట శిరీష, బృందం సభ్యులు అందె బాల చంద్రమౌళి, లక్కరాజు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీ


కుంకుమార్చనలో ఉభయదాతలు


క్యూలైన్లను పర్యవేక్షిస్తున్న చైర్మన్ రాంబాబు

- ఆర్జిత సేవల్లో ఉభయదాతలు
- భక్తులతో కిటకిటలాడిన క్యూలైన్లు

ఇంద్రకీలాద్రి(విజయవాడపశ్చిమ): దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రిపై ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. తెల్లవారుజాము నుంచే పెద్ద ఎత్తున భక్తులు ఇంద్రకీలాద్రికి తరలివచ్చి దుర్గా మల్లేశ్వరస్వామి వార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఆది దంపతులకు నిర్వహించిన ఆర్జిత సేవల్లోనూ ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు. తెల్లవారుజామున ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవార్చన, శాంతి కల్యాణం, చండీ హోమంతో పాటు సూర్యోపాసన సేవలో ఉభయదాతలు విశేషంగా పాల్గొన్నారు. మరో వైపున అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులతో క్యూలైన్లు కిటకిటలాడాయి. సర్వ దర్శనం క్యూలైన్‌లో అమ్మవారి దర్శనానికి రెండున్నర గంటల సమయం పట్టగా, రూ. 500 క్యూలైన్‌లోనూ దాదాపు అదే సమయం పట్టింది. ఇక రూ. 100, రూ. 300 టికెటు క్యూలైన్‌లో అమ్మవారి దర్శనానికి గంట సమయం పట్టింది. మధ్యాహ్నం అమ్మవారికి మహా నివేదన సమర్పించేందుకు అరగంట పాటు అన్ని దర్శనాలు నిలిపివేయడంతో రద్దీ మరింత పెరిగింది. మధ్యాహ్నం 2–30 గంటల వరకు రద్దీ కొనసాగింది. సాయంత్రం అమ్మవారి పంచహారతుల సేవ, పల్లకీ సేవలో ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు. చైర్మన్ కర్నాటి రాంబాబు క్యూలైన్లను పర్యవేక్షించగా, ఏఈవో ఎన్.రమేష్‌బాబు, ఆలయ పర్యవేక్షకులు బాబూరావు, జగదీష్‌లు భక్తులు ముందుకు కదిలేలా చర్యలు చేపట్టారు.

భారీగా టికెట్ల ఆదాయం...

ఆదివారం అమ్మవారి దర్శన టికెట్ల విక్రయం ద్వారా దేవస్థానానికి భారీ ఆదాయం సమకూరింది. రూ. 500 వీఐపీ టికెట్లు, రూ. 300 ముఖ మండపం దర్శన టికెట్లు, రూ. 100 టికెట్లను విక్రయించడంతో సుమారు రూ. 18 లక్షల మేర ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు పేర్కొన్నారు.

సర్వ మానవాళి కోసం సూర్యోపాసన....

సర్వ మానవాళి సంపూర్ణ ఆరోగ్యాన్ని కాంక్షిస్తూ ఇంద్రకీలాద్రిపై ఆదివారం సూర్యోపాసన సేవ నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని రాజగోపురం వద్ద సూర్యభగవానుడి చిత్రపటానికి ఆలయ అర్చకులు పూజలు నిర్వహించారు. అనంతరం సూర్య నమస్కారాలు, సూర్యోపాసన సేవ నిర్వహించారు. సేవలో పలువురు ఉభయదాతలు, భక్తులు పాల్గొన్నారు. సేవలో పాల్గొన్న భక్తులకు ప్రత్యేక క్యూలైన్ మార్గం ద్వారా అమ్మవారి దర్శనానికి అనుమతించారు.

వేర్వేరు చోట్ల ఉరేసుకొని ఇద్దరి ఆత్మహత్య



యశోద మృదేహం


వెంకట సత్య శివప్రసాద్ మృతదేహం

పెనమలూరు: కానూరులో వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటనపై పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం... కానూరు మురళీనగర్‌లో భార్యాభర్తలు సాధు శ్రీనివాసరావు, యశోద (34) నివశిస్తున్నారు. వీరికి ఒక పాప (10) ఉంది. భర్త శ్రీనివాసరావు సిమెంట్ కంపెనీలో పని చేస్తున్నాడు. యశోద విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో పని చేస్తుంది. ఇటీవల కుటుంబసభ్యులు, బంధువులతో కలిసి యశోద తిరుపతి వెళ్లి 26వ తేదీన తిరిగి కానూరు చేరుకున్నారు. భర్త మాత్రం తిరుపతి వెళ్ల లేదు. తిరుపతి నుంచి ఇంటికి వచ్చే సరికి ఇల్లు అపరిశుభ్రంగా ఉంది. ఇల్లు ఇలా ఉంది ఏందని భార్య భర్తను ప్రశ్నించగా ఇద్దరి మధ్య చిన్నపాటి వాగ్వాదం జరిగింది. దీంతో క్షణికావేశంలో ఆమె శనివారం రాత్రి ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకుంది. బిగ్గరగా చప్పుడు రావటంతో భర్త తలుపులు పగుల కొట్టి చూడగా భార్య సీలింగ్ ఫ్యాన్‌కు ఉరేసుకొని ఉండటంతో ఆమెను హుటాహుటిన విజయవాడలో ఆమె పని చేస్తున్న ప్రైవేటు ఆస్పత్రికి చికిత్సకై తరలించారు. అక్కడ యశోద మృతి చెందింది. మృతురాలి తల్లి నాలి పార్వతి ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

కొండపల్లి(ఇబ్రహీంపట్నం): అనుమానాస్పద స్థితిలో ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన కొండపల్లిలో ఆదివారం చోటుచేసుకుంది. సాయి బోర్ వెల్స్‌లో డ్రిల్లింగ్ ఆపరేటర్‌గా పనిచేస్తున్న తాటికొండ వెంకట సత్యశివప్రసాద్ (21) పనుల నిమిత్తం పదిరోజుల క్రితం చింతలపూడి వెళ్లాడు. శనివారం రాత్రి ఇంటికి తిరిగొచ్చి తన గదిలో నిద్రించాడు. ఆదివారం ఉదయం 11 గంటల వరకు తలుపు తీయకపోవడంతో నాయనమ్మ పక్కింటి వారితో తలుపు పగలగొట్టి చూడగా చీరతో ఫ్యాన్‌కు ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. తల్లిదండ్రులు గతంలోనే అనారోగ్యంతో మరణించారు. నాయనమ్మ తాటికొండ రాణి ఫిర్యాదుతో పోలీసులు మృతదేహాన్ని కిందకు దించారు. పోస్టుమార్టంకు తరలించి అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు సీఐ ఎం.సత్యనారాయణ తెలిపారు.

కరకట్టపై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం


గుర్తు తెలియని మృతదేహం

పెనమలూరు: చోడవరం కరకట్ట పై గుర్తు తెలియని మృతదేహం ఉండటంతో పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. సీఐ టీవీవీ రామారావు తెలిపిన వివరాల ప్రకారం... చోడవరం గ్రామ పరిధిలో కరకట్ట రోడ్డు వద్ద గుర్తు తెలియని వ్యక్తి (35) మృతి చెంది ఉండటంతో స్థానికుల ద్వారా పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు ఘటనా స్థలం వద్దకు వెళ్లారు. మృతి చెందిన వ్యక్తి బ్లూ రంగు టీషర్టు, డార్కు బ్లూ ప్యాంట్ ధరించి ఉన్నాడు. కుడి చేతి పై ఓం పచ్చబొట్టు ఉంది. శరీరంపై ఎటువంటి గాయాలు కనబడం లేదు. వివరాలు తెలిసిన వారు పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ కోరారు.

కౌలు రైతు బలవన్మరణం


నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ అరుణ్‌కుమార్

చందర్లపాడు(నందిగామ టౌన్): అప్పుల బాధ తాళలేక కౌలు రైతు పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడిన ఘటన చందర్లపాడు మండలంలోని కొడవటికల్లు గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. గుడిపాటి నాగభూషణం భూమిని కౌలుకు తీసుకుని వ్యవసాయం చేస్తున్నాడు. అప్పులు పెరగుతుండటంతో ఏం చేయాలో తెలియక తీవ్ర ఆవేదనతో పురుగుల మందు తాగాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎమ్మెల్సీ డాక్టర్ అరుణకుమార్ నాగభూషణం మృతదేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు ప్రసాద్, రవిబాబు పాల్గొన్నారు.

28 కిలోల వెండి దిమ్మెలు పట్టివేత

హనుమాన్‌జంక్షన్ రూరల్(గన్నవరం): బాపులపాడు మండలం బొమ్ములూరు టోల్‌ప్లాజా వద్ద చెన్నై–కోల్‌కత్తా జాతీయ రహదారిపై పోలీసులు చేపట్టిన వాహన తనిఖీల్లో అక్రమంగా తరలిస్తున్న 28 కిలోల వెండి పట్టుకున్నామని సీఐ అల్లు నవీన్ నరసింహమూర్తి తెలిపారు. పెద్దాపురం నుంచి విజయవాడకు కారులో క్లాత్ బ్యాగ్స్‌లో ఉంచి 28 కిలోల 024 గ్రాముల వెండి దిమ్మలను తరలిస్తుండగా పట్టుకున్నారు. దిమ్మెలు తరలిస్తున్న మామిడి సత్యసాయిబాబు ఎలాంటి రశీదులు చూపించకపోవటంతో కేసు నమోదు చేశారు.

జంక్షన్‌లో చోరీల కలకలం

హనుమాన్‌జంక్షన్ రూరల్: హనుమాన్‌జంక్షన్‌లో ఒకేరోజు ఐదు షాపులు, మరో ఇంట్లో దుండగులు వరుస చోరీలకు పాల్పడటం ఆదివారం తీవ్ర కలకలాన్ని సృష్టించింది. గుడివాడరోడ్డులోని మెడికల్ షాపు, కిరణా దుకాణం, మోడల్ డెయిరీ పార్లర్‌లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. ఆయా షాపుల తాళాలు పగులుకొట్టి లోనికి ప్రవేశించారు. మెడికల్ షాపులో అద్దాలను ధ్వంసం చేయటం వల్ల పెద్ద శబ్దం రావటంతో ఇరుగుపొరుగు వాళ్లు భయాందోళనతో బయటకు వచ్చారు. దీన్ని గుర్తించిన దుండగులు అక్కడి నుంచి వెంటనే పరారయ్యారు. నూజివీడు రోడ్డులోని మరో రెండు దుకాణాల్లోనూ దుండగులు చోరీలకు పాల్పడ్డారు. ఈ ఐదు షాపుల్లోనూ చిన్న మొత్తాల్లో మాత్రమే నగదు, ఇతర వస్తువులు అపహరణకు గురయ్యాయని బాధితులు వాపోయారు. సిద్ధార్థ స్కూల్ రోడ్డులో ఎఫ్‌సీఐ ఉద్యోగి మూడే రూప్లా నాయక్ ఇంట్లోనూ దొంగలు చొరబడ్డారు. ఈ నెల 23వ తేదీన ఇంటికి తాళం వేసి కుటుంబ సభ్యులతో కలిసి వేరే ఊరు వెళ్లిన ఆయన ఆదివారం ఉదయం ఇంటికి తిరిగి వచ్చేసరికి తాళాలు పగలుకొట్టి, తలుపులు తెరిచి ఉన్నాయి. దీంతో ఆందోళనతో ఇంట్లోకి వెళ్లి చూడగా, బీరువా ధ్వంసం చేసి 72 గ్రాముల బంగారు అభరణాలను అపహరించినట్లు రుప్లా నాయక్ కుటుంబ సభ్యులు గుర్తించారు. ఈ ఘటనలపై బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మచిలీపట్నం నుంచి క్లూస్‌టీం సభ్యులు వచ్చి ఆధారాలు, వేలిముద్రలను సేకరించారు.

చోరీ కేసులో నిందితుడి అరెస్టు

రూ. 6.53 లక్షల సొత్తు స్వాధీనం


నిందితుడు రాజశేఖర్

రైల్వేస్టేషన్(విజయవాడపశ్చిమ): విజయవాడ రైల్వే స్టేషన్‌లోకి లగేజీ తరలించేందుకు కూలి మాట్లాడుకుని ప్రయాణికురాలి లగేజీ బ్యాగును చోరీ చేసి పరారైన పాత నిందితుడిని ఎస్ఎన్‌పురం పోలీసులు ఆదివారం అరెస్టు చేసి రూ. 6.53 లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... హైదరాబాద్, బంజారాహిల్స్‌కు చెందిన కొడాలి వెంకటలక్ష్మి అన్నపూర్ణ వ్యక్తిగత పనుల నిమిత్తం ఈ నెల 8న విజయవాడ వచ్చారు. తిరుగు ప్రయాణంలో ఈ నెల 13న విజయవాడ రైల్వే స్టేషన్ సమీపంలోని పార్శిల్ కార్యాలయం వద్ద నుంచి తన లగేజీని ప్లాట్‌ఫామ్ నెంబర్ 6 వరకు తీసుకొచ్చేందుకు ఒక వ్యక్తిని కిరాయికి మాట్లాడుకుంది. స్టేషన్‌లోకి వెళ్తున్న సమయంలో మోసుకొస్తున్న లగేజీ బ్యాగుతో ఆ వ్యక్తి అక్కడ నుంచి పరారయ్యాడు. దీంతో ప్రయాణికురాలు విజయవాడ గవర్నమెంటు రైల్వే పోలీస్ స్టేషన్ (జీఆర్‌పీ)లో ఫిర్యాదు చేసింది. బ్యాగులో 103 గ్రాముల బంగారు బ్రాస్లెట్, 26.65 గ్రాముల బంగారు గాజు, రూ. 3,50,000 నగదుతో పాటు రెండు హ్యాండ్ బ్యాగులు, బట్టలు ఉన్నట్లుగా ఫిర్యాదులో పేర్కొంది. పోలీసులు జీరో ఎఫ్ఐఆర్ నమోదు చేసి కేసును సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. దీనిపై పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు క్రైమ్ ఏడీసీపీ కృష్ణమూర్తి నాయుడి పర్యవేక్షణలో క్రైమ్ ఏసీపీ చలసాని శ్రీనివాసరావు, కె.ప్రవంతి రాయ్ ఆధ్వర్యంలో సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎస్‌వీవీ లక్ష్మీనారాయణ, ఇన్‌స్పెక్టర్ ఎం.వెంకటనారాయణ, ఇతర సిబ్బందితో మూడు దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. ఘటన స్థలంలో సేకరించిన ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చోరీకి పాల్పడింది పాత నేరస్తుడు ఇసుకపట్ల రాజశేఖర్ అలియాస్ గాబ్రియేల్‌గా గుర్తించారు. నిందితుడు ఫుట్‌పాత్‌లు, బస్‌స్టేషన్ సమీపంలో తిరుగుతూ చోరీలు పాల్పడుతున్నట్లు గుర్తించారు. నిందితుడు శనివారం రాత్రి విద్యాధరపురం, కుమ్మరి పాలెం సెంటర్‌లో సంచరిస్తున్నట్లు సమాచారం రావటంతో పోలీసులు అరెస్టు చేశారు. విచారించగా మరో వ్యక్తి సహకారంతో చోరీకి పాల్పడినట్లు ఒప్పుకున్నాడు. పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలిస్తున్నామని, అదే విధంగా మరికొంత చోరీ సొత్తు కూడా రికవరీ చేయాల్సి ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

సాక్షి క్లాసిఫైడ్స్

EDUCATION

■ శ్రీనివాస టిప్సెస్ ఎడ్యుకేషన్ 100% పాస్ గ్యారంటీ ISO 9001:2015 Certified. APOSS ద్వారా 10th, Inter, నాగార్జున, ఆంధ్రా యూనివర్శిటీ ద్వారా BA, B.Com, B.Sc, M.Com, MBA, MCA ✆ 99493 08940

DISTANCE EDUCATION

■ Prabhas College (Since: 1994) VJA. (Dist/Online) MBA, MCA, BCA, BBA, BA, B.Com, B.Sc., MA, M.Com, M.Sc., B/M.Lis. ✆ 0866 - 2532525 / 1306, 94418 02525

REAL ESTATE

PLOT FOR SALE

■ AP అమరావతిలో రాయపూడి MLA క్వార్టర్స్ వద్ద 480 & 780 & AP సచివాలయం ఎదురు 270 & 90 వెనుక 500,120 SRM & VIT & అమృత యూని వద్ద 250గ. LPS ప్లాట్లు ✆ 92907 63488

■ ఇబ్రహీంపట్నం తుమ్మలపాలెం హైవే ప్రక్కన మైనింగ్ చెక్‌పోస్ట్ వెనుక సాయిన గర్ల్‌లో AP CRDA అప్రూవ్డ్ ప్లాట్లు అమ్మకం. ఫోన్: 83175 66884, 98496 70382

SERVICES

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో ఇతర సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. (స్పాట్ క్యాష్) ✆ 88024 89999

■ బంగారం బ్యాంకులలో/ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) (100% జెన్యూన్) ✆ 91699 22299

www.sakshi.com

WANTED

■ విజయవాడ అజిత్‌సింగ్ నగర్ నందు Tally Work వచ్చిన వాళ్ళు కావలెను. టైమింగ్స్ 10 am to 6 pm జీతం: 12,000/- to 15,000/- సంప్ర॥ ✆ 94929 83770, 96402 40346

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థ నందు పని చేయుటకు Ex-Service Man & సెక్యూరిటీ గార్డ్స్ (12 గంటలు) స్త్రీ & పురుషులు కావలెను. ✆ 8008 545 666, 751 99 99 555

■ పూర్ణానందంపేట, విజయవాడలో ఇంట్లో పనికి మరియు వంట చేయుటకు ఒక జంట (బ్రాహ్మణులు) కావలెను. వసతి సౌకర్యం కలదు. ✆ 70135 11502

■ అనుభవం గల క్వాలిఫైడ్ నర్సులు-2 (ANM/GNM) కావలెను. పున్నమ్మ ఫిజియో థెరపీ హాస్పిటల్, జగదం వారి వీధి, సూర్యారావుపేట, VJA-2 ✆ 98852 22525

■ గోడౌన్ వర్కర్స్ & ఆటోడ్రైవర్స్ కావలెను. 35 సం॥ల లోపు మగవారు మాత్రమే, విజయవాడలో పని చేయవలెను. సంప్రదించండి ✆ 93900 83900

■ కావలెను:- Vicks & Tide Company నందు పనిచేయుటకు గుడివాడలో బ్రాంచ్ మేనేజర్, సూపర్‌వైజర్, కంప్యూటర్ ఆపరేటర్, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ మరియు డెలివరి బాయ్స్ కావలెను. Salary 12K to 20K + attractive Incentives. ✆ 82973 12348, 88865 12342, 95811 23497

■ జీతం 11 వేలు నుండి, గవర్నరుపేట, రామ మందిరం వీధిలో గల ఆటో స్పేర్స్ షాపు నందు పని చేయుటకు పురుషులు (హెల్పింగ్ బాయ్స్) కావలెను. Q: 10th min., వ: 18-30 లోపు. టైమ్: ఉ॥ 9-30 రా॥ 9 గం. వరకు. ఆదివారం శెలవు. ✆ 94403 42389, 8008 123 141

■ గుడివాడ మరియు మచిలీపట్నంలలో 12 గంటల డ్యూటీ చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డులు కావలెను. సంప్రదించండి. ✆ 98667 93288

■ విశాలాంధ్ర రోడ్డులోని ప్రముఖ ఐస్‌క్రీం షాపు నందు సేల్స్‌గర్ల్స్ కావలెను. Qly: SSC పాస్, వయస్సు: 30 సం॥ లోపు. సంప్ర॥ ✆ 91828 01688

■ Marketing Executives (Q: Degree) & Helpers (Q:10th or above) required for book publications in Vijayawada, Local persons is prefferable. 9154121921

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పురుషులు కావలెను. వీక్లీ పేమెంట్. మీ పేరు, అడ్రస్ కాల్/వాట్సప్ చేయగలరు. 91777 36926

■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ /నర్సులు కావలెను. ఫ్రీ వసతి + భోజనం. జీ. 18 K. ఫోన్: 96402 58899 / 96404 68899

■ డ్వాక్రా మహిళలు, రిటైర్డ్, నిరుద్యోగులకు ఉచిత శిక్షణ, పెట్టుబడితో ఉపాధి, Govt. సబ్సిడీ, మండల్ ఫీల్డ్ కో ఆర్డినేటర్స్ (M/F) కావలెను. జీ:15k, Qly: 10th or above. Ph: 9591995565

■ ఉన్నతస్థాయి కాని VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు ఆయా, నర్సులు, వంటచేయువారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ. 15000-40000, ఫ్రీ రూమ్+భోజనం, HYD, ఫోన్: 7993583999



క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఆటోనగర్(విజయవాడతూర్పు): స్థానిక 15, 16వ డివిజన్లలోని రామలింగేశ్వరనగర్, పోలీస్ కాలనీలో విద్యుత్ ఫీడర్ల పరిధిలో సోమవారం ఉదయం 8 నుంచి 10 గంటల వరకు విద్యుత్ వైర్ల మరమ్మతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు కార్యనిర్వాహక ఇంజినీర్ బి.వి.సుధాకర్ తెలిపారు. సత్యనారాయణనగర్, పోలీస్ కాలనీ, హెడ్ పోస్ట్ కార్యాలయం రోడ్డు, ఎస్‌బీఐ బాలాజీనగర్, ఉదయగిరి గంగయ్యరోడ్డు, కోర వీధి, కొత్త ఆంజనేయస్వామిగుడి, జీఎల్ రావు ప్లాట్స్, మహిత పబ్లిక్ స్కూల్‌తో పాటు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందన్నారు. వినియోగదారులు గమనించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



కృష్ణలంక(విజయవాడతూర్పు): శాంతి భద్రతలకు విఘాతం కలిగించినా, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని కృష్ణలంక పీఎస్ సీఐ ఏ మురళీకృష్ణ హెచ్చరించారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్లకు స్టేషన్ ఆవరణంలో ఆదివారం ఆయన కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మురళీకృష్ణ మాట్లాడుతూ.. నేరచరితులు నేరప్రవృత్తిని విడనాడి సమాజంలో సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. నేరచరితులపై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుందన్నారు. ప్రతి ఆదివారం కౌన్సెలింగ్‌కు తప్పనిసరిగా హాజరుకావాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్‌ఐలు ప్రకాష్‌రావు, మనోహర్, కృష్ణసాయి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు వీఎంసీ 'స్పందన'

పటమట(విజయవాడతూర్పు): విజయవాడ నగర వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించుకునేందుకు నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని వీఎంసీ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్, నగరంలోని మూడు సర్కిల్ కార్యాలయాల్లో జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో ప్రతి సోమవారం స్పందన కార్యక్రమం జరుగుతుందన్నారు. సోమవారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నగర వాసులు ఫిర్యాదులు, అర్జీలను అధికారులకు అందజేయాలన్నారు. కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ సూచించారు.

వేధింపుల భర్తపై కేసు నమోదు

చిట్టినగర్(విజయవాడపశ్చిమ): భార్యను వేధింపులకు గురి చేయడంతో పాటు దాడి చేసి గాయపరిచిన భర్తపై కొత్తపేట పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కేఎల్ రావు నగర్ 5వ లైన్‌కు చెందిన పోలవరపు మేరీ, నాగదుర్గారావులు ఏడేళ్ల కిందట ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. ముఠా పని చేసే నాగదుర్గారావు గత కొంత కాలంగా మద్యానికి బానిసై భార్యను వేధింపులకు గురి చేయసాగాడు. దీంతో బాధితురాలు పుట్టింటికి వెళ్లిపోయింది. ఆదివారం తెల్లవారుజామున భార్య వద్దకు వెళ్లిన నాగదుర్గారావు గొడవ పెట్టుకోవడమే కాకుండా కర్రతో కొట్టాడు. దీంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు.

చిన్నారులకు పౌష్టికాహారం పంపిణీ

మధురానగర్(విజయవాడసెంట్రల్): ముత్యాలంపాడుకు చెందిన హెల్పింగ్ టు గెదర్ 2009 గ్రూప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యాన ఆదివారం నిరుపేద, హెచ్‌ఐవీ బాధిత చిన్నారులకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమం జరిగింది. ట్రస్ట్ సభ్యులు షఫీవుల్లా, మల్లిక మాట్లాడుతూ నిరుపేద, హెచ్‌ఐవీ బాధిత చిన్నారులు పౌష్టికాహార లేమితో బాధపడుతున్నారని తమ దృష్టికి వచ్చిందన్నారు. దీంతో తమ వంతు బాధ్యతగా ట్రస్ట్ సభ్యుల సహకారంతో పౌష్టికాహారం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. హెచ్‌ఐవీ బాధిత చిన్నారులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పాత ప్రభుత్వాస్పత్రి కౌన్సిలర్ కనకాల వరప్రసాద్ వివరించారు. ట్రస్ట్ సభ్యులు రహీమా, వైఆర్‌జీ కేర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి నాగూర్‌బీ పాల్గొన్నారు.

పేద విద్యార్థికి 'మానవత' సాయం

హనుమాన్‌జంక్షన్‌రూరల్: పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సాయం అందించటంలో ఎల్లప్పుడూ ముందు ఉంటామని మానవత స్వచ్ఛంద సేవా సంస్థ రాష్ట్ర కన్వీనర్, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మారుబోయిన కోటేశ్వరరావు చెప్పారు. స్థానిక ఏలూరు రోడ్డుకు చెందిన పేద విద్యార్థి ఏనుగు ఆశోక్‌కుమార్ విట్‌లో బీటెక్ చదువుతున్నాడు. కుటుంబ ఆర్థిక సమస్యలతో ఫీజు చెల్లించేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు ఆశోక్‌కుమార్ తండ్రి శ్రీనివాస్ మానవత సభ్యులను ఆశ్రయించాడు. రూ.10 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. మానవత హనుమాన్‌జంక్షన్ అధ్యక్ష, కార్యదర్శులు కూరెళ్ల సుబ్బాచారి, క్లోవల్లి నారాయణరావు, జిల్లా కోశాధికారి వడ్డి రాజేశ్వరరావు, సీనియర్ సభ్యులు సత్యనారాయణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

అంబేడ్కర్ స్మృతివనం.. కోలాహలం

నగరంలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేడ్కర్ స్మృతివనంలో కోలాహలం నెలకొంది. ఆదివారం సెలవు కావడంతో పెద్ద సంఖ్యలో సందర్శకులు వచ్చారు. స్మృతివనంలోని అంబేడ్కర్ జీవిత విశేషాల దృశ్యాలు, ఫౌంటెన్లు, వివిధ ఆకృతులను ఆసక్తిగా తిలకించారు. ఆయా దృశ్యాలను సందర్శకులు వీక్షించి, మొబైల్ ఫోన్లలో బంధించారు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, విజయవాడ









విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు



విద్యార్థికి చెక్కు అందజేస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు, ధర్మారావు తదితరులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): విద్యార్థులు దాతల సాయాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో నిర్దేశించుకున్న ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అన్నారు. సత్యనారాయణపురంలో ఆదివారం అభయ హ్యూమన్ సర్వీస్ సొసైటీ(మానవ సేవా సంఘం) ఆధ్వర్యంలో పదో తరగతి చదువుతున్న పేద ప్రతిభావంతులైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు సొసైటీ సభ్యులతో కలిసి స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఢిల్లీరావు విద్యార్థులను ఉత్తేజపరిచేలా ప్రసంగించారు. పేద విద్యార్థులకు విద్య దూరం కాకూడదనే మహోన్నత ఆశయంతో అభయ హ్యూమన్ సర్వీస్ సొసైటీ ప్రతీ ఏటా ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేయడం అభినందనీయం అన్నారు. విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని సూచించారు. సమాజంలో ప్రతీ ఒక్కరూ ఉన్నత విద్యను అభ్యసించడం ద్వారా తమ జీవితాల్లో ఒక గొప్ప స్థాయిని పొందవచ్చని తెలిపారు. మధ్యతరగతి కుటుంబాలలో ఆర్థిక పరిస్థితులు ఎలా ఉంటాయో తనకు తెలుసన్నారు. తాను చాలా దిగువ స్థాయి కుటుంబం నుంచి అంచలంచెలుగా ఎదిగిన క్రమాన్ని ఆయన వివరించారు. వ్యాపారవేత్తలుగా రాణించాలనుకునే వారు తమ చుట్టూ ఉన్న సమాజాన్ని నిశితంగా పరిశీలిస్తే ఒక మంచి వ్యాపారవేత్తగా ఎదిగేందుకు కావలసిన అవకాశాలు ఉంటాయన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం చాలా నిధులు ఖర్చు చేస్తోందని వెల్లడించారు. అయినప్పటికీ కొన్ని సందర్భాల్లో స్వచ్ఛంద సంస్థల సాయం కూడా అవసరం ఉంటుందని చెప్పారు. ఇటువంటి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని రానున్న రోజుల్లో ఇదే విద్యార్థులు మరి కొంతమందికి సాయం చేసే స్థితికి రావాలని ఆకాంక్షించారు. సంస్థ అధ్యక్షుడు బడేటి ధర్మారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ట అతిథిగా తాడేపల్లిగూడెం పట్టణానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త నంద్యాల కృష్ణమూర్తి, ఆత్మీయ అతిథులుగా ఆంధ్రా హాస్పిటల్ జీఎం డాక్టర్ ఎన్‌వీ హరికుమార్, కేవై కొండలరావు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అవకాశాలను అందిపుచ్చుకొని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. బొమ్మదేవర సుబ్బారావు, జగన్‌మోహన్‌రావు, సీతయ్య, ఉప్పు రంగప్రసాద్, సింగలూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సినీ సంగీత విభావరి



సినీ గీతాలు ఆలపిస్తున్న గాయనీ గాయకులు

విజయవాడ కల్చరల్: ఫ్రెండ్స్ ఆర్కెస్ట్రా, భానుశ్రీ మ్యూజిక్స్ ఆధ్వర్యంలో గాంధీనగర్‌లోని కౌతా పూర్ణానందం కళావేదిక మీద ఆదివారం నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆకట్టుకుంది. సీనియర్ గాయకుడు సయ్యద్‌ఆలీ, భానుశ్రీ ఆధ్వర్యంలో పావని, సత్యనారాయణ, విజయ్, వంశీ, వీరశేఖర్ రాంబాబు తదితరులు భక్తి గీతాలతో పాటు పలు తెలుగు హిందీ చిత్ర గీతాలను ఆలపించారు. అనంతరం ప్రతిభా పురస్కారాలను అందించారు.

స్వరఘురి సేవా సంస్థ ఆధ్వర్యంలో..

స్వరఘురి సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం కౌతా పూర్ణానందం హాల్‌లో అలనాటి మధుర గాన లహరి కార్యక్రమం నిర్వహించారు. తాళ్లూరి శ్రీదేవి ఆధ్వర్యంలో ఆలపాటి అశోక్‌కుమార్, మిలటరీ కోటేశ్వరరావు, సాంబశివరావు, పీ రంగనాథం, అంజుస్వామి తదితరులు సినీ గీతాలను ఆలపించారు. గాయనీ గాయకులను నిర్వాహకులు ఆత్మీయంగా సత్కరించారు. కార్యక్రమంలో తెలుగు కళావాహిని అధ్యక్షుడు చింతకాయల చిట్టిబాబు, సీనియర్ గాయకుడు డేవిడ్‌రాజు తదితరులు గాయనీ గాయకులను అభినందించారు.

ఇనుప కంచె ఏర్పాటు



ఆటోనగర్(విజయవాడతూర్పు): విజయవాడ నగరపాలకసంస్థ పరిధిలోని స్క్యూబ్రిడ్జి నుంచి కృష్ణలంకలోని రాణిగారితోట గుడ్‌మార్నింగ్ సెంటర్ వరకు ఉన్న సర్వీస్ రోడ్డుకు ఇనుప కంచెను ఏర్పాటు చేస్తున్నారు. నగరపాలకసంస్థ నిధులు రూ.20 లక్షలతో 520 మీటర్ల పొడవున ఈ కంచెను ఏర్పాటు చేస్తున్నారు. సర్వీస్ రోడ్డులో నుంచి జాతీయ రహదారి మీదకు అడ్డంగా రాకుండా ఉండటానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది. కంచె ఏర్పాటు చేయడం వల్ల ఈ ప్రాంతం మరింత అందంగా మారింది. పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని నగరపాలకసంస్థ డీఈఈ ఏఎస్ ప్రసాద్ తెలిపారు.

వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



శిబిరాన్ని పర్యవేక్షిస్తున్న నాయకులు

మొగల్రాజపురం(విజయవాడతూర్పు): స్థానికంగా జరిగే ఉచిత వైద్యశిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ అన్నారు. స్థానిక బందులదొడ్డి సెంటర్‌లో సీపీఐ ఏడో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఆదివారం జరిగింది. ఎమ్మెల్సీ జల్లి విల్సన్ హాజరై వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. లిటిల్ చాంప్స్ చిల్డ్రన్స్ క్లినిక్ వైద్యురాలు చలసాని అనూష మాట్లాడుతూ.. వ్యాధుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. కాలేయ వ్యాధి నిపుణులు డాక్టర్ చింతా వీరఅభినవ్ మాట్లాడుతూ.. ఫాస్ట్, జంక్ ఫుడ్స్‌ను సాధ్యమైనంత దూరంగా ఉంటూ తాజా ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తినాలని సూచించారు. సీపీఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, బార్ కౌన్సిల్ రాష్ట్ర సభ్యుడు చలసాని అజయ్ కుమార్, సీపీఐ నాయకులు ఏ.రాము, పి.లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. 150 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు.

గుణదల సీఐ బాధ్యతల స్వీకారం



మధురానగర్(విజయవాడసెంట్రల్): గుణదల సీఐగా వాసిరెడ్డి శ్రీను ఆదివారం సాయంత్రం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుత సీఐ పీ కృష్ణమోహన్ కాకినాడకు బదిలీ అయ్యారు. కంట్రోల్ రూమ్ నుంచి బదిలీపై వచ్చిన శ్రీనుకు కృష్ణమోహన్ బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీను శాంతిభద్రతల పరిరక్షణలో రాజీలేకుండా పనిచేస్తానని తెలిపారు.

అంకిత భావంతో ఉన్నత శిఖరాలు

ఎస్పీ కేజీవీ సరిత



విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న ఎస్పీ కేజీవీ సరిత

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించే దిశగా కష్టపడి చదవాలని సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు (ఎస్పీ) కేజీవీ సరిత అన్నారు. శారదా జూనియర్ కళాశాల 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కళాశాల గోల్డెన్ జూబ్లీ వేడుకలు ఆదివారం అట్టహాసంగా నిర్వహించారు. సభలో సరిత మాట్లాడుతూ విద్యార్థులకు స్థిరమైన లక్ష్యాలు ఉండాలని సూచించారు. ఆ లక్ష్యాన్ని చేరుకోవాలనే తపన ఉండాలని చెప్పారు. అంకిత భావంతో చదివితే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ ఐఏఎస్ కావాలని లక్ష్యంగా పెట్టుకోవాలని కోరారు. అందుకు అవసరమైన సాధన చేయాలన్నారు. గత సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి, శారదా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేశ్వర శర్మ, కళాశాల కమిటీ ప్రెసిడెంట్ ఆర్.డి షా, సెక్రటరీ కుందాసీతారామశాస్త్రి, కరెస్పాండెంట్ ఎస్.ఎస్. వరప్రసాద్ , శారదా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లుక్కా శ్రీధర్, స్కూల్ ప్రిన్సిపాల్ మూర్తి, ఈసీ సభ్యులు పి.శ్యామ్ ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్ష

విజయవాడరూరల్: నున్న గ్రామంలో వికాస్ కాలేజీలో ఆదివారం సైనిక్ స్కూల్ ప్రవేశ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో నడుస్తున్న సైనిక్ స్కూల్‌కు సంబంధించి 5వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు, 9వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించారు. ఈ రెండు పరీక్షలకు 1,328 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 1,234 మంది హాజరయ్యారు. పరీక్షలు పోలీసుల బందోబస్తు మధ్య ప్రశాంత వాతావరణంలో జరిగాయి.

భార్య అదృశ్యంపై ఫిర్యాదు

పెనమలూరు: భార్య అదృశ్యంపై భర్త ఫిర్యాదు చేయటంతో పోలీసులు ఆదివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. యనమలకుదురు వినాయక్‌నగర్‌లో భార్యభర్తలు పిల్లా హారిక, పిల్లా రాజేష్ నివశిస్తున్నారు. వీరికి 13 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఇద్దరు పిల్లలు. కాగా భార్యభర్తలకు తరచుగా గొడవలు జరుగుతున్నాయి. శనివారం భర్త టిఫిన్ తీసుకురావటానికి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి వచ్చేసరికి భార్య ఇంట్లో లేదు. ఆమె ఫోన్ స్విచ్ఛాఫ్ అయింది. వెతికినా ఆమె ఆచూకీ తెలియక పోవటంతో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

పేదల ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యం

మేయర్ రాయన భాగ్యలక్ష్మి



వైద్య పరీక్షలను పరిశీలిస్తున్న మేయర్ భాగ్యలక్ష్మి, డెప్యూటీ మేయర్ దుర్గ, శేషు తదితరులు

కృష్ణలంక(విజయవాడతూర్పు): రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్య పరిరక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని మేయర్ రాయన భాగ్యలక్ష్మి అన్నారు. కృష్ణలంకలోని ఏపీఎస్‌ఆర్‌ఎంసీ హైస్కూల్ ఆవరణంలో ఆదివారం కాపు కార్పొరేషన్ చైర్మన్, 20వ డివిజన్ కార్పొరేటర్ అడపా శేషు ఆధ్వర్యంలో సెంటినీ హాస్పిటల్ యాజమాన్యం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ముఖ్య అతిథిగా మేయర్ భాగ్యలక్ష్మి పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించి వైద్య పరీక్షలను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకు పెంచిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ శిబిరంలో బీపీ, షుగర్, ఆర్థో, ఊపిరితిత్తులు, కిడ్నీ, నరాలు, జీర్ణకోశ, గుండె సంబంధిత వ్యాధులు, స్త్రీల సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య సేవలు అందించారన్నారు. కాపు కార్పొరేషన్ చైర్మన్ అడపా శేషు మాట్లాడుతూ.. ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డెప్యూటీ మేయర్ బెల్లం దుర్గ, 21వ డివిజన్ కార్పొరేటర్ పుప్పాల కుమారి, దేవినేని అవినాష్ బావ వై.సిద్ధార్థ్, వైద్యులు ఎస్.అనిల్, దోనె ఇందిర, కె.హరీష్, వైఎస్సార్ సీపీ నాయకులు పల్లెం రవి, నిమ్మల జ్యోతిక, సురేష్‌వర్మ పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ



ఆరోగ్యశ్రీ కార్డులు అందజేస్తున్న కార్పొరేటర్ గోదావరి గంగ

భవానీపురం(విజయవాడపశ్చిమ): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంజూరు చేసిన ఆరోగ్య శ్రీ కార్డులను 47వ డివిజన్ కార్పొరేటర్ గోదావరి గంగ, డివిజన్ బాధ్యులు గోదావరి బాబు ఆదివారం పంపిణీ చేశారు. డివిజన్‌లోని 148, 151 సచివాలయాల పరిధిలో 668 ఆరోగ్యశ్రీ కార్డులను స్థానికులకు అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గోదావరి గంగ మాట్లాడుతూ సీఎం జగనన్న ప్రభుత్వంలో ప్రతి ఒక్కరి ఆరోగ్యానికి భరోసా కల్పించే విధంగా ఆరోగ్యశ్రీ కార్డులను అందజేస్తోందన్నారు. వీటి ద్వారా ప్రభుత్వ ఆస్పత్రితో పాటు ఆరోగ్యశ్రీ పథకాన్ని వర్తింప చేసే ప్రైవేట్ హాస్పిటల్స్‌లోనూ వైద్య సేవలు ఉచితంగా పొందవచ్చని చెప్పారు. లక్షల రూపాయలు ఖర్చయ్యే సర్జరీలు ఆరోగ్యశ్రీ కార్డు ద్వారా ఉచితంగా చేస్తారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ఇప్పటికే అనేక మంది వైద్య సేవలను అందుకున్నారని తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ఆయనను మళ్లీ ముఖ్యమంత్రిగా గెలిపించుకోవల్సిన బాధ్యత ప్రజలపై ఉందన్నారు. నాయకులు రెడపంగు క్రాంతి కుమార్, సచివాలయం అడ్మిన్ రాజీవ్, హెల్త్ సెక్రటరీ లక్ష్మి, వలంటీర్లు కిరణ్, హారిక, సరిత పాల్గొన్నారు.

'పవన్ కళ్యాణ్‌కు రాజకీయ సమాధి తప్పదు'



డాక్టర్ అంబటి నాగ రాధాకృష్ణ యాదవ్

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఆర్టికల్ 21కు వక్రభాష్యాలు చెబుతూ కులగణనకు వ్యతిరేకంగా కుట్రకు తెరలేపిన పవన్ కళ్యాణ్‌కు బీసీలు రాజకీయ సమాధి కడతారని వైఎస్సార్ సీపీ ఎన్టీఆర్ జిల్లా వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ అంబటి నాగ రాధాకృష్ణ యాదవ్ అన్నారు. స్థానిక ముత్యాలంపాడులోని ఆయన కార్యాలయంలో ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. ఆర్టికల్ 21 ప్రకారం జీవితానికి, వ్యక్తిగత స్వేచ్ఛకు రక్షణ చట్టం ద్వారా ఏర్పరచబడిన విధానం ప్రకారం తప్ప ఏ వ్యక్తి తన జీవితాన్ని లేదా వ్యక్తిగత స్వేచ్ఛను కోల్పోకూడదన్నారు. కులగణన ద్వారా ఏవిధంగా రాజ్యాంగానికి విఘాతం కలుగుతుందో, ప్రజల ప్రాథమిక హక్కులకు ఏ విధంగా భంగం వాటిల్లుతుందో పవన్ కళ్యాణ్ చెప్పాలని డిమాండ్ చేశారు. జీవించే హక్కుతో పాటు గౌరవంగా జీవించే హక్కును ప్రజలకు అందించే దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అడుగులు వేస్తూ రాష్ట్రంలో కులగనణకు శ్రీకారం చుట్టారన్నారు. భారత రాజ్యాంగ ప్రతిని చేత పట్టుకుని ఫొటోలు దిగడం కాకుండా దాన్ని చదివి అర్థం చేసుకునే ప్రయత్నం చేయాలని హితవు పలికారు.

చర్మ వ్యాధులపై అప్రమత్తత అవసరం



డాక్టర్ రాశినేని నీలకంఠను సన్మానిస్తున్న సమభావన మిత్రమండలి సభ్యులు

పటమట(విజయవాడతూర్పు): చర్మ వ్యాధులపై అప్రమత్తత అవసరమని ప్రముఖ చర్మవ్యాధి నిపుణులు డాక్టర్ రాశినేని నీలకంఠ అన్నారు. పటమటలోని వాసవ్య మహిళా మండలి సమావేశ మందిరంలో సమభావన మిత్రమండలి విజయవాడ శాఖ 96వ సమావేశం ఆదివారం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ శరీరంలో చర్మం ప్రధాన భాగమని, శిరస్సు మీద ఊడిపోయిన వెంట్రుకలకు బదులుగా మళ్లీ వెంట్రుకలను శాశ్వతంగా ఏర్పరవచ్చని చెప్పారు. ఈ ప్రాసెస్‌లో ఎవరి జుట్టును వారికి మాత్రమే అమర్చాలని, అలా అమర్చిన జుట్టు క్రమంగా పెరుగుతుందన్నారు. హాస్టళ్లలో ఉండే విద్యార్థులకు సాధారణంగా తామర, గజ్జి వస్తాయని చెప్పారు. ఇలా రావటానికి శరీరం పొడిగా లేకుండా ఉండడమే కారణమని, ఎల్లప్పుడూ పొడి వస్త్రాలు మాత్రమే ధరించాలని సూచించారు.

అనంతరం మండలి సభ్యులు ఆయనను సన్మానించారు. కార్యక్రమంలో మండలి అధ్యక్షుడు కోనేరు నరేంద్ర, ప్రతినిధులు యార్లగడ్డ రంగారావు, డాక్టర్ గుమ్మా సాంబశివరావు, ఆచార్య, పీఆర్కే ప్రసాద్, డాక్టర్ ఎంపీ రావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న మండల దీక్ష పారాయణం



గన్నవరం: స్థానిక పాత గన్నవరంలోని శ్రీలక్ష్మీతిరుపతమ్మ ఆలయంలో జరుగుతున్న మండల దీక్ష పారాయణం ఆదివారం 16వ రోజుకు చేరుకుంది. ఫిబ్రవరి 23న జరగనున్న అమ్మవారి వార్షిక కల్యాణాన్ని పురస్కరించకుని ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మండల దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీలక్ష్మీతిరుపతమ్మ సమేత గోపయ్యస్వామి ఉత్సవమూర్తులకు ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించారు. అనంతరం తిరుపతమ్మ మాతృ మండలి నేతృత్వంలో శ్రీలలితా సహస్ర నామ పారాయణం జరిపారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు జాస్తి శ్రీధర్, పలువురు పుర ప్రముఖులు, పరిసరా ప్రాంత భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా అన్నసమారాధన

పెనమలూరు: పెనమలూరు గ్రామంలో ఆదివారం అయ్యప్ప స్వామి అన్నసమారాధన పెద్ద ఎత్తున నిర్వహించారు. గ్రామంలో గత 44 సంవత్సరాలుగా భక్తులు, గ్రామస్తులు, దాతల సహకారంతో అయ్యప్పస్వామి అన్నసమారాధన చేస్తున్నారు. గృహనిర్మాణ శాఖమంత్రి, వైఎస్సార్ సీపీ పెనమలూరు సమన్వయకర్త జోగి రమేష్ అయ్యప్పస్వామి అన్నసమారాధన కార్యక్రమంలో ప్రత్యేక పూజలు చేశారు. కేడీసీసీబీ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, గ్రామ సర్పంచి లింగాల భాస్కరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు. అన్నమారాధన కార్యక్రమంలో 25 వేల మందికి పైగా భక్తులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త
మన విజయవాడలో
డా॥రమేష్ కార్డియాక్ & మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రై.లి. వారు
ఎం.జి.రోడ్, లబ్బీపేట, విజయవాడ-02
డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అనుమతి పొందియున్నారు. కావున ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగులు రియంబర్స్‌మెంట్ సౌకర్యం పొందే అవకాశాన్ని ఉపయోగించుకోగలరు.
0866-2463 463
98 48 527 113

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
విజయవాడ ఈస్ట్ :
99122 20539, 90101 31135
Office mail : sakshiads@gmail.com

ఆ 23 మంది బలైనారా!

నాడు ప్రలోభాలకు లొంగి- నేడు రాజకీయంగా కుంగి • ఆ 23 మందిలో మెజార్టీ బలిపశువులే

గొట్టిపాటి మినహా అందరూ మాజీలే • భూమా కుటుంబానికి రిక్తహస్తం • ఆదినారాయణరెడ్డిది బీజేపీ ఒడి • ఎస్సీ ఎస్టీ నేతలు కనుమరుగు • మైనార్టీలూ పక్కకే

సాక్షి ప్రత్యేక ప్రతినిధి: నమ్మించి మోసగించడమే జన్మ లక్షణమైన టీడీపీ అధినేత చంద్రబాబును రాజకీయంగా వెంటాడే సంఖ్య 23. నమ్మకద్రోహానికి ప్రజలు విధించిన శిక్ష ఈ 23. ఈ సంఖ్య వెనుక కథ చాలా పెద్దదే కాదు.. అత్యంత హేయమైంది కూడా. 2014లో... అన్నీ తానై.. తనవారిని గెలిపించుకున్న ఎంఎల్ఏల్లో 23 మంది, ఎంపీల్లో ముగ్గురు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి నమ్మకద్రోహం చేశారు. వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ అయిన చంద్రబాబు నాయుడు విసిరిన నోట్ల కట్టలకు లొంగిపోయారు. పదవులకు ఆశపడ్డారు. భవిష్యత్తును ఊహించుకుని పార్టీ ఫిరాయించారు. ఆ తరువాత 2019 నాటికి చంద్రబాబు కాటుకు వారంతా రాజకీయంగా బలయ్యారు. చంద్రబాబుకూ ఆ ఎన్నికల్లో 23 సంఖ్య శాపమై నిలిచి,, చరిత్రగా మారింది. ఆనాడు రాజకీయ వెన్నుపోటుకు పాల్పడిన వారు నేడేం చేస్తున్నారు? పశ్చాత్తాపం పడిన వారెందరు? రాజకీయంగా కనుమరుగైన వారెవరు? కుంగిపోయి కునారిల్లుతున్న వారి భవిష్యత్తు ఏమిటి?.. వివరించే కథనమే ఇది.

23 మందిలో అద్దంకి నుంచి పోటీచేసిన గొట్టిపాటి రవికుమార్ మినహా తక్కిన 22 మంది మాజీలయ్యారు. వీరిలో ఎస్సీ వర్గాలకు చెందిన ఉప్పులేటి కల్పన (పామర్రు), పాలపర్తి డేవిడ్‌రాజు (యర్రగొండపాలెం), టి. జయరాములు (బద్వేలు), మణిగాంధీ (కోడుమూరు), మైనార్టీ వర్గానికి చెందిన అత్తార్ ఛాంద్‌బాషా (కదిరి), ఎస్వీ మోహన్ రెడ్డి (కర్నూలు) వరుపుల సుబ్బారావు (ప్రత్తిపాడు)కు 2019 అసెంబ్లీ ఎన్నికల్లో చంద్రబాబు టికెట్లు ఇవ్వలేదు.

రాయలసీమలో గుర్తింపు కలిగిన భూమా నాగిరెడ్డి కుటుంబం పరిస్థితి రాజకీయంగా దుర్భరంగా మారింది. ఆళ్లగడ్డ నుంచి భూమా అఖిలప్రియ టికెట్ కోసం తంటాలు పడుతున్నారు. నంద్యాల ఉప ఎన్నికల్లో గెలుపొందిన భూమా బ్రహ్మానంద రెడ్డిని కొన్ని నెలల కిందటి వరకు నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగించిన చంద్రబాబు ఇప్పుడు ఎం.డి.ఫరూక్‌కు బాధ్యతలు అప్పగించారు. వైఎస్ కుటుంబంతో అత్యంత సాన్నిహిత్యం ఉన్న సి.ఆదినారాయణరెడ్డి కుటుంబీకులదీ అదే దుస్థితి. గత ఎన్నికల్లో కడప లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేసి వైఎస్ అవినాష్‌రెడ్డి చేతిలో ఓటమిపాలైన నాలుగు రోజుల్లోనే బీజేపీ తీర్థం పుచ్చుకోక తప్పలేదు.

కందుకూరు: పోతుల రామారావు

తన సామాజిక వర్గానికి చెందిన పోతుల రామారావు టీడీపీలోకి ఫిరాయించినందుకు పొగాకు, గ్రానైట్ వ్యాపారాలకు సంబంధించి చంద్రబాబు భారీగానే లబ్ధి చేకూర్చారన్నది బహిరంగ రహస్యం. 2019లో టికెట్ ఇచ్చినా వైఎస్సార్‌సీపీ అభ్యర్థి మానుగుంట మహీధర్‌రెడ్డి చేతిలో 14 వేల పైచిలుకు ఓట్లతో పోతుల ఓడిపోయారు. ఆ తరువాత ఆయన క్రమంగా నియోజకవర్గానికి దూరమయ్యారు. పార్టీ అధిష్టానం సైతం రామారావును పూర్తిగా పక్కన పెట్టేసింది.

యర్రగొండపాలెం (ఎస్సీ): పాలపర్తి డేవిడ్‌రాజు

టీడీపీలోకి ఫిరాయించేందుకు పెద్దమొత్తంలో ముట్టజెపుతానని, వెలిగొండ ప్రాజెక్టులో ప్యాకేజీలిచ్చి భారీగా లబ్ధి చేకూర్చుతానని నమ్మబలికిన బాబు మాట తప్పారని డేవిడ్‌రాజు వాపోని రోజంటూ లేదని ఆయన సన్నిహితులు గుర్తుచేస్తుంటారు. 2019 ఎన్నికల్లో సీటు తిరస్కరించడంతో తాను వైఎస్సార్‌సీపీలో చేరినట్లు అప్పట్లోనే డేవిడ్‌రాజు ప్రకటించుకున్నారు. బాబు మాటలను నమ్మి మోసపోయిన ఆయన తాజాగా కాంగ్రెస్ వైపు దృష్టి సారించారనేది సమాచారం.

గిద్దలూరు: ముత్తుముల అశోక్‌రెడ్డి

2019 ఎన్నికల్లో టీడీపీ నుంచి పోటీ చేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థి అన్నా రాంబాబు చేతిలో దాదాపు 79 వేలకు పైగా ఓట్లతో ఓడిపోయారు. రానున్న ఎన్నికల్లో పోటీకి సిద్ధం అంటున్నప్పటికీ జనసేనకు టికెట్ కేటాయిస్తారనే చర్చ జరుగుతోంది. జనసేన నుంచి తానే పోటీ చేయనున్నట్లు ఆమంచి స్వాములు ప్రకటించుకోవడంతో ముత్తుముల రాజకీయ భవితవ్యం ప్రశ్నార్థకంగా మారింది.

పాడేరు (ఎస్టీ): గిడ్డి ఈశ్వరి

2019 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేసిన గిడ్డి ఈశ్వరి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి చేతిలో దాదాపు 43 వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. పాడేరు నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్నప్పటికీ ఆమెకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీలో అనేక వర్గాలు పనిచేస్తున్నాయి. గిడ్డి ఈశ్వరికి సీటు దక్కుతుందా లేదా అన్నది అనుమానమే.



పాతపట్నం- కలమట వెంకటరమణ

టీడీపీలోకి ఫిరాయించిన కలమట 2019 ఎన్నికల్లో ఓటమిపాలయ్యారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నప్పటికీ రానున్న ఎన్నికల్లో టికెట్ అనుమానాస్పదమే. మామిడి గోవిందరావు టికెట్ కోసం గట్టి పోటీ ఇస్తున్నారు.

అరకు (ఎస్టీ): శ్రావణ్‌కుమార్

2014లో వైఎస్సార్‌సీపీ నుంచి గెలుపొందిన కిడారి సర్వేశ్వరరావు టీడీపీలో చేరిన రెండేళ్ల తర్వాత మావోయిస్టుల చేతిలో హతమయ్యారు. అనంతరం ఆయన కుమారుడు కిడారి శ్రావణ్ కుమార్‌కు ఎన్నికలకు ఆరు నెలల ముందు చంద్రబాబు మంత్రి పదవి ఇచ్చారు. 2019 ఎన్నికల్లో అరకు అసెంబ్లీ నుంచి పోటీచేసిన శ్రావణ్‌కుమార్ మూడో స్థానంలో నిలిచారు. రెండేళ్ల కిందట కిడారిని నియోజకవర్గ ఇన్‌చార్జిగా తొలగించి అరకు పార్లమెంట్ సమన్వయకర్తగా నియమించి చంద్రబాబు ఝలక్ ఇచ్చారు. గతంలో ఇండిపెండెంట్ గా పోటీ చేసి రెండో స్థానంలో నిలిచిన సివేరి దొన్ను దొరను అరకు అసెంబ్లీ ఇన్‌చార్జిగా నియమించారు. ఈయనే అసెంబ్లీ బరిలో ఉండవచ్చంటున్నారు.

రంపచోడవరం (ఎస్టీ): వంతల రాజేశ్వరి

టీడీపీలో చేరిన వంతల రాజేశ్వరి 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మి చేతిలో 39 వేలకు పైగా ఓట్లతో ఓటమిపాలయ్యారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా ఉన్న రాజేశ్వరికి వ్యతిరేకంగా పనిచేస్తూ గొర్లె సునీత , కారం పోచమ్మ , మిరియాల శిరీష తదితరులు టికెట్ కోసం ప్రయత్నిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వరరావు సైతం నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు.

గూడూరు (ఎస్సీ): పాశం సునీల్ కుమార్

టీడీపీ కండువా కప్పుకున్న పాశం సునీల్ కుమార్ 2019లో పోటీచేసి వి.వరప్రసాద్ చేతిలో 45 వేల పైచిలుకు ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. గూడూరు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్న సునీల్‌కు 2024 ఎన్నికల్లో టికెట్ గ్యారంటీ లేదు. మాజీ కేంద్రమంత్రి పనబాక లక్ష్మి పోటీపడుతున్నారు. మరోవైపు జనసేన కూడా ఇక్కడి నుంచి పోటీ చేయాలని ఆశిస్తోంది.

జగ్గంపేట- జ్యోతుల నెహ్రూ

సీనియర్ నాయకుడైన జ్యోతుల నెహ్రూ 2019లో టీడీపీ టికెట్ దక్కించుకున్నప్పటికీ జ్యోతుల చంటిబాబు చేతిలో 23 వేలకు పైగా ఓట్లతో ఓడిపోయారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా నెహ్రూ కొనసాగుతున్నప్పటికీ జగ్గంపేట నుంచి పోటీకి జనసేన పట్టుపడుతోంది. ఆ పార్టీ ఇన్‌చార్జి పాఠంశెట్టి సూర్యచంద్రరావు సీటు కోసం గట్టి ప్రయత్నం చేస్తున్నారు.

ప్రత్తిపాడు- వరుపుల సుబ్బారావు

టీడీపీ కండువా కప్పుకున్న వరుపులకు చంద్రబాబు గత ఎన్నికల్లో టికెట్ కాదుకదా కనీసం నియోజకవర్గ ఇన్‌చార్జిగా కూడా బాధ్యతలు ఇవ్వలేదు. సుబ్బారావును కాదని వరుపుల రాజా(గతేడాది చనిపోయారు)కు ఇచ్చారు. తిరిగి వైఎస్సార్ సీపీలోకి వచ్చిన వరుపుల సుబ్బారావు నియోజకవర్గ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు.

పలమనేరు- ఎన్.అమర్‌నాథ్‌రెడ్డి

వైఎస్సార్‌సీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన అమరనాథ్ రెడ్డి టీడీపీలోకి వెళ్లి మంత్రి పదవిని పొందారు. 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వెంకటేగౌడ చేతిలో 33 వేల ఓట్లతో చిత్తుగా ఓడిపోయారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు.

బొబ్బిలి- ఆర్‌వీఎస్‌కే రంగారావు (సుజయ్‌కృష్ణ రంగారావు)

టీడీపీలోకి ఫిరాయించి మంత్రి అయిన సుజయ్ కృష్ణ రంగారావు 2019 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి శంబంగి వెంకట చినప్పలనాయుడు చేతిలో 8,352 ఓట్ల తేడాతో ఓటమి చెందారు. రానున్న ఎన్నికల్లో ఆయన సోదరుడు బేబినాయనకు టికెట్ ఇవ్వనున్నారనే ప్రచారం జరుగుతోంది.

పామర్రు (ఎస్సీ): ఉప్పులేటి కల్పన

పామర్రు నియోజకవర్గం నుంచి 2014లో వైఎస్సార్‌సీపీ తరఫున గెలుపొందిన ఉప్పులేటి కల్పన టీడీపీలో చేరారు. 2019లో ఆమెకు టికెట్ ఇవ్వలేదు. ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నారు.

విజయవాడ వెస్ట్- జలీల్‌ఖాన్

టీడీపీలో చేరిన జలీల్‌ఖాన్ కుమార్తెకు 2019 ఎన్నికల్లో టికెట్ ఇచ్చినప్పటికీ ఆమె ఓటమి పాలై రాజకీయాలకు దూరమయ్యారు. ఆ తరువాత పరిణామాలలో జలీల్‌ఖాన్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా కోరినా ఫలితం లేకుండా పోయింది.

జమ్మలమడుగు: సి.ఆదినారాయణరెడ్డి

వైఎస్సార్‌సీపీ నుంచి గెలుపొందిన సి.ఆదినారాయణరెడ్డి టీడీపీలో చేరి మంత్రి పదవి దక్కించుకున్నారు. 2019 ఎన్నికల్లో టీడీపీ కడప పార్లమెంటు అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగి 3.80 లక్షల ఓట్లు తేడాతో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డి చేతిలో ఓడిపోయారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన వెంటనే ఆదినారాయణరెడ్డి బీజేపీలో చేరిపోయారు. ఇప్పటికీ అదే పార్టీలో రాష్ట్ర ఉపాధ్యక్షుడి హోదాలో ఉన్నారు.

బద్వేలు (ఎస్సీ) టి.జయరాములు

బద్వేల్ ఎమ్మెల్యేగా గెలుపొంది పార్టీ ఫిరాయించిన తిరువీధి జయరాములుకు 2019లో టీడీపీ టికెట్ నిరాకరించింది. ఓబులాపురం రాజశేఖర్‌ను అభ్యర్థిగా ఎంపిక చేసింది. ఆ ఎన్నికల తర్వాత జయరాములు రాజకీయంగా కనుమరుగయ్యారు.

కదిరి- అత్తర్ ఛాంద్ బాషా

కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా 2014లో వైఎస్సార్ సీపీ నుంచి గెలిచి టీడీపీలో చేరారు. 2019లో టికెట్ కూడా ఇవ్వలేదు. అప్పటి నుంచి ఇప్పటి వరకు గుర్తింపు కోసం పాకులాడుతూనే ఉన్నారు.

శ్రీశైలం- బుడ్డా రాజశేఖర్ రెడ్డి

టీడీపీలోకి వెళ్లిన బుడ్డా రాజశేఖర్ రెడ్డి 2019 ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయారు. నియోజకవర్గ ఇన్‌చార్జిగా కొనసాగుతున్నా ఈ ఎన్నికల్లో టికెట్ దక్కడం అనుమానమే. ఏరాసు ప్రతాప్ రెడ్డి పోటీ పడుతున్నారని పరిశీలకులు అంటున్నారు.

ఆళ్లగడ్డ- భూమా అఖిలప్రియ

ఆళ్లగడ్డ నుంచి గెలుపొందిన భూమా అఖిల ప్రియ టీడీపీలోచేరి మంత్రి పదవి పొందారు. 2019 ఎన్నికల్లో ఓడిపోయిన ఆమె ఇన్‌చార్జిగా కొనసాగుతున్నారు. ఈ స్థానం నుంచి టికెట్ కోసం భూమాకు పోటీ ఎదురవుతోంది. ఆళ్లగడ్డ కోసం జనసేన కూడా డిమాండ్ చేస్తోంది.

నంద్యాల- భూమా బ్రహ్మానందరెడ్డి

భూమా నాగిరెడ్డి చనిపోవడంతో 2017లో జరిగిన నంద్యాల ఉప ఎన్నికల్లో భూమా బ్రహ్మానంద రెడ్డి గెలిచారు. 2019 ఎన్నికల్లో బ్రహ్మానంద రెడ్డికి టికెట్ ఇచ్చినా ఓడిపోయారు. కొన్ని నెలల కిందటి వరకు అతన్నే ఇన్‌చార్జిగా కొనసాగించిన చంద్రబాబు ఆయన్ను తప్పించి మాజీ మంత్రి ఎండీ ఫరూక్‌ను ఇన్‌చార్జిగా నియమించారు.

కర్నూలు- ఎస్వీ మోహన్‌రెడ్డి

కర్నూలు ఎమ్మెల్యే ఎస్వీ మోహన్‌రెడ్డి టీడీపీలో చేరినా ఆయనకు టికెట్ ఇవ్వలేదు. తిరిగి వైసీపీ గూటికి చేరుకున్నారు.

కోడుమూరు- మణిగాంధీ

మణిగాంధీ టీడీపీలో చేరినా టికెట్ ఇవ్వలేదు సరికదా కనీసం ఇన్‌చార్జి పదవి కూడా కట్టబెట్టలేదు. తిరిగి వైసీపీలో కొనసాగుతున్నారు.

ముగ్గురు ఎంపీల దుస్థితి అంతా ఇంతా కాదు

2014 ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నుంచి గెలుపొందిన ఎంపీలలో ముగ్గురు ప్రలోభాలకు లొంగి టీడీపీలో చేరి రాజకీయంగా దెబ్బతిన్నారు. నంద్యాల ఎంపీ ఎస్పీవై రెడ్డి టీడీపీలో చేరినా టికెట్ నిరాకరించడంతో జనసేన నుంచి నామినేషన్ వేశారు. ఆ తరువాత అనారోగ్యంతో మృతి చెందారు. అరకు ఎంపీ కొత్తపల్లి గీత పరిస్థితీ అంతే. ఆమెకు టికెటు దక్కకపోవడంతో పార్టీ పెట్టి చేతులు కాల్చుకున్నారు. ప్రస్తుతం బీజేపీలో కొనసాగుతూ అరకు లోక్‌సభ పరిధిలో పర్యటిస్తున్నారు. కర్నూలులో బుట్టా రేణుక పార్టీ మారినా ఆమెకు టీడీపీ టికెట్ ఇవ్వలేదు. ప్రస్తుతం వైసీపీలో కొనసాగుతున్నారు.

క్లుప్తంగా...

పోరాట యోధుడు 'బాబూజీ'

బాబూ జగజ్జీవన్‌రామ్ మనవడు అవిజిత్



పాత్రధారులు, దర్శకుడితో డాక్టర్ అవిజిత్

తెనాలి: దేశవ్యాప్తంగా బడుగు బలహీనవర్గాల ప్రజల కోసం అవిరళ కృషిచేసిన రాజకీయ నేత, మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ జీవితకథ 'బాబూజీ' పేరుతో సినిమాగా రానుండటం సంతోషకరమని ఆయన మనవడు, కాంగ్రెస్ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి డాక్టర్ అన్షుల్ అవిజిత్ అన్నారు. తెనాలికి చెందిన సినీ దర్శకుడు దిలీప్‌రాజా దర్శకత్వంలో బాబూ జగ్జీవన్‌రామ్ జీవిత చరిత్రపై తీస్తోన్న సినిమా షూటింగ్‌ను తిలకించేందుకు ఆయన న్యూఢిల్లీ నుంచి ఆదివారం తెనాలి వచ్చారు. ఓ కల్యాణ మండపం ప్రాంగణంలో రెండో షెడ్యూల్‌లోని కొన్ని సన్నివేశాల చిత్రీకరణకు ఆయన క్లాప్‌నిచ్చారు. జగ్జీవన్‌రామ్, లాల్‌బహదూర్‌శాస్త్రి, గాంధీ పాత్రధారులపై తీసిన సన్నివేశాలను ప్రత్యక్షంగా చూశారు. విలేకరులతో మాట్లాడుతూ బాబూ జగ్జీవన్‌రామ్ పేదల కోసం ఎంతో పోరాటం చేశారని, అందుకే ప్రజల గుండెల్లో ఇంకా చిరస్థాయిగా ఉండిపోయారని చెప్పారు. తన మాతృమూర్తి, లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్‌ను కూడా ఆదరించారని చెప్పారు. ప్రజల ప్రేమను ఇంతగా పొందగలిగిన పార్లమెంటేరియన్ జగ్జీవన్‌రామ్‌పై తీస్తోన్న చిత్రం గొప్ప స్మారకచిత్రం కాగలదన్న ఆశాభావం వ్యక్తం చేశారు. దిలీప్‌రాజా మాట్లాడుతూ బాబూజీ సినిమా రెండో షెడ్యూలు కొనసాగుతోందని అన్నారు.

జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

• డిప్యూటీ సీఎం నారాయణస్వామి



పెనుమూరు(కార్వేటినగరం, చిత్తూరు): పాలకుడు మంచివాడైతే ప్రకృతి కూడా సహకరిస్తుందని.. అందువల్లే సీఎం జగన్ పాలనలో సమృద్ధిగా వర్షాలు పడి.. పంటలు పండి రాష్ట్రం సుభిక్షంగా ఉందని ఉప ముఖ్యమంత్రి కె.నారాయణస్వామి అన్నారు. పచ్చమూకల వలలో పడి ఏపీని మళ్లీ కరువు రాష్ట్రం చేసుకోవద్దని హితవు పలికారు. ఆదివారం చిత్తూరు జిల్లా పెనుమూరులో జరిగిన 4వ విడత వైఎస్సార్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో 99.5 శాతం నెరవేర్చిన ఘనత ఒక్క సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ప్రతి నెలా క్యాలెండర్ వారీగా సంక్షేమ పథకాలను అందిస్తున్న సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటు వేయాలని కోరారు. అనంతరం మండల పరిధిలోని 887 మహిళా సంఘాలకు రూ.7 కోట్ల 80 లక్షల మెగా చెక్కును అందించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయకుమార్‌రెడ్డి, ఏఎంసీ చైర్మన్ బండి కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

దళితులను గౌరవించింది జగనన్నే

• ఎమ్మెల్యే ఆదిమూలం అన్నని ఏదో పురుగు కుట్టినట్లుంది
• పార్టీలో ప్రతిఒక్కరూ అధ్యక్షుని ఆదేశాల మేరకు నడుచుకోవాల్సిందే
• తల్లిలాంటి పార్టీని అభాసుపాలు చేయడం మానుకోవాలి
• పార్టీ పెద్దలపై ఆయన చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలి
• తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి



సాక్షి, తిరుపతి: డెబ్బై ఐదేళ్ల స్వతంత్ర భారత చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చెయ్యని విధంగా మన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దళితులకు పెద్దపీట వేసి గౌరవం ఇచ్చారని అందుకు నిదర్శనం తానేనని తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి తెలిపారు. నగరంలోని తన కార్యాలయంలో ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఎమ్మెల్యే ఆదిమూలం అన్నని ఏదో పురుగు కుట్టినట్లుందన్నారు. పార్టీలో ప్రతిఒక్కరూ అధ్యక్షుని ఆదేశాల మేరకు నడుచుకోవాలని సూచించారు. పార్టీ పెద్దలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. నిజానికి రాష్ట్రంలో ఎస్సీలు ఆత్మగౌరవంతో బతుకుతున్నారంటే.. అది కేవలం సీఎం వైఎస్ జగన్ ప్రభుత్వంలోనేనని.. అలాగే, దళితులకు గౌరవమిచ్చే పార్టీ ఏదైనా ఉందంటే అది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీనేన్నారు. నిజాయితీగా పనిచేస్తున్న ప్రతీ కార్యకర్తకు పార్టీలో గుర్తింపు ఇస్తున్నారంటే అందుకు ప్రత్యక్ష ఉదాహరణ తానేనన్నారు.

'ఆదిమూలం'కు పదోన్నతి ఇచ్చి సీఎం గౌరవించారు..

ఎమ్మెల్యేగా పనిచేస్తున్న ఆదిమూలంకి ఆధ్యాత్మిక రాజధానిగా పేరొందిన తిరుపతి పార్లమెంట్‌కి అభ్యర్థిగా ప్రకటించి ఎంపీగా పదోన్నతి ఇచ్చి సీఎం జగన్ గౌరవించారని గురుమూర్తి అన్నారు. సమస్య ఏదైనా ఉంటే అధిష్టానం దృష్టికి తీసుకువెళ్లాలిగానీ ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు. నిజానికి.. దళితుల అభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రూ.45 వేల కోట్లు ఖర్చుచేశారని వెల్లడించారు. కానీ, గత టీడీపీ ప్రభుత్వంలో అది కేవలం రూ.8,000 కోట్లేనని వివరించారు. అదేవిధంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లుగా.. స్థానిక సంస్థల్లోనూ దళితులకు పదవులిచ్చి వారికి పెద్దపీట వేశారని ఎంపీ గుర్తుచేశారు. తల్లి లాంటి పార్టీని అభాసుపాలు చేయడం మానుకోవాలని ఆదిమూలానికి గురుమూర్తి హితవు పలికారు.

పార్టీపై అనుచిత వ్యాఖ్యలు సరికాదు..

ఇక ఇతర పార్టీలతో ఒప్పందాలు పెట్టుకుని పార్టీపై అనుచిత వ్యాఖ్యలు సరికాదన్నారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలోని సత్యవేడులో తనకు చెప్పి తిరిగారా? అని ఎమ్మెల్యే ఆదిమూలం తనను ప్రశ్నించారని.. పార్లమెంట్ సభ్యుడినైన తాను తన పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో పర్యటించేందుకు ఎమ్మెల్యేకి పలుమార్లు ఫోన్లు చేశానని, నియోజకవర్గంలోకి వెళ్లక ముందు ఆదిమూలం నివాసానికి వెళ్లానని గురుమూర్తి గుర్తుచేశారు. అసలు సత్యవేడు ప్రజలు ఏదైనా పనుల కోసం ఎమ్మెల్యే ఆదిమూలం నివాసానికి వెళ్తే.. ఆయన కుమారుడి వ్యవహారశైలి సరిగ్గా ఉండదని వారు ఆవేదన వ్యక్తంచేస్తున్నారని తెలిపారు. కుమ్మక్కు రాజకీయాలు మానుకోవాలని ఎమ్మెల్యే ఆదిమూలంకి ఎంపీ గురుమూర్తి సూచించారు.

నాటి చంద్రబాబు బకాయిలే డిస్కంలకు శాపం

• ఐదేళ్ల పాలనలో సబ్సిడీలు చెల్లించని టీడీపీ సర్కార్
• సబ్సిడీ బకాయిలన్నీ సకాలంలో చెల్లిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం

సాక్షి, అమరావతి: పేద ప్రజలపై ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. అందులో భాగంగానే విద్యుత్ చార్జీల వల్ల నిరుపేదలకు ఇబ్బంది రాకూడదని భావించి ఉచిత, సబ్సిడీలు ప్రకటించింది. మరోవైపు ప్రజలకు విద్యుత్‌ను సరఫరా చేసే పంపిణీ సంస్థ (డిస్కం)లు దెబ్బతినకుండా ఆర్థిక చేయూతనిస్తూ ఆదుకుంటోంది. అయితే చంద్రబాబు తన హయాంలో సబ్సిడీ బకాయిలను ఎగ్గొట్టి డిస్కంలను అప్పుల పాలు చేశారు. ఆ పాపం ఇప్పుడు ప్రజలను చార్జీల రూపంలో బాధిస్తోంది. ఆంధ్రప్రదేశ్ దక్షిణ, మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ(డిస్కం)ల సీఎండీ కె.సంతోషరావు, తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సీఎండీ ఐ.పృథ్వీతేజ్ 'సాక్షి'కి వెల్లడించిన వివరాలిలా ఉన్నాయి.

➤ గృహ వినియోగ కేటగిరీలో గతంలో విధిస్తున్న కనీస వినియోగ చార్జీలను ఈ ప్రభుత్వం రద్దు చేసింది. మన రాష్ట్రంలో 2021–22 ఆర్థిక సంవత్సరానికి ముందు ఒక్కో సర్వీసుకు నెలవారీ కనీస చార్జీల మొత్తం రూ. 25గా ఉండేది. 2021 ఏప్రిల్లో ఆ కనీస చార్జీని ఒక్కో కిలోవాట్‌కు రూ.10గా నిర్ణయించారు.

➤ గత టీడీపీ హయాంలో 2014–15 నుంచి 2018–19 వరకు ఐదేళ్లకు ప్రభుత్వ సబ్సిడీ ఏపీఎస్పీడీసీఎల్‌కు రూ.17,487 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, అందులో రూ.10,923 కోట్లు మాత్రమే అప్పటి ప్రభుత్వం చెల్లించింది. ఏపీఈపీడీసీఎల్‌కు గత ప్రభుత్వం కేవలం రూ.1711.22 కోట్లు మాత్రమే ఇచ్చింది.

➤ ఏపీఎస్పీడీసీఎల్‌కు 2019–20 నుంచి 2023–24 వరకూ నాలుగేళ్లలోనే రూ.20,479 కోట్లను, ఏపీఈపీడీసీఎల్‌కు రూ.9,341.60 కోట్లను ఇప్పటి ప్రభుత్వం మంజూరు చేసింది. ఏపీసీపీడీసీఎల్ ఏర్పడిన తరువాత 2020–21 నుంచి 2023–24 వరకు మూడేళ్లలోనే రూ.6,660.35 కోట్లను ప్రభుత్వం చెల్లించింది.

➤ 2014–15 నుంచి 2018–19 వరకు ఆమోదించిన దానికి వాస్తవ పంపిణీ ఖర్చుకు ఏర్పడ్డ వ్యత్యాసాన్ని ఏపీఈఆర్‌సీ ఉత్తర్వుల మేరకు డిస్కంలు వసూలు చేస్తున్నాయి.

➤ 2021–22లో వినియోగించిన విద్యుత్‌కు వాస్తవ, ఆమోదిత విద్యుత్ కొనుగోలు ఖర్చులోని వ్యత్యాసాన్ని వసూలు చేయడం జరుగుతోంది. ఇందులో ప్రభుత్వ ప్రమేయం లేదు. పైగా ప్రభుత్వం సబ్సిడీ చెల్లించే కేటగిరీల వినియోగదారులకు ప్రభుత్వమే అన్ని చార్జీలు చెల్లిస్తోంది.

➤ 2014–19 కాలానికి సంబంధించి ఏపీఈఆర్‌సీ ఆదేశాల మేరకు ఒక్కో యూనిట్‌కు రూ. 0.07 పైసలు చొప్పున ట్రూ అప్ చార్జీలను డిస్కంలు వసూలు చేస్తున్నాయి. అదేవిధంగా ఇంధన కొనుగోలు సర్దుబాటు చార్జీల కింద 2021–22నకు ప్రతి యూనిట్‌కు రూ. 0.64 పైసలు వసూలు చేస్తున్నారు.

➤ 2023–24నకు సంబంధించి విద్యుత్ కొనుగోలు ట్రూ–అప్ (విద్యుత్ కొనుగోలు వ్యయం, సర్దుబాటు)కు ఏపీఈఆర్‌సీ రెగ్యులేషన్–2 ప్రకారం యూనిట్‌కు గరిష్టంగా రూ.0.40 పైసలు వరకు మాత్రమే వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు. దీనిలో వ్యవసాయ ఇతర సబ్సిడీ వినియోగదారులు చెల్లించాల్సిన మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తోంది.

➤ 2022 ఏప్రిల్ నుంచి శ్లాబులు, యూనిట్ రేట్లు సరఫరా వ్యయానికి అనుగుణంగా పెరుగుతున్నాయి. గృహ వినియోగ కేటగిరీ సరఫరా వ్యయం రూ. 7.79 కాగా బిల్లింగ్ రేటు రూ.5.13 మాత్రమే. అంటే సరఫరా వ్యయంతో పోల్చితే అంతకంటే తక్కువ ధరనే వసూలు చేస్తున్నారు.

➤ షెడ్యూల్ కులాలు, తెగలకు చెందిన వినియోగదారులకు 200 యూనిట్ల వరకు (గతంలో 100 యూనిట్లుగా ఉండేది), బాగా వెనుకబడిన తరగతుల వినియోగదారులకు 100 యూనిట్ల వరకు, క్షౌర శాలలకు 150 యూనిట్ల వరకూ, రజక వినియోగదారులకు 150 యూనిట్ల వరకూ, చేనేత వృత్తి వినియోగదారులకు 100 యూనిట్ల వరకు, దోబీ ఘాట్లకు ఉచిత విద్యుత్తును సరఫరా చేస్తున్నారు.

ఐక్యతతో ముందుకు సాగుదాం

• ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభలో వక్తల పిలుపు



సమావేశాన్ని ప్రారంభిస్తున్న ఆర్యవైశ్య నేతలు శివరామ సుబ్రహ్మణ్యం, ద్వారకానాథ్

ప్రకాశం నగర్ (రాజమహేంద్రవరం)/తుని: పార్టీలకు అతీతంగా ఆర్యవైశ్యులు ఐక్యతతో ముందుకు సాగాలని పలువురు ఆర్యవైశ్య రాష్ట్ర నాయకులు పిలుపునిచ్చారు. రాజమహేంద్రవరంలో ఏపీఐఐసీ మాజీ చైర్మన్ శ్రీఘకోళ్లపు శివరామ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో ఆదివారం ఆంధ్రప్రదేశ్ ఆర్య వైశ్య మహాసభ రాష్ట్ర సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముక్కాల ద్వారకానాథ్ మాట్లాడుతూ.. ఆర్యవైశ్యులలో అధిక శాతం పేదరికంలో ఉన్నారని, వారికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. విజయవాడలో సంఘం భవనం నిర్మాణం, రిజిస్ట్రేషన్ ప్రక్రియ విషయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన తోడ్పాటుకు కృతజ్ఞతలు తెలిపారు. శివరామ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాధు ప్రదీప్, ఉపాధ్యక్షుడు రత్నాజీ, జి.చంద్రశేఖర్, నాళం ఆండాళ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అధ్యక్షుడిగా సుబ్బరాయులు

ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా కాకినాడ జిల్లా తుని పట్టణానికి చెందిన కుసుమంచి సుబ్బరాయులు ఎన్నికయ్యారు. రాజమహేంద్రవరంలో జరిగిన ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర సర్వసభ్య సమావేశంలో సంఘం ప్రతినిధులు సుబ్బరాయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 2026 వరకూ ఆయన ఈ పదవిలో కొనసాగుతారు. సుబ్బరాయులుకు తుని ఏఎంసీ వైస్ చైర్మన్ వెలగా వెంకట కృష్ణాజీ, పట్టణ ప్రముఖులు, సంఘ సభ్యులు అభినందనలు తెలిపారు.

20 ఏళ్లుగా టీడీపీలో యాదవులు పల్లకీలు మోస్తూనే ఉన్నారు

• ఉన్నత పదవులిచ్చి యాదవులను పల్లకీ ఎక్కించిన ఘనత జగనన్నదే
• యాదవులు, కురబల ఆత్మీయ సమ్మేళనంలో టీటీడీ చైర్మన్ భూమన



యాదవులు, కురబల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి

తిరుపతి మంగళం(తిరుపతి జిల్లా): అధికారంలోకి రావాలన్న దురాలోచనతో ఎన్నికల సమయంలో ఆ కులానికి ఇవి చేస్తా, ఈ కులానికి అవి చేస్తానంటూ వాడుకుని, అధికారంలోకి రాగానే కూరలో కరివేపాకులా తీసి పడేసే నైజం చంద్రబాబుదని టీటీడీ చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి ధ్వజమెత్తారు. గత 20 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీలోని యాదవులు చంద్రబాబును పల్లకీలో కూర్చోబెట్టుకుని మోస్తూనే ఉన్నారని, అయినా వారికి ఎటువంటి ప్రయోజనం దక్కలేదన్నారు. తిరుపతిలో ఆదివారం యాదవులు, కురబల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్, తిరుపతి నియోజకవర్గ సమన్వయకర్త భూమన అభినయ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ టీడీపీలోని యాదవులతో చంద్రబాబు పల్లకీలు మోయించుకున్నారని, అదే యాదవులు, కురబలకు సమాజంలో ఉన్నత స్థానం కల్పించి, ఉన్నత పదవులిచ్చి పల్లకీ ఎక్కించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. తిరుపతి మేయర్ పదవిలో డాక్టర్ శిరీషను కూర్చోబెట్టడం ద్వారా తిరుపతి ప్రథమ పౌరురాలిగా యాదవ సామాజిక వర్గానికి చెందిన మహిళకు సీఎం జగన్ అవకాశం కల్పించారన్నారు. తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయ చైర్మన్‌గా యాదవ కులానికి చెందిన కట్టా గోపీయాదవ్‌ను నియమించామన్నారు. అలాగే 9మంది కార్పొరేటర్లతో పాటు వివిధ ఆలయాల చైర్మన్లు, బోర్డు సభ్యులుగా అనేక మంది యాదవులు, కురబలకు అవకాశం ఇచ్చిన ఘనత సీఎం జగన్‌దేనన్నారు. యాదవులు, కురబలు కోరిన విధంగా తిరుపతిలో శరబయ్య విగ్రహం ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. ఇప్పటికే తిరుపతిలో బీపీ మండల్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని, దాంతో పాటు తిరుపతి నగరంలో నిర్మించిన మాస్టర్ ప్లాన్ రోడ్లలోని అనేక రోడ్లకు యాదవరాజుల పేర్లు పెట్టడం జరిగిందన్నారు. యాదవులతో పాటు బీసీ సోదరులకు జగనన్న పాలనలోనే సముచిత స్థానం దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో తిరిగి జగనన్నను గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. జగనన్న పాలనలో యాదవులు, కురబలకు దక్కిన గౌరవం మరేప్రభుత్వంలోనూ దక్కలేదని మేయర్ డాక్టర్ శిరీష అన్నారు. సంక్షేమ పథకాల అమలుతో పాటు, అన్ని వర్గాలకూ సమన్యాయం చేస్తున్న సీఎం జగన్‌కే తమ మద్దతు అని సభకు హాజరైనవారు ముక్తకంఠంతో చెప్పారు. తిరుపతిలో భూమన అభినయ్ రెడ్డికి అండగా నిలుస్తామన్నారు.

నాసిన్‌లో అగ్ని ప్రమాదం

రూ. 2లక్షల విలువైన థర్మాకోల్ షీట్లు దగ్ధం

గోరంట్ల: ఇటీవల ప్రారంభమైన నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ నార్కోటిక్స్ (నాసిన్) క్యాంపస్‌లో ఆదివారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ క్యాంపస్ శ్రీ సత్యసాయి జిల్లా, గోరంట్ల మండలం, పాలసముద్రంలో ఉండగా, దీనిని ఈనెల 16న ప్రధాని మోదీ ప్రారంభించారు. సీఐ సుబ్బరాయుడు తెలిపిన వివరాల మేరకు.. నాసిన్ పరిపాలన భవనం వెనుక భాగంలోని గ్రంథాలయంలో ఆదివారం వెల్డింగ్ పనులు చేస్తుండగా నిప్పు రవ్వలు ఎగసి పక్కనే ఉన్న థర్మాకోల్ షీట్లపై పడి మంటలు చెలరేగాయి. వెంటనే స్పందించిన వెల్డింగ్ కార్మికులు మంటలను అదుపులోకి తెచ్చారు. మరికొద్దిసేపటికి వేరే గదిలో పనులు చేస్తుండగా మళ్లీ ఒక్కసారిగా భారీఎత్తున మంటలు చెలరేగి, ఆ ప్రాంతంలో దట్టమైన పొగ ఆవరించింది. సుమారు రూ.2 లక్షల విలువైన థర్మాకోల్ షీట్లు కాలిపోయాయి. ఈ ప్రమాదంపై నాసిన్ ప్రతినిధులు పోలీసులకు ఎలాంటి ఫిర్యాదూ చేయలేదు.

ఆదుకున్న 'దీవెన'..

ఉచితంగా ఇంటర్న్‌షిప్, నైపుణ్య శిక్షణలతో అంతర్జాతీయ అవకాశాలు

అందిన ఉద్యోగం

- మల్టీ నేషనల్ కంపెనీల్లో భారీగా ఉద్యోగాలు
- గతంతో పోలిస్తే భారీగా పెరిగిన ప్లేస్‌మెంట్లు
- టీడీపీ హయాంలో 37 వేల నియామకాల నుంచి నేడు 1.80 లక్షలకు పెరుగుదల
- ఇంజనీరింగ్‌తోపాటు సంప్రదాయ డిగ్రీ కోర్సుల విద్యార్థులకు ఉద్యోగాలు

విద్యాదీవెన, వసతి దీవెనలతో విద్యార్థులకు ప్రభుత్వం భరోసా



సాక్షి, అమరావతి: ఓ వైపు పేదరికంతో ఏ విద్యార్థి ఉన్నత చదువులకు దూరంగా కాకుండా ప్రభుత్వం అందిస్తున్న ఫీజురీయింబర్స్‌మెంట్, మరోవైపు కోర్సుల్లో చేరాక ప్రముఖ సంస్థలతో ఉచితంగా ఇప్పిస్తున్న నైపుణ్య శిక్షణ, ఇంటర్న్‌షిప్.. వెరసి విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలను అందుకుంటున్నారు. బహుళజాతి సంస్థల్లో మంచి పే ప్యాకేజీలతో ఉద్యోగాలు సాధిస్తున్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విద్యా రంగాన్ని అత్యంత ప్రాధాన్యత రంగాల్లో ఒకటిగా గుర్తించింది. ఉన్నత విద్యనభ్యసిస్తున్న ప్రతి విద్యార్థి ప్రపంచ స్థాయిలో అవకాశాలు పొందేలా కార్యాచరణ అమలు చేస్తోంది. విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధించేలా ఇంజనీరింగ్ కోర్సులకే కాకుండా అన్ని డిగ్రీ కోర్సులకు ఇంటర్న్‌షిప్‌ను వర్తింపచేసింది. ఆయా కోర్సుల్లో ఇంటర్న్‌షిప్‌ను అందించడానికి 30కిపైగా ప్రపంచ స్థాయి సంస్థలు, మరో 27 వేలకుపైగా పరిశ్రమలతో కళాశాలలను అనుసంధానం చేసింది. ఇంటర్న్‌షిప్ కోసం ఏకంగా ప్రత్యేక వెబ్‌సైట్‌ను కూడా అందుబాటులోకి తెచ్చింది. ఇప్పటివరకు 10 లక్షల మందికి షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ ఇంటర్న్‌షిప్‌లను అందించింది. వీటికి తోడు విద్యార్థుల్లో నైపుణ్యాలను పెంచడానికి నియోజకవర్గానికి ఒకటి చొప్పున స్కిల్ డెవలప్‌మెంట్ కాలేజీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. దీంతో విద్యార్థులు మంచి ఉద్యోగావకాశాలు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో దేశంలోనే ఫ్యూచర్ స్కిల్స్ అందించడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలిచింది. అంతే కాకుండా అత్యధిక ఉద్యోగాలు సాధిస్తున్న యువత కలిగిన అగ్ర రాష్ట్రాల జాబితాలో కొనసాగుతోంది. నైపుణ్యాలతో కూడిన ఉన్నత విద్యను అందించడంలో దేశానికే ఆదర్శంగా నిలుస్తోంది.

అంతర్జాతీయ సంస్థలతో నైపుణ్య శిక్షణ..

రాష్ట్ర విద్యార్థులు ప్రపంచ స్థాయిలో ఉద్యోగావకాశాలు పొందేలా ప్రముఖ అంతర్జాతీయ సంస్థ మైక్రోసాఫ్ట్‌తోపాటు తదితర సంస్థల ద్వారా శిక్షణ కార్యక్రమాలను ప్రభుత్వం అందిస్తోంది. మైక్రోసాఫ్ట్ అప్‌స్కిల్లింగ్ ప్రోగ్రామ్ కింద 1.62 లక్షల మందికి డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), సైబర్ సెక్యూరిటీ, డేటా ఎనాలసిస్, నెట్‌వర్కింగ్, క్లౌడ్ కంప్యూటింగ్ వంటి సర్టిఫికేషన్ కోర్సుల్లో ఉచితంగా శిక్షణ ఇప్పిస్తోంది. ఇందుకోసం దాదాపు రూ.37 కోట్ల వరకు ప్రభుత్వం వెచ్చింది. అలాగే అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, పైథాన్, క్లౌడ్ కంప్యూటింగ్, డేటా ఎనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, బిగ్ డేటా, అకౌంటింగ్ అండ్ ఫైనాన్స్, క్యాడ్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ) అంశాల్లో శిక్షణ అందిస్తోంది.

ఉద్యోగ నియామకాల్లో గణనీయ ప్రగతి..

రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో గత మూడేళ్లలో విద్యార్థులకు ప్లేస్‌మెంట్లు గణనీయంగా పెరిగాయి. 2018–19లో రాష్ట్రంలో ప్లేస్‌మెంట్ల సంఖ్య కేవలం 37 వేలు మాత్రమే. ఇప్పుడు ఆ సంఖ్య 1.80 లక్షలకు చేరుకుంది.

ప్లేస్‌మెంట్లలో పెరుగుదల ఇలా..

ఏడాది	ప్లేస్‌మెంట్లు	సగటు ప్యాకేజీ (రూ.లక్షల్లో)
2018-19	37,000	2.50
2019-20	52,000	3.50
2020-21	69,000	4.00
2021-22	85,000	4.20
2022-23	1,80,000	6.30

ఇందులో సంప్రదాయ డిగ్రీ కోర్సులతో ఉద్యోగాలు పొందినవారు 60 వేల మంది వరకు ఉన్నారు. ఒక్క ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లోనే 12వేలకు పైగా ప్లేస్‌మెంట్లు లభించాయి. కరోనా మహమ్మారి సమయంలోనూ ప్రభుత్వం తీసుకున్న ప్రత్యేక చర్యల వల్లే ఈ పెరుగుదల సాధ్యమైంది.

గత ప్రభుత్వ హయాంలో నామమాత్రంగా..

గత టీడీపీ ప్రభుత్వం హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను సక్రమంగా అందించకపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ప్రభుత్వం కాలేజీలకు సకాలంలో ఫీజులు చెల్లించకపోవడంతో యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి పెంచేవి. సర్టిఫికెట్లను సైతం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టేవి. ఫలితంగా చాలా కుటుంబాలు అప్పులు చేసి మరీ తమ పిల్లను చదివించాల్సిన దుస్థితి నెలకొంది. కళాశాలల ఫీజుల కంటే తక్కువగానే ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వడంతో పేదలపై మరింత భారం పడింది. సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన వెంటనే పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ప్రవేశపెట్టడంతో పేదింటి బిడ్డల చదువులకు భరోసా దక్కింది. టీడీపీ ప్రభుత్వంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద ఏడాదికి గరిష్టంగా రూ.35వేలలోపు ఇస్తే.. జగన్ ప్రభుత్వం ఏకంగా రూ.3 లక్షలకు వరకు చెల్లిస్తోంది. అంతేకాకుండా పారదర్శకతకు పెద్దపీట వేస్తూ విద్యార్థి తల్లులు ఖాతాల్లోనే క్రమం తప్పకుండా ప్రతి త్రైమాసికానికి చెల్లింపులు చేస్తోంది.

చంద్రబాబు హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ ఏడాదికి ఇలా..	ఇంజనీరింగ్	ఎంబీఏ
	రూ.35,000	రూ.27,000
	ఫార్మాడీ	రూ.68,000

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇలా..

విద్యా సంస్థ	కోర్సు	ఫీజు
ట్రిపుల్ ఐటీ – శ్రీసిటీ	బీటెక్(ఈసీఈ)	రూ.3,05,000
దామోదరం సంజీవయ్య లా యూనివర్సిటీ	ఎల్ఎల్‌బీ(5ఏళ్లు)	రూ.2,45,900
ఎస్వీ అగ్రికల్చర్ కాలేజ్ తిరుపతి	ఎంబీఏ(అగ్రి బిజినెస్)	రూ.1,96,460
ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్	ఎంబీఏ	రూ.1,83,650
ఆచార్య నాగార్జున యూనివర్సిటీ	ఎంఎస్సీ(ఫోరెన్సిక్ కెమిస్ట్రీ)	రూ.1,80,750
శ్రీకృష్ణదేవరాయ కాలేజీ	బీఎస్సీ(హార్టికల్చర్)	రూ.1,73,090
ఏయూ కాలేజ్ ఫార్మాస్యూటికల్ సైన్స్	ఎంఫార్మా(స్పెషల్)	రూ.1,58,500
చలపతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్	ఫార్మా–డీ	రూ.1,25,000

లక్షన్నర మందికి శిక్షణ

నేషనల్ అసోసియేషన్ ఆఫ్ సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్ కంపెనీస్ (నాస్కామ్) ఫ్యూచర్ స్కిల్స్ పేరిట లక్ష మందికి మైక్రోసాఫ్ట్ టెక్నాలజీస్, సిస్కో, సేల్స్‌ఫోర్స్, ఏడబ్ల్యూఎస్ విభాగాల్లో వర్చువల్‌గా ప్రభుత్వం శిక్షణ ఇప్పించింది. అలాగే 'ఎంప్లాయిమెంట్ ఎక్స్‌ప్రెస్' సంస్థతో 50 వేల మందికి శిక్షణ ఇప్పిస్తోంది. ఐసీఐసీఐ, విప్రో, ఐబీఎం, ఎడెల్‌వీస్, హోండా, మారుతి సుజికి వంటి కంపెనీల్లో ఫుల్‌స్టేక్, హెచ్ఆర్, మార్కెటింగ్, సేల్స్, బిజినెస్ డెవలప్‌మెంట్, బ్యాంకింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ అండ్ ఇన్సూరెన్స్ (బీఎఫ్ఎస్ఐ) ఎనలిస్ట్ తదితర అంశాల్లో ఈ శిక్షణ అందించింది. ఎడ్యుస్కిల్స్ ఫౌండేషన్ సంస్థతో వర్చువల్ ఇంటర్న్‌షిప్ కార్యక్రమానికి వీలుగా ఉన్నత విద్యామండలి ఒప్పందం కుదుర్చుకుంది. 1.60 లక్షల మంది విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అందించింది.

టీడీపీ ప్రభుత్వ బకాయిలనూ చెల్లించి..

టీడీపీ ఐదేళ్ల పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ ఖర్చుల కింద రూ.12 వేల కోట్లు మాత్రమే చెల్లిస్తే.. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నాలుగున్నరేళ్లలోనే 27 లక్షల మంది విద్యార్థులకు ఏకంగా రూ.18,576 కోట్లు చెల్లించడం విశేషం. గత ప్రభుత్వం 2017 నుంచి ఇవ్వాల్సిన రూ.1,778 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను కూడా జగన్ ప్రభుత్వం చెల్లించింది. బాబు పాలనలో ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతికి చెల్లింపులు ఏడాదికి సగటున కేవలం రూ.2,428 కోట్లు ఉంటే ప్రస్తుత ప్రభుత్వం ఏడాదికి రూ.4,044 కోట్లను చెల్లిస్తోంది. భోజన, వసతి ఖర్చు కింద ఏడాదికి రెండు వాయిదాల్లో ఐటీఐ విద్యార్థులకు రూ.10 వేలు, పాలిటెక్నిక్ విద్యార్థులకు రూ.15 వేలు, డిగ్రీ, ఇంజనీరింగ్, మెడిసిన్ తదితర కోర్సులు అభ్యసించే వారికి రూ.20 వేల చొప్పున ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. గత ప్రభుత్వం కేవలం రూ.4 నుంచి రూ.10 వేల వరకే ఇచ్చేది. ఈ పథకం అమలుకు గత ప్రభుత్వం విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయాన్ని బీసీ, ఈబీసీ, కాపు, మైనార్టీలకు రూ.లక్షకు, ఎస్సీ, ఎస్టీ, పీడీబ్ల్యూలకు రూ.2 లక్షలకు పరిమితం చేసింది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్ని వర్గాలకు కుటుంబ వార్షిక ఆదాయ పరిమితిని రూ.2.5 లక్షలకు పెంచి లబ్ధి చేకూర్చింది.

ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆదుకుంది..



మాది పేద రైతు కుటుంబం. గతంలో సాగుకే అప్పు చేయాల్సిన పరిస్థితులు ఉండేవి. 2017లో అన్న వరుణ్‌కుమార్‌రెడ్డి తిరుపతిలో బీటెక్ మెకానికల్ ఇంజనీరింగ్‌లో చేరాడు. అప్పట్లో ఫీజు రీయింబర్స్‌మెంట్ కేవలం రూ.35 వేలు మాత్రమే. మిగిలిన ఫీజు అప్పులు చేసి కట్టాల్సి వచ్చింది. సీఎం వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇచ్చారు. దీంతో నేను 2019లో వడ్లమూడిలోని విజ్ఞాన్ లారాలో బీటెక్ సీఎస్ఈలో చేరాను. జగనన్న సాయంతో ఏటా రూ.85 వేల ఫీజు కట్టాల్సిన అవసరం లేకుండానే నా చదువు పూర్తి చేశాను. ఇప్పుడు బెంగళూరులోని టీసీఎస్‌లో రూ.3.5 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం వచ్చింది.

– బోరెడ్డి పవన్ కుమార్‌రెడ్డి, సొలస గ్రామం, పల్నాడు జిల్లా

జగనన్న విద్యాదీవెన గొప్ప పథకం..



నాన్న హరనాథ్ నిర్వహించే ఫ్యాన్సీ షాపు మాకు జీవనాధారం. నన్ను, అన్నయ్యను చదివించడానికి చాలా కష్టపడ్డారు. జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన రావడంతో నేను దిగులు లేకుండా టెక్కలిలో బీటెక్ సీఎస్‌సీ పూర్తి చేశాను. ఏడాదికి రూ.80వేల చొప్పున కోర్సు నాలుగేళ్ల పాటు పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన కింద రూ.20 వేలు చొప్పున ప్రభుత్వం అందించింది. కాలేజీలో ఉండగానే ఉచితంగా సర్టిఫికేషన్ కోర్సులు, ఇంటర్న్‌షిప్ అందించడంతో డెలాయిట్‌లో ఉద్యోగం సాధించగలిగాను. జగనన్న విద్యాదీవెన కచ్చితంగా గొప్ప పథకం.

– సత్యవరపు మహాలక్ష్మి, సాలూరు, పార్వతీపురం మన్యం జిల్లా

ఉచితంగా ఎన్నో సర్టిఫికేషన్ కోర్సులు



మా నాన్న నగేశ్ సామాన్య కూరగాయల వ్యాపారి. నేను విద్యా దీవెన సాయంతో గతేడాది బీకామ్ కంప్యూటర్స్ పూర్తి చేశా. ఉన్నత విద్యా మండలి ఉచితంగా ఎన్నో సర్టిఫికేషన్ కోర్సులు అందించింది. ఫలితంగా సాధారణ డిగ్రీ చేసిన నాకు హెచ్‌సీఎల్‌లో రూ.2.40 లక్షల ప్యాకేజీతో ఫైనాన్స్ ఎనలిస్ట్‌గా ఉద్యోగం వచ్చింది. వాస్తవానికి నాలుగు క్యాంపస్ ఇంటర్వ్యూల్లో సెలక్ట్ అయ్యాను. ఎడ్యుటెక్ సంస్థలో 6.50 లక్షల ప్యాకేజీ ఆఫర్ చేశారు. కంప్యూటర్స్ కెరీర్‌లో ఎదగాలని హెచ్‌సీఎల్‌ను ఎంపిక చేసుకున్నా.

– ముదిలి నాగకార్తీక్, విజయవాడ

విద్యాదీవెన ఆదుకుంది



మా నాన్న రామచంద్రరావు ఓ రెస్టారెంట్‌లో వెయిటర్‌గా చేస్తున్నారు. మేము ఇద్దరు అన్నదమ్ములం. నాన్న ఏడాది సంపాదన లెక్కేస్తే మా ఇద్దరి చదువులకే సరిపోదు. ఇలాంటి పరిస్థితుల్లో జగనన్న విద్యా దీవెన పథకం కింద ఫీజు రీయింబర్స్‌మెంట్ అందడంతో నేను బీఎస్సీ (ఐవోటీ) పూర్తి చేశాను. తమ్ముడు ఒంగోలు ట్రిపుల్ ఐటీలో బీటెక్ చేస్తున్నాడు. నాకు మూడేళ్ల రూ.30 వేల చొప్పున పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ వచ్చింది. ఇప్పుడు టీసీఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేస్తున్నా.

– పట్నాయక్ శ్రీనివాసరావు, విజయవాడ

పేదరికంపై గెలుపు

- రాష్ట్రంలో మెరుగుపడ్డ జీవన ప్రమాణాలు
- భారత దేశంలో, రాష్ట్రంలో పేదరికంపై నీతి ఆయోగ్ నివేదికలో వెల్లడి

సాక్షి, అమరావతి: కేంద్ర ప్రభుత్వం తొమ్మిది పథకాల ద్వారా జాతీయ స్థాయిలో 2019–21లో 14.96 శాతంగా ఉన్న పేదరికాన్ని 2022–23 నాటికి 11.28 శాతానికి తగ్గించిందని నీతి ఆయోగ్ నివేదిక పేర్కొంది. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మాత్రం నవరత్నాలతో 2019–21లో 6.06 శాతంగా ఉన్న పేదరికాన్ని 2022–23 నాటికి 4.19 శాతానికి తగ్గించిందని కూడా తన నివేదికలో వెల్లడించింది. రాష్ట్రంలో వైఎస్.జగన్ సర్కారు డీబీటీ, నాన్ డీబీటీ పథకాల ద్వారా పేదలకు రూ.4.21 లక్షల కోట్లను సాయంగా అందించటంతో ఎక్కడికక్కడ మహిళలు సైతం తమ కాళ్లపై నిలబడి సొంత వ్యాపారాలు చేసుకోవటం... ప్రతి ఒక్కరూ పిల్లల్ని స్కూళ్లకు పంపించటంతో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్‌రేషియో ఏకంగా 100 శాతానికి చేరటం తెలిసిందే. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు పథకాల కారణంగా గత కొన్ని సంవత్సరాలుగా పేదల సంఖ్య వేగంగా తగ్గుతోందని నివేదిక వివరించింది. 2015–16 సంవత్సరం, 2019–21 సంవత్సరం, 2022–23 సంవత్సరాల్లో దేశంలోనూ, రాష్ట్రాల్లోనూ పేదరికం ఎలా తగ్గుతూ వస్తోందనే విషయాన్ని నీతి ఆయోగ్ ఈ నివేదికలో వెల్లడించింది.

పౌష్టికాహారం అందుతోందా? శిశు మరణాల రేటు ఎలా ఉంది? తల్లుల ఆరోగ్యం మెరుగుపడిందా? పాఠశాలలకు పిల్లల హాజరు శాతం ఎంత? వంటకు ఏ రకమైన ఇంధనం వినియోగిస్తున్నారు? పరిశుభ్రత పరిస్థితులు, తాగునీరు, గృహవసతి, విద్యుత్ వినియోగం, ఆస్తులు, బ్యాంకు ఖాతాలకు చెందిన బహుముఖ సూచికల ఆధారంగా పేదరికం శాతాన్ని నీతి ఆయోగ్ లెక్కగట్టింది. రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై ఆహార ధాన్యాలు అందించటం, పారిశుద్ధ్యంతో పాటు ఉచిత విద్య, ఆరోగ్యం, పోషకాహారాలపై తీసుకుంటున్న చర్యలు కారణంగా పేదరికం శాతం గణనీయంగా తగ్గిందని నివేదికలో వివరించింది. ప్రజల జీవన నాణ్యతలో గణనీయమైన మెరుగుదల ఉందని నివేదిక స్పష్టంగా పేర్కొంది.

నిబద్ధతతో వేగంగా అడుగులు...

రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలతో సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను వేగంగా సాధిస్తోంది. దీంతో పేదరికం శాతం కూడా అదే స్థాయిలో తగ్గుతోంది. వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, వైఎస్సార్ సున్నా వడ్డీ ద్వారా వడ్డీ భారం లేకుండా రుణాలు అందజేయటం... ఇలా పలు కార్యక్రమాలు చేపడుతూ వరుసగా నాలుగేళ్ల పాటు ఫోకస్డ్‌గా పేద అక్క చెల్లెమ్మల కుటుంబాలను పేదరికం నుంచి బయటకు తీసుకు రావడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేసింది. అంతే కాకుండా నవరత్నాల్లో ప్రతి పథకాన్నీ పేదలను పేదరికం నుంచి బయటకు తీసుకు రావటానికే అన్న లక్ష్యంతో చర్యలు తీసుకుంది. పేదలు తమ పిల్లలను స్కూళ్లకు పంపడాన్ని ప్రోత్సహించేందుకు అమ్మ ఒడి పథకాన్ని అమలు చేస్తూనే... ఆ స్కూళ్లలో కార్పొరేట్ స్కూళ్లకు తీసిపోని నాణ్యమైన విద్యను అందించటానికి వేల కోట్ల రూపాయల్ని ఖర్చుచేసి మౌలిక సదుపాయాలను మెరుగుపరిచింది. చదువు చెప్పే తీరును, చదువుకునే పద్ధతిని ఆధునిక స్థాయిలకు తీసుకెళ్లి సమూలంగా మార్చింది. అలాగే మహిళలు, పిల్లల్లో పౌష్టికాహార లోపాలను రూపుమాపేందుకు సంపూర్ణ పోషణ, సంపూర్ణ పోషణ ప్లస్ కార్యక్రమాలను, స్కూళ్లలో జగనన్న గోరుముద్ద పథకాన్ని అమలు చేస్తోంది. ఇక వైద్య సేవల విషయంలో ఈ రాష్ట్రంలో పేదలకున్న భరోసా మరెక్కడా లేదనే చెప్పాలి. పేద, మధ్యతరగతి ప్రజలకు వైఎస్సార్ ఆరోగ్య శ్రీ ద్వారా ఉచిత వైద్య సేవల్ని ఏకంగా రూ.25 లక్షల పరిమితి వరకూ అందిస్తోంది. వీటన్నిటితో పాటు నవరత్నాలు –పేదలందరికీ ఇళ్లు పథకం కింద 31.91 లక్షల మందికి ఇళ్ల స్థలాలను పంపిణీ చేయడంతో పాటు వాటిలో పక్కా ఇళ్ల నిర్మాణాలనూ చేపట్టింది. ఇలా రాష్ట్ర ప్రభుత్వం సామాజిక రంగానికి పెద్ద పీట వేస్తూ అత్యధికంగా వ్యయం చేస్తుండటంతో రాష్ట్రంలో పేదల సంఖ్య గణనీయంగా తగ్గుతోందని నీతి ఆయోగ్ వెల్లడించింది.

2019 జూన్ నుంచి 2024 ఇప్పటి వరకు నవరత్నాల ద్వారా పేదలను పేదరికం నుంచి బయటకు తెచ్చేందుకు డీబీటీ, నాన్ డీబీటీ ద్వారా ఆయా వర్గాలకు అందించిన ఆర్థిక సాయం ఇదీ...

వర్గం	ఆర్థిక సాయం (రూ.కోట్లలో)
బీసీ	1,70,372.54
ఎస్సీ	64,043.07
ఎస్టీ	17,902.40
మైనారిటీ	19,986.05
కాపులు	31,484.61
ఇతర పేదలు	1,17,304.89

'ఆసరా' సంకల్పం సాకారమైన వేళ..

ఒక మహిళ ఆర్థికంగా నిలదొక్కుకుంటే... కుటుంబం బాగుపడుతుంది. ఒక కుటుంబ పరిస్థితి మెరుగుపడితే... ఊరు అభివృద్ధి చెందుతుంది. ఊళ్లన్నీ పురోగమిస్తే రాష్ట్రం ఉన్నత స్థాయికి ఎదుగుతుంది. ఇదే సిద్ధాంతాన్ని నమ్మిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు ఆసరా కల్పించేందుకు సంకల్పించారు. 2014 ఏప్రిల్ 11వ తేదీనాటికి బ్యాంకుకు బకాయిపడిన మొత్తాన్ని వారు సక్రమంగా చెల్లిస్తే నాలుగు విడతల్లో వైఎస్సార్ ఆసరా కింద వాపసు చేస్తానని హామీ ఇచ్చారు. దానిని తూచా తప్పకుండా పాటించారు. ఆయన ఆలోచన నిజమైంది. ఆయన సంకల్పం సాకారమైంది. ఇప్పుడు ఆసరా అందించిన తోడ్పాటుతో ఎంతగానో ఎదుగుతున్నారు. వైఎస్సార్ జిల్లాకు చెందిన లక్ష్మీదేవి పాడిపశువుల పెంపకం చేపడుతున్నారు. నెల్లూరు జిల్లాకు చెందిన గూడూరు కమలమ్మ ఓ ఇంటినే కొనుగోలు చేశారు. ఏలూరు జిల్లాకు చెందిన సుంకరబుజ్జమ్మ కూరగాయల వ్యాపారం చేసుకుంటూ కుటుంబానికి బాసటగా నిలుస్తున్నారు. ఇలాంటి విజయగాథలు చాలవా... జగనన్న సంకల్పం ఎంతగొప్పదో?

– సాక్షి, నెట్‌వర్క్

పాడి వ్యాపారంతో కుటుంబానికి బాసట



మాది వైఎస్సార్ జిల్లా ముద్దనూరు. నేను శివ ఎస్‌హెచ్‌జీ సభ్యురాలిని. నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం వైఎస్సార్‌ఆసరా పథకం కింద అందిస్తున్న డ్వాక్రా రుణమాఫీ సొమ్మును పాడి పశువుల పెంపకానికి వినియోగిస్తున్నాను. ఇప్పటి వరకూ ఏడాదికి రూ.18,750లు వంతున మొత్తం రూ.75వేలు వచ్చింది. ఆ సొమ్ముతో పాడిపశువులు కొని పాల వ్యాపారం చేస్తున్నాను. ఇప్పుడు నేను కుటుంబానికి బాసటగా నిలుస్తున్నాను. ప్రభుత్వానికి రుణపడి ఉంటాను.

– లక్ష్మీదేవి, ఎస్‌హెచ్‌జీ సభ్యురాలు, ముద్దనూరు వైఎస్సార్ జిల్లా

ఇల్లు కొనుగోలుకు సాయపడింది



నెల్లూరు జిల్లా ఆత్మకూరు పట్టణంలోని దోర్నాదులవారి వీధికి చెందిన ఈమె పేరు గూడూరు కమలమ్మ. వీరిది వ్యవసాయ కుటుంబం. ఈమెకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. పొదుపు గ్రూపులో సభ్యురాలైన ఈమెకు వైఎస్సార్‌ఆసరా పథకం కింద ఏడాదికి రూ.16,780 వేల చొప్పున ఇప్పటి వరకూ రూ.67,120 నగదు ఆమె వ్యక్తిగత ఖాతాలో జమయింది. ఆ మొత్తంతో తాము అద్దెకు ఉంటున్న ఇంటినే కొనుగోలు చేయగలిగామనీ, పిండిమర ఇంట్లో ఏర్పాటు చేసుకుని చిరు వ్యాపారం చేసుకుంటున్నామని తెలిపారు. కేవలం సీఎం జగన్ వల్లే తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగైంది. – గూడూరు కమలమ్మ, ఆత్మకూరు, నెల్లూరు జిల్లా

కూరగాయల వ్యాపారానికి ఆధారం



ఏలూరు జిల్లా మండవల్లికి చెందిన ఈమె పేరు సుంకర బుజ్జమ్మ. వనిత గ్రూపు సభ్యురాలైన ఈమె భర్త నాలుగేళ్ల క్రితం మృతిచెందాడు. దీంతో ముగ్గురు పిల్లల పోషణభారం ఈమెపై పడింది. వైఎస్సార్ ఆసరా పథకం కింద ఏడాదికి రూ.10 వేల చొప్పున మొత్తం రూ.40 వేలు రాగా ఆ మొత్తంతో కూరగాయల వ్యాపారం ప్రారంభించారు. దీనికి మరో రూ.2 లక్షల రుణంతో వ్యాపారం విస్తరించారు. ఇప్పుడు పిల్లలను గౌరవంగా చదివించగలుగుతున్నానన్నారు. సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. – సుంకర బుజ్జమ్మ, మండవల్లి, ఏలూరు జిల్లా

బిడ్డల చదువుకు తోడ్పడుతున్నా...



ఈ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆసరా పథకం ద్వారా నాలుగేళ్లలో రూ.60 వేలు వచ్చాయి. వీటితో చిల్లరకొట్టు, కూరగాయల వ్యాపారం చేస్తున్నా. వచ్చిన ఆదాయంతో మా పాప ఇంజినీరింగ్, మా బాబును సివిల్స్ కోచింగ్‌కు పంపాం. వారిద్దరికీ ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన వచ్చాయి. సీఎం జగనన్న సాయంతోనే మా కుటుంబం ఇప్పుడు ఆర్థికంగా నిలదొక్కుకుంది. – మిర్యాల ఉషారాణి, ఈలప్రోలు, ఎన్టీఆర్ జిల్లా

అంధుడిపైనా కర్కశం

అనకాపల్లి జిల్లా, చోడవరం మండలం, ఖండిపల్లికి చెందిన సియాద్రి దుర్గాప్రసాద్ పుట్టుకతోనే అంధుడు. చోడవరం దివ్యాంగుల స్కూల్‌లో 10వ తరగతి చదివాడు. ఆరోగ్యం బాగోలేక మధ్యలో చదువు ఆపేశాడు. మళ్లీ ఈ ఏడాది గుంటూరు సమర్థన ట్రస్టులో చేరి ఇంటర్మీడియెట్ చదువుతున్నాడు. 2014 ముందు వరకు ఇతనికి దివ్యాంగ పింఛన్ వచ్చేది. టీడీపీ అధికారంలోకి వచ్చాక జన్మభూమి కమిటీ సభ్యులు ఇతని కుటుంబంపై ఉన్న రాజకీయ కక్షతో పింఛన్ తొలగించారు. ఎన్నిసార్లు వేడుకున్నా ఫలితం లేకపోయింది. దీంతో 2017లో లోక్‌అదాలత్‌ను ఆశ్రయించాడు. కోర్టు ఆదేశాలతో అధికారులు పింఛన్ పునరుద్ధరించారు.

నరకం చూపి 'నారా' నాడు

- నరకాసురులను తల'పింఛెన్'
- 'జన్మభూమి'లో రక్కసిమూకలు
- మానవత్వాన్నే మరిచి అభాగ్యులపై కక్షసాధింపు
- నాటి కష్టాలను గుర్తుచేసుకుంటున్న బాధితులు

చోడవరం: గత తెలుగుదేశం ప్రభుత్వం దివ్యాంగులనూ వదల్లేదు. నరకం చూపించింది. జన్మభూమి కమిటీల్లోని టీడీపీ నేతలు మానవత్వాన్నే మరిచి అంగవైకలురుపైనా కక్షసాధింపు చర్యలకు దిగారు. పక్షవాతానికి గురై మంచానికే పరిమితమైన వారిపైనా కర్కశం ప్రదర్శించారు. ఎన్నిసార్లు వేడుకున్నా.. పింఛన్లు మంజూరు చేయలేదు. అప్పటికే ఉన్నవీ భారీ స్థాయిలో తొలగించారు. ఫలితంగా బాధితులు అష్టకష్టాలు పడ్డారు. పింఛన్ల మంజూరు, పునరుద్ధరణ కోసం శరీరం సహకరించకున్నా.. అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ ప్రదక్షిణలు చేశారు. అయినా నాటి ప్రభుత్వ పెద్దల మనసు కరగలేదు. చివరకు న్యాయస్థానాన్ని ఆశ్రయించి ఆత్మహత్యాయత్నాలు చేసి తమ హక్కును సాధించుకున్నారు. ఇప్పటికీ నాటి ప్రభుత్వ అకృత్యాలను గుర్తుచేసుకుని దివ్యాంగులు మదనపడుతున్నారు. ఇక జన్మలో చంద్రబాబును నమ్మబోమని కరాఖండీగా చెబుతున్నారు. అప్పట్లో నరకం చవిచూసిన అంగవైకలుర మనో'గతాన్ని' ఆవిష్కరించే యత్నమిది..

నేడు వేకువజామునే ఇంటికి..


వైఎస్సార్‌సీపీ అధికారం చేపట్టాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ప్రతినెలా 1వ తేదీన వేకువజామునే లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి మరీ వలంటీర్లు పింఛన్లు అందిస్తున్నారు. ఫలితంగా దివ్యాంగులు, అవ్వాతాతల మోములు 'సిరి'నవ్వులు చిందిస్తున్నాయి.

కాళ్లు లేకున్నా.. కరుణించలేదు

నేను లారీ డ్రైవర్‌గా పనిచేసేవాడిని. 2015లో రాజమండ్రి దగ్గర విద్యుత్ తీగలు లారీకి తగిలి ప్రమాదం జరిగింది. నేను చాలా వరకూ కాలిపోయాను. వైద్యులు నా రెండు కాళ్లూ తొలగించారు. కదల్లేని పరిస్థితి తలెత్తింది. అప్పటి టీడీపీ ప్రభుత్వంలో పింఛన్ కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నా జన్మభూమి కమిటీ సభ్యులు కరుణించలేదు. చివరకు ఎంపీడీఓ కార్యాలయం వద్ద పెట్రోల్ పోసుకొని ఆత్మహత్యాయత్నం చేస్తేగానీ అప్పటి కలెక్టర్ పింఛన్ మంజూరు చేయలేదు. ఆ తర్వాత కూడా సక్రమంగా పెన్షన్ నగదు ఇచ్చేవారు కాదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక ఇంటికే వలంటీర్ వచ్చి నగదు ఇస్తున్నాడు.

– వియ్యపు సోమునాయుడు, దివ్యాంగ పింఛన్‌దారు, పెదపాడు, బుచ్చెయ్యపేట మండలం

ఆత్మహత్యాయత్నం చేస్తేకానీ ఇవ్వలేదు



నేను లారీలో పనిచేసేవాడిని. 2014లో అనకాపల్లి దగ్గర అడితీలో కర్రలు లోడ్ చేస్తుండగా అవి నాపై పడ్డాయి. కాలు, చెయ్యి పూర్తిగా విరిగిపోయాయి. వాటిని వైద్యులు శరీరం నుంచి తొలగించారు. అప్పట్లో దివ్యాంగ పింఛన్ కోసం దరఖాస్తు చేశా. జన్మభూమి కమిటీ సభ్యులు అడ్డుపడ్డారు. 2017లో బుచ్చెయ్యపేట మండల ఆఫీసు దగ్గర ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నం చేస్తేగానీ పింఛన్ రాలేదు. అయినా సక్రమంగా ఇచ్చేవారు కాదు.

– ఐతిరెడ్డి గోవింద, వికలాంగ పింఛన్‌దారు, ఐతంపూడి, బుచ్చెయ్యపేట మండలం

కోర్టును ఆశ్రయించి సాధించుకున్నాం




మా చెల్లెలు పుట్టుకతే పోలియో బాధితురాలు. ఆమె శరీరంలో ఏ అవయవం పని చేయదు. అంతా మంచంపైనే. తల్లి లేకపోవడంతో ఆమెకు అన్నీ నేనే. 2014కు ముందు దివ్యాంగ పింఛన్ వచ్చేది. టీడీపీ ప్రభుత్వం వచ్చాక దానిని ఆపేశారు. పునరుద్ధరించాలని వేడుకున్నా.. చలించలేదు. అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం శూన్యం. చోడవరం కోర్టును ఆశ్రయిస్తే తిరిగి పింఛన్ మంజూరు చేశారు.

– కాళ్ల జగన్నాథరావు, పోలియో బాధితురాలి అన్నయ్య, విజయరామరాజుపేట

క్లుప్తంగా...

లక్ష్యాన్ని పూర్తిచేసిన పీవోఈఎం-3 : ఇస్రో



సూళ్లూరుపేట (తిరుపతి జిల్లా): భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) ఈ నెల 1న ప్రయోగించిన పీఎస్ఎల్వీ సీ58 ప్రయోగంలో పీఎస్-4తో చేసిన ఆర్బిటల్ ఎక్స్‌పర్‌మెంటల్ మాడ్యూల్-3 (పీవోఈఎం-3) నిర్దేశించిన లక్ష్యాన్ని అతి తక్కువ వ్యయంతో పూర్తి చేసినట్లు ఇస్రో ఆదివారం తెలిపింది. ప్రయోగంలో భాగంగా పీఎస్ఎల్వీ సీ58 రాకెట్ 650 కిలో మీటర్ల ఎత్తులో ఎక్స్‌పోశాట్ అనే ఉపగ్రహాన్ని ప్రవేశపెట్టిన తరువాత పీఎస్-4 అంటే నాలుగో దశతో ఆర్బిటల్ ఎక్స్‌పర్‌మెంటల్ మాడ్యూల్-3 పేరుతో చేసిన ఎక్స్‌పర్‌మెంట్ అనుకున్న లక్ష్యాలను ఛేదించింది. 650 కి.మీ ఎత్తు నుంచి పీవోఈఎం-3ను 350 కి.మీ వృత్తాకార కక్ష్యకు తగ్గించింది. పీవోఈఎం-3లో అమర్చిన పేలోడ్ సాయంతో పవర్ జనరేషన్, టెలీమెట్రీ, టెలికమాండ్ అనే 3 పరికరాలతో 400 కక్ష్యలను పూర్తి చేసింది. పీవోఈఎం-3 ప్రస్తుతం 322 కి.మీ ఎత్తులోని కక్ష్యలో ఉన్నట్లుగా ఇస్రో ప్రకటించింది. పీవోఈఎం-3 భూమి వాతావరణంలోకి ప్రవేశించేముందు 73 రోజులు పాటు కక్ష్యలో కొనసాగుతుందని ఇస్రో శాస్త్రవేత్తలు అంచనా వేశారు. స్పేస్‌లో వ్యర్థ పదార్థాలను తొలగించేందుకు ఈ ఎక్స్‌పరమెంటల్ బాగా ఉపయోగపడిందని ఇస్రో తెలిపింది.

వెయిట్ లిఫ్టింగ్, స్విమ్మింగ్‌లో స్వర్ణాలు

ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో 6 పతకాలతో అదరగొట్టిన ఆంధ్ర



సమాదేవ్



రాము

సాక్షి, అమరావతి: ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌లో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులు అదరగొట్టారు. చెన్నైలో జరుగుతోన్న పోటీల్లో ఆదివారం 6 పతకాలతో రాణించారు. వెయిట్ లిఫ్టింగ్‌లో పురుషుల 89 కేజీల విభాగంలో వి.రాము స్వర్ణ పతకాన్ని ఒడిసిపట్టారు. పురుషుల 81 కేజీల విభాగంలో డి.ప్రేమ్ సాగర్, మహిళల 59 కేజీల విభాగంలో బి.హారిక రజత పతకాలు గెలుపొందారు. అలాగే స్విమ్మింగ్‌లో తీర్థు సమాదేవ్ 1500 మీటర్ల ఫ్రీ స్టయిల్‌లో స్వర్ణం, 400 మీటర్ల విభాగంలో రజతంతో మెరిశాడు. టీం విభాగంలో వాలీబాల్ జట్టు కాంస్య పతకం గెలుపొందింది. ఖేలో ఇండియా పోటీల్లో ఏపీ 16 పతకాలతో పాయింట్ల పట్టికలో 16వ స్థానంలో ఉంది. ఇందులో 4 బంగారు, 5 రజతం, 7 కాంస్య పతకాలు ఉన్నాయి.

కమలదళం.. ఎన్నికలకు సన్నద్ధం

- ఎంపీ, ఎమ్మెల్యేల టికెట్ల కోసం 2,438 దరఖాస్తులు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో ఎన్నికల వేడి మొదలైంది. ఇప్పటికే అన్ని పార్టీలు సమర శంఖాన్ని పూరించగా తాము కూడా పోటీకి సిద్ధమంటూ భారతీయ జనతా పార్టీ ప్రకటించింది. ఆశావహుల నుంచి ఎమ్మెల్యే, ఎంపీ టికెట్ల కోసం దరఖాస్తుల స్వీకరణను కూడా ప్రారంభించింది. ఎన్నికల్లో పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు పార్టీ జాతీయ సహ సంఘటన కార్యదర్శి శివప్రకాష్ ఆధ్వర్యంలో ఆదివారం విజయవాడ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో సమావేశాలు నిర్వహించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరితో పాటు మాజీ అధ్యక్షుడు సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు పాల్గొని క్యాడర్‌కు దిశా నిర్దేశం చేశారు. పొత్తుల గురించే ఆలోచిస్తూ కాలయాపన చేయకుండా, అవసరమైతే ఒంటరిగానే బరిలో దిగాలని ఇప్పటికే పార్టీ నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగానే 20 రోజుల క్రితం నుంచే రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ నియోజకవర్గాలు, 25 లోక్‌సభ స్థానాల నుంచి పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తుల సేకరణ ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా 2,438 దరఖాస్తులు అందాయని, ఒకొక్క నియోజకవర్గం నుంచి పదికి తక్కువ కాకుండా వచ్చాయని పార్టీ కీలక నాయకుడు ఒకరు 'సాక్షి'కి వెల్లడించారు. నూతనంగా నియమితులైన ఇన్‌చార్జిలతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. క్లస్టర్ల వారీగా ప్రత్యేక సభల నిర్వహణ,అగ్రనాయకులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జేపీ నడ్డా తదితరులు పాల్గొనేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఫిబ్రవరి 4 నుంచి కేంద్ర నేతల పర్యటనల షెడ్యూల్‌పై కూడా చర్చించారు.

తెలంగాణ

తెలంగాణ సీఎంను కలిసిన సినీ ప్రముఖులు

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని తెలుగు సినీ ప్రముఖులు ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగు ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిల్ రాజు, తెలుగు ఫిలిం ప్రొడ్యూసర్స్ కౌన్సిల్ అధ్యక్షుడు కేఎల్ దామోదరప్రసాద్, కార్యదర్శి వైవీఎస్ చౌదరి, తెలంగాణ స్టేట్ ఫిలిం చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు సునీల్ నారాయణ, కార్యదర్శి కె.అనుపమ రెడ్డి, ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రెసిడెంట్ అనిల్‌కుమార్, సెక్రెటరీ టీఎస్ఎన్ దొర, ప్రొడ్యూసర్స్ గిల్డ్ ప్రెసిడెంట్ పీవీ రవికిశోర్, ట్రెజరర్ బాపినీడు, సుప్రియ సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.

విశాఖపై రామోజీ 'శోకం'

పాలనా రాజధానిగా ప్రకటించిన నాటి నుంచి నగరంపై ఈనాడు విషం

అడ్డగోలు కథనాలతో మభ్యపెడుతున్న విష పత్రిక

నాలుగేళ్లలో నగరాభివృద్ధికి రూ.2,556 కోట్లు

సాక్షి, విశాఖపట్నం: ఇన్నాళ్లూ వివక్షకు గురైన విశాఖ నగరం అభివృద్ధి పథంలో అగ్రగామిగా అంతర్జాతీయ ఖ్యాతిని దక్కించుకోవటాన్ని చూసి ఎల్లో మీడియా ఓర్వలేకపోతోంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక పాలనా రాజధానిగా ప్రకటించిన విశాఖ కొత్త ప్రాజెక్టులు, శంకుస్థాపనలతో కళకళలాడుతుంటే రామోజీ రగిలిపోతున్నారు. ఉత్తరాంధ్రలో విశిష్ట నగరంగా భాసిల్లుతున్న విశాఖపై ఏడుపుగొట్టు రాతలతో మభ్యపుచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. నాలుగేళ్లలో నగరాభివృద్ధికి సీఎం జగన్ ప్రభుత్వం రూ.2,556 కోట్లు కేటాయించింది. దివంగత వైఎస్సార్ అనంతరం విశాఖలో ఐటీ అభివృద్ధికి బాటలు వేసిన ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికే నగరంలో అదానీ డేటా సెంటర్, ఒబెరాయ్ హోటల్‌కు భూమి పూజ నిర్వహించారు. నగరంలో ఎటు చూసినా అభివృద్ధి పలకరిస్తుంటే ఈనాడు మాత్రం ఏమీ జరగలేదంటూ శోకాలు పెడుతోంది.



లూలూతో బాబు లాలూచీ..

వేల మందికి ఉపాధినిచ్చే లూలూని తరిమేశారంటూ ఎల్లో మీడియా బురద చల్లింది. దీని వెనుక ఉన్న కుంభకోణాన్ని పరిశీలిస్తే అసలు విషయం తెలుస్తుంది. చంద్రబాబు ప్రభుత్వం విశాఖ బీచ్ ఎదురుగా ఉన్న రూ.680 కోట్ల విలువైన 13.59 ఎకరాల భూమిని నామమాత్రపు లీజుతో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ పేరుతో లూలూ గ్రూపునకు కట్టబెట్టింది. 2017లో లీజుకు తీసుకున్న లూలూ సంస్థ 2019 నవంబర్ వరకు ఒక్క రూపాయి లీజు కూడా చెల్లించలేదు. అన్ని విషయాలు పరిశీలించిన తర్వాతే ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ ఒప్పందాన్ని రద్దు చేసి రూ.వందల కోట్ల విలువైన భూమిని సీఎం జగన్ ప్రభుత్వం కాపాడింది.

బినామీ వ్యవహారాలు..

సెబీ రూ.5 కోట్లు జరిమానా విధించిన ఫ్రాంక్లిన్ టెంపుల్టన్‌కు రూ.400 కోట్ల విలువ చేసే 40 ఎకరాల భూమిని కేవలం రూ.13 కోట్లకు చంద్రబాబు కట్టబెట్టారు. నాటి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలోని పెట్టుబడుల ప్రోత్సాహక కమిటీ దీనిపై తీవ్ర అభ్యంతరం తెలిపినా లెక్క చేయలేదు. ఫ్రాంక్లిన్‌తో భాగస్వామ్యం ఉన్న ఓ సంస్థ అధినేత చంద్రబాబు సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం దీనికి కారణం. లోకేశ్‌కు అత్యంత సన్నిహితుడైన ఆ వ్యక్తికి చెందిన సంస్థ ప్రధాన కార్యాలయం శాన్‌ఫ్రాన్సిస్కోలో కేవలం పది ఎకరాల్లో ఉండగా ఇక్కడ మాత్రం 40 ఎకరాలు ఎందుకని ప్రశ్నించినా చంద్రబాబు పెడచెవిన పెట్టారు. అనంతరం ఫ్రాంక్లిన్ టెంపుల్టన్ ఇండియా భారీ రుణాల కుంభకోణంలో ఇరుక్కోవడంతో సంస్థ వ్యాపార కార్యకలాపాలపై తీవ్ర ప్రభావం పడింది. సుమారు రూ.29 వేల కోట్ల విలువైన ఆరు డెట్ ఫండ్స్‌ను సెబీ నిషేధించడం, పెనాల్టీలు విధించడంతో భారత్‌లో విస్తరణ కార్యక్రమాలను నిలిపివేసింది. దీనికి కూడా రాష్ట్ర ప్రభుత్వమే కారణమంటూ ఎల్లో మీడియా అబద్ధాలను ప్రచురిస్తోంది.

మెట్రోని అటకెక్కించింది బాబే..

విశాఖకు మెట్రో రైల్ తెస్తామంటూ హడావుడి చేసిన చంద్రబాబు ఎన్నికల ముందు డీపీఆర్ పేరుతో మభ్యపుచ్చారు. ఎలాంటి ట్రాఫిక్ సర్వే లేకుండా తూతూమంత్రంగా రూపొందించిన డీపీఆర్‌ను కేంద్ర ప్రభుత్వానికి కూడా పంపించలేదు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఢిల్లీ మెట్రో డీపీఆర్ తయారు చేసిన సంస్థకు పూర్తి బాధ్యతలు అప్పగించింది. 2047 వరకు ట్రాఫిక్‌పై సర్వే నిర్వహించి ఆ ప్రకారం సమగ్ర డీపీఆర్ తయారు చేశారు. ఇటీవలే రాష్ట్ర కేబినెట్ మెట్రోకి ఆమోదముద్ర వేయడంతో ప్రభుత్వం అధికారికంగా జీవోని విడుదల చేసింది. కేంద్ర ప్రభుత్వానికి డీపీఆర్ పంపించి 40 శాతం నిధులు ఇవ్వాలని కోరేందుకు సిద్ధమైంది.

కనీస పరిజ్ఞానం లేకుండా..

విశాఖ నుంచి హెచ్ఎస్‌బీసీ వెళ్లిపోయిందంటూ ఈనాడు కథనాలు ప్రచురించింది. వాస్తవానికి 2017లో కంపెనీలో భారీగా అవకతవకలు జరగడంతో ప్రపంచవ్యాప్తంగా కొన్ని ప్రాంతాల్లో తమ కార్యకలాపాలను నిలిపివేస్తున్నట్లు 2018లోనే హెచ్ఎస్‌బీసీ ప్రకటించింది. ఇందులో భాగంగా 3,500 మందితో నిర్వహిస్తున్న విశాఖతో పాటు చెన్నై, కోల్‌కతాలో సంస్థ కార్యాలయాలను మూసివేసింది. దీన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వానికి ఆపాదిస్తూ విషం చిమ్మడంపై ప్రజలు చీదరించుకుంటున్నారు. ఇదే భవనంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవతో ప్రపంచ స్థాయి బీపీఎం సంస్థ డబ్ల్యూఎన్ఎస్ గ్లోబల్ సర్వీసెస్ 3,500 మందితో కార్యకలాపాలను ప్రారంభించింది.

నాడు ఉత్తుత్తి భూమి పూజ

చంద్రబాబు హయాంలో భూ కేటాయింపుల జీవోలు ఇవ్వకుండా అదానీ డేటా సెంటర్‌కు ఉత్తుత్తి భూమి పూజ నిర్వహించారు. నాడు కాగితాల్లో ఉన్న అదానీ ప్రాజెక్టుకు సీఎం జగన్ ప్రభుత్వం కార్యరూపమిచ్చింది. ఒప్పందాలు, అధికారిక జీవోలు జారీ చేసి వారికి ఇవ్వాల్సిన రాయితీలు, ప్రభుత్వానికి రావాల్సిన వ్యవహారాలకు సంబంధించి స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చిన తర్వాతే అదానీ డేటా సెంటర్‌కు సీఎం జగన్ శంకుస్థాపన చేశారు.

ఐటీ సెజ్‌లో ఇన్ఫోసిస్ కార్యాలయం



ఇన్ఫోసిస్ డెవలప్‌మెంట్ సెంటర్

దివంగత వైఎస్సార్ హయాంలో విశాఖ ఐటీ హబ్‌గా వెలుగొందగా చంద్రబాబు ప్రభుత్వ హయాంలో పాతాళానికి తొక్కేసింది. విశాఖను బీచ్ ఐటీ కారిడార్‌గా అభివృద్ధి చేయాలని నిర్ణయించిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఐటీ కంపెనీల ఏర్పాటు కోసం అన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీనిచ్చింది. ఫలితంగా ప్రధాన ఐటీ కంపెనీ ఇన్ఫోసిస్ తన డెవలప్‌మెంట్ సెంటర్‌ను విశాఖలో నెలకొల్పింది. ఇన్ఫోసిస్‌కు అవసరమైన స్థలాన్ని కేటాయించడంతో పాటు రోడ్లను అభివృద్ధి చేశారు. టీడీపీ హయాంలో కాగితాల్లోనే ఐటీ కంపెనీలు ఉండగా వైఎస్సార్‌సీపీ వచ్చాక ఇన్ఫోసిస్, టెక్ మహీంద్ర, హెచ్‌సీఎల్, యాక్సెంచర్, రాండ్‌స్టాడ్, మేజాన్‌తదితర ఐటీ, ఐటీ అనుబంధ దిగ్గజ సంస్థలన్నీ విశాఖవైపు అడుగులు వేశాయి. రుషికొండ ఐటీ సెజ్ హిల్ నెంబర్-2లో ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి జగన్ ప్రారంభించారు. తొలి విడతలో 1,000 మందితో ఇన్ఫోసిస్ ఐటీ డెవలప్‌మెంట్ సెంటర్‌లో కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. దివంగత వైఎస్సార్ హయాంలో విశాఖ వైపు అడుగులు వేసిన విప్రో తన కార్యకలాపాలను విస్తరించింది. వీటితో పాటు మిగిలిన ప్రధాన ఐటీ కంపెనీలన్నీ విశాఖ తరలి వచ్చేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

చురుగ్గా సాగుతున్న ఇనార్బిట్ మాల్ పనులు



దక్షిణాదిలో అతిపెద్ద ఇనార్బిట్‌మాల్..

లూలూను వెళ్లగొట్టారంటూ విష ప్రచారం చేస్తున్న దుష్ట చతుష్టయానికి విశాఖలో నిర్మితమవుతున్న దక్షిణాదిలోనే అతి పెద్దదైన ఇనార్బిట్ మాల్ కనపడలేదా? రూ.600 కోట్లతో 13 ఎకరాల్లో విశాలంగా నిర్మిస్తున్న ఇనార్బిట్‌మాల్ ద్వారా 8 వేల మందికి ఉపాధి లభిస్తుంది. రెండో దశలో 3 వేల మంది పనిచేసే విధంగా 2.5 లక్షల చ.అడుగుల విస్తీర్ణంలో ఐటీ క్యాంపస్‌ని కూడా ఇక్కడ అభివృద్ధి చేస్తారు. గతేడాది జూలైలో సీఎం జగన్ ఇనార్బిట్ మాల్‌కు శంకుస్థాపన చేశారు. ఇదే సమయంలో రహేజా గ్రూప్స్ ఏపీ ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని ప్రశంసిస్తూ ఫైవ్‌స్టార్ హోటల్ నిర్మించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది.


పార్కింగ్ కష్టాలకు విముక్తి

వ్యాపార కూడలి జగదాంబ జంక్షన్‌లో పార్కింగ్ కష్టాల నుంచి వాహనదారుల్ని గట్టెక్కించేందుకు ప్రభుత్వం మల్టీలెవల్ కార్‌పార్కింగ్ ప్రాజెక్టుని పట్టాలెక్కించింది. రూ.11.45 కోట్లతో దేశంలోనే తొలి మెకనైజ్డ్ ఆటోమేటిక్ పార్కింగ్ నిర్మాణాన్ని పూర్తి చేసింది. మొత్తం 100 కార్లు పార్క్ చేసేలా సీఎం జగన్ 2022లో ప్రజలకు అందుబాటులోకి తెచ్చారు. వీఎంఆర్డీఏ ఆధ్వర్యంలో మరో మల్టీలెవల్ కార్ పార్కింగ్ కూడా సిద్ధమవుతోంది. వీఎంఆర్‌డీఏ ఉద్యోగ భవన్ ఎదురుగా ఎంఎల్‌సీపీతో పాటు వాణిజ్య సముదాయ భవన నిర్మాణ పనులు జోరుగా సాగుతున్నాయి. రూ.67.57 కోట్లతో ఏడు ఫ్లోర్లలో ఈ బిల్డింగ్ నిర్మితమవుతోంది. మూడు సెల్లార్ పార్కింగ్‌లు, గ్రౌండ్ ఫ్లోర్‌ని వాణిజ్య అవసరాలకు వినియోగించనున్నారు.



మల్టీలెవల్ కార్ పార్కింగ్ పనులు

వైఎస్సార్ వ్యూపాయింట్



పర్యాటకం జోరు..

అందాల విశాఖలో పర్యాటకాన్ని చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా నీరుగార్చింది. జిల్లా పర్యాటక సంస్థ నిధులను విశాఖ ఉత్సవ్ పేరుతో దోచేసింది. వైఎస్సార్ సీపీ వచ్చాక 2023లో పర్యాటకుల సంఖ్య కోటిన్నర దాటింది. ఒబెరాయ్, తాజ్, ఇనార్బిట్‌మాల్, టర్బో ఏవియేషన్ లాంటి వాటిని విశాఖ జిల్లాలో నెలకొల్పేందుకు పారిశ్రామికవేత్తలు మొగ్గు చూపారు. ఆ పనులు జోరుగా సాగుతున్నాయి. బీచ్ రోడ్డులో సమీకృత మ్యూజియంగా సీ హారియర్‌ని అందుబాటులోకి తెచ్చారు. కైలాసగిరిపై రూ.6 కోట్లతో అడ్వాన్స్‌డ్ సైన్స్, టెక్నాలజీ మ్యూజియం నిర్మాణానికి శంకుస్థాపన జరిగింది. ఇప్పుడు 11 బీచ్‌లలో మౌలిక సౌకర్యాలు కల్పించడంతో యారాడ నుంచి భీమిలి వరకూ బీచ్‌లన్నీ పర్యాటకులతో కళకళలాడుతున్నాయి.



అద్దంలా రుషికొండ సాగరతీరం

రెట్టింపు అభివృద్ధి...

జీవీఎంసీ పరిధిలో టీడీపీ హయాంలో మొత్తం 4,450 పనులకుగానూ రూ.1,450 కోట్లను మాత్రమే ఖర్చు చేశారు. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత 2019 నుంచి ఇప్పటివరకు 9,920 పనులను చేపట్టి రూ.2,490 కోట్ల మేర వ్యయం చేశారు. వీటితో పాటు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకుగానూ మరో రూ.66 కోట్లు వెచ్చించి అభివృద్ధి పనులు చేపట్టారు. ఇలా గత నాలుగున్నరేళ్లలో జీవీఎంసీ పరిధిలో ఏకంగా రూ.2,556 కోట్ల మేర నిధులను ఖర్చు చేసి నగరంలో రోడ్లు, పార్కులు, జంక్షన్లు, డ్రైన్లు, మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేశారు. ఫలితంగా గత ఐదేళ్లలో నగర రూపురేఖలు మారిపోయాయి.

బాబు ప్రసంగానికి కుర్చీలే అతిథులు!

నెల్లూరు, పత్తికొండలో 'రా.. కదలిరా' సభలు విఫలం



పత్తికొండలో చంద్రబాబు ప్రసంగిస్తుండగా వెళ్లిపోతున్న టీడీపీ కార్యకర్తలు

కర్నూలు(సెంట్రల్)/నెల్లూరు, సాక్షి ప్రతినిధి/నెల్లూరు సిటీ : నెల్లూరు నగరంలో, కర్నూలు జిల్లా పత్తికొండలో టీడీపీ ఆదివారం నిర్వహించిన 'రా.. కదలి రా' సభలు జనం లేక వెలవెలబోయాయి. ఆ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు ఖాళీ కుర్చీలను చూస్తూ ప్రసంగించాల్సి వచ్చింది. ఒక్కో సభకు లక్ష మంది చొప్పున రప్పించాలనుకున్న వారి వ్యూహం బెడిసికొట్టింది. కనీసం ఏడెనిమిది వేల మంది చొప్పున కూడా జనం హాజరు కాలేదు. వచ్చిన వారు కూడా బాబు ప్రసంగిస్తుండగానే వెళ్లిపోయారు. దీంతో స్థానిక నేతలపై చంద్రబాబు తీవ్రంగా మండిపడ్డారు. ఇలాగైతే ప్రజల్లోకి వేరే సంకేతాలు వెళతాయని, ప్రజా వ్యతిరేకత లేదని స్పష్టం అవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. నెల్లూరు, పత్తికొండలో భారీ జన సమీకరణకు ఆ పార్టీ నేతలు యత్నించినా ఫలితం లేకపోయింది. చాలాచోట్ల డబ్బులిస్తామన్నా.. 'మేము రాము బాబో.. మీ సభలకు' అంటూ ప్రజలు ముఖంమీదే తేల్చి చెప్పడంతో స్థానిక టీడీపీ నేతలు చేతులెత్తేశారు. రెండు జిల్లాల్లోనూ సభలు జనం లేక వెలవెలబోవడంతో పార్టీ అధిష్టానంతోపాటు క్యాడర్ నైరాశ్యంలోకి వెళ్లిపోయింది.

జగన్ అర్జునుడు కాదు : చంద్రబాబు

పత్తికొండ, నెల్లూరు సభల్లో చంద్రబాబు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 'ఆయన అభిమన్యుడు కాదు.. అర్జునుడూ కాదూ.. భస్మాసురుడు' అని విమర్శించారు. సాక్షి పత్రికలో అబద్ధాలే రాస్తారని, చదవొద్దని పిలుపునిచ్చారు. ఎస్సీ వర్గీకరణకు మద్దతిస్తామని చెప్పారు. రైతులకు రూ.1.50 లక్షల రుణమాఫీ చేసిన పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. ఐటీకి తానే ఆద్యుడినని, తనకు 80 దేశాల్లో మద్దతు ఉందని చెప్పారు. ఎమ్మెల్యేలు అనిల్‌కుమార్ యాదవ్, ప్రసన్నకుమార్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డిపై విమర్శలు గుప్పించారు. సీఎం వైఎస్‌జగన్ చెబుతున్నట్లు 175 సీట్లు వారు గెలవలేరని, పులివెందులలో జగన్‌ను ఓడిస్తామన్నారు. జగన్ టిక్కెట్లు ఇచ్చిన వారిలో రౌడీలు, దోపిడీ దారులే అధికంగా ఉన్నారన్నారు. ఈ ప్రభుత్వంలో మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. సీఎం వైఎస్ జగన్‌ను ఓడించేందుకు ఏపీలోని 5 కోట్లమంది స్టార్ క్యాంపెయినర్లు కలసి తనతో రావాలని పిలుపునిచ్చారు. తన 45 ఏళ్ల పాలనలో ఇంత తీవ్ర వ్యతిరేక ఉన్న ప్రభుత్వాన్ని చూడలేదన్నారు. సీఎం జగన్ నాపై ఎన్ని కేసులుపెట్టి వేధించారో ప్రజలు చూశారన్నారు. సీఎం జగన్ ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. రాయలసీమకు గోదావరి జలాలు తీసుకొస్తానని హామీ ఇచ్చారు.

జనసేన కార్యకర్తలపై సోమిరెడ్డి మండిపాటు

నెల్లూరు సభలో జనసేన కార్యకర్తలు వారి పార్టీ జెండాలను ఊపుతుండగా, టీడీపీ నాయకులు పొంగూరు నారాయణ, కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి జెండాలు అడ్డుగా ఉన్నాయని, పక్కకు వెళ్లాలని సూచించారు. అయినా ఆ పార్టీ కార్యకర్తలు వినలేదు. జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్‌రెడ్డి సూచించినా పట్టించుకోలేదు. దీంతో టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మైక్ తీసుకుని జనసేన కార్యకర్తలపై మండిపడ్డారు. మీరు ఎవరు చెప్పినా వినరా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో జనసేన కార్యకర్తలు టీడీపీ నాయకుల తీరుపై అసహనం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ జనవరి 31న కృష్ణపట్నం పోర్టులో ఉన్న కంటైనర్ టెర్మినల్ తమిళనాడుకు తరలిపోతుందని విమర్శించారు. మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డిని పరోక్షంగా దుర్భాషలాడారు.

డబ్బులు, మద్యం ఎర చూపినా..

నెల్లూరులో డబ్బులు, మద్యం ఎర చూపినా ప్రజలు చంద్రబాబు సభ వైపు రాలేదు. కేవలం రెండు వేల మంది మాత్రం ఎస్వీజీఎస్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణంలో హడావుడి చేశారు. వారూ వసతుల్లేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పెద్ద నాయకులకు టెంట్, కూలింగ్ ఫ్యాన్లు ఏర్పాటు చేసిన నిర్వాహకులు కార్యకర్తలను పట్టించుకోకపోవడంతో మండుటెండలో వారు విలవిలలాడారు. ఉదయం 11.30 గంటలకు రావాల్సిన చంద్రబాబు మధ్యాహ్నం 12.45 గంటలకు ఆలస్యంగా సభా ప్రాంగణానికి చేరుకోవడం కార్యకర్తల సహనానికి పరీక్ష పెట్టింది. సభకు వచ్చిన కార్యకర్తలకు రూ.250, క్వార్టర్ మద్యం బాటిల్ పంపిణీ చేయడం కనిపించింది. చంద్రబాబు ప్రసంగిస్తున్న సమయంలో ఆద్యంతం కుర్చీలు ఖాళీగా కనిపించడంతో స్థానిక నాయకులపై బాబు ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలిసింది. తాను మాట్లాడే సమయానికి ప్రజలను నిలబెట్టలేకపోయారా అని నెల్లూరు నగర రూరల్ ఇన్‌చార్జిపై మండిపడ్డారు. పత్తికొండలోని ఆదోని రోడ్డులో జరిగిన సభకు కచ్చితంగా లక్ష మంది వస్తారని శనివారం సాయంత్రం స్థానిక నేతలు చంద్రబాబుకు సమాచారం ఇచ్చారు. తీరా ఆదివారం ప్రజలెవరూ రాకపోవడంతో సభాస్థలిలో ఖాళీ కుర్చీలు దర్శనమిచ్చాయి. వచ్చిన కొద్ది మంది కూడా సభ మధ్యలోనే వెళ్లిపోవడంతో ఆ పార్టీ నేతలకు దిక్కుతోచలేదు.



నెల్లూరు 'రా కదలిరా' సభలో డబ్బులు పంపిణీ చేస్తున్న దృశ్యం

చంద్రబాబు సభ అట్టర్ ఫ్లాప్

రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

నెల్లూరు(సెంట్రల్): నెల్లూరులో నిర్వహించిన 'రా కదలిరా' చంద్రబాబు సభ అట్టర్‌ఫ్లాప్ అయిందని, జనాలు లేక ఖాళీ కుర్చీలకు బాబు ప్రసంగం చేయాల్సిన పరిస్థితి దాపురించిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. నెల్లూరులోని తన క్యాంపు కార్యాలయంలో ఆదివారం మంత్రి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 2019 ఎన్నికల సమయంలో వైఎస్సార్‌సీపీ సమర శంఖారావం సభ ఈ ప్రాంతంలోనే నిర్వహించామని, అప్పుడు వేల మంది జనాలు వచ్చారని గుర్తు చేశారు. కానీ 'రా కదలిరా' అంటూ చంద్రబాబు పిలుపునిచ్చినా కుర్చీలు కూడా నిండలేదన్నారు. 4 వేల కుర్చీల కన్నా తక్కువ వేసి, కనీసం 3 వేల మందిని కూడా తీసుకురాలేని పరిస్థితిలో తెలుగుదేశం నాయకులు ఉన్నారని పేర్కొన్నారు. చంద్రబాబుకు డబ్బాలు కొట్టే సొంత మీడియా కూడా ముందు ఉన్న వంద మందిని తప్ప సభను చూపించలేకపోయిందంటే పరిస్థితి ఏంటో అర్థమవుతోందన్నారు.

సీన్ రిపీట్

2019 ఎన్నికల్లో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పదికి పది అసెంబ్లీ, రెండు ఎంపీ స్థానాలు ఏ విధంగా గెలిచామో.. 2024 ఎన్నికల్లో కూడా అదే సీన్ రిపీట్ అవుతుందని జోస్యం చెప్పారు. జిల్లాలో టీడీపీ గెలుపునకు దరిదాపుల్లో కూడా లేదన్నారు. చంద్రబాబు ప్రసంగం మొత్తం ఊకదంపుడు తప్ప, ఆయన హయాంలో ఏం చేశారో కనీసం చెప్పుకోలేని పరిస్థితి ఏర్పడిందని చెప్పారు.

బాబుకు సవాల్

గత, ప్రస్తుత వ్యవసాయం, రైతుల పరిస్థితిపై రైతుల ముందే చర్చిద్దామా అంటూ మంత్రి చంద్రబాబుకు సవాల్ విసిరారు. గతంలో అనేక సార్లు ఈ సవాల్ చేసినా మొహం చాటేశారని, ఇప్పుడు కూడా సవాల్ చేస్తున్నానని అన్నారు. గిట్టుబాటు ధర విషయంలో బాబు మొసలి కన్నీరు కారుస్తున్నారని, మిల్లర్లతో కుమ్మక్కై గిట్టుబాటు ధర లేక రైతులను నిలువునా ముంచిన ఘనత చంద్రబాబు, సోమిరెడ్డిలదే అని పేర్కొన్నారు. ప్రస్తుతం ఏ రైతుకూ నష్టం లేకుండా చేస్తున్నామని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వచ్చాక రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతుల ఇంటి వద్దకే విత్తనాలు, ఎరువులు చేర్చుతున్నామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు ఉచితంగా పంటల బీమా ఇస్తూ అండగా ఉంటున్నారని తెలిపారు. డిస్కంల బకాయిలు తీర్చారని చెప్పారు. ఆత్మహత్య చేసుకున్న రైతులకు రూ.5 లక్షల పరిహారం బాబు ఎగ్గొట్టారని, వాటిని కూడా జగన్ ప్రభుత్వం చెల్లించిందని చెప్పారు.

ఐదేళ్లుగా పట్టించుకోలేదు

చంద్రబాబు హయాంలో వచ్చిన తుఫాన్ వల్ల నెల్లూరు-చెన్నై జాతీయ రహదారి తెగిపోతే తాత్కాలిక మరమ్మతులు చేశారే తప్ప, శాశ్వత పరిష్కారాన్ని చంద్రబాబు చూపలేదని మంత్రి పేర్కొన్నారు. ఈ సమస్యపై సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చూపారని గుర్తు చేశారు. నెల్లూరు, సంగం బ్యారేజీలను పూర్తి చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనన్నారు. ఎన్నికల్లో నాలుగు సార్లు ఓడిపోయిన సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కృష్ణపట్నం పోర్టు గురించి అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు.

బాబు కోసమే షర్మిల

చంద్రబాబుకు అధికారం కట్టబెట్టడానికి పురందేశ్వరి, పవన్ కళ్యాణ్ ఏవిధంగా పరితపిస్తున్నారో, షర్మిల కూడా అదే బాటలో ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని మంత్రి అన్నారు. పొత్తుల విషయంలో తేల్చుకోలేని వాళ్లు ప్రజలకు ఏమి సేవ చేస్తారో చెప్పాలని ప్రశ్నించారు.

తెలంగాణ

తెలంగాణ సీఎం రేవంత్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ భేటీ

సాక్షి, హైదరాబాద్: బీఆర్ఎస్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ఆదివారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డిని కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసానికి వెళ్లి భేటీ అయ్యారు. దీనితో ప్రకాశ్‌గౌడ్ బీఆర్ఎస్‌ను వీడి, కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ప్రచారం జరిగింది. దీనిని ప్రకాశ్‌గౌడ్ ఖండించారు. తాను మర్యాదపూర్వకంగానే సీఎం రేవంత్‌తో భేటీ అయ్యానని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. తాను ప్రాతినిధ్యం వహిస్తున్న రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండలం కొత్వాల్‌గూడ, బహదూర్‌గూడ, ఘాన్సిమియాగూడ గ్రామాల్లో భూసంబంధ సమస్యల పరిష్కారం కోసమే సీఎంను కలిశానని ఓ ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని తాను కోరగా.. సీఎం సానుకూలంగా స్పందించారన్నారు. భేటీ వెనుక ఎలాంటి రాజకీయ ఉద్దేశం లేదని, తాను కాంగ్రెస్‌లో చేరుతున్నట్టు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని పేర్కొన్నారు.



అకృత్యం, దుష్కృత్యం అనే రెండు పదాలని సమానార్థకాలుగా ఉపయోగిస్తూ ఉంటారు సాధారణంగా. నిఘంటువు ననుసరించి రెండింటి మధ్య తేడా ఉన్నా, వ్యవహారంలో మాత్రం సమానార్థకాలే. నిజానికి రెండు చేయకూడని పనులే. కాని రెండింటికీ మధ్య అతిసన్నని గీత వంటి తేడా ఉంది.

అకృత్యం – దుష్కృత్యం

కృత్యం అంటే చేయబడినది, పని అని అర్థం. అకృత్యం అనగానే వ్యతిరేకార్థం కనుక చేయబడనిది అని అర్థం చెప్పేస్తారు వ్యవహారజ్ఞానం తక్కువైన పండితులు. వ్యాకరణ రీత్యా ఆ విధంగా పదాన్ని సాధించవచ్చు. కాని దాని అర్థం మాత్రం చేయకూడని పని అని. చేయబడనిది అనే అర్థంలో అకృత్యం అనవలసి ఉంటుంది. దుష్కృత్యం అంటే చెడ్డ పని. అకృత్యం అంటే చేయకూడని పని చేయటం వల్ల ఆ వ్యక్తికి నష్టం కలగవచ్చు, కలగక పోవచ్చు. అది ఆ వ్యక్తి స్వభావాన్ని సూచిస్తుంది. కాని, దుష్కృత్యం అంటే చెడ్డపని వల్ల వ్యక్తికి ఇతరులకి, సమాజానికి కూడా హాని కలుగుతుంది.

మానవుడు ఏ పని చేయకుండా కొద్దిసేపైనా ఉండలేడు. ఏమీ చేయటం లేదు అన్న వ్యక్తి కూడా ఆ క్షణం చేయటం లేదు అనే మాటని పలికాడు కదా! అది పనేగా! గాలి పీల్చటం, మానలేదుగా. ఆహారం తినటం, నీళ్ళు తాగటం ఆపలేదే. ఇవన్నీ ప్రయత్న పూర్వకంగా చేయటం లేదు. అసంకల్పిత చర్యలుగా సాగుతుంటాయి. కనక, నేను ఏమీ చేయటం లేదు అనటానికి వీలు లేదు. చేయటం తప్పనప్పుడు ఉపయోగ పడేది ఏదైనా చేయవచ్చు కదా! చేయాలని ఉండి, ఏం చేయాలో సరిగా తెలియక అనవసరమైన పనికిరాని పని చేయటం జరుగుతుంది. ఉద్దేశపూర్వకంగా చేయక పోయినా, సాధారణంగా చేయకూడని పని వల్ల ఏదో ఒక హాని ఉంటుంది. అందుకే దానిని చెడ్డపనితో సమానంగా భావించటం జరుగుతుంది. కాని, దుష్కృత్యం అంటే, ఉద్దేశపూర్వకంగా, కావాలని ఇతరులకి హాని కలగాలని చేసే పని.

వ్యక్తిగతమైన కక్షలు, అసూయా ద్వేషాలతో చేసే హానికారకమైన పనుల నుండి, జాతి, మత విద్వేషాలతో చేసే దురాగతాల వరకు ఇటువంటివి మనకు ఎన్నో కనపడుతూ ఉంటాయి. సంఘవిద్రోహకచర్యలు, హత్యలు, అత్యాచారాలు మొదలైననవి అన్నీ దుష్కృత్యాలే. ఒక్కమాటలో చెప్పాలంటే పాపకృత్యాలు అని చెప్పవచ్చు. పాపం అన్న దానికి కూడా చక్కని నిర్వచనం ఇచ్చారు పెద్దలు. "..పాపాయ పరపీడనం.." అని. ఇతరులని బాధించటమే పాపం. అందులోనూ కావాలని బాధించటం. అనుకోకుండా తాము చేసిన పని వల్ల ఇతరులకి బాధ కలిగితే అది పొరపాటు అవుతుంది కాని, దుష్కృత్యం అవదు. దానిని సరి చేసుకునే అవకాశం ఉంటుంది.

దుష్కృత్యం వెనుక దురుద్దేశం ఉంటుంది. కావాలని బాధించటానికి చేసే పని. క్రూరత్వం కాఠిన్యం ఉంటాయి. అది ఒకరకమైన మానసిక స్థితి. నలుగురు ఆనందం గా ఉంటే చూడలేక పోవటం, ఏడుస్తూ ఉంటే ఆనందించటం, ఏదైనా వ్యవస్థ సవ్యంగా నడుస్తూ ఉంటే చూడలేక పోవటం మొదలైన దుర్బుద్ధులు ఉన్నవారు చేసేవి ఈ పనులు.

నలుగురు కలిసి ఏదో వేడుక జరుపుకుంటూ ఆనందంగా ఉన్నప్పుడు ఆ ఆనందాన్ని చూసి ఓర్వ లేక చెడగొట్టటానికి విధ్వంసకచర్యలు చేయటం దుష్కృత్యం కాదా! అదే సామర్థ్యాన్ని, తెలివితేటలని పదిమంది సంతోషానికి ఉపయోగించవచ్చు కదా! ఒక దేశం కాని జాతి గాని పురోగమిస్తున్నప్పుడు ప్రగతి నిరోధక వ్యవహారాలు, మాటలు, ప్రచారాలు దుష్కృత్యాలే. పరాయి దేశాలపై దండయాత్రలు, దోపిడీలు, దోచుకోటాలు చేయతగిన పనులా?

ఒకరకంగా చూస్తే ఇవి మానసిక జాడ్యాలు అని చెప్పవచ్చు. పైశాచిక, రాక్షసానందాలు. మందులతో తగ్గకపోతే శస్త్రచికిత్స తప్పదు. సామదాన భేద దండోపాయాల్లో ఏదో ఒక దానితో అదుపు చేయవలసి ఉంటుంది.

– డా. ఎన్. అనంత లక్ష్మి

వాగ్గేయకార వైభవం

పుంభావ కామాక్షి

‘‘మనసులో ధన, దార, దాయాది, పుత్ర, పౌత్రాదులతో అనుబంధాలు పెంచుకుని పొద్దై పోతున్నావ్... ఇవన్నీ నీ ఊపిరితో ముడిపడిపోయి ఉన్నాయి. ఊపిరి ఆగిపోగానే ... అప్పటివరకు నాన్నగారూ! నాన్నగారూ! అని పిలిస్తే పరవశించిపోయినవాడు... ఇప్పుడు పలకడు. అన్నయ్యా! అంటే పలకడు, తమ్ముడూ! అని పిలిస్తే పలకడు. మామయ్యగారూ! అనిపిలిస్తే ..పలకడు. ఊపిరి ఆగిపోతే అన్ని బంధాలు తెగిపోతాయి. ఇంకో శరీరంలోకి వెళ్ళి ఊపిరి తీసుకుంటే అక్కడ బంధాలు మళ్ళీ అక్కడ ప్రారంభం... నిజానికి ఏ జన్మలోనయినా ఉండే అనుబంధం –ఒక్క భగవం తుడితోటే. ... అని మంచి మాటలతో బోధచేసే వాడు గురువు. ఆయన మహానుభావుడు. కరదీపిక, దీప స్తంభం. నేను వెళ్ళవలసిన మార్గం చూపించిన మహనీయుడు... అని కీర్తించారు త్యాగరాజ స్వామి.

శ్యామశాస్త్రిగారికి కూడా గురువుగారంటే తిరుగులేని విశ్వాసం. ఆయనది మరో రకమైన విచిత్రమైన జీవితం. ఆయనను పుంభావ కామాక్షి అనేవారు. వారి వంశంలో స్వర్ణ కామాక్షిని ఎంతో కాలంగా ఆరాధన చేయగా చేయగా.. ఆమె అనుగ్రహించి పురుషరూపంలో శ్యామశాస్త్రిగారిగా పుట్టిందంటారు. ఆయన మంచి పొడగరి. అందంగా ఉండేవారు. సంగీతంతో పూజ గంటలతరబడి చేసేవారు. అది కమనీయంగా ఉండేది.




బ్రహ్మశ్రీ చాగంటి కోటేశ్వరరావు

అటువంటి శాస్త్రిగారికి ఒక అలవాటు ఉండేది. ఆయన ఎప్పుడూ తాంబూల చర్వణం చేసేవారు. నిజానికి గురువుల సమక్షంలో అది చేయకూడదు. కానీ ఆయన దానిని ఆపేవారు కాదు, ఎప్పుడూ నములుతూనే ఉండేవారు. పచ్చిమిరియం అప్పయ్యగారని తంజావూరులో మహా విద్వాంసుడు. ఆయన దగ్గర సంగీతం నేర్చుకోవడానికి వెళ్లారు. గురువుగారు కూర్చుని పాఠం చెబుతుండేవారు. శ్యామశాస్త్రిగారు తాంబూలాన్ని సేవిస్తూనే అభ్యాసం చేస్తుండేవారు. గురువుగారు కూడా ఏమనేవారు కాదు. ఒకరోజు గురువుగారితో సంభాషిస్తున్న సమయంలో శిష్యుడైన శ్యామశాస్త్రి గారి నోటినుండి తాంబూల పిడచ కొద్దిగా చటుక్కున జారి గురువుగారి ఉత్తరీయం మీద పడింది. అయ్యో... అపరాధం జరిగిందని శ్యామశాస్త్రిగారు గబగబా వెళ్లి కలశంతో నీళ్ల పట్టుకువచ్చారు అది కడగడానికి. అప్పయ్యగారు తన ఉత్తరీయం వెంటనే వెనక్కి తీసుకుంటూ...‘‘ఎప్పుడెప్పుడు నీనోటినుండి అది నా మీద పడుతుందా అని ఎదురు చూసి పాఠం చెప్పాను కామాక్షీ!’ అని అన్నారు. ‘కామాక్షీ!’ అని సంబోధించారు.

అంటే నేర్చుకోవడం కోసం వచ్చినవాడు శిష్యుని రూపంలో వచ్చినా.. నిజానికి సంగీతంలో రహస్యాలను ఆ పరదేవత.. సాక్షాత్తూ కామాక్షే... సరస్వతీ దేవే ... తనకు నేర్పడానికి వచ్చినట్లుగా భావించారు ఆయన. ‘‘విమల పటీ కమలకుటీ పుస్తక రుద్రాక్ష శస్త హస్త పుటీ/ కామాక్షీ పక్ష్మలాక్షీ కలిత విపంచి విభాసి వైరించి...’’ అని సరస్వతీ దేవిని పూజిస్తాం. తెల్లటి వస్త్రంతో వీణపట్టుకుని సరస్వతీ స్వరూపంగా ప్రకాశిస్తుంటుంది ఆ కామాక్షి... అమ్మ ఎంగిలి పిడచ పడడం అంటే ఆమె అనుగ్రహించిందని గురువుగారు పొంగిపోయారు. అసలు అప్పటి గురు శిష్య సంబంధాలు చదువుతుంటే, వింటూంటే ఆశ్చర్యమేస్తుంది. గురువులంటే ఎంత ప్రగాఢమైన నమ్మకం, శిష్యులంటే ఎంత అవ్యాజమైన ప్రీతి... అందుకే గురువుల వైభవాన్ని ప్రకటిస్తూ శంకరాచార్యుల వారు ఒక అష్టకం చేసారు.

అమృత బిందువులు

ఒకరి విజయాన్ని చూసి అసూయ చెందితే అది బలహీనతగా మారుతుంది. ప్రేరణ పొందితే అది ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది.


మాటలు పదునైనవి... జాగ్రత్తగా వాడాలి. మాటలు బలమైనవి...సున్నితంగా వాడాలి. మాటలు ఖరీదైనవి... పొదుపుగా వాడాలి.

వ్యక్తి ఉన్నతమైన స్థితిలో ఉన్నాడంటే అతడెన్నో కఠిన పరీక్షల్ని ఎదుర్కొని నిలిచాడని అర్థం.

తాత్త్వికత

అందుకే ఆయన మహాత్ముడు

అవి గాంధీ మహాత్ముడు మొట్టమొదటిసారిగా ప్రజా జీవితంలో అడుగు పెట్టినప్పటి రోజులు. ఓరోజు గాంధీజీ తన మిత్రుడితో కలిసి అతని కారులో ప్రయాణం చేస్తున్నారు. గాంధీజీ అలా ప్రయాణం చేయడం నచ్చని కొందరు వ్యతిరేకులు ఆయనకు అడ్డంకులు కల్పించ దానికిగాను ఓ చెట్టు చాటు నుంచి కారుపై రాళ్లు రువ్వారు. రాళ్ళు కారుమీద పడగానే గాంధీజీ మిత్రుడితో కారును ఓ పక్కగా ఆపమన్నారు. అనంతరం ఆయన నెమ్మదిగా కారు లోంచి కిందకు దిగారు. చుట్టూ చూశారు. కనుచూపుమేరలో ఓ చెట్టు దగ్గర నిల్చున్న కొందరిని గాంధీజీ చూశారు. వారు తప్ప మరెవ్వరూ కనిపించ లేదు. దాంతో తిన్నగా వారి దగ్గరకు వెళ్లారు. కారు మీద రాళ్ళు విసిరిన వారు వారే అయి ఉండొచ్చని అనుకున్నారు. వారిని సమీపించి ‘‘మీకు నా మీద కోపం ఉండొచ్చు. కాదనను. ఆ కోపం మీ వరకూ సబబే కూడా అయి ఉండొచ్చు. అది కూడా నేను కాదనను. అయితే, మీ కోపాన్ని చూపాలనుకుంటే రాళ్ళు నామీద విసరాలే తప్ప పాపం ఈ కారు ఏం చేసింది? అంతేకాదు, ఆ కారు కూడా నాది కాదు. నా మిత్రుడిది. ఇప్పుడు కూడా చెప్తున్నాను. మీరు మీ కోపాన్నినా మీద చూపండి. ఇదిగో మీముందే నిల్చున్నాను. మీ ఇష్టమొచ్చినట్టు చేసుకోండి, నేను మీ ముందు ఒంటరిగా నిల్చున్నాను. నన్ను మీరేమైనా చేసుకోవచ్చు. అందుకు నేనేమీ అనుకోను. కారు మీద రాళ్ళు విసరడం మాత్రం తప్పు. ఎందుకంటే అది మిమ్మల్నేమీ చెయ్యలేదు. చెయ్యదు కూడా. అయినా మీరు రాళ్ల విసరడం వల్ల అది నాశనమవుతుంది. అప్పుడు నా మిత్రుడు బాధపడతాడు. నష్టం అతనికి తప్ప నాకు కాదుగా...’’ అని గాంధీజీ చెప్పడంతో ఆయనను ఆట పట్టించాలనుకున్న వాళ్ళు గాంధీజీ మాటలకు సిగ్గుపడి తల దించుకున్నారు. కాస్సేపు అక్కడ మౌనం తాండవించింది. అనంతరం ఆ అల్లరిమూక గాంధీజీ కాళ్ళపై పడి తమను క్షమించాలని అడిగారు. గాంధీజీ చిరునవ్వు నవ్వుతూ ప్రేమగా వారితో కరచాలనం చేశారు.



క్షమ లేకనే మనం మామూలు వాళ్లలా ఉన్నాము. క్షమా గుణం వల్లనే గాంధీజీ మహాత్ముడయ్యాడు. అందుకే క్షమ కలవాడు అందరికన్నా బలమైన వాడని సామెత.

– డి.వి.ఆర్.

సినిమా


● ‘అల్లరి’ నరేశ్, ఆషిక, శ్రీనివాసా చిట్టూరి, నాగార్జున, కీరవాణి, విజయ్ బిన్నీ, చంద్రబోస్

అభిమానుల నవ్వులే నా ధైర్యం
- నాగార్జున

‘‘సెప్టెంబరు 20న నాన్న గారి(అక్కినేని నాగేశ్వరరావు) బర్త్ డే. ఆ రోజు విగ్రహావిష్కరణ పూర్తికాగానే ‘నా సామిరంగ’ షూటింగ్‌కు బయలుదేరాను. ‘ఎందుకంత తొందర.. ఇంకాస్త సేపు ఉండొచ్చుగా’ అని అమల నాతో అన్నారు. సంక్రాంతికి రిలీజ్ చేయాలని నేను చెప్పగానే పిల్లలతో సహా అందరూ ఆశ్చర్యపోయారు. నేను సంక్రాంతికి సినిమాను రిలీజ్ చేస్తానన్న నమ్మకాలు బయట ఎవరికీ లేవు. నా టీమ్ ముఖాల్లో మాత్రం ఆ నమ్మకం ఉంది. సినిమాను రిలీజ్ చేశాం. కీరవాణిగారు బాగా సపోర్ట్ చేశారు. మా టీమ్ అందర్నీ చాలా మిస్ అవుతున్నాను’’ అని నాగార్జున అన్నారు. ఆయన హీరోగా, ‘అల్లరి’ నరేశ్, రాజ్ తరుణ్, ఆషికా రంగనాథ్, మిర్నామీనన్, రుక్సార్ థిల్లాన్, షబ్బీర్ కీలక పాత్రల్లో నటించిన చిత్రం ‘నా సామి రంగ’. కొరియోగ్రాఫర్ విజయ్ బిన్నీని దర్శకుడిగా పరిచయం చేస్తూ శ్రీనివాసా చిట్టూరి నిర్మించిన ఈ చిత్రం సంక్రాంతి సందర్భంగా జనవరి 14న విడుదలైంది. ఈ సినిమాకు మంచి స్పందన లభిస్తోందని చిత్రయూనిట్ చెబుతోంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఈ సినిమా సక్సెస్ సెలబ్రేషన్స్‌లో నాగార్జున మాట్లాడుతూ– ‘‘మాపై అపరిమితమైన ప్రేమను చూపిస్తున్న అక్కినేని ఫ్యాన్స్‌కు ముందుగా థ్యాంక్స్. సినిమాల ఫలితాలు ఎలా ఉన్నా ఎప్పుడూ ఒకేలా ఉంటారు. నేను కనపడగానే నవ్వుతూనే ఉంటారు. ఆ నవ్వే నాకు చాలా ధైర్యం. అలాగే తెలుగు ప్రేక్షకులకు థ్యాంక్స్. సంక్రాంతికి రిలీజ్ చేస్తున్నామని, కాస్త ఆలస్యంగా మేం చెప్పినప్పటికీ సహకరించిన డిస్ట్రిబ్యూటర్స్‌కు థ్యాంక్స్. నెక్ట్స్ సంక్రాంతికి కలుద్దాం’’ అన్నారు. ‘‘నాగార్జునగారితో సినిమా చేయడానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటాను. కీరవాణి, చంద్ర బోస్‌గార్లు ఇలానే కలిసి ఉంటూ ఇంకా మంచి మ్యూజిక్ ఇవ్వాలి’’ అన్నారు ‘అల్లరి’ నరేశ్. ‘‘ఓ సినిమా విడుదలై, సక్సెస్ సాధించి, సెలబ్రేషన్స్ షీల్డ్స్ అందుకోవడం అనేది చాలా అరుదుగా జరుగుతుంటుంది. ఇలా నా తొలి సినిమాకే జరగడం నా అదృష్టం’’ అన్నారు విజయ్ బిన్నీ. ‘‘నవరస భరితమైన సినిమాగా ‘నా సామిరంగ’ నిలిచింది’’ అన్నారు సంగీత దర్శకుడు కీరవాణి. ఈ సక్సెస్‌మీట్‌లో పాటల రచయిత చంద్రబోస్ మాట్లాడారు. ఈ కార్య క్రమంలో నాగార్జున, కీరవాణి చేతుల మీదుగా డిస్ట్రిబ్యూటర్స్, చిత్రబృందం షీల్డ్స్ అందుకున్నారు.


● రష్మిక మందన్నా


● కాజోల్

పృథ్వీరాజ్‌తో జోడీ?

మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్‌కి జోడీగా బాలీవుడ్ నటి కాజోల్ నటిస్తున్నారని బాలీవుడ్ టాక్. ఈ సినిమాకు నటుడు బొమన్ ఇరానీ తనయుడు కయోజీ ఇరానీ దర్శకత్వం వహిస్తున్నారని భోగట్టా. కరణ్ జోహార్ నిర్మిస్తున్న ఈ మూవీలో పృథ్వీరాజ్ సుకుమారన్, కాజోల్, నటుడు సైఫ్ అలీఖాన్ తనయుడు ఇబ్రహీం అలీఖాన్ ప్రధాన పాత్రధారులు. ఇంకా టైటిల్ ఖరారు చేయని ఈ సినిమా ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. షూటింగ్ కూడా దాదాపు చివరి దశకు చేరుకుందని సమాచారం. అతి త్వరలో ఈ సినిమా గురించి అధికారిక ప్రకటన రానుందని తెలిసింది. ఈ సినిమాను ఉద్దేశిస్తూ కొన్ని హింట్స్‌తో కరణ్ జోహార్ ఓ నోట్‌ను షేర్ చేశారు. దీంతో ఈ మూవీపై బాలీవుడ్‌లో చర్చ జరుగుతోంది. కాగా ఈ చిత్రానికి ‘సర్జమీన్’ అనే టైటిల్ అనుకుంటున్నారని టాక్.


● పృథ్వీరాజ్ సుకుమారన్

కిస్మత్‌లో భాగమవడం గౌరవంగా ఉంది
- అవసరాల శ్రీనివాస్

‘‘డైరెక్టర్ శ్రీనాథ్‌గారు ‘కిస్మత్’ మూవీని అద్భుతంగా తీశారు. ఈ సినిమాలో భాగం కావడం గౌరవంగా భావిస్తున్నాను. నిర్మాత రాజుగారు రాజీపడకుండా తీశారు. ఈ చిత్రం విజయం సాధించి, యూనిట్‌కి మంచి పేరు తీసుకురావాలి’’ అని నటుడు, దర్శకుడు అవసరాల శ్రీనివాస్ అన్నారు. నరేష్ అగస్త్య, అభినవ్ గోమఠం, విశ్వదేవ్, అవసరాల శ్రీనివాస్ ముఖ్య తారలుగా శ్రీనాథ్ బాదినేని దర్శకత్వం వహించిన చిత్రం ‘కిస్మత్’. కామ్రేడ్ ఫిల్మ్ ఫ్యాక్టరీ, అధీరా ప్రొడక్షన్స్‌పై రాజు నిర్మించిన ఈ సినిమా ఫిబ్రవరి 2న విడుదలవుతోంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకలో శ్రీనాథ్ బాదినేని మాట్లాడుతూ–‘‘మా సినిమా ప్రేక్షకుల్ని ఎంటర్‌టైన్ చేస్తుంది. థియేటర్స్‌లో చాలా ఎంజాయ్ చేస్తారు’’ అన్నారు. ‘‘ఇదొక క్రైమ్ కామెడీ సినిమా.. ప్రేక్షకులను అలరిస్తుంది’’ అన్నారు అభినవ్ గోమఠం, విశ్వదేవ్. ఈ వేడుకలో సంగీత దర్శకుడు మార్క్ కె.రాబిన్, నటులు తాగుబోతు రమేష్, రచ్చ రవి, పాటల రచయిత కాసర్ల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రానికి సహ నిర్మాత: సీహెచ్ భానుప్రసాద్ రెడ్డి.


● అభినవ్, శ్రీనాథ్, అవసరాల శ్రీనివాస్, విశ్వదేవ్


● శ్రద్ధాదాస్

నేను అలాంటి పనులు చేయను!

‘అల్లరి’ నరేశ్ హీరోగా నటించిన ‘సిద్దు ఫ్రమ్ సీకాకుళం’(2008) సినిమాతో హీరోయిన్‌గా పరిచయమయ్యారు శ్రద్ధాదాస్. ఆ తర్వాత హిందీ, కన్నడ, మలయాళం, బెంగాలీ భాషల్లో పలు సినిమాల్లో నటించి గ్లామర్ బ్యూటీగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారామె. ఆ మధ్య హీరోయిన్ మన్నారా చోప్రా గురించి శ్రద్ధాదాస్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన మాటలు ఇండస్ట్రీలో తీవ్ర చర్చకు తెరలేపాయి. ‘‘జిద్ (2014) అనే హిందీ సినిమాలో మన్నారా చోప్రాతో కలిసి నటించాను. ఈ సినిమా చిత్రీకరణలో కొన్ని సన్నివేశాల్లో మన్నారా చోప్రా కావాలనే నన్ను నిజంగానే కొట్టింది.. బలవంతంగా మెట్లపైకి తోసేసింది.. ఆమె వల్ల గాయాలపాలయ్యాను’’ అంటూ గతంలో మాట్లాడారు శ్రద్ధాదాస్. ఆ మాటలపై తీవ్ర దుమారం రేగినా, ఆ తర్వాత సద్దుమణిగింది. అయితే మన్నారా చోప్రాతో ఉన్న విభేదాలపై శ్రద్ధాదాస్ మరోసారి స్పందించినట్లు వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిపై తన సోషల్ మీడియా వేదికగా స్పందించారు శ్రద్ధాదాస్. ‘‘మన్నారా చోప్రాపై కానీ, ఆమె ఫ్యామిలీ గురించి నేను ఏ మీడియాకి అధికారిక ప్రకటన ఇవ్వలేదు. కనీసం నా వ్యక్తిగత పీఆర్వో సిబ్బంది కూడా లేరు. నేను కావాలనుకుంటే ‘ఎక్స్’ లేదా ఇన్‌స్టాగ్రామ్‌లో వీడియో రిలీజ్ చేసి పబ్లిసిటీ పొందుతాను. కానీ, నేను అలాంటి పనులు చేయను. ఆమె విషయంలో గతంలో నేను బాధపడ్డాను. కానీ, ఇప్పుడు వీటన్నింటికీ దూరంగా ఉండాలనుకుంటున్నాను’’ అంటూ శ్రద్ధాదాస్ పెట్టిన పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.

బిజీ బిజీ

హీరోయిన్ రష్మిక మందన్నా ఇటు తెలుగు, తమిళ చిత్రాలతో పాటు అటు బాలీవుడ్‌లో వరుస సినిమాలతో బిజీ బిజీగా ఉన్నారు. తాజాగా ఆమె నటిస్తున్న హిందీ చిత్రం ‘ఛావ’. విక్కీ కౌశల్ హీరోగా ‘మిమి’ ఫేమ్ లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో రూపొందుతున్న పీరియాడికల్ యాక్షన్ ఫిల్మ్ ఇది. ఈ మూవీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ పెద్ద కుమారుడు ఛత్రపతి శంభాజీ మహారాజ్ పాత్రలో విక్కీకౌశల్ నటిస్తున్నారు. శంభాజీ మహారాజ్ సతీమణి ఏసుబాయి పాత్రలో రష్మిక మందన్నా నటించారు. ఈ సినిమాలో తన పాత్ర చిత్రీకరణ పూర్తి చేశారు రష్మిక మందన్న. ‘‘ఛావ’ సినిమాలో నా వంతు షూటింగ్ పూర్తయింది. ఈ సినిమా నటీనటులు, కాస్ట్యూమ్, డిజైన్, విజువల్స్, సెట్స్... ఇలా వీటన్నింటి నుంచి బయటకురావడానికి నాకు రెండు రోజుల సమయం పట్టింది. నా కెరీర్‌లో 22వ సినిమా ఇది. ఏసుబాయి పాత్ర ఇచ్చిన లక్ష్మణ్ ఉటేకర్‌కి ధన్యవాదాలు’’ అని పేర్కొన్నారు రష్మిక. కాగా ఈ చిత్రం ఈ ఏడాదే విడుదల కానుంది. ఈ సినిమా కాకుండా అల్లు అర్జున్ ‘పుష్ప: ది రూల్’, ధనుష్ ‘డీఎన్‌ఎస్’ చిత్రాల్లో రష్మిక నటిస్తున్నారు. అలాగే ‘రెయిన్ బో’, ‘ది గాళ్‌ఫ్రెండ్’ వంటి లేడీ ఓరియంటెడ్ సినిమాలు చేస్తున్నారామె.


● దిలీప్ ప్రకాష్, ఎల్‌బీ శ్రీరామ్, బ్రహ్మానందం, ఏఎం రత్నం

చివరి వరకూ మిగిలిపోయేది కళే
- బ్రహ్మానందం

‘‘నటులు, నట జీవితం అంటే నాకు ఒక భావోద్వేగమైన అనుబంధం. జీవితమన్నది చిన్నది. కానీ, కళ చాలా పెద్దది. చివరి వరకూ మిగిలిపోయేది కళ మాత్రమే. కళకు ఆయువుపట్టు నాటక రంగం. ఆ నేపథ్యంలో రూపొందిన ‘ఉత్సవం’ చిత్రాన్ని ప్రేక్షకులు ఆదరించాలి’’ అని నటుడు బ్రహ్మానందం అన్నారు. దిలీప్ ప్రకాష్, రెజీనా ప్రధాన పాత్రల్లో, ప్రకాష్ రాజ్, బ్రహ్మానందం, నాజర్, రాజేంద్ర ప్రసాద్, ఎల్‌బీ శ్రీరామ్, అలీ, ఆమని కీలక పాత్రల్లో నటించిన చిత్రం ‘ఉత్సవం’. అర్జున్ సాయి దర్శకత్వంలో హార్న్‌బిల్ పిక్చర్స్ సమర్పణలో సురేష్ పాటిల్ నిర్మించారు. ఈ సినిమా టీజర్‌ని బ్రహ్మానందం, నిర్మాత ఏఎం రత్నం విడుదల చేశారు. ఏఎం రత్నం మాట్లాడుతూ–‘‘సినిమాకి మూలం నాటకరంగం. ‘ఉత్సవం’ వంటి మంచి కళాత్మక చిత్రం విజయం సాధించాలి’’ అన్నారు. ‘‘దర్శకుడిగా ‘ఉత్సవం’ నా తొలి చిత్రం’’ అన్నారు అర్జున్ సాయి. ‘‘ఉత్సవం’ వంటి కథా బలం ఉన్న సినిమాతో హీరోగా పరిచయం కావడం గర్వంగా, గౌరవంగా ఉంది’’ అన్నారు దిలీప్. ఈ టీజర్ లాంచ్‌లో సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్, పాటల రచయిత అనంత శ్రీరాం, కథా రచయిత లక్ష్మీ భూపాల పాల్గొన్నారు.

అఘోరా శంకర్


● విశ్వక్ సేన్

‘గామి’ సినిమా కోసం అఘోరాగా మారిపోయారు హీరో విశ్వక్ సేన్. ఆయన హీరోగా విద్యాధర కాగిత దర్శకత్వంలో రూపొందుతున్న అడ్వెంచరస్ డ్రామా ‘గామి’. ఈ చిత్రంలో చాందినీ చౌదరి హీరోయిన్‌గా నటిస్తుండగా, ఎంజి అభినయ, హారిక, మహ్మద్ సమద్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. వి.సెల్యులాయిడ్ సమర్పణలో కార్తీక్ శబరీష్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. హైదరాబాద్ కామిక్ కాన్‌లో ఆదివారం ‘గామి’ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ‘‘గామి’ చిత్రంలో శంకర్ అనే ఓ అఘోరా పాత్రలో కనిపిస్తారు విశ్వక్ సేన్. అతనికి మానవ స్పర్శ తెలియదు. భావోద్వేగాలతో కూడిన సంఘర్షణ అతని పాత్రలో కనిపిస్తుంది. ఈ చిత్రంలో అఘోరా అంశమే కాకుండా, మరికొన్ని ఆసక్తికర విషయాలు ఉన్నాయి. వీటి వివరాలను త్వరలోనే వెల్లడిస్తాం’’ అని చిత్రయూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: నరేష్ కుమారన్.



అర్షిన్ సెంచరీ: అజేయంగా భారత్

దక్షిణాఫ్రికాలో జరుగుతున్న అండర్‌-19 ప్రపంచకప్ క్రికెట్ టోర్నీలో అమెరికాతో ఆదివారం జరిగిన గ్రూప్ 'ఎ' చివరి లీగ్ మ్యాచ్‌లో భారత జట్టు 201 పరుగుల తేడాతో గెలిచింది. లీగ్ దశను అజేయంగా ముగించింది. ముందుగా భారత్ 50 ఓవర్లలో 5 వికెట్లకు 326 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' అర్షిన్ కులకర్ణి (108; 8 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీ సాధించాడు. అనంతరం అమెరికా 50 ఓవర్లలో 8 వికెట్లకు 125 పరుగులు చేసి ఓడిపోయింది. మంగళవారం జరిగే 'సూపర్ సిక్స్' తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌తో భారత్ ఆడతుంది.

ప్రపంచ రికార్డుతో పసిడి పతకం



భారత షూటర్ దివ్యాంశ్ సింగ్ పన్వర్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్స్ విభాగంలో కొత్త ప్రపంచ రికార్డు సృష్టించాడు. కైరోలో జరుగుతున్న ప్రపంచకప్ షూటింగ్ టోర్నీలో ఆదివారం జరిగిన ఫైనల్లో 21 ఏళ్ల దివ్యాంశ్ 253.7 పాయింట్లు స్కోరు చేసి స్వర్ణ పతకం నెగ్గాడు. గత ఏడాది ఆసియా క్రీడల్లో చైనా షూటర్ పెంగ్ లిహాయో 253.3 పాయింట్లతో నెలకొల్పిన ప్రపంచ రికార్డును దివ్యాంశ్ బద్దలు కొట్టాడు.

విన్నర్ సినెర్...




- ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టైటిల్ నెగ్గిన ఇటలీ ప్లేయర్
- ఐదు సెట్‌ల పోరులో మెద్వెదెవ్‌పై విజయం

మెల్‌బోర్న్: సెమీఫైనల్లో ప్రపంచ నంబర్‌వన్, 10 సార్లు చాంపియన్ జొకోవిచ్ (సెర్బియా)పై తాను సాధించిన విజయం గాలివాటమేమీ కాదని ఇటలీ యువతార యానిక్ సినెర్ నిరూపించాడు. టెన్నిస్ సీజన్ తొలి గ్రాండ్‌స్లామ్ టోర్నీ ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో నాలుగో సీడ్ సినెర్ చాంపియన్‌గా అవతరించి కెరీర్‌లో తొలి గ్రాండ్‌స్లామ్ టైటిల్‌ను అందుకున్నాడు. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ నాలుగో ర్యాంకర్ సినెర్ 3-6, 3-6, 6-4, 6-4, 6-3తో ప్రపంచ మూడో ర్యాంకర్ డానిల్ మెద్వెదెవ్ (రష్యా)పై చిరస్మరణీయ విజయం సాధించాడు. తద్వారా 1976 తర్వాత పురుషుల సింగిల్స్ గ్రాండ్‌స్లామ్ టైటిల్ నెగ్గిన ఇటలీ ప్లేయర్‌గా, ఆస్ట్రేలియన్ ఓపెన్ సాధించిన తొలి ఇటలీ క్రీడాకారుడిగా గుర్తింపు పొందాడు. 3 గంటల 44 నిమిషాలపాటు జరిగిన ఈ మ్యాచ్‌లో 22 ఏళ్ల సినెర్ తొలి రెండు సెట్‌లు కోల్పోయినా ఆందోళన చెందలేదు. మూడో సెట్ నుంచి సినెర్ నెమ్మదిగా లయలోకి వచ్చాడు. కెరీర్‌లో ఆరోసారి గ్రాండ్‌స్లామ్ ఫైనల్ ఆడుతున్న మెద్వెదెవ్‌పై ఒత్తిడి తెచ్చాడు. మూడో సెట్ పదో గేమ్‌లో, నాలుగో సెట్ పదో గేమ్‌లో మెద్వెదెవ్ సర్వీస్‌లను బ్రేక్ చేసిన సినెర్ రెండు సెట్‌లు గెలిచి మ్యాచ్‌లో నిలిచాడు. నిర్ణాయక ఐదో సెట్‌లో ఆరో గేమ్‌లో మెద్వెదెవ్ సర్వీస్‌ను బ్రేక్ చేసిన సినెర్ ఆ తర్వాత తన సర్వీస్‌లను కాపాడుకొని సెట్‌తోపాటు మ్యాచ్‌ను దక్కించుకున్నాడు. విజేత సినెర్‌కు 31 లక్షల 50 వేల ఆస్ట్రేలియన్ డాలర్లు (రూ. 17 కోట్ల 22 లక్షలు), రన్నరప్ మెద్వెదెవ్‌కు 17 లక్షల 25 వేల ఆస్ట్రేలియన్ డాలర్లు (రూ. 9 కోట్ల 42 లక్షలు) ప్రైజ్‌మనీగా లభించాయి.

విండీస్ సంచలనం

1997 తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై టెస్టులో విజయం



షామర్ జోసెఫ్

బ్రిస్బేన్: వెస్టిండీస్ యువ పేసర్ షామర్ జోసెఫ్ (7/68) నిప్పులు చెరిగే బంతులతో ఆస్ట్రేలియా బ్యాటర్లకు చుక్కలు చూపించాడు. 1997 తర్వాత ఆస్ట్రేలియా గడ్డపై వెస్టిండీస్‌కు తొలిసారి టెస్టులో విజయం అందించాడు. ఇప్పటి వరకు ఆడిన 11 డే/నైట్ టెస్టుల్లోనూ గెలిచిన ఆస్ట్రేలియా జట్టు షామర్ దెబ్బకు 12వ డే/నైట్ టెస్టులో తొలిసారి పరాజయం రుచి చూసింది. డే/నైట్‌గా జరిగిన రెండో టెస్టులో ఆట నాలుగో రోజు 216 పరుగుల విజయలక్ష్యాన్ని ఛేదించేందుకు ఆస్ట్రేలియా ఓవర్‌నైట్ స్కోరు 60/2తో బరిలోకి దిగింది. ఒకదశలో ఆసీస్ 113/2తో విజయం దిశగా సాగుతున్నట్లు కనిపించింది. అయితే క్రీజులో నిలదొక్కుకున్న కామెరాన్ గ్రీన్ (42; 4 ఫోర్లు)ను, ట్రావిస్ హెడ్ (0)ను షామర్ జోసెఫ్ వరుస బంతుల్లో అవుట్ చేశాడు. ఒకవైపు ఓపెనర్ స్టీవ్ స్మిత్ (91 నాటౌట్; 9 ఫోర్లు, 1 సిక్స్) ఒంటరి పోరాటం చేస్తుండగా.. మరోవైపు ఇతర ఆసీస్ బ్యాటర్లను షామర్ పెవిలియన్‌కు పంపించాడు. చివరకు ఆస్ట్రేలియా 50.5 ఓవర్లలో 206 పరుగులవద్ద ఆలౌట్ కావడంతో వెస్టిండీస్ 8 పరుగుల తేడాతో చిరస్మరణీయ విజయం అందుకుంది. రెండు టెస్టుల సిరీస్‌ను 1-1తో 'డ్రా' చేసుకుంది. షామర్ జోసెఫ్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'తోపాటు 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు దక్కాయి. షామర్ ఈ సిరీస్‌లో 13 వికెట్లు తీయడంతోపాటు 57 పరుగులు చేశాడు.

సంక్షిప్త స్కోర్లు

వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్: 311; ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్: 289/9 డిక్లేర్డ్; వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్: 193; ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్: 206 ఆలౌట్ (50.5 ఓవర్లలో) (స్టీవ్ స్మిత్ 91 నాటౌట్, గ్రీన్ 42, స్టార్క్ 21, షామర్ జోసెఫ్ 7/68).

ఇంట్లోనే తలవంచారు

తొలి టెస్టులో భారత్ ఓటమి | **28 పరుగులతో ఇంగ్లండ్ విజయం** | **రెండో ఇన్నింగ్స్‌లో భారత్ 202 ఆలౌట్** | **టామ్ హార్ట్లీకి 7 వికెట్లు** | **2 నుంచి వైజాగ్‌లో రెండో టెస్టు**

సొంతగడ్డపై మ్యాచ్... తొలి ఇన్నింగ్స్‌లో 190 పరుగుల భారీ ఆధిక్యం... ప్రత్యర్థి జట్టులో పెద్దగా గుర్తింపు లేని స్పిన్నర్లు... 231 పరుగుల స్వల్ప లక్ష్యం... అయినా సరే... భారత జట్టు అనూహ్య రీతిలో ఓటమిని ఆహ్వానించింది... ఇంగ్లండ్ బౌలర్లకు తలవంచుతూ పేలవ బ్యాటింగ్‌తో కుప్పకూలింది. నాలుగో రోజు పిచ్‌పై స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కొనేందుకు తడబడుతూ మన బ్యాటర్లు డిఫెన్స్ ఆడటం గతంలో ఎన్నడూ చూడనిది. కానీ తొలి టెస్టులో అలాంటి దృశ్యమే కనిపించింది. చివరకు హైదరాబాద్‌లో పరాజయం పలకరించింది.

రెండో ఇన్నింగ్స్ ఆడుతూ తొలి ఇన్నింగ్స్ లోటును పూడ్చుకునే లోపే ఐదుగురు బ్యాటర్లు పెవిలియన్‌కు... ఎదురుగా ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ బౌలింగ్ బలగం... వీటన్నింటిని దాటి సాగిన ఒలీ పోప్ అత్యద్భుత ఇన్నింగ్స్ ఇంగ్లండ్‌కు ఆశలు రేపింది. ఆపై భారత్‌ను నిలువరించగలమా అనే సందేహాల మధ్య టామ్ హార్ట్లీ నేనున్నానంటూ వచ్చాడు. తొలి బంతికి సిక్సర్ ఇచ్చి కెరీర్ మొదలు పెట్టిన అతను చివరి వికెట్ సహా 7 వికెట్లు తీసి సూపర్ అనిపించాడు. టెస్టులో రెండు రోజుల పాటు వెనుకబడి కూడా ఆఖరికి అసలైన ఆటతో ఇంగ్లండ్ జట్టు విదేశీ గడ్డపై చిరస్మరణీయ విజయాన్ని నమోదు చేసింది.



రోహిత్ శర్మ



సాక్షి, హైదరాబాద్: ఇంగ్లండ్‌తో టెస్టు సిరీస్‌లో భారత్‌కు ఊహించని విధంగా గట్టి దెబ్బ తగిలింది. ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ స్టేడియంలో నాలుగో రోజే ముగిసిన తొలి టెస్టులో టీమిండియాకు ఓటమి ఎదురైంది. పలు మలుపులతో సాగిన ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 28 పరుగుల తేడాతో భారత్‌పై విజయం సాధించింది. 231 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన భారత్ 69.2 ఓవర్లలో 202 పరుగులకు ఆలౌటైంది. కెప్టెన్ రోహిత్ శర్మ (58 బంతుల్లో 39; 7 ఫోర్లు) టాప్ స్కోరర్‌గా నిలిచాడు. తొలి టెస్టు ఆడిన ఎడంచేతి వాటం స్పిన్నర్ టామ్ హార్ట్లీ 62 పరుగులిచ్చి 7 వికెట్లు పడగొట్టడం విశేషం. అంతకుముందు ఓవర్‌నైట్ స్కోరు 316/6తో ఆట కొనసాగించిన ఇంగ్లండ్ తమ రెండో ఇన్నింగ్స్‌లో 420 పరుగులకు ఆలౌటైంది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' ఒలీ పోప్ (278 బంతుల్లో 196; 21 ఫోర్లు) త్రుటిలో డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. తాజా ఫలితంతో ఐదు టెస్టుల సిరీస్‌లో ఇంగ్లండ్ 1-0తో ఆధిక్యంలో నిలిచింది. రెండో టెస్టు ఫిబ్రవరి 2 నుంచి విశాఖపట్నంలో జరుగుతుంది.

చేజారిన డబుల్ సెంచరీ...

నాలుగో రోజు ఆటలో ఇంగ్లండ్‌ను ఆలౌట్ చేసేందుకు భారత్‌కు ఎక్కువ సమయమే పట్టింది. రేహాన్ అహ్మద్ (53 బంతుల్లో 28; 3 ఫోర్లు)ను బుమ్రా వెనక్కి పంపినా... పోప్ జోరు తగ్గలేదు. అతనికి టామ్ హార్ట్లీ (52 బంతుల్లో 34; 4 ఫోర్లు) అండగా నిలవడంతో కీలక భాగస్వామ్యం నమోదైంది. ఈ దశలోనే వీరిద్దరిని నిలువరించడంలో భారత బౌలర్లు విఫలమయ్యారు. పోప్, హార్ట్లీ ఎనిమిదో వికెట్‌కు 80 పరుగులు జోడించడం విశేషం. ఎట్టకేలకు ఒకే స్కోరు వద్ద హార్ట్లీ, వుడ్ (0)లను భారత్ అవుట్ చేయగా... బుమ్రా బౌలింగ్‌లో ర్యాంప్‌షాట్‌కు ప్రయత్నించి పోప్ డబుల్ సెంచరీని చేజార్చుకోవడంతో ఇన్నింగ్స్ ముగిసింది. ఆదివారం ఇంగ్లండ్ 25.1 ఓవర్లు ఆడి 104 పరుగులు చేసింది.

పేలవ బ్యాటింగ్‌తో...

ఛేదనను కెప్టెన్ రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ (15) మెరుగ్గానే ఆరంభించారు. అయితే ఒకే ఓవర్లో యశస్వి, శుబ్‌మన్ గిల్ (0)లను అవుట్ చేసి భారత్‌ను దెబ్బ కొట్టిన హార్ట్లీ... కొద్దిసేపటికే రోహిత్‌ను కూడా వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో భారత్ కష్టాల్లో పడింది. టీ విరామం తర్వాత ఇంగ్లండ్ బౌలర్లు మరింతగా పట్టు బిగించి టీమిండియా బ్యాటర్లను పూర్తిగా కట్టిపడేశారు. ఫలితంగా 12 పరుగుల వ్యవధిలో అక్షర్ పటేల్ (17), కేఎల్ రాహుల్ (22) వెనుదిరగ్గా, ఒకే స్కోరు వద్ద రవీంద్ర జడేజా (2), శ్రేయస్ అయ్యర్ (13) అవుటయ్యారు. అనవసరపు సింగిల్‌కు ప్రయత్నించిన జడేజాను అద్భుతమైన త్రోతో స్టోక్స్ రనౌట్ చేయగా... శ్రేయస్ మళ్లీ చెత్త షాట్‌తో నిష్క్రమించాడు. ఈ దశలోనే భారత్ ఓటమి ఖాయమైనట్లుగా అనిపించింది. అయితే కోన శ్రీకర్ భరత్ (59 బంతుల్లో 28; 3 ఫోర్లు), రవిచంద్రన్ అశ్విన్ (84 బంతుల్లో 28; 2 ఫోర్లు) పట్టుదలగా పోరాడి విజయంపై ఆశలు రేపారు.

చివర్లో ఉత్కంఠ...

భరత్, అశ్విన్ జత కలిసే సమయానికి భారత్ స్కోరు 119/7... విజయానికి మరో 112 పరుగులు కావాలి. ఈ సమయంలో వీరిద్దరు గట్టిగా నిలబడ్డారు. ఆరంభంలో జాగ్రత్తగా ఆడినా ఆ తర్వాత ప్రత్యర్థి బౌలర్లను ఎదుర్కొంటూ స్వేచ్ఛగా పరుగులు చేశారు. ఒత్తిడి పెరగడంతో ఇంగ్లండ్ బౌలర్లు, ఫీల్డర్లలో తడబాటు కనిపించింది. వీరిద్దరు ఎనిమిదో వికెట్‌కు 57 పరుగులు జత చేశారు. మరో 55 పరుగులు అవసరం. ఈ స్థితిలో హార్ట్లీ చక్కటి బంతితో భరత్‌ను బౌల్డ్ చేసి భాగస్వామ్యాన్ని విడదీయగా... తప్పనిసరి పరిస్థితుల్లో భారీ షాట్‌కు ప్రయత్నించి అశ్విన్ వెనుదిరిగాడు. ఈ వికెట్ పడిన తర్వాత ఫలితం కోసం నిబంధనల ప్రకారం అంపైర్లు అరగంట ఆటను పొడిగించారు. చివరి వికెట్‌కు కొన్ని షాట్లతో సిరాజ్ (12), బుమ్రా (6 నాటౌట్) కూడా 25 పరుగులు జోడించడంతో మరో 29 పరుగులే మిగిలాయి. ఆదివారం మరో ఓవర్ మిగిలి ఉండగా... దీనిని ఆడుకుంటే ఆట చివరి రోజుకు వెళ్లేది. కానీ రెండో బంతికి సిరాజ్ స్టంపౌట్ కావడంతో భారత్ కథ ముగిసింది.

స్కోరు వివరాలు

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్: 246 ఆలౌట్; భారత్ తొలి ఇన్నింగ్స్: 436 ఆలౌట్; ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్: 420 ఆలౌట్; భారత్ రెండో ఇన్నింగ్స్: రోహిత్ (ఎల్బీ) (బి) హార్ట్లీ 39; యశస్వి (సి) పోప్ (బి) హార్ట్లీ 15; గిల్ (సి) పోప్ (బి) హార్ట్లీ 0; రాహుల్ (ఎల్బీ) (బి) రూట్ 22; అక్షర్ (సి అండ్ బి) హార్ట్లీ 17; శ్రేయస్ (సి) రూట్ (బి) లీచ్ 13; జడేజా (రనౌట్) 2; భరత్ (బి) హార్ట్లీ 28; అశ్విన్ (స్టంప్డ్) ఫోక్స్ (బి) హార్ట్లీ 28; బుమ్రా (నాటౌట్) 6; సిరాజ్ (స్టంప్డ్) ఫోక్స్ (బి) హార్ట్లీ 12; ఎక్స్‌ట్రాలు 20; మొత్తం (69.2 ఓవర్లలో ఆలౌట్) 202. వికెట్ల పతనం: 1-42, 2-42, 3-63, 4-95, 5-107, 6-119, 7-119, 8-176, 9-177, 10-202. బౌలింగ్: రూట్ 19-3-41-1, వుడ్ 8-1-15-0 హార్ట్లీ 26.2-5-62-7 లీచ్ 10-1-33-1, రేహాన్ 6-0-33-0.

భవిత

- గ్రూప్1, గ్రూప్2 ప్రత్యేకం-కరెంట్ అఫైర్స్ కోసం
ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి

కెరీర్ కౌన్సెలింగ్
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్ sakshieducation@gmail.com

విద్య, ఉద్యోగ సమాచారం

ఆంధ్రప్రదేశ్‌లో 240 డిగ్రీ లెక్చరర్ పోస్టులు

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(ఏపీపీఎస్సీ).. ఏపీ కాలేజియేట్ ఎడ్యుకేషన్ సర్వీస్‌కు సంబంధించి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో డిగ్రీ లెక్చరర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 240
» **సబ్జెక్టుల వారీగా ఖాళీలు:** బోటనీ-19, కెమిస్ట్రీ-26, కామర్స్-35, కంప్యూటర్ అప్లికేషన్స్-26, కంప్యూటర్ సైన్స్-31, ఎకనామిక్స్-16, హిస్టరీ-19, మ్యాథమేటిక్స్-17, ఫిజిక్స్-11, పొలిటికల్ సైన్స్-21, జువాలజీ-19.
» **జోన్‌ల వారీగా ఖాళీలు:** జోన్1-68, జోన్2-95, జోన్3-50, జోన్4-77.
» **అర్హత:** సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. పీహెచ్‌డీ, నెట్/స్లెట్/సెట్ ఉత్తీర్ణులై ఉండాలి.
» **వయసు:** 01.07.2023 నాటికి 18 నుంచి 42 ఏళ్ల మధ్య ఉండాలి.
» **పే స్కేల్:** రూ.57,700 నుంచి రూ.1,82,400.
» **ఎంపిక విధానం:** కంప్యూటర్ బేస్డ్ రిక్రూట్‌మెంట్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియన్సీ టెస్ట్, ధ్రువపత్రాల పరిశీలన ఆధారంగా ఎంపికచేస్తారు.
» **పరీక్ష విధానం:** పేపర్-1లో జనరల్ స్టడీస్ అండ్ మెంటల్ ఎబిలిటీ(డిగ్రీ స్టాండర్డ్) నుంచి 150 ప్రశ్నలు(150 మార్కులు), సంబంధిత సబ్జెక్టు(పీజీ స్టాండర్డ్) నుంచి 150 ప్రశ్నలు(300 మార్కులు) అడుగుతారు. ప్రతి పేపర్‌కు 150 నిమిషాల వ్యవధి ఉంటుంది.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 24.01.2024.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 13.02.2024.
» **రాతపరీక్ష తేది:** ఏప్రిల్/మే 2024.
» **వెబ్‌సైట్:** https://psc.ap.gov.in

ఇస్రో ఎన్ఆర్ఎస్‌సీలో 41 సైంటిస్ట్ ఇంజనీర్ పోస్టులు

నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్(ఎన్ఆర్ఎస్‌సీ).. సైంటిస్ట్/ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 41
» **పోస్టుల వివరాలు:** సైంటిస్ట్/ఇంజనీర్ 'ఎస్సీ'(అగ్రికల్చర్)-02, సైంటిస్ట్/ఇంజనీర్ 'ఎస్సీ' (ఫారెస్ట్రీ ఎకానమీ)-04, సైంటిస్ట్/ఇంజనీర్ 'ఎస్సీ'(జియో ఇన్ఫర్మేటిక్స్)-07, సైంటిస్ట్/ఇంజనీర్ 'ఎస్సీ'(జియాలజీ)-04, సైంటిస్ట్/ఇంజనీర్ 'ఎస్సీ' (జియో ఫిజిక్స్)-04, సైంటిస్ట్/ఇంజనీర్ 'ఎస్సీ'(సాయిల్ సైన్స్)-04, సైంటిస్ట్/ఇంజనీర్ 'ఎస్సీ' (అర్బన్ స్టడీస్)-08, సైంటిస్ట్/ఇంజనీర్ 'ఎస్సీ' (వాటర్ రీసోర్సెస్)-07, మెడికల్ ఆఫీసర్ 'ఎస్సీ'-01, నర్స్ బీ-02, లైబ్రరీ అసిస్టెంట్'ఏ'-03.
» **అర్హత:** సంబంధిత పోస్టును అనుసరించి తదితర విభాగాల్లో ఎస్ఎస్ఎల్‌సీ /ఎస్ఎస్‌సీ, డిప్లొమా, బీఎస్సీ, బీఈ/బీటెక్, ఎంఎస్సీ, ఎంటెక్, ఎంఈ ఉత్తీర్ణులవ్వాలి. -వయసు: 18 నుంచి 35 ఏళ్లు మించకూడదు.
» **వేతనం:** సైంటిస్ట్/ఇంజనీర్ 'ఎస్సీ', మెడికల్ ఆఫీసర్ 'ఎస్సీ' పోస్టుకు నెలకు రూ.81,906. నర్స్ 'బీ', లైబ్రరీ అసిస్టెంట్ 'ఏ' పోస్టుకు రూ.65,554.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఎంపిక విధానం:** రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తులకు చివరితేది:** 12.02.2024.
» **వెబ్‌సైట్:** www.nrsc.gov.in

తెలంగాణ మైనారిటీ గురుకులాల్లో 5, 6, 7, 8 తరగతి, ఇంటర్ ప్రవేశాలు

హైదరాబాద్‌లోని తెలంగాణ మైనార్టీస్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ సొసైటీ(టీఎంఆర్ఈఐఎస్).. రాష్ట్రంలోని మైనారిటీ గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నోటిఫికేషన్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా మైనారిటీ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, సీవోఈ (సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్) కళాశాలల్లో ప్రవేశాలు పొందవచ్చు.

ప్రవేశాల వివరాలు

» **ఐదో తరగతి:** మైనారిటీలకైతే ముందొచ్చిన వారికి సీట్లు ఇస్తారు. ఇతరులకు లక్కీ డ్రా ద్వారా సీట్లు కేటాయిస్తారు.
» **6, 7, 8 తరగతులు(ఖాళీలుంటేనే):** మొదట దరఖాస్తు చేసుకున్న వారికి సీట్లు కేటాయిస్తారు.
» **ఇంటర్ ఫస్టియర్(జనరల్, ఒకేషనల్):** పదో తరగతిలో మెరిట్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారు.
» **సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌లో ఇంటర్:** ప్రవేశ పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా సీట్లు కేటాయిస్తారు.
» **అర్హత:** తరగతిని అనుసరించి 4, 5, 6, 7,10 వ తరగతి ఉత్తీర్ణులవ్వాలి.
» కుటుంబ వార్షికాదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.5 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో అయితే రూ.2 లక్షలకు మించకూడదు.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 06.02.2024.

అభ్యర్థుల ఎంపిక, ధ్రువపత్రాల పరిశీలన

» **ఐదు నుంచి ఎనిమిదో తరగతులకు:** 24.04.2024 నుంచి 30.04.2024 వరకు.
» **ఇంటర్మీడియట్‌కు:** 01.05.2024 నుంచి 10.05.2024 వరకు
» **ప్రవేశ పరీక్ష తేది:** 25.02.2024.
» **వెబ్‌సైట్:** https://cet.cgg.gov.in

మేటి ఇంజనీరింగ్‌కు మార్గం.. బిట్‌శాట్

» బిట్‌శాట్-2024 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం
» బిట్స్ క్యాంపస్‌ల్లో ఇంజనీరింగ్, ఫార్మసీ కోర్సులు
» బిట్‌శాట్ స్కోర్ ఆధారంగా ప్రవేశాలు
» రెండు విడతల్లో బిట్‌శాట్ పరీక్ష నిర్వహణ

బిట్స్ అడ్మిషన్ టెస్ట్.. సంక్షిప్తంగా బిట్‌శాట్! దేశంలో.. ఇంజనీరింగ్, సైన్స్ కోర్సులను అందించడంలో పేరున్న సంస్థ బిర్లా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్). ఈ సంస్థ క్యాంపస్‌ల్లో ఇంజనీరింగ్, ఫార్మసీ, ఎమ్మెస్సీ కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించే పరీక్షే.. బిట్‌శాట్!! తాజాగా 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి బిట్‌శాట్-2024 దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో.. బిట్స్ క్యాంపస్‌ల్లో అందుబాటులో ఉన్న కోర్సులు, ప్రవేశ ప్రక్రియ, పరీక్ష విధానం తదితర వివరాలు..



బిట్స్ పిలానీ, గోవా, హైదరాబాద్ క్యాంపస్‌ల్లో.. ఇంటిగ్రేటెడ్ ఫస్ట్ డిగ్రీ కోర్సులుగా పేర్కొనే బ్యాచిలర్ ఆఫ్ ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశానికి బిట్‌శాట్‌ను ప్రతి ఏటా జాతీయ స్థాయిలో నిర్వహిస్తారు. జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్ అభ్యర్థులు సైతం పోటీ పడే పరీక్ష ఇది. దీంతో పోటీ అధికంగా ఉంటుంది.

క్యాంపస్‌లు.. బ్రాంచ్‌లు

- **పిలానీ క్యాంపస్:** కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, మెకానికల్, మాన్యుఫ్యాక్చరింగ్, మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్ బ్రాంచ్‌లు ఉన్నాయి. వీటితోపాటు బీఫార్మ్, ఎమ్మెస్సీ (బయలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్), ఎమ్మెస్సీ జనరల్ స్టడీస్ కోర్సులను అందిస్తున్నారు.
- **గోవా క్యాంపస్:** కెమికల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్, మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్ బ్రాంచ్‌లు ఉన్నాయి. వీటితోపాటు ఎమ్మెస్సీ బయలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ కోర్సులను అందిస్తున్నారు.
- **హైదరాబాద్ క్యాంపస్:** కెమికల్, సివిల్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్, మెకానికల్, మ్యాథమెటిక్స్ అండ్ కంప్యూటింగ్ బ్రాంచ్‌లు ఉన్నాయి.
- వీటితోపాటు బీఫార్మ్, ఎమ్మెస్సీ బయలాజికల్ సైన్సెస్, కెమిస్ట్రీ, ఎకనామిక్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్ కోర్సులు అందిస్తున్నారు.

అర్హతలు

10+2/ఇంటర్మీడియెట్ ఎంపీసీ/బైపీసీ (బి.ఫార్మ్ కోర్సుల్లో అడ్మిషన్ కోసం)లో కనీసం 75 శాతం మార్కులతో ఉత్తీర్ణత ఉండాలి. గ్రూప్ సబ్జెక్ట్ (ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, బయాలజీ)లలో.. ప్రతి సబ్జెక్ట్‌లో తప్పనిసరిగా కనీసం 60 శాతం మార్కులు పొంది ఉండాలి. 10+2/ఇంటర్మీడియెట్ 2023లో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులు, 2024లో ద్వితీయ సంవత్సరం పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు మాత్రమే దరఖాస్తుకు అర్హులు.

130 ప్రశ్నలకు బిట్‌శాట్

- బిట్‌శాట్ పరీక్ష పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో నిర్వహిస్తారు. నాలుగు విభాగాల్లో 3 గంటల వ్యవధిలో పరీక్ష జరుగుతుంది. **పార్ట్-1:** ఫిజిక్స్ 30ప్రశ్నలు; **పార్ట్-2:** కెమిస్ట్రీ 30 ప్రశ్నలు; **పార్ట్-3:** ఎ) ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ 10 ప్రశ్నలు, బి) లాజికల్ రీజనింగ్ 20 ప్రశ్నలు; పార్ట్-4: మ్యాథమెటిక్స్/బయాలజీ 40 ప్రశ్నలు ఉంటాయి.
- పార్ట్-4కు సంబంధించి బీ.ఫార్మ్ విద్యార్థులు బయాలజీ సబ్జెక్టును; బీఈ కోర్సుల అభ్యర్థులు మ్యాథమెటిక్స్ సబ్జెక్టుతో పరీక్ష రాయాల్సి ఉంటుంది.
- ఒక్కో ప్రశ్నకు 3 మార్కులు చొప్పున మొత్తం 130 ప్రశ్నలు-390 మార్కులకు పరీక్ష జరుగుతుంది. నెగెటివ్ మార్కింగ్ విధానం ఉంది. ప్రతి తప్పు సమాధానానికి ఒక మార్కును తగ్గిస్తారు.

అదనపు ప్రశ్నల అవకాశం

మూడు గంటల్లోపు అన్ని ప్రశ్నలను పూర్తిచేసిన అభ్యర్థులకు.. అదనంగా మరో 12 ప్రశ్నలకు సమాధానం ఇచ్చే అవకాశం కల్పిస్తారు. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ లేదా బయాలజీ, లాజికల్ రీజనింగ్ నుంచి మూడు ప్రశ్నలు చొప్పున ఇస్తారు.

రెండు సెషన్లు.. బెస్ట్ స్కోర్‌తో ప్రవేశం

బిట్‌శాట్‌ను రెండు సెషన్లలో నిర్వహిస్తారు. అభ్యర్థులు రెండు సెషన్లకు లేదా ఏదో ఒక సెషన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చు. రెండు సెషన్లకు హాజరైతే.. బెస్ట్ స్కోర్ వచ్చిన సెషన్‌నే మెరిట్ జాబితా రూపకల్పనలో పరిగణనలోకి తీసుకుంటారు. సీట్ల కేటాయింపులో అభ్యర్థులు దరఖాస్తు సమయంలో పేర్కొన్న క్యాంపస్ ప్రాథమ్యాలను, ఇంజనీరింగ్ బ్రాంచ్ ప్రాథమ్యాలను పరిగణనలోకి తీసుకుంటారు. దానికి అనుగుణంగా సీట్ల కేటాయింపు చేస్తారు.

టాపర్స్‌కు డైరెక్ట్ అడ్మిషన్

రాష్ట్రాల స్థాయిలోని ఇంటర్మీడియెట్, తత్సమాన బోర్డ్ పరీక్షల్లో ఫస్ట్ ర్యాంకు పొందిన వారికి బిట్‌శాట్ నుంచి మినహాయింపు లభిస్తుంది. ఈ బోర్డ్ టాపర్స్ నేరుగా ఇంటిగ్రేటెడ్ ఫస్ట్ డిగ్రీ కోర్సుల్లో ప్రవేశం పొందే వీలుంది.

మరెన్నో ఇన్‌స్టిట్యూట్స్‌లోనూ

బిట్‌శాట్ స్కోర్ ద్వారా బిట్స్ క్యాంపస్‌లతో పాటు మరెన్నో ఇన్‌స్టిట్యూట్‌లలో బీటెక్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశం పొందే వీలుంది. దాదాపు వంద వరకు ప్రైవేటు ఇన్‌స్టిట్యూట్‌లు బిట్‌శాట్ స్కోర్‌ను ప్రామాణికంగా తీసుకుంటున్నాయి.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.
- **ఆన్‌లైన్ దరఖాస్తు చివరి తేదీ:** ఏప్రిల్ 11, 2024
- **దరఖాస్తు సవరణకు అవకాశం:** ఏప్రిల్ 15 నుంచి 19 వరకు
- **టెస్ట్ సెంటర్ కేటాయింపు:** మే 1, 2024
- **సెషన్-1 హాల్‌టికెట్ డౌన్‌లోడ్:** మే 15 నుంచి
- **సెషన్-1 ఆన్‌లైన్ టెస్ట్ తేదీలు:** మే 21 నుంచి మే 26 వరకు
- **బిట్‌శాట్ సెషన్-2 దరఖాస్తు తేదీలు:** మే 22 నుంచి జూన్ 10 వరకు
- **సెషన్-2 దరఖాస్తు సవరణ అవకాశం:** జూన్ 11, 12
- **సెషన్-2 హాల్‌టికెట్ డౌన్‌లోడ్:** జూన్ 19 నుంచి
- **సెషన్-2 ఆన్‌లైన్ టెస్ట్ తేదీలు:** జూన్ 22 నుంచి జూన్ 26 వరకు
- **అడ్మిషన్ జాబితా ప్రకటన:** జూలై 3, 2024
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** బిట్స్ పిలానీ-హైదరాబాద్ క్యాంపస్, హైదరాబాద్, రాజమండ్రి, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం.
- **వెబ్‌సైట్:** www.bitsadmission.com

బెస్ట్ స్కోర్‌కు మార్గాలు

జాతీయ స్థాయిలో వేల సంఖ్యలో విద్యార్థులు పోటీ పడే బిట్‌శాట్‌లో బెస్ట్ స్కోర్ సాధించేందుకు అభ్యర్థులు పటిష్ట ప్రణాళికతో ప్రిపరేషన్ సాగించాలి.

కాన్సెప్ట్‌లే కొండంత అండ

- బిట్‌శాట్ క్లిష్టత జేఈఈ మెయిన్ స్థాయిలో ఉంటోంది. ప్రశ్నలన్నీ దాదాపుగా అప్లికేషన్ ఓరియెంటేషన్‌తో సమాధానం ఇవ్వాల్సిన విధంగా ఉంటున్నాయి. కాబట్టి విద్యార్థులు ఆయా కాన్సెప్ట్‌లపై పూర్తి అవగాహన పెంచుకోవాలి. ఫిజిక్స్, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్ బేసిక్స్‌పై పట్టు సాధించాలి. జేఈఈ ప్రిపరేషన్‌తో అనుసంధానం చేసుకుంటూ చదవడం వల్ల ఒకే సమయంలో రెండు పరీక్షలకు సన్నద్ధత పొందొచ్చు.
- ప్రతి సబ్జెక్ట్‌లోనూ ముఖ్యమైన ఫార్ములాలు, కాన్సెప్ట్‌లకు షార్ట్‌కట్ మెథడ్స్‌తో సొంత నోట్స్ రూపొందించుకోవాలి. ఇది రివిజన్ సమయంలో ఎంతో అనుకూలంగా ఉంటుంది.
- మ్యాథమెటిక్స్‌లో.. హైపర్‌బోలా, పారాబోలా, రెక్టాంగులర్ పారాబోలా, ట్రిగ్నోమెట్రీ, వెక్టార్స్, 3-డి, ఇంటెగ్రల్ కాలిక్యులస్ అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- ఫిజిక్స్‌లో.. వర్క్ అండ్ ఎనర్జీ, న్యూటన్స్ లా, కరెంట్ ఎలక్ట్రిసిటీ, హీట్ అండ్ థర్మోడైనమిక్స్, మ్యాగ్నటిజం అండ్ మ్యాగ్నటిక్ ఎఫెక్ట్ ఆఫ్ కరెంట్, ఎలక్ట్రిక్ కరెంట్ యూనిట్లలో ముఖ్య అంశాలతో నోట్స్ రూపొందించుకోవాలి.
- కెమిస్ట్రీలో.. ఆర్గానిక్ కెమిస్ట్రీలో కెమికల్ రియాక్షన్స్‌ను ఒక జాబితాగా రూపొందించుకోవాలి.

పార్ట్-3కి ప్రత్యేకంగా

బిట్‌శాట్‌లో మరో ప్రత్యేకత.. పార్ట్-3. ఈ విభాగంలో ఇంగ్లిష్ ప్రొఫిషియన్సీ, లాజికల్ రీజనింగ్ అంశాల నుంచి ప్రశ్నలు ఉంటాయి. అభ్యర్థుల్లోని సబ్జెక్ట్ నైపుణ్యాలతోపాటు లాంగ్వేజ్, తులనాత్మక పరిశీలన సామర్థ్యాన్ని పరీక్షించే విధంగా ఈ విభాగాన్ని పొందుపర్చారు. పదో తరగతి స్థాయిలో ఇంగ్లిష్ గ్రామర్,వొకాబ్యులరీపై పట్టు సాధిస్తే.. ఈ విభాగంలో మంచి స్కోర్ సాధించొచ్చు.

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు (గురువారం ముగింపు)		
సెన్సెక్స్ ▽	360	70,701
నిఫ్టీ ▽	101	21,353

మరిన్ని బిజినెస్ వార్తల కోసం 'సాక్షి ప్లస్' చూడండి

విదేశీ సూచీలు (శుక్రవారం ముగింపు)			
నాస్‌డాక్	15,447	▽	64
డోజోన్స్	38,101	△	52
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,635	△	105
డాక్స్	16,961	△	54
షాంఘై	2,910	△	4
నికాయ్	35,751	▽	485

•అమెరికా •బ్రిటన్ •జర్మనీ •చైనా •జపాన్

ఫారెక్స్ రేట్లు రూ.లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎసీఓ	82.73	83.75
£	బ్రిటన్ పౌండ్	ఎసీఓ	104.63	107.21
€	యూరో	ఎసీఓ	89.49	91.85
¥	జపాన్ ఎన్ (100)	ఎసీఓ	55.58	56.84
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎసీఓ	53.92	55.85
S$	సింగపూర్ డాలర్	ఎసీఓ	61.19	62.63
SAR	సౌదీ రియాల్	థామస్‌కుక్	21.21	22.83
UAE D	యూఏఈ దిర్హామ్	థామస్‌కుక్	21.73	23.53
¥	చైనా యువాన్	థామస్‌కుక్	10.47	12.54

పన్ను ఆదా.. చేద్దాం ఇలా!



ఆదాయపన్ను చట్టంలో పన్ను ఆదాకు ఎన్నో మార్గాలున్నాయి. వీటిని పూర్తిగా వినియోగించుకుంటే ఎంతో ఆదా చేసుకోవచ్చు. అందుకు గతం నుంచి ఉన్న పాత విధానంలోనే కొనసాగాల్సి ఉంటుంది. ఎన్నో సాధనాల్లో పెట్టుబడులు పెట్టాలి. అప్పుడే పన్ను ఆదా ప్రయోజనాలను గరిష్ట పరిమితి మేరకు పొందగలరు. అందరికీ అన్ని సాధనాలు అనుకూలమని చెప్పలేం. వీటిల్లో పెట్టుబడులకు నిర్ణీత కాలం పాటు లాకిన్ ఉంటుంది. కొన్నింటితోపాటు రిస్క్‌ను కూడా ఆహ్వానించాల్సి వస్తుంది. తమ లక్ష్యాలు, రాబడి ఆకాంక్షలకు అనుగుణంగా వీటిని ఎంపిక చేసుకోవాలి.

- మెరుగైన సాధనం ఎన్‌పీఎస్
- దీంతో విశ్రాంత జీవనానికి కావాల్సిన నిధి
- ఈఎల్ఎస్ఎస్‌లోనూ మెరుగైన రాబడులు
- బీమాతో కూడిన యులిప్‌లు దీర్ఘకాలానికే..
- తగినంత కవరేజీ ఉండేలా చూసుకోవాలి
- రిస్క్ వద్దనుకునే వారికి పీపీఎఫ్
- కుమార్తెల కోసం సుకన్య సమృద్ధి యోజన





జీవిత బీమా పాలసీలు

జీవిత బీమా పాలసీలు పన్ను ఆదా కోసం తీసుకునేవి కావు. జీవితంలో అన్ని ఆర్థిక లక్ష్యాలకు రక్షణ కల్పించే సాధనం జీవిత బీమా. ఆరోగ్య బీమాని సైతం ఆరోగ్య విపత్తుల నుంచి రక్షించే సాధనంగానే చూడాలి. ఆర్జించే వ్యక్తి దురదృష్ట వశాత్తూ మరణిస్తే, బీమా పరిహారం రూపంలో వచ్చే మొత్తం సదరు కుటుంబాన్ని ఆదుకునే విధంగా ఉండాలి. కనుక బీమా పాలసీలను ఎప్పుడూ రక్షణ కోణంలోనే చూసి తీసుకోవాలి. పొదుపుతో సంబంధం లేని, టర్మ్ ప్లాన్లు మెరుగైనవి. టర్మ్ ప్లాన్‌కు చెల్లించే ప్రీమియాన్ని సెక్షన్ 80సీ కింద చూపించుకుని పన్ను ఆదా చేసుకోవచ్చు. ఆరోగ్య బీమాకు చెల్లించే ప్రీమియం 60 ఏళ్లలోపు వారు అయితే సెక్షన్ 80డీ కింద గరిష్టంగా రూ.25,000 మొత్తంపై పన్ను మినహాయింపును పొందొచ్చు. 60 ఏళ్లు నిండిన వారికి అయితే ఈ పరిమితి రూ.50,000గా ఉంది. 30 ఏళ్ల వ్యక్తి రూ.కోటి బీమాతో టర్మ్ ప్లాన్ తీసుకుంటే ఏటా రూ.12,000–14,000 ప్రీమియం కింద చెల్లించాలి. అదే వ్యక్తి రూ.50 లక్షల ఎండోమెంట్ ప్లాన్ తీసుకుంటే ఏటా రూ.5 లక్షలు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది. జీవిత బీమా పాలసీలలో మరణించిన సందర్భాల్లో వచ్చే పరిహారం, కాలవ్యవధి ముగిసే వరకు జీవించి ఉంటే వచ్చే మెచ్యూరిటీ బెనిఫిట్‌పై పూర్తిగా పన్ను మిహాయింపు ఉంటుంది. కాకపోతే పన్ను మినహాయింపు కోరుకునే వారు ఎండోమెంట్ ప్లాన్లకు చెల్లించే వార్షిక ప్రీమియం రూ.2.5 లక్షలకు మించకూడదు. యులిప్ ప్లాన్లలో అయితే వార్షిక ప్రీమియానికి కవరేజీ కనీసం 10 రెట్లు అయినా ఉండాలి.

- రాబడులు 5–6 శాతం
- లాకిన్ పీరియడ్: ఐదేళ్లు

ఎన్ఎస్‌సీ, ట్యాక్స్ సేవింగ్ ఎఫ్‌డీలు

వీటిల్లో పెట్టుబడిపై సెక్షన్ 80సీ కింద పన్ను ప్రయోజనం ఉంది. కానీ, రాబడి పన్ను పరిధిలోకి వస్తుంది. ఇన్వెస్టర్ తన ఆదాయంలో చూపించి, ఏ శ్లాబులో ఉంటే ఆ ప్రకారం రేటు చెల్లించాలి. 30 శాతం పన్ను పరిధిలో ఉన్న వారికి పన్ను పోను నికర రాబడి 5 శాతం కంటే తక్కువే. కాకపోతే వేగంగా, సులభంగా ఇన్వెస్ట్ చేసుకోగల సౌలభ్యం ఇందులో ఉంది. ట్యాక్స్ సేవింగ్ ఎఫ్‌డీ, ఎన్ఎస్‌సీలో పెట్టుబడిని ఐదేళ్లకు ముందే ఉపసంహరించుకోవడం కుదరదు. ఇన్వెస్టర్ మరణించిన సందర్భాల్లోనే దీనికి మినహాయింపు ఉంటుంది. బ్యాంక్ ఎఫ్‌డీ కంటే ఎన్ఎస్‌సీలోనే కాస్తంత మెరుగ్గా వడ్డీ రేటు 7.7 శాతం ఉంది.

- రాబడులు 7–8 % మధ్య
- లాకిన్ పీరియడ్: ఐదేళ్లు

పీపీఎఫ్

ఇది రిస్క్‌లేని డెట్ సాధనం. ఇందులో రాబడిపై ఎలాంటి పన్ను లేకపోవడం అదనపు ఆకర్షణ. పీపీఎఫ్ పథకం కాల వ్యవధి 15 ఏళ్లు. ఈ పథకంలో ప్రస్తుత రేటు 7.1 శాతంగా ఉంది. సెక్షన్ 80సీ కింద ఈ సాధనంలో రూ.1.5 లక్షల పెట్టుబడిపై పన్ను మినహాయింపు పొందొచ్చు. ఒకవేళ సెక్షన్ 80సీ కింద పూర్తి పరిమితి (రూ.1.5 లక్షలు) మేరకు ఇతర సాధనాల్లో ఇన్వెస్ట్ చేసిన వారు, రాబడిపైనా పన్ను మినహాయింపు ప్రయోజనం కోసం పీపీఎఫ్‌లో ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. పిల్లల ఉన్నత విద్యకు దీన్ని పరిశీలించొచ్చు. ఇందులో పాక్షిక ఉపసంహరణలకే అనుమతి ఉంటుంది. ప్రారంభించి ఐదేళ్లు నిండిన తర్వాత ఇందుకు అనుమతిస్తారు. ప్రముఖ బ్యాంక్‌లు, పోస్టాఫీసుల్లో దీన్ని ప్రారంభించొచ్చు

- ప్రస్తుత రాబడి 7.1%
- లాకిన్: 15 ఏళ్లు

సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్

60 ఏళ్లు నిండిన వృద్ధులకు రిస్క్‌లేని రాబడి సాధనం ఇది. కేంద్ర ప్రభుత్వ హామీతో కూడిన పథకం. ప్రస్తుతం ఇందులో రాబడి 8.2 శాతంగా ఉంది. బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే రాబడి ఎక్కువ. పెట్టుబడి కాల వ్యవధి ఐదేళ్లు. ఆ తర్వాత నుంచి ప్రతి మూడేళ్లకు ఒకసారి చొప్పున కాల వ్యవధి పెంచుకుంటూ వెళ్లొచ్చు. పొడిగించుకునే సమయంలో ఉన్న రేటు తదుపరి కాలానికి వర్తిస్తుంది. ఇందులో పెట్టుబడిపై ప్రతి మూడు నెలలకు ఒకసారి వడ్డీ చెల్లింపులు లభిస్తాయి. ఒక వ్యక్తి ఇందులో గరిష్టంగా రూ.30 లక్షలు ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. సెక్షన్ 80సీ కింద రూ.1.5 లక్షల పెట్టుబడిపై పన్ను మినహాయింపు ప్రయోజనం ఉంది. పెట్టుబడిపై వచ్చే రాబడి పన్ను పరిధిలోకే వస్తుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.50,000 వరకు వడ్డీ ఆదాయంపై పన్ను మినహాయింపు ప్రయోజనం ఆదాయపన్ను చట్టం కింద వృద్ధులకు ఉంది. అంటే రూ.6.25 లక్షల వరకు పెట్టుబడిపై వచ్చే రాబడి పన్ను మినహాయింపు అయిన రూ.50 వేలలోపే ఉంటుంది. 60 ఏళ్లు నిండిన వారు, ముందస్తు పదవీ విరమణ పొందిన వారు 58 ఏళ్ల తర్వాత ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసుకోవచ్చు. రక్షణ సిబ్బందికి వయో పరిమితి లేదు.

- ప్రస్తుత వడ్డీ రేటు 8.2 శాతం
- లాకిన్ పీరియడ్: ఐదేళ్లు

ఎన్‌పీఎస్

పన్ను ఆదాకు మెరుగైన సాధనాల్లో ఇదీ ఒకటి. ఒకవైపు విశ్రాంత జీవనం కోసం నిధిని సమకూర్చుకూర్చుకుంటూ, మరోవైపు పన్ను ఆదా చేసుకునే ప్రయోజనంతో వస్తుంది. గరిష్టంగా ఒక వ్యక్తి ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.2 లక్షల పెట్టుబడిపై పన్ను లేకుండా చూసుకోవచ్చు. సెక్షన్ 80సీసీడీ(1) కింద రూ.1.5 లక్షలు, 80సీసీడీ(1బి)కింద రూ.50వేలపై పన్ను మినహాయింపు ఉంది. సెక్షన్ 80సీ కింద రూ.1.5 లక్షల గరిష్ట పరిమితి పరిధిలోకే సెక్షన్ 80సీసీడీ (1) కూడా వస్తుంది. దీనికి అదనంగా మరో రూ.50వేలను ఎన్‌పీఎస్‌లో ఇన్వెస్ట్ చేసి సెక్షన్ 80సీసీడీ (1బి) కింద క్లెయిమ్ చేసుకోవచ్చు. ఇక సెక్షన్ 80సీసీడీ (2) కింద కంపెనీ యాజమాన్యం ఉద్యోగి ఎన్‌పీఎస్ ఖాతాకు జమ చేస్తే.. ఉద్యోగి వేతనంలో 10 శాతాన్ని క్లెయిమ్ చేసుకోవచ్చు. ఎన్‌పీఎస్‌లో యాక్టివ్ ఆప్షన్ కింద ఈక్విటీలకు గరిష్టంగా 75 శాతం కేటాయింపులు చేసుకోవచ్చు. అంతేకాదు ఏడాదిలో పెట్టుబడుల కేటాయింపులను (ఈక్విటీ, డెట్, ఏఐఎఫ్) నాలుగు పర్యాయాలు సవరించుకోవచ్చు. పెన్షన్ ఫండ్ మేనేజర్లనూ మార్చుకోవచ్చు. సిస్టమ్యాటిక్ విత్‌డ్రాయల్ ఆప్షన్ (ఎస్‌డబ్ల్యూపీ/క్రమానుగతంగా ఉపసంహరణ)ను కూడా పీఎఫ్ఆర్‌డీఏ ప్రవేశ పెట్టింది. దీనివల్ల గడువు తీరిన తర్వాత ఒకే విడత కాకుండా, నెలవారీగా కావాల్సినంత వెనక్కి తీసుకోవచ్చు. గడిచిన ఏడాది కాలంలో ఎన్‌పీఎస్ ఫండ్స్ మంచి పనితీరు చూపించాయి. ఇక ముందూ ఇదే పనితీరు ఉంటుందని అంచనా. ఎన్‌పీఎస్‌లో ఈక్విటీ ఫండ్స్ అధిక శాతం పెట్టుబడులను లార్జ్‌క్యాప్ కంపెనీలకు కేటాయిస్తాయి. కనుక రిస్క్ దాదాపు చాలా తక్కువ.

- గడిచిన ఐదేళ్లలో కనిష్ట రాబడి: 8.16%
- పెట్టుబడులకు లాకిన్: 60 ఏళ్లు వరకు

పెన్షన్ ప్లాన్లు

బీమా కంపెనీలు ఆఫర్ చేసే పెన్షన్ ప్లాన్లు కూడా ఉన్నాయి. కాకపోతే చార్జీలు, సౌలభ్యం, పన్ను ప్రయోజనాల కోణంలో ఎన్‌పీఎస్ కంటే ఇవి మెరుగైనవి కావు. జీవిత బీమా కంపెనీల పెన్షన్ ప్లాన్లు సాధారణంగా యులిప్‌ల మాదిరి పని చేస్తాయి. కానీ, ఎన్‌పీఎస్, యులిప్‌లలో ఉండే పన్ను ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని చూస్తే, పెన్షన్ ప్లాన్లు అంత ఆకర్షణీయం కాదని చెప్పుకోవచ్చు. పెన్షన్ ప్లాన్లకు సెక్షన్ 80సీసీడీ కింద పన్ను ప్రయోజనం కల్పించాలని బీమా పరిశ్రమ ఎప్పటి నుంచో డిమాండ్ చేస్తున్నా, అది సాకారం కావడం లేదు. ప్రస్తుతం ఎన్‌పీఎస్‌కు ఈ సెక్షన్ కింద అదనపు పన్ను మినహాయింపు ప్రయోజనం కల్పిస్తున్నారు. ఎన్‌పీఎస్‌లో ఫండ్ మేనేజర్ పనితీరు నచ్చకపోతే, మరో ఫండ్ మేనేజర్ కిందకు పెట్టుబడులను మార్చుకోవచ్చు. కానీ బీమా కంపెనీల పెన్షన్ ప్లాన్లలో చివరి వరకు అదే కంపెనీతో కొనసాగాల్సి వస్తుంది. యాన్యుటీలపై పన్ను ఎత్తివేస్తే అప్పుడు ఈ ఉత్పత్తి ఆకర్షణీయంగా మారుతుందన్నది నిపుణుల అంచనా.

- ఐదేళ్లలో వార్షిక రాబడి 7–14 శాతం
- లాకిన్ పీరియడ్: రిటైర్మెంట్ వరకు

రిటైర్మెంట్ మ్యూచువల్

ఈఎల్ఎస్ఎస్ ఫండ్స్ పెట్టుబడులను పూర్తిగా ఈక్విటీల్లోనే పెట్టేస్తాయి. కానీ, రిటైర్మెంట్ ఫండ్స్ అలా కాదు. ఈక్విటీతోపాటు డెట్ సాధనాల్లోనూ కొంత పెట్టుబడులు పెడతాయి. దీంతో డెట్ పెట్టుబడులు పోర్ట్‌ఫోలియోకి స్థిరత్వాన్ని ఇస్తాయి. ఈక్విటీ భాగం అధిక రాబడులకు వీలు కల్పిస్తుంది. సెక్షన్ 80సీ కింద వీటిల్లో పెట్టుబడులపై ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.1.5 లక్షల మొత్తంపై పన్ను మినహాయింపు పొందొచ్చు. ఈ విభాగంలో యూటీఐ రిటైర్మెంట్ ఫండ్ మెరుగైన పనితీరు చూపించే వాటిల్లో ఒకటి. తక్కువ రిస్క్‌తో, మెరుగైన రాబడులను ఇస్తోంది. మొత్తం పెట్టుబడుల్లో ఈక్విటీలకు కేటాయింపులు 40 శాతంలోపే ఉన్నాయి. తక్కువ రిస్క్ కోరుకుంటూ, విశ్రాంత నిధిని ఏర్పాటు చేసుకోవాలని భావించే వారు వీటిని ఎంపిక చేసుకోవచ్చు. కాకపోతే ఈ పథకాల్లో పెట్టుబడులపై లాకిన్ ఐదేళ్లుగా ఉంటుంది. ఫ్రాంక్లిన్ పెన్షన్ ఫండ్ అయితే 58 ఏళ్లు నిండడానికి ముందే పెట్టుబడులను ఉపసంహరించుకుంటే ఎగ్జిట్ లోడ్ చార్జీలు విధిస్తోంది.

- రాబడులు: గత ఐదేళ్లలో 7–9 %
- లాకిన్ పీరియడ్: ఐదేళ్లు

సుకన్య సమృద్ధి యోజన

ఇటీవలే ఈ పథకంలో వడ్డీ రేటును 8.2 శాతానికి పెంచారు. సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ మాదిరే వడ్డీ రేటు. కేంద్ర సర్కారు గ్యారంటీతో కూడిన రిస్క్ లేని సాధనం ఇది. తల్లిదండ్రులు గరిష్టంగా ఇద్దరు కుమార్తెల పేరిట ఈ పథకంలో ఇన్వెస్ట్ చేసుకోగలరు. ఇద్దరి పేరిట గరిష్టంగా ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టుకోవచ్చు. ఈ మొత్తంపై సెక్షన్ 80సీ కింద మినహాయింపు క్లెయిమ్ చేసుకోవచ్చు. ఇందులో రాబడిపై పూర్తి పన్ను మినహాయింపు ఉంది. పథకాన్ని ప్రారంభించాలంటే కుమార్తెల వయసు 10 లోపు ఉండాలన్నది నిబంధన. పోస్టాఫీసులు, బ్యాంక్‌ల్లో ఈ స్కీమ్ కింద ఖాతాను ప్రారంభించొచ్చు. ఆర్‌బీఐ వచ్చే ఆర్థిక సంవత్సరం ద్వితీయ భాగంలో ఆర్‌బీఐ వడ్డీ రేట్ల కోత చేపడుతుందని అంచనా. ప్రతి త్రైమాసికం ఆరంభంలో చిన్న మొత్తాల పొదుపు పథకాల రేట్లను కేంద్ర సర్కారు సవరిస్తుంటుంది. కనుక సుకన్య సమృద్ధి యోజనలో ప్రస్తుత రేటు 8.2 శాతం ఎక్కువ కాలం కొనసాగుతుందని ఆశించరాదు. కాకపోతే ఇందులో రాబడిపై ఎలాంటి పన్ను లేనందున, కుమార్తెల భవిష్యత్ అవసరాలకు సంబంధించిన పెట్టుబడుల్లో కొంత మొత్తాన్ని రిస్క్‌లేని ఈ పథకానికి కేటాయించుకోవచ్చు.

- ఇందులో రాబడి ప్రస్తుతం 8.2 శాతం
- లాకిన్ పీరియడ్: కుమార్తెకు 18 ఏళ్లు వచ్చే వరకు

యులిప్‌లు

యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్లలో (యులిప్‌లు) పెట్టుబడులపైనా పన్ను ప్రయోజనాలు ఉన్నాయి. కాకపోతే ఈఎల్ఎస్ఎస్ మాదిరిగా పెట్టుబడులకు అంత సౌకర్యవంగా ఉండవు. పోర్ట్‌ఫోలియో వివరాలు తెలుసుకోవడం కూడా సౌకర్యంగా కష్టమే. కాకపోతే యులిప్‌ల నుంచి దీర్ఘకాలంలో మెరుగైన రాబడిని ఆశించొచ్చు. పైగా పన్ను ఆదాకు అవకాశం ఉంటుంది. బీమా రక్షణ కూడా కొంత లభిస్తుంది. ఈఎల్ఎస్ఎస్ ఫండ్స్‌లో పెట్టుబడిపై పన్ను మిననహాయింపు ఉంటుందే కానీ, లాభాల ఉపసంహరణ పన్ను పరిధిలోకి వస్తుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో లాభం రూ.లక్షకు మించితే 10 శాతం పన్ను చెల్లించాలి. కానీ, యులిప్‌లలో రాబడి ఎంత వచ్చినా కానీ, గడువు తీరిన తర్వాత ఉపసంహరించుకునే మొత్తంపై పన్ను ఉండదు. ఈ ప్రయోజనం కోసం చెల్లించే ప్రీమియానికి బీమా రక్షణ కనీసం 10 రెట్లు అధికంగా ఉండాలని సెక్షన్ 10(10డి) చెబుతోంది. యులిప్ పాలసీలోనూ ఈక్విటీ, డెట్ విభాగాల మధ్య ఇన్వెస్టర్ తన స్వేచ్ఛ ప్రకారం పెట్టుబడుల ప్రాధాన్యతలను మార్చుకోవచ్చు. అలా మార్చుకున్నప్పటికీ పన్ను బాధ్యత ఉండదు. యులిప్ ప్లాన్లలో ఐదేళ్ల తర్వాత నుంచి పాక్షిక ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. యులిప్ ప్లాన్లలో బీమా రక్షణ పరిమితంగానే ఉండడం ప్రతికూలం. వార్షిక ప్రీమియానికి 10–12 రెట్ల వరకే రక్షణ ఎంపిక చేసుకోగలరు. అంటే ఏడాదికి రూ.1–1.20 లక్షలు చెల్లించినా, లభించే రక్షణ రూ.10–12 లక్షలకు మించదు. కనుక తగినంత జీవిత బీమా కోసం టర్మ్ ప్లాన్ కూడా తీసుకోవాల్సి రావచ్చు. యులిప్‌ను రిటైర్మెంట్‌ను దృష్టిలో పెట్టుకుని ఎంపిక చేసుకోవాలి. దీర్ఘకాలం పాటు కొనసాగాల్సి ఉంటుంది.

- గడిచిన ఐదేళ్ల కాలంలో కనిష్ట వార్షిక రాబడి 8.15 శాతం
- లాకిన్ పీరియడ్: ఐదేళ్లు

ఈఎల్ఎస్ఎస్

ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ (ఈఎల్ఎస్ఎస్) ఫండ్స్ కూడా దీర్ఘకాలంలో ఇన్వెస్టర్లకు మెరుగైన రాబడులను అందిస్తున్నాయి. ఇవి ప్రధానంగా లార్జ్‌క్యాప్‌లో ఎక్కువ పెట్టుబడులు పెడతాయి. కనుక సమీప కాలంలో వీటిల్లో రాబడులు మెరుగ్గానే ఉంటాయని అంచనా. రాబడులు, భద్రత, లాకిన్ పీరియడ్ తదితర అంశాల పరంగా చూస్తే ఎన్‌పీఎస్ తర్వాత, ఎన్‌పీఎస్‌తో సమానంగా ఈఎల్ఎస్ఎస్ ఫండ్స్ కూడా ఆకర్షణీయంగా కనిపిస్తున్నాయి. ఈఎల్ఎస్ఎస్‌లో ఎక్స్‌పెన్స్ రేషియో చాలా తక్కువగా ఉంటుంది. పైగా పారదర్శకత ఎక్కువ. పెట్టుబడుల పోర్ట్‌ఫోలియోను ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చు. పెట్టుబడికి లాకిన్ కేవలం మూడేళ్లుగానే ఉంటుంది. సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (సిప్) ద్వారా ఈఎల్ఎస్ఎస్‌లో ఇన్వెస్ట్ చేసుకోవడం వల్ల రిస్క్‌ను సమర్థవంతంగా అధిగమించొచ్చు. సెక్షన్ 80సీ కింద ఒక ఆర్థిక సంవత్సరంలో రూ.1.5 లక్షల వరకు ఈఎల్ఎస్ఎస్‌లో ఇన్వెస్ట్ చేసి పన్ను మినహాయింపు పొందొచ్చు. ఈఎల్ఎస్ఎస్ విభాగంలో సగటు రాబడులు ఏడాది కాలంలో 19 శాతం, మూడేళ్లలో 18.50 శాతం, ఐదేళ్లలో 17 శాతం, ఏడేళ్లలో 15.46 శాతం, పదేళ్లలో ఏటా 16.60 శాతం చొప్పున ఉన్నాయి.

- గడిచిన ఐదేళ్ల కాలంలో ఏటా సగటు రాబడి 17 శాతం
- లాకిన్ పీరియడ్: మూడేళ్లు

ఎన్‌పీఎస్ నుంచి వైదొలిగేది ఎలా?



ధీరేంద్ర కుమార్
సీఈవో, వ్యాల్యూ రీసెర్చ్

నేను 2019లో పన్ను ఆదా కోసం ఎన్‌పీఎస్ సాధనంలో రూ.50,000 ఇన్వెస్ట్ చేశాను. ఇప్పుడు ఈ మొత్తాన్ని వెనక్కి తీసుకుందామని అనుకుంటున్నాను. ఎలా ఉపసంహరించుకోవాలి?

– కల్పేష్ వర్మ

ఎన్‌పీఎస్ టైర్-1 పెట్టుబడులకు 60 ఏళ్లు వచ్చే వరకు లాకిన్ ఉంటుంది. ఈ లోపే ఎన్‌పీఎస్ నుంచి బ్యాలన్స్‌ను ఉపసంహరించుకోవాలంటే, అందుకు కొన్ని షరతులు వరిస్తాయి. ఉన్నత విద్య, వివాహం, ఇంటి కొనుగోలు వంటి అవసరాలకు ఎన్‌పీఎస్ నిధి నుంచి కేవలం 25 శాతాన్ని వెనక్కి తీసుకోవచ్చు. అది కూడా ఎన్‌పీఎస్‌లో ఇన్వెస్ట్ చేయడం ప్రారంభించి మూడేళ్లు పూర్తి కావాలి. మీరు 2019లో ఇన్వెస్ట్ చేశారంటున్నారు. మూడేళ్ల కాలం పూర్తయింది. కనుక సమకూరిన నిధి నుంచి 25 శాతాన్ని ఉపసంహరించుకోవచ్చు. ఎన్‌పీఎస్ ఖాతాను శాశ్వతంగా మూసివేయదలిస్తే, ఆరంభించి పదేళ్లు ముగిసిన తర్వాతే అది సాధ్యపడుతుంది. పదేళ్లలో ఏర్పడిన నిధి నుంచి 20 శాతాన్నే వెనక్కి తీసుకోగలరు. మిగిలిన 80 శాతంతో నెలవారీ పెన్షన్ ఇచ్చే యాన్యుటీ ప్లాన్ కొనుగోలు చేయాల్సి ఉంటుంది. కాకపోతే ఎన్‌పీఎస్ ఖాతాలో పదేళ్ల తర్వాత కూడా మొత్తం నిధి రూ.5 లక్షల్లోపే ఉంటే, అప్పుడు నూరు శాతం మొత్తాన్ని ఉపసంహరించుకోవచ్చు. ఎన్‌పీఎస్ నుంచి వైదొలిగేందుకు సీఆర్ఏ వెబ్‌సైట్‌లో లాగిన్ అవ్వాలి. ఉపసంహరణకు కారణాన్ని పేర్కొనాలి. బ్యాంక్ అకౌంట్, కాంటాక్ట్ వివరాలను ధ్రువీకరించాలి. మీ మొబైల్‌కు వచ్చిన ఓటీపీ నమోదు చేయాలి. అప్పటి నుంచి ఐదు పని దినాల్లో మీ ఉపసంహరణ దరఖాస్తు ప్రాసెస్ అవుతుంది. మరే ఇతర మార్గాలు లేకపోతే తప్ప, ముందస్తు ఉపసంహరణను ఎంపిక చేసుకోవద్దన్నదే మా సలహా. విశ్రాంత జీవనం కోసం ఉద్దేశించిన నిధిని ఉపసంహరించుకోకుండా నిరాశ పరచడమే ఈ పథకంలోని షరతుల ఉద్దేశ్యం. ఎన్‌పీఎస్ పెట్టుబడుల్లో గరిష్టంగా 75 శాతం వరకు ఈక్విటీల్లో ఇన్వెస్ట్ చేసుకోవడానికి అవకాశం ఉంది. రిటైర్మెంట్ కోసం ఈక్విటీలకు ఈ మాత్రం కేటాయింపులు సహేతుకమేనని చెప్పుకోవాలి.

పీజీఐఎం లార్జ్, మిడ్ క్యాప్ ఫండ్



పీజీఐఎం ఇండియా మ్యూచువల్ ఫండ్ కొత్తగా లార్జ్, మిడ్ క్యాప్ ఫండ్‌ను ప్రారంభించినట్టు ప్రకటించింది. ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత సెక్యూరిటీల్లో ఇన్వెస్ట్ చేయడం ద్వారా దీర్ఘకాలంలో మూలధన వృద్ధిని సాధించడం ఈ పథకం లక్ష్యం. ప్రధానంగా లార్జ్‌క్యాప్, మిడ్‌క్యాప్ స్టాక్‌ల్లో ఈ పథకం కింద ఇన్వెస్ట్ చేస్తారు. ఫిబ్రవరి 7తో ఈ ఫండ్ ముగుస్తుంది. దీనికి నిఫ్టీ లార్జ్, మిడ్‌క్యాప్ 250 ఇండెక్స్ టీఆర్ఐ (టోటల్ రిటర్న్స్ ఇండెక్స్) ప్రామాణికంగా ఉంటుంది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

29-1-2024	
విశాఖ	565–00
చిత్తూరు	573–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	530–00
విజయవాడ	530–00
28-1-2024 ఫామ్ ధర...	
హైదరాబాద్	540–00
వరంగల్	542–00

ఎన్‌టీపీసీ | యాక్సిస్ సెక్యూరిటీస్ | కొనొచ్చు



ప్రస్తుత ధర: రూ. 315 టార్గెట్: రూ. 345

ఎందుకంటే: ప్రభుత్వ రంగ విద్యుత్ దిగ్గజం ఎన్‌టీపీసీ దేశీయంగా విద్యుదుత్పాదనలో అతిపెద్ద కంపెనీగా నిలుస్తోంది. దేశీ స్థాపిత సామర్థ్యంలో 17 శాతం వాటాను కలిగి ఉంది. గతేడాది(2022–23) మొత్తం విద్యుదుత్పాదనలో 25 శాతం వాటాను ఆక్రమించింది. విస్తారిత ఆర్థిక రికవరీ, మౌలిక సదుపాయాల పురోగతి గరిష్టస్థాయిలో విద్యుత్‌కు డిమాండును పెంచుతున్నాయి. వెరసి ఈ ఆర్థిక సంవత్సరం (2023–24)లో కొత్త రికార్డుకు కారణమయ్యాయి. సంప్రదాయ పద్ధతుల విద్యుదుత్పాదనలో కంపెనీ బలమైన పోర్ట్‌ఫోలియోను కలిగి ఉంది. ఉత్పత్తి వ్యయాలకు అనుగుణమైన ధరల నిర్ణయ విధానాల కారణంగా గరిష్ట విద్యుదుత్పత్తి, డిమాండ్ సీజన్‌లో కంపెనీకి లబ్ధి చేకూరనుంది. ఇలాంటి వ్యవస్థాగత నిర్మాణం నేపథ్యంలో నిలకడైన నగదురాకకు దారి ఏర్పడనుంది. పునరుత్పాదక ఇంధన విభాగం ద్వారా వృద్ధికీ వీలుంది. కేంద్ర విద్యుత్ అధీకృత సంస్థ(సీఈఏ) అంచనాల ప్రకారం 2032కల్లా మొత్తం బొగ్గు ఆధారిత(థర్మల్) విద్యుదుత్పత్తి 47 గిగావాట్లకు చేరనుంది. దీనిలో విస్తరణ ప్రాజెక్టుల ద్వారా ఎన్‌టీపీసీ ప్రధాన వాటాను ఆక్రమించనుంది. ప్రస్తుతం 10 గిగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి సామర్థ్యం నిర్మాణంలో ఉంది. 2025–26కల్లా ఇవి ప్రారంభమయ్యే అవకాశముంది.

అదానీ పోర్ట్స్ | మోతీలాల్ ఓస్వాల్ | కొనొచ్చు



ప్రస్తుత ధర: రూ. 1,151 టార్గెట్: రూ. 1,410

ఎందుకంటే: ప్రయివేట్ రంగ మౌలిక సదుపాయాల దిగ్గజం అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం(2023–24) మూడో త్రైమాసికంలో పటిష్ట పనితీరు చూపింది. అక్టోబర్–డిసెంబర్(క్యూ3)లో సరుకుల హ్యాండ్లింగ్ పరిమాణంలో 42 శాతం వృద్ధి సాధించింది. దీంతో ఈ ఏడాది తొలి 9 నెలల(ఏప్రిల్–డిసెంబర్)లో 311 ఎంఎంటీ పరిమాణాన్ని అందుకుంది. వార్షిక ప్రాతిపదికన ఇది 23 శాతం అధికంకాగా.. నెలవారీ పరిమాణం 35 ఎంఎంటీ రన్‌రేట్‌ను సాధించింది. వెరసి పూర్తి ఏడాదికి కంపెనీ యాజమాన్యం 400 ఎంఎంటీ వాల్యూమ్‌ను అంచనా వేస్తోంది. ఇంతక్రితం 370–390 ఎంఎంటీని అంచనా వేసింది. అయితే సవరించిన 400 ఎంఎంటీ పరిమాణాన్ని సైతం కంపెనీ అధిగమించవచ్చని భావిస్తున్నాం. కాగా.. అదానీ పోర్ట్స్ యాజమాన్యం వచ్చే ఆర్థిక సంవత్సరం(2024–25)లో పోర్ట్ ట్రాఫిక్‌లో 25 శాతం వృద్ధిని ఆశిస్తోంది. దీంతో 500 ఎంఎంటీని సాధించే దిశగా దృష్టి పెట్టింది. గతేడాది (2022–23)లో ఇది 339 ఎంఎంటీని నమోదు చేసింది. పోర్ట్ ట్రాఫిక్ పరి మాణం వృద్ధి బాటలోనే సాగుతుందని కంపెనీ యాజమాన్యం బలంగా విశ్వసిస్తోంది. స్థూల దేశీయోత్పత్తి(జీడీపీ) రేటుకంటే 1.5 రెట్లు అధికంగా ట్రాఫిక్‌లో పురోగతిని సాధించగలమని అభిప్రాయపడుతోంది. గతేడాది సరుకుల(కార్గో) వార్షిక పరిమాణంలో టాప్–10గా నిలిచిన పోర్టులలో రెండు పోర్టులు అదానీ సెజ్‌కు చెందినవే కావడం గమనార్హం!

గమనిక: ఈ కాలమ్‌లో షేర్లపై ఇచ్చిన సలహాలు, సూచనలు, వివిధ బ్రోకరేజ్ సంస్థలు వ్యక్తం చేసిన అభిప్రాయాలు మాత్రమే

Published and Printed by V. Murali on behalf of Jagati Publications Limited, Published at Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP) and Printed at Jagati Publications Limited, Survey no 481 phase-2, Jawahar Auto Nagar, Vijaywada, NTR District - 520 007 (AP)., Editor: V. Murali, (Responsible for selection of News under the PRB Act) Phone No. 0866-2547436 Fax: No. 0866-2547433. RNI Reg No. APTEL/2008/23794.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.







క్వాడ్ బీమ్ LED హెడ్‌ల్యాంప్స్, హారిజన్ LED పొజిషనింగ్ ల్యాంప్ మరియు DRLలు


సరౌండ్ వ్యూ మానిటర్ (SVM) & బ్లైండ్-స్పాట్ వ్యూ మానిటర్ (BVM)


Hyundai స్మార్ట్ సెన్స్ - స్థాయి 2 ADAS (19 ఫీచర్స్)


వాయిస్ సహాయం గల స్మార్ట్ పనోరమిక్ సన్‌రూఫ్


డ్యూయల్ జోన్ ఆటోమేటిక్ టెంపరేచర్ కంట్రోల్ (DATC)


పవర్‌ట్రైన్‌ను ఎంపిక చేసుకునే అవకాశం 1.5l PL, 1.5l DSL, 1.5l PL టర్బో MT, AT, DCT & IVT

36 స్టాండర్డ్ సేఫ్టీ ఫీచర్స్ మరియు 70+ అడ్వాన్స్‌డ్ సేఫ్టీ ఫీచర్స్*

HYUNDAI

To know more, WhatsApp us on 8447228019 | my Hyundai app | Hyundai Click to Buy | 3 Years Unlimited* Kilometer Warranty | 3 Years Road Side Assistance (RSA)* | Upto 7 Years Extended Warranty^ | 5 Years Shield of Trust Running Repair Package* | 5 Years Shield of Trust Super Maintenance Package* | Bluelink 3 Years free Bluelink subscription with 70+ Bluelink features | JioSaavn Pro 1 year complimentary subscription*

For Information Contact: Toll Free:1800114645 **AP: Vijayawada:** Kusalava Hyundai, Labbipet, Ph: 9985374311, Autonagar, Ph: 7997966434 Sai Swarna Hyundai, Ramavarappadu Ring Road, Ph: 9581251234 Lucky Hyundai, Enikepadu Ph: 7799916789 **Anantapur:** Kun United Hyundai, Ph: 9885289069 **Bhimavaram:** Kusalava Hyundai, Ph: 9866175390 **Chittoor:** RK Hyundai, Ph: 9533873666 **Guntur:** Kusalava Hyundai, Ph: 9866672302 **Kadapa:** MDH Hyundai, Ph: 8886112111 **Kurnool:** Kun United Hyundai, Ph: 9160114474 **Nellore:** Kun Hyundai, Ph: 9849549222 **Ongole:** Sri Chakra Hyundai, Ph: 9949096708 **Rajahmundry:** Lakshmi Hyundai, Ph: 8096666410 **Tirupati:** RK Hyundai, Ph: 9885234307 **Vishakapatnam:** Lakshmi Hyundai, CBM Compound, Ph: 7997999456 Mango Hyundai, PM Pallem, Opp Dr. YSR Stadium, Ph: 8099000666 **Srikakulam:** Mango Hyundai, Pedapadu Road, Ph: 8099000666 **Gajuwaka:** Lakshmi Hyundai, 8096666518 **Vizianagaram:** Lakshmi Hyundai, Ph: 8096666550 **Kakinada:** Sai Swarna Hyundai, Ph: 8186941234 **Telangana: Hyderabad/Secunderabad:** Lakshmi Hyundai, Himayath Nagar Ph: 7331119964 Madinaguda Ph: 8096666325, Malakpet, Ph: 8096666473 LB Nagar, Ph: 8096666428 Kukatpally, Ph: 8096666276 KPHB-manjeera Trinity Ph: 8096666205, Erragadda PH: 8886628256, Attapur, Ph: 7997999408 Fusion Hyundai, Bowenpally Ph: 7330772222, Tirumalghery Ph: 9154953048 Kun United Hyundai, Lakadikapul Ph: 7997770045 ECIL X Roads, Ph: 7997770051 Hitech City, Ph: 7997770049 Shaikpet, Ph: 7997770046 Gachibowli, Ph: 7997770048 Bharat Hyundai, Financial District Gachibowli, Ph: 7095288288 Neon Hyundai, SP Road Ph: 8008004996, Dwaraka Hyundai, Boduppal Ph: 7337331720 JSP Hyundai, Jubilee Hills Ph: 8882101010, JSP Hyundai, Banjara Hills Ph: 8882101010, Geetha Hyundai, Mettuguda, Ph: 8099678678 **Karim Nagar:** Sasya Hyundai, Ph: 9550077566 **Khammam:** Bharat Hyundai, Ph: 7733888999, Kothagudem Ph: 7032153153 **Mahabubnagar:** Trend Hyundai, Ph: 7660022382, **Nalgonda:** Sansai Hyundai, Ph: 9160079966 **Nirmal:** Prakash Hyundai, Ph: 9052110404 **Nizamabad:** Prakash Hyundai, Ph: 9052116511 **Warangal:** Hema Hyundai, Ph: 8008204442, Neon Hyundai, Hanmakonda, Ph: 8186081868

*Terms & Conditions apply. ~Ex-showroom price. Features & specifications shown may vary or not be part of standard fitment & are subject to change without prior notice. Hyundai Motor India reserves the right to change specifications, colour, equipment and schemes at any time without prior notice. The black shade on glasses is due to lighting effect. Size, colour may vary due to lighting and positing effects. Visit your nearest Hyundai dealership for more details. Hyundai urges you to follow traffic rules – these are meant to keep you safe on roads. Bluelink functionality is dependent on adequate power supply and uninterrupted network connectivity. The Bluelink system is designed in such a way that it makes vehicle theft difficult if its circuit and battery connection is uninterrupted. Hyundai SmartSense, the Advanced Driver Assistance System is not a substitute for safe and attentive driving. Its effectiveness depends on various factors. Availability of Hyundai SmartSense Features may differ by variants. ^Upto 7 years extended warranty is applicable only for petrol variants. Extended Warranty and Shield of Trust Packages are on payable basis. The JioSaavn Music streaming service functionality may vary based on network connectivity /content provider platform functionality. For more details on JioSaavn, refer T&C and Privacy Policy on - https://www.jiosaavn.com/corporate/terms/. For more details, consult the nearest authorized dealer. INNOCEAN-007/24 TEL